సంపుటము–III
సమావేశము–2 - 15వ శాసన సభ
నంబరు. 6

వెల : రూ. 18–00
29 జూలై, 2019
సోమవారం (పదమూడవ రోజు)
(శక సంవత్సరము–1941
ఆషాడం – 28)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT

విషయ సూచిక

క్రమ సంఖ్య	విషయం		పేజీ నం.
1.	సభ ప్రారంభం (ఉ.గం.9.00 లకు)	....	01–01
2.	వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు	....	01–35
3.	గౌరవ సభపతిచే ప్రకటన (సభ్యులు శ్రీ మద్దాలి గిరిధర్ రావు అరెస్టు మరియు విడుదల గురించి)	....	35–35
4.	సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు	....	36–36
5.	జీరో అవర్ (శూన్య గంట)	....	36–40
6.	వాయిదా తీర్మానం–తిరస్కరణ (రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులపై దాడుల గురించి)	....	40–40
7.	ద్రవ్య వినిమయ బిల్లు ప్రవేశం, చర్చ, ఆమోదం The Andhra Pradesh Appropriation (No. 3) Bill, 2019	....	41–87
8.	ప్రభుత్వ బిల్లులపై చర్చ, ఆమోదం 1. The Andhra Pradesh Land Titlling Bill, 2019 2. The Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Bill, 2019 3. The Andhra Pradesh School Education Regulatory and Monitoring Commission Bill, 2019	....	88–128
9.	గౌరవ సభపతిచే ప్రకటన (శాసనపరిషత్తులో బిల్లుల ఆమోదం పొందిన బిల్లుల గురించి)	.....	128–128
10.	ప్రభుత్వ బిల్లులపై చర్చ, ఆమోదం (The Andhra Pradesh School Education Regulatory and Monitoring Commission Bill, 2019)	....	129–135
11.	సభ వాయిదా(సాయంత్రం గం. 5.27 ని.లకు)	....	135–135

J.No. 354/19

ఆంధ్రప్రదేశ్ శాసన సభ
ప్రధాన అధికారులు

గౌరవ సభాపతి	:	శ్రీ తమ్మినేని సీతారాం
గౌరవ ఉప సభాపతి	:	శ్రీ కోన రఘుపతి
కార్యదర్శి(ఇన్‌చార్జ్)	:	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
ఉప కార్యదర్శులు	:	శ్రీ కె. సత్యనారాయణ రావు
		శ్రీ ఎం. విజయరాజు
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
		శ్రీ కె.రాజకుమార్
		శ్రీమతి ఆర్.వనితారాణి
		శ్రీమతి డా.వై.కామేశ్వరి
		శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
		శ్రీ బి.ప్రభాకర్‌రావు
		శ్రీమతి కె. భారతి
		శ్రీమతి డి. విజయకుమారి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ శ్రీనివాస్ అల్లాడి

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

సోమవారం, 29వ తేదీ జూలై 2019

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR.SPEAKER: Now Question Hour, LAQ No.43(121)

ఏనుగుల వల్ల పంట నష్టం

ప్రశ్న నెం.43(121)

శ్రీమతి విశ్వసరాయి కళావతి, శ్రీమతి రెడ్డి శాంతి– ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) 2014, జూన్ నుండి ఇప్పటి వరకు ఏనుగల దాడి కారణంగా నష్టపోయిన పంటల వివరాలు తెలుపండి;

ఆ) పంటలు నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం ఏదైనా నష్ట పరిహారాన్ని చెల్లించిందా;

ఇ) అయితే, జిల్లావారీగా ఆ వివరాలు తెలుపండి ?

గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రి (శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి)

అ) ఏనుగుల దాడి కారణంగా జరిగిన పంట నష్టం వివరాలు ఈ క్రింది విదంగా ఉన్నాయి.

వరుస సంఖ్య	సంవత్సరం	ప్రభావిత విస్తీర్ణం (ఎకరాలలో)
1	2014–15	606.655
2	2015–16	923.040
3	2016–17	710.005
4	2017–18	1112.480
5	2018–19	3282.550
6	2019–20	25.570
మొత్తం		6660.300

ఆ) అవునండీ. 29–05–2014 తేదీగల పర్యావరణం, అడవులు శాస్త్ర & సాంకేతిక విజ్ఞానం (అడవులు - II) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.57 లో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తరువులప్రకారం పంటలకు ఈ క్రింది నష్టపరిహారాన్ని చెల్లించడమవుతున్నది.

1) వ్యవసాయ పంటలు – ఒక్కో ఎకరానికి 6,000/–

2) మామిడి & కొబ్బరిచెట్టు – ఒక్కో చెట్టుకు 1,500/-
3) అరటి & నిమ్మ జాతి వంటి ఉద్యాన వన పంటలకు రెవెన్యూ అధికారుల అంచనా ప్రకారం నష్ట పరిహారాన్ని చెల్లించడమవుతుంది.

ఇ) వివరాలను జిల్లా వారీగా క్రింద సూచించడమయింది :

వరుస సంఖ్య	సంవత్సరం	చెల్లించిన నష్టపరిహారం రూ.లక్షలలో
ఎ.	చిత్తూరు జిల్లా	
1	2014-15	80.372
2	2015-16	55.087
3	2016-17	34.066
4	2017-18	25.797
5	2018-19	0.000
6	2019-20	0.000
మొత్తం		195.322
బి.	విజయనగరం జిల్లా	
1	2014-15	0.000
2	2015-16	0.150
3	2016-17	0.000
4	2017-18	0.000
5	2018-19	107.9990
6	2019-20	0.000
మొత్తం		108.14
సి.	శ్రీకాకుళం జిల్లా	
1	2014-15	7.439
2	2015-16	18.323
3	2016-17	3.669
4	2017-18	0.180
5	2018-19	4.647
6	2019-20	0.000
మొత్తం		34.258
వెరశి మొత్తం		337.720

శ్రీమతి విశ్వాసరాయి కళావతి(SMT.VISWASARAYI KALAVATHI)(పాలకొండ): ధన్యవాదాలు అధ్యక్షా. ఇప్పుడు గౌరవ మంత్రివర్యులు చెప్పారు. 2012 నుంచీ మాకు ఏనుగుల వల్ల నష్టం జరుగుతున్నది. ఈరోజు చెబుతున్న వివరాల్లో ఇన్ని సంవత్సరాలుగా రూ.3కోట్లు మాత్రమే చెల్లించారు అనడం మాకు గత ప్రభుత్వంలో ఎంతో నష్టం జరిగింది. ప్రాణ నష్టం, పంట నష్టం కూడా జరిగింది. ప్రజలు భయాందోళనలు చెందినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. మా పాలకొండ నియోజకవర్గమే కాకుండా పాతపట్నం, సాలూరు, అలాగే ఉప ముఖ్యమంత్రి శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి గారి నియోజకవర్గం అయిన కురుపాంలో కూడా ప్రాణ నష్టం జరిగినప్పటికీ రూ.2.50లక్షలు విడతల వారీగా ఇచ్చారు. 2014 జిఓ ప్రకారం రూ.5 లక్షలకు పెంచాము అన్నప్పుడు దానిని కూడా పూర్తిస్థాయిలో ఇప్పటికీ ఇవ్వలేదు. గాయపడిన వారికి రూ.75వేలు ఇచ్చామని చెప్పినప్పటికీ వికలాంగులు అయిన వారికి ఇప్పటివరకు ఏ రకమైన సాయం అందలేదు. గత ప్రభుత్వం గిరిజనుల ప్రాణాలను అలుసుగా తీసుకున్నది. రైతుల ప్రాణాలను వారి నష్టాలను కూడా అలుసుగా తీసుకున్నది. గిరిజనుల అభివృద్ధికి ఏ రకంగా కూడా సాయపడకూడదు అని కక్షపూరితంగా అక్కడ DFO లను, మంత్రులందర్నీ కూడా అడ్డం పెట్టుకుని గిరిజనులకు అన్యాయం చేశారు. ఇప్పటికైనా ఆ నష్టపరిహారం ఇప్పించాలని నేను మంత్రిగారిని అడుగుతున్నాను. గత ప్రభుత్వ హయాంలో ఏనుగుల బారిన పడి చనిపోయిన వారు ఎంతమంది? నష్ట పరిహారం ఎంత చెల్లించారు? ఏనుగుల దాడి చేయకుండా తీసుకున్న చర్యలు ఏమిటి? ఏనుగుల బారినుండి గిరిజన ప్రజలను, రైతులను ఏవిధంగా కాపాడారు? ఒడిశా నుంచి తరలివస్తున్న ఏనుగులను ఏవిధంగా నిరోధించాలని అనుకుంటున్నారో చెప్పాలని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీమతి రెడ్డి శాంతి (SMT. REDDY SHANTHI)(పాతపట్నం): అధ్యక్షా, ఈరోజు ఏనుగుల సమస్య పైన గౌరవ మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో అన్నీ అంకెల్లో చెప్పారు. కానీ గత 5 సంవత్సరాలుగా శ్రీకాకుళం జిల్లాలోని పాతపట్నం నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 14మందికి పైగా చనిపోయారు. గిరిజనులు అంటే చాలా అమాయకులు, వారికేమీ తెలియదు. వాళ్లు కేవలం పోడు వ్యవసాయం మీద ఆధారపడి ఉంటారు. గిరిజనులు ఎల్లప్పుడూ కూడా ఆరుబయట పడుకుంటారు. కానీ ఏనుగుల దాడివల్ల గత ఐదు సంవత్సరాలుగా 14మంది చనిపోయారు. వారిలో ఏ ఒక్కరికి కూడా నష్టపరిహారం అందలేదు. ప్రాణానికి విలువ కట్టలేని గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల గురుకుల పాఠశాలలకు వెళ్లి ఏనుగులు విధ్వంసం సృష్టించి మొత్తం అక్కడున్న బియ్యం, పప్పులు అన్నీ తినేస్తున్నాయి. జీడిపిక్కలను ఏరుకోడానికి తోటల్లోకి వెళ్లిన గిరిజనులను తొక్కి చంపేసి అన్ని రకాలుగా భయభ్రాంతులను చేస్తున్నాయి. గిరిజనులను ప్రకృతిని ఆరాధించే బిడ్డలు, అడవి తల్లి బిడ్డలు, గిరిజనులను ఈ వెనుకబాటుతనం నుంచి దూరం చేయాలని ఆనాడు రాజశేఖరరెడ్డిగారు గిరిజనుల సంరక్షణకు అన్నివిధాలా సంక్షేమ ఫలాలు అందించి గిరిజనులలో ఆత్మస్థైర్యాన్ని నింపారు. గత ఐదు సంవత్సరాలుగా గిరిజనులకు ఏమాత్రం ఫండమెంటల్ రైట్స్ లేకుండా, వాళ్లకు ఎటువంటి విలువలు

ఇవ్వకుండా 14మంది చనిపోయినా కూడా వాళ్లు ఏ వినతిపత్రాలు అందించినా అటవీశాఖ చెత్తబుట్టల్లో వేశారు. పాతపట్నం నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో మైదానాల్లో, కొండలు, గుట్టలతో అత్యంత వెనుకబడిన జిల్లా శ్రీకాకుళం జిల్లాలోని పాతపట్నం అత్యంత వెనుకబడిన నియోజకవర్గం.

ఉ 9.10

జనాభా ప్రకారం చూస్తే శ్రీకాకుళం జిల్లాలో ఒక స్క్వేర్ మీటర్‌కు 463మంది జనాభా ఉంటే, పాతపట్నం నియోజకవర్గంలో 311 మంది మాత్రమే ఉంటారు. అలాగే, శ్రీకాకుళం జిల్లాలో గిరిజనులు మొత్తం 1,66,118 మంది ఉంటే, పాతపట్నం నియోజకవర్గంలో 40,000 మంది అంటే జిల్లాలో 25శాతం గిరిజనులు ఉన్నారు. అలానే కల్టివబుల్ ల్యాండ్ 35,678 హెక్టార్లు మాత్రమే. శ్రీకాకుళం జిల్లాలో ఫారెస్ట్ ఏరియా మొత్తంలో 23శాతం ఫారెస్ట్ పాతపట్నం నియోజకవర్గంలో ఉంది. ఇలాంటి నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి లేదు. గిరిజనులకు ఎటువంటి ప్రాణభద్రత లేదు. గత ఐదు సంవత్సరాల్లో ఏనుగులు గిరిజనులను చంపేస్తున్నా పట్టించుకునే నాథుడు కూడా లేరు. అయితే ఇలాంటి ఏజెన్సీ ప్రాంతంలో రాజశేఖరెడ్డిగారు బిడ్డ అయిన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు తన సుదీర్ఘ పాదయాత్రలో ఏడు రోజులు మొత్తం ఆ ప్రాంతమంతా నడిచి గిరిజనుల సమస్యలను తెలుసుకున్నారు. గిరిజనులు పడుతున్న కష్టాలను తెలుసుకున్నారు. అక్కడ అత్యల్ప అక్షరాస్యత ఉంది. అక్కడ బస్సులు రాకపోకలు లేవు. టెలీ కమ్యూనికేషన్ లేకపోవడంతో ఎక్కడా కూడా ఫోన్లు కూడా దొరకని పరిస్థితి. అంత అత్యంత వెనుకబడిన స్థలం. రాజశేఖర్‌రెడ్డిగారు ప్రకృతిని ఆరాధించే బిడ్డలని గిరిజనుల సంక్షేమ గురించి ఆలోచించారు.(బెల్) అదేవిధంగా జగన్మోహన్‌రెడ్డిగారు కూడా మా పాతపట్నం నియోజకవర్గంలోని గిరిజనులను దత్తత తీసుకుని ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారని, గిరిజనులకు ప్రాణనష్టం కలుగకుండా వాళ్లని ఆదుకొని, ప్రభుత్వం అండదండలుగా ఉండి గిరిజనులను ఏనుగుల బారినుండి తప్పించాలి. (బెల్) ఏనుగులు గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయి. ఫారెస్ట్ అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి ఈ ఏనుగులని ఒడిశా ప్రాంతానికి ఎలా తరలించాలి, ఏనుగులు చేస్తున్న చర్యలని ఎలా అదుపులో పెట్టుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి **(SRI BALINENI SRINIVASA REDDY)**: అధ్యక్షా, కళావతి గారు, రెడ్డిశాంతి గారు చెప్పినట్లుగా గత ఐదు సంవత్సరాలలో ఏనుగుల దాడిలో 14మంది చనిపోయారు. వారిలో 13మందికి రూ.5లక్షలు చొప్పున పరిహారం చెల్లించడం జరిగింది. ఇంకొక వ్యక్తికే చెల్లించవలసి ఉంది. దానిని త్వరలో చెల్లించడం జరుగుతుంది. ఏనుగులు సంచరించేందుకు అటవీ శాఖ తరపున ఈ క్రింది చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

1) రీజినల్ ఫారెస్ట్ భవంతి వెంబడి నీరు ఇంకేందుకు మరియు ఏనుగులు భవంతి లోకి రాకుండా ఆపేందుకు ఎలిఫెంట్ ప్రూఫ్ ట్రెంచ్‌లు తవ్వుచున్నాం, అత్యవసర ప్రదేశాలలో గ్రామాలకు రాకుండా ఉండేందుకు సోలార్ కంచెలు ఏర్పాటు చేయుచున్నాం.

2) వన్య(పాణాల (పయోజనాల కోసం **Wild Life Sanctuary Regional Forest** లో నీటికుంటలు, చెక్‌డ్యాంలు నిర్మించడం, వాటిని నిర్వహించడం జరుగుతున్నది.
3) నీటి ఎద్దడి అధికంగా ఉండే వేసవి కాలంలో వాటర్‌ట్యాంకుల ద్వారా నీటికుంటలను నీటితో నింపుట జరుగుతున్నది.
4) వన్య(పాణుల కోసం పశు(గాసం ప్లాట్లను నిర్వహించడం జరుగుతున్నది.
5) (పస్తుతం ఏనుగుల కదలికలు గమనించుటకు, అలాగే అటవీ మండలాలను నియం(తించడానికి, తగ్గించటానికి ఎలిఫెంట్ (టాకర్స్ 18 మంది, **base camp**లో 20 మంది విజయనగరం డివిజన్‌లో ఉన్నారు.
6) శ్రీకాకుళం డివిజన్‌లో 30 మంది ఎలిఫెంట్ (టాకర్స్, ఒక వన్య(పాణుల రెస్క్యూ వ్యాన్‌తోపాటు ఇద్దరు డ్రైవర్‌లను ఏర్పాటు చేయడమైనది. ఏనుగుల సంచారము తెలుసుకునేందుకు వీలుగా అటవీ(పాంతంలో వాచ్‌టవర్లను నిర్మించియున్నాము.
7) (పజలలో వన్య(పాణుల గురించి చైతన్యము పెంచుటకు నిర్దేశిత (పాంతాలలో బోర్డులను ఏర్పాటు చేయడమైనది.
8) కళాజాత కార్య(కమాల ద్వారా (పజలలో చైతన్యం ఏనుగుల సంచారం గురించి సమాచారమును (పజలకు తెలియజేసేందుకు, ఏనుగులు మనుషుల మధ్య సంఘర్షణ తగ్గించేందుకు గాను ఆంధ్ర(పదేశ్ అటవీశాఖ నిరంతరం పనిచేయుచున్నది.
9) ఏనుగులు, మనుషుల మధ్య ఘర్షణ నివారించుటకు వివిధ వర్గాల వారికి అవగాహన కొరకు సంచికలు, పోస్టల్ ద్వారా చైతన్యపరచడం జరుగుతుంది.

ఏనుగుల వల్ల రైతుల భూమికి ఆస్తినష్టం పరిహారం చెల్లించడం కోసం (పభుత్వం కృతనిశ్చయంతో ఉంది. గతంలో జరిగిన పొరపాట్లు జరగకుండా కచ్చితంగా ఈ (పభుత్వం నష్టపరిహారం చెల్లిస్తుంది. గతంలో కొన్ని (పాంతాలలో నష్టపరిహారం చెల్లించడం జరిగింది. కొన్ని (పాంతాలలో చెల్లించలేదని అంటున్నారు. కచ్చితంగా ఈ (పభుత్వం కృతనిశ్చయంతో ఉంది. పంట నష్టానికి తప్పకుండా పరిహారం చెల్లించడం జరుగుతుందని హామీ ఇస్తున్నాం. కచ్చితంగా ఆ దిశగా పనిచేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీమతి విశ్వాసరాయి కళావతి(**SMT.VISWASARAYI KALAVATHI**)ః అధ్యక్షా, మా వాళ్లు శాశ్వత పరిష్కారం కోరుతున్నారు. గత (పభుత్వం చాలా తప్పులు చేసింది. వీటికి 'ఆపరేషన్ గజ' పేరుతో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి వారు డప్పులతో, పటాసులతో ఒడిశా బోర్డర్ వరకు పంపారు. మళ్లా ఒడిశా డప్పులతో, పటాసులు పేల్చి మరలా మన రాష్ట్రంవైపు పంపడం, దానికి (పభుత్వం చిత్తశుద్ధి లేకుండా డీఎఫ్‌ఓలు, కమీషనర్స్‌తో మాట్లాడకపోవడం ఒడిశా (పభుత్వంతో చర్చించి, కేంద్ర వైల్డ్‌లైఫ్ యాక్ట్ గురించి పట్టించుకోనందువల్ల నాలుగు ఏనుగులు 550 (గామాలలో అరవై వేలు జనాభా ఉద్యానవన పంటలు నష్టపోతున్నప్పుడు, నాలుగు ఏనుగులతో మేము భయ(భాంతులతో బతకాల్సిన

దీన పరిస్థితికి సోలార్‌ఫెన్సింగ్, ట్రెంచులు పరిష్కారం కాదని వారు కోరుకుంటున్నారు. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల్లో ఇచ్చిన పంటలకు పరిహారం యాక్ట్‌లో కల్పించలేదు. ఇళ్లలో ధాన్యం తిని ఇళ్లను కూడా కూల్చేశాయి. ఎంత పంటను నష్టపోయారనేది రెవెన్యూ, ఫారెస్ట్, హార్టీకల్చర్ అధికారులు కలిసి అసెస్‌మెంట్ చేయాలి. ఒక దరఖాస్తు 35 కాలమ్స్‌తో ఉండడం వల్ల దరఖాస్తు నింపడం రాని గిరిజనులకు అసెస్‌మెంట్ చేయలేకపోతున్నారు.

మా సీతంపేట మండలం చాలా పెద్దది, అందులో పాతపట్నం డివిజన్ నుంచి ఒక ఫారెస్ట్ రేంజర్ అధికారి ఉంటున్నారు, పాలకొండ డివిజన్ నుంచి ఫారెస్ట్ రేంజర్ అధికారి ఉంటే, గత ప్రభుత్వం పాతపట్నం డివిజన్‌ను తీసుకొని, గత ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ వారితో మొత్తం అసెస్‌మెంట్ చేయించుకొని పంట నష్టపరిహారం ఇప్పించింది. అదే పాలకొండ డివిజన్‌కు వచ్చేసరికి సంవత్సరం క్రితం అసెస్‌మెంట్ చేయించుకున్నా కూడా పంట నష్టపరహారం ఇవ్వకుండా వివక్షత చూపింది.

ప్లెయిన్ ఏరియాకువస్తే, ఏనుగుల్ని తరలించి కొండల్లోకి పంపించామని డీఎఫ్ఓ గారు ఆరోజు అన్నారు. అంటే కొండలపై బతుకుతున్న మేము మనుషులం కాదా? అక్కడ కొండలపై అరవై వేల మంది జీవిస్తున్నారు. అటువంటప్పుడు చర్యల కింద ట్రెంచ్‌లు తీస్తున్నారు. ఆ ట్రెంచ్‌లు తీస్తున్నప్పుడు మేము 20 సెంట్లు 30 సెంట్లు భూమిని పోగొట్టుకున్నప్పుడు, ఆ ట్రెంచ్‌లలో ఆవులు, మేకలు మా పిల్లలు పడిపోవడం జరుగుతోంది కాబట్టి నాలుగు ఏనుగులకు శాశ్వత పరిష్కారంగా ఒడిశా ప్రభుత్వంతో మాట్లాడి నందన్‌కాన్ జూలో ఆ నాలుగు ఏనుగులని అటువైపు లేదా ఇటు విశాఖపట్నం జూకి అయినా తరలించే ఏర్పాటు చెయ్యాలి. లేదంటే వారికి రిజర్వ్ ఫారెస్ట్‌లో ఉన్న 15 లేదా 20 ఎకరాలను ఐడెంటిఫై చేసి దాంట్లో ఎన్‌క్లోజర్ పెట్టి వాటిని పెంచడం చెయ్యాలి 60,000 జనాభాను భయభ్రాంతులు చేస్తూ, నిరంతరం నరకయాతన అనుభవిస్తున్నాం.(బెల్) వీటికి సంబంధించి చర్యలు తీసుకోవాలి. అలాగే ఏనుగుల వలన చనిపోయిన వారికి రూ.5లక్షలు ఇస్తామంటున్నారు. దానిని పెంచాల్సిన అవసరం ఉంది. ఏనుగులు ఆ ప్రాంతంలో 15రోజులు 20రోజులు తిష్ట వేస్తున్నప్పుడు ఉపాధికి వెళ్లలేకుండా, తిండి లేకుండా ఇంట్లో పడి ఆ చుట్టుపక్కల గ్రామస్థులు పస్తులు ఉండేటపుడు దయతో వారికి ఆ టైంలో రేషన్ అందించాలని మీ ద్వారా కోరుకుంటున్నాను. మేము నిరంతరం బాధలతో బ్రతకాల్సిన పరిస్థితి నుంచి శాశ్వతమైన ఆలోచనతో మమ్మల్ని గట్టెంకించాలి. అలాగే బీమా సౌకర్యంలో ఇళ్లకు, సోలార్ బోర్లకు నష్టపోతున్న ఇతర ఉద్యాపంటలను వేటిని కూడా ఆ చట్టంలో ఇంక్లూడ్ చేయాలి. ఇన్సూరెన్స్‌లో కూడా యాడ్ చెయ్యాలని కోరుకుంటున్నాం. ఇళ్లు, సోలార్ పంపుసెట్లకు వాటివల్ల నష్టం వాటిల్లుతోంది. ఇటువంటివి వాటికి సంబంధించి చర్యలు తీసుకోమని కోరుతున్నాం.

ఉ.9.20

మిస్టర్ స్పీకర్: కళావతిగారూ, మీకేమైనా సమస్యలుంటే మంత్రిగారి వద్దకు వినతిపత్రంతో వెళ్లండి.

శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి(**SRI KARANAM BALARAMA KRISHNA MURTHY**)(చీరాల): అధ్యక్షా, మా ప్రకాశం జిల్లాలో ఏనుగుల సమస్య లేదు కాదు అడవిపందుల సమస్య చాలా ఎక్కువగా ఉంది. అడవిపందులే కాకుండా ఈ మధ్య వానర మూక విపరీతంగా వచ్చి పొలాలలోని పంటలను నాశనం చేయడంతో చాలా నష్టం జరుగుతున్నది. గత మూడు నాలుగు సంవత్సరాల నుంచి వానర మూకలు ప్రకాశం జిల్లాలో చాలా ఎక్కువగా కనిపిస్తున్నాయి. వాటి సంతానోత్పత్తి కూడా విపరీతంగా వృద్ధి చెందుతున్నది. ఈ సమస్య మంత్రిగారి దృష్టికి కూడా వచ్చి ఉండాలి. పశ్చిమ ప్రాంతంలోని దొనకొండ, కురిచేడు, దర్శి ప్రాంతాలలో గుండ్లకమ్మ నది ప్రాంతంలో కోతుల బెడద చాలా ఎక్కువగా ఉంది. పండ్లతోటలు దెబ్బతినడంతోబాటు వరిని కూడా నాశనం చేస్తున్నాయి. చెరకుతో బాటు అన్ని పంటలమీద కోతులు దాడిచేసి నాశనం చేస్తున్నాయి. ఈ రెండింటి మీద ప్రత్యేకమైన దృష్టి పెట్టి రైతులకు నష్టం లేకుండా చూడాల్సిన అవసరం ఉంది. నష్టం జరిగినవాటికి నష్టపరిహారం ఇచ్చే విధంగా ఆలోచించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి (**DR.CHEVIREDDY BHASKAR REDDY**): అధ్యక్షా, ఉత్తరాంధ్ర తరవాత ఏనుగులద్వారా ఎక్కువగా నష్టపోతున్న జిల్లా చిత్తూరు. ముఖ్యంగా చంద్రగిరి నియోజకవర్గంలో ఏనుగుల దాడులు చాలా ఎక్కువగా జరుగుతున్నాయి. గత అయిదు సంవత్సరాలలో ఏనుగుల దాడిలో ముగ్గురు చనిపోగా వారికి అటవీశాఖ నుంచి నష్టపరిహారం ఇంతవరకు అందలేదు. ఏనుగుల దాడిలో పంటనష్టం గత అయిదు సంవత్సరాలుగా జరిగినా కూడా నష్టపోయినవారికి కూడా ఇంతవరకు నష్టపరిహారం అందించలేదు. చనిపోయినవారి రికార్డులు కూడా పంపించినందున వారికి నష్టపరిహారం ఇప్పించవలసిందిగా కోరుతున్నాను. గత శాసనసభలో ఈ విషయాన్ని లేవనెత్తాం, లేఖలు రాశాం, ధర్నాలు చేసినా కూడా ప్రభుత్వం నుంచి కదలిక లేదు. అప్పటినుంచి పంట నష్ట పరిహారం, మృతులకు పరిహారం ఇప్పించవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ విషయంలో రెండు మూడు సూచనలు మీద్వారా మంత్రిగారికి ఇస్తున్నాను. ఏనుగులు అడవుల నుంచి బయటికి రాకుండా 3x3 మీటర్ల సైజులో కందకాలు తవ్వాలి. ఏనుగులు మా జిల్లాలో ముఖ్యంగా నీటికోసం అడవి నుంచి బయటికి వస్తున్నాయి. అందుకోసం అటవీప్రాంతంలో బోర్‌వెల్స్ వేసి సోలారు పంపుసెట్లు బిగించినచో వాటిని అడవినుంచి బయటికి రాకుండా నివారించవచ్చు. కాబట్టి ఆ ఏర్పాట్లు చేయవలసిందిగా కోరుతున్నాను. మైసూరులో కొంకిణీ ఏనుగులుంటాయి. వాటిని తీసుకొచ్చి అడవిలో వదలితే ఏనుగులు జనావాసాలలోకి, పంటపొలాలలోకి రాకుండా నివారించవచ్చు. కాబట్టి కొంకిణీ ఏనుగులను మైసూరు నుంచి తెప్పించే ఏర్పాటు చేయవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. మా జిల్లాలో ఏనుగుల సమస్య చాలా ఎక్కువగా ఉన్నందున వారిని గుర్తించి మా జిల్లాలో పెట్టవలసిందిగా

కోరుతున్నాను. ఏనుగుల దాడినుంచి మా జిల్లా ప్రజలను కాపాడడంతోబాటు మా పంటలను కూడా కాపాడవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కొరముట్ల శ్రీనివాసులు(SRI KORAMUTLA SREENIVASULU)ః మా నియోజకవర్గం తిరుమల కొండలైన శేషాచలం కొండలకు ఆనుకొని ఉంటుంది. మా నియోజకవర్గంలో ఉద్యానవన పంటలు ఎక్కువగా ఉన్నాయి. మా నియోజకవర్గంలోని వందల ఎకరాలలోని మామిడి తోటలను ఏనుగులు ధ్వంసం చేస్తున్నాయి. ప్రతి సంవత్సరం నుంచి 14 నుంచి 17 ఏనుగుల గుంపు తోటలను ధ్వంసం చేయడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మేం చాలాసార్లు రైతులకు మద్దతుగా పోరాటాలు చేశాం, ధర్నాలు కూడా చేశాం. మేం ధర్నాలు చేసినపుడు తాత్కాలికంగా స్పందించారు తప్ప శాశ్వత పరిష్కారం అప్పటి ప్రభుత్వం చూపించలేదు. ముఖ్యంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలోని శెట్టిగుంట, చిట్వేలి ప్రాంతాలు అటవీప్రాంతానికి దగ్గరగా ఉంటాయి. ఆ ప్రాంతంలోని గ్రామాలలో బొప్పాయి, మామిడి చెట్లను ఏనుగులు పూర్తిగా ధ్వంసం చేస్తున్నాయి. అటవీ ప్రాంతంలో కందకాలు తవ్వినా ఏనుగులు చాలా తెలివిగా వాటిని పూడ్చి అడవినుంచి నీటి కోసం బయటకు వచ్చి ఆ ప్రాంతంలోని తోటలు ధ్వంసం చేస్తున్నాయి. చేతికి వచ్చిన పంట పూర్తిగా ధ్వంసమవుతుంది. దీనికి శాశ్వత పరిష్కారం చూపాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. వందల హెక్టార్లలో పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాల్సిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి (SRI BALINENI SRINIVASA REDDY)ః అధ్యక్షా, గౌరవసభ్యులు కళావతిగారు చెప్పినట్లుగా గతంలో ఆపరేషన్ గజ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఒడిశాలోని లకేరి వన్యప్రాణి అభయారణ్యం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ధోనూబాయ్ ప్రాంతంలోకి తొమ్మిది ఏనుగులు వచ్చాయి. 27.1.2007న ఆపరేషన్ గజ నిర్వహించి ఆ ఏనుగులను తిరిగి లకేరి వన్యప్రాణి అభయారణ్యానికి తిరిగి పంపించాం. ఆ తరవాత వాటిలో ఒక ఏనుగు కరెంట్ షాక్ కారణంగా, రెండు ఏనుగులు ఇతర కారణాలతో చనిపోయాయి. ఆ తరవాత ఒడిశా హైకోర్టు ఆదేశాల మేరకు ఆపరేషన్ గజ కార్యక్రమాన్ని నిలిపివేయడం జరిగింది. ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లాలోని పాలకొండ అటవీ రేంజ్‌లో అరటికొండ రిజర్వ్ ఫారెస్ట్‌లో నాలుగు ఏనుగులు తిరుగుతున్నాయి. ఏనుగులు మన రాష్ట్రంలోకి రాకుండా ఒడిశాతో ఇంటర్‌స్టేట్ కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటుచేసి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఒక శాంక్టమ్ పెట్టి అందులో ఏనుగులను ఉంచడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. మిత్రులు చెవిరెడ్డి భాస్కరరెడ్డిగారు అడిగినట్లు చిత్తూరు జిల్లాలో పంట నష్టపరిహారం కింద రూ.1.90కోట్లు చెల్లించడం జరిగింది. ఇంకా ఏమైనా అవసరమైతే చేయడం జరుగుతుంది. గౌరవసభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తిగారు అడిగినట్లు అడవిపందుల వల్ల కలిగే నష్టానికి కూడా రైతులకు నష్టపరిహారం చెల్లించడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ః వారు కోతుల గురించి కూడా చెప్పారు. He is particular about monkeys.

శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి (SRI BALINENI SRINIVASA REDDY)ః అధ్యక్షా, అడవిపందుల వల్ల కలిగే నష్టానికి కూడా రైతులకు నష్టపరిహారం చెల్లించడం జరుగుతుంది. రైతులు క్లెయింలు పెట్టుకుంటే నష్టపరిహారం ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వం నష్టపరిహారం విషయంలో వివక్ష చూపిన మాట వాస్తవం. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో వారికి చాలా ఇబ్బందికర పరిస్థితి ఉంది. తప్పకుండా వారికి న్యాయం చేస్తామని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః ప్రశ్న నం.149

ఇంటర్మీడియేట్ విద్యార్థులకు మధాహ్న భోజన కార్యక్రమం

ప్రశ్న నం.149(122)

సర్వశ్రీ/శ్రీమతి అశోక్ బెందాళం, ఆదిరెడ్డి భవాని, మంతెన రామరాజు, అచ్చెన్నాయుడు కింజరాపు– ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రభుత్వం నిలిపి వేసిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, అందుకు గల కారణాలేమిటి?

ఇ) ప్రభుత్వం కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించడానికి తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన విద్యా శాఖ మంత్రి (డా.ఆదిమూలపు సురేశ్)ః

అ) అవునండీ.

ఆ) అమ్మ ఒడి కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బడ్జెట్‌లో కూడా కేటాయింపులు చేయడం జరిగింది. దానివలన ఈ కార్యక్రమాన్ని నిలిపివేయడమైనది.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ బెందాళం అశోక్ (SRI BENDALAM ASHOK)(ఇచ్ఛాపురం): అధ్యక్షా, ఈ ప్రశ్న చాలా ముఖ్యమైనది. ఎందుకుకంటే మీకు కూడా తెలుసు. శ్రీకాకుళం జిల్లాలో మండల కేంద్రాలలో ఈ కాలేజీలున్నందున సుమారు 15కి.మీ. దూరం నుంచి వచ్చి పిల్లలు ఈ కళాశాలలో చదువుకుంటున్నారు. దీనిని గమనించిన గత ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు ఇంటర్‌మీడియట్ పిల్లలకు కూడా గత సంవత్సరం ఆగస్టు ఒకటో తేదీ నుండి మధ్యాహ్న భోజనం వర్తింపజేయడం జరిగింది. ఈ కార్యక్రమం వెనుకబడిన జిల్లాలలో పేద విద్యార్థులకు బాగా ఉపయోగపడుతున్నది. ముఖ్యంగా పేద పిల్లల తలిదండ్రులు వేకువజామునే కూలిపనులకు వెళ్తున్నందున పిల్లలు మరలా మధ్యాహ్నం ఇంటికి భోజనానికి వెళ్లిరావలసి ఉన్న పరిసితుల్లో హాజరు

శాతం చాలా తక్కువగా నమోదయ్యేది. అదే కొనసాగితే ప్రభుత్వ జూనియర్ కళాశాలలన్నీ మూతపడతాయి. రాష్ట్రంలో మూడు లక్షలకు పైగా పిల్లలు జూనియర్ కళాశాలల్లో చదువుతున్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్జీవోలకు ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదని మాకు తెలియవచ్చింది. ఈ పథకంలో సంఘాలలోని మహిళలు దీనిద్వారా ఉపాధి పొందుతున్నారు. ఆ కార్యక్రమం నుంచి వారిని తొలగించి ఎన్జీవోలకు అప్పగిస్తే స్వయంశక్తి సంఘాలలోని మహిళల బతుకులు ఏమవుతాయో ఒకసారి ఆలోచించాలి.

ఉ. 9.30

అధ్యక్షా, ఈరోజు కేవలం ఒక మౌఖిక ఆదేశాల ద్వారా ఈ నిర్ణయాన్ని తీసుకున్న గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు కాబట్టి కచ్చితంగా ఈ విషయంలో ప్రభుత్వం ఒకసారి పునరాలోచించాల్సిన అవసరముంది. ఈరోజు పేద విద్యార్థులే కాదు, ఈరోజు వరకూ దానిమీద బ్రతుకుతున్న అనేక కుటుంబాలు కూడా రోడ్డున పడే పరిస్థితి ఉంటుంది కాబట్టి కచ్చితంగా ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని దీనిమీద పునరాలోచించాల్సిన అవసరం ఉందని మీద్వారా గౌరవ మంత్రివర్యులకు తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: ఆదిరెడ్డి భవానీ గారూ.... మంతెన రామరాజు గారూ....

(గౌరవ సభ్యులు సభలో లేరు)

(శ్రీ చింతల రామచంద్రా రెడ్డి మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

మిస్టర్ స్పీకర్: ఏమిటో చెప్పండి రామచంద్రారెడ్డి గారూ...

శ్రీ చింతల రామచంద్రారెడ్డి(**SRI CHINTHALA RAMACHANDRA REDDY**)(పీలేరు): అధ్యక్షా, మధ్యాహ్న భోజన పథకం పాఠశాలల్లో మేము చూస్తున్నాము. శాసనసభ్యులు వారి వారి నియోజకవర్గాల్లో సమయమున్నప్పుడు పాఠశాలలను సందర్శించి భోజనం నాణ్యతను చూసినప్పుడు ఆ బియ్యం కూడా సక్రమంగా లేకపోవడంతో అన్నం ముద్ద ముద్ద అయిపోతోంది. నేను కూడా రుచి చూశాను. నాణ్యత చాలా తక్కువగా ఉంది. ఎలిమెంటరీ స్కూళ్లు, హైస్కూళ్లలో ఈ పరిస్థితి ఉంది. ముఖ్యంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు చాలా అవసరము. గ్రామీణ ప్రాంతాల నుంచి, సుదూర ప్రాంతాల నుంచి వచ్చే పేద విద్యార్థులకు కూడా మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వెళ్లకుండా ప్రభుత్వమే మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని నిరాటంకంగా కొనసాగిస్తే విద్యార్థుల హాజరు శాతం కూడా పెరుగుతుంది. ముఖ్యంగా చాలా రోజుల నుంచి మధ్యాహ్న భోజన పథకంలో చాలా విమర్శలున్నాయి. ప్రతీ శాసనసభ్యుడికి కూడా తెలుసు. సరిగా నాణ్యత లేకపోవడం, ఏజెన్సీలు సక్రమంగా చేయకపోవడం ఇవన్నీ కూడా ఉన్నాయి. కాబట్టి మధ్యాహ్న భోజన పథకం విషయంలో ప్రభుత్వం కచ్చితంగా దృష్టిని

కేంద్రీకరించాలి. ముఖ్యంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు భోజనం కచ్చితంగా ఏర్పాటు చేయాల్సిన అవసరముందని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

డా. ఆదిమూలపు సురేశ్(DR. AADIMULAPU SURESH): అధ్యక్షా, గౌరవ సభ్యులు అశోక్ గారు చెప్పినట్లుగా శ్రీకాకుళంలో మూడు లక్షల మందికి ఇచ్చారని, చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని, గౌరవ ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారి టైములో ఇది ప్రారంభించారని, దానిని మేము తీసేసినట్లుగా, అన్యాయం చేసినట్లుగా మాట్లాడుతున్నారు. అధ్యక్షా, ఇది కూడా ఓట్ల కోసం పాట్లు అనే స్కీము కిందనే ఎన్నికల ముందు వారు ప్రారంభించిన పథకం. 1,74,683 మంది విద్యార్థులకు కేవలం ఎన్నికలకు ఆరు నెలల ముందు అంటే ఆగష్టు నుంచి ఫిబ్రవరి వరకు మాత్రమే అమలు చేసిన కార్యక్రమం. వాస్తవానికి 70 శాతం అంటే 1,34,000 మంది విద్యార్థులకు మాత్రమే ఇది ఉపయోగపడింది. కానీ అమ్మ ఒడి కార్యక్రమం ద్వారా 7,01,145 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరేలా గౌరవ ముఖ్యమంత్రివర్యులు, వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు. మా కమిట్‌మెంటు కేవలం హైస్కూళ్లు మాత్రమే అయినప్పటికీ ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా దీనిని ఎక్స్‌టెండ్ చేయడం జరిగింది. దీనికోసం రూ.1151 కోట్లు కేటాయించడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా వారు ప్రవేశ పెట్టామని చెప్పింది మూడు లక్షల మందికి కాదు. అది 1,74,000 మందికి మాత్రమే. ఇంకా దీనికి చెల్లింపులు చేయలేదు. సుమారుగా ఏడున్నర కోట్ల రూపాయలు దీనికి ఖర్చయితే ఇంకా రెండున్నర కోట్ల రూపాయలు బిల్లులు పెండింగ్ ఉన్నాయి. అవి కూడా మేము చేయవలసిన అవసరముంటుంది.

అధ్యక్షా, గౌరవ సభ్యులు చింతల రామచంద్రారెడ్డి గారు చెప్పినట్లుగా మధ్యాహ్న భోజన పథకంలో బియ్యం నాణ్యత గురించి చెప్పారు. నాణ్యతను పెంచడం జరిగింది. సన్నబియ్యం ఇవ్వడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది. తదుపరి అక్షయపాత్ర అనే ఎన్‌జిఓ కూడా అర్బన్ ఏరియాల్లో ప్రవేశ పెట్టడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది. మిగతా స్కూళ్లల్లో కార్పొరేట్ ఏజెన్సీలకు ఈ మధ్యాహ్న భోజన పథకం అప్పజెప్పడం జరిగింది. ఎక్కడైతే నాణ్యత లోపించిందో, ఎక్కడైతే రుచికరంగా భోజనం పిల్లలకు ఇవ్వడం లేదో, ఎక్కడైతే వేడివేడిగా ఇవ్వాల్సి ఉన్న ఇవ్వకపోతే అలాంటి చోట్ల మేము కచ్చితంగా ఆ ఏజెన్సీలను రద్దు చేయడానికి కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ఏదేమైనప్పటికీ ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఏ మాత్రం ఇబ్బంది కలుగకుండా అమ్మఒడి కార్యక్రమాన్ని పకడ్బందీగా చేస్తున్నాం. It is a flagship programme of our Government. కచ్చితంగా దీనిని అమలు చేస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

MR.SPEAKER: Question No.373

ప్రైవేటు, కార్పొరేటు విద్యా సంస్థలలో విద్యా ప్రమాణాలు

ప్రశ్న నెం.373(123)

సర్వశ్రీ రాజన్నదొర పీడిక, బొత్స అప్పల నరసయ్య, బద్దుకొండ అప్పల నాయుడు, తెల్లం బాలరాజు– ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) ప్రభుత్వం విద్యా సంస్థల ఏర్పాటు కోసం ప్రైవేటు మరియు కార్పోరేషన్ సంస్థలను అనుమతిస్తుందా;

ఆ) సామాజిక బాధ్యత క్రింద ప్రైవేటు, కార్పోరేటు సంస్థలు పేదలకు కేటాయించిన సీట్ల సంఖ్య ఎంత ;

ఇ) ప్రైవేటు, కార్పోరేట్ విద్యాసంస్థలలో విద్యా ప్రమాణాల కంటే వాణిజ్య పోకడలు ఎక్కువగా ఉన్న విషయం కూడా వాస్తవమేనా;

ఈ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన విద్యా శాఖ మంత్రి (డా.ఆదిమూలపు సురేశ్) ః

అ) అవునండీ. పేరుగాంచిన సంస్థలు ప్రపంచ స్థాయి విద్యా సంస్థలను ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపినపుడు మాత్రమే అనుమతిని ఇవ్వడమవుతుంది.

ఆ) సామాజిక బాధ్యత క్రింద పేదలకు ఎటువంటి సీట్లను కేటాయించలేదు. అయితే, 2009, విద్యా హక్కు చట్టం ప్రకారం సమాజంలోని బలహీనవర్గాల వారికి ఎలిమెంటరీ విద్యా స్థాయిలో ఉచితంగా 25 శాతం సీట్లను అన్ని ప్రైవేటు పాఠశాలలు సమకూరుస్తాయని ఆశించడమయింది.

ఇ) ప్రైవేటు ఉన్నత విద్యాసంస్థలలో విద్యా ప్రమాణాలను కేంద్ర రెగ్యులేటర్లు అంటే యుజిసి, ఎఐసిటిఇ, అఖిల భారత వైద్య మండలి మున్నగునవి క్రమబద్ధం చేస్తున్నాయి. అవి విద్యా విషయంలో పెరుగుతున్న వ్యాపార ధోరణిని నియంత్రించి సరైన మార్గంలో ఉంచుతాయి.

ఈ) పాఠశాల విద్యను, ఉన్నత విద్యను క్రమబద్ధం చేయడానికి, వ్యాపార ధోరణిని నివారించడానికి, పాఠశాలలు, కళాశాలల్లో ఫీజులను క్రమబద్ధం చేయడానికి, విద్యా ప్రమాణాల నాణ్యతను పర్యవేక్షించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండు చట్టాలను తెస్తున్నది.

అధ్యక్షా, రెండవ ప్రశ్నకు సమాధానంగా సామాజిక బాధ్యత కింద పేదలకు ఎటువంటి సీట్లు కేటాయించలేదు. కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ కింద ఆదాయంలో రెండు శాతం ఖర్చు పెట్టాలి.

అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం School Education Regulatory and Monitoring Commission, Higher Education Regulatory and Monitoring Commission అని రెండు రకాలు చట్టాలను ఈ సభలో ప్రవేశ పెట్టడం జరిగింది.

మిస్టర్ స్పీకర్: శ్రీ పీడిక రాజన్నదొర గారూ... బొత్స అప్పల నర్సయ్య గారూ... బడ్డుకొండ అప్పలనాయుడు గారూ....

(గౌరవ సభ్యులు సభలో లేరు)

విజయనగరం జిల్లా సభ్యులందరూ ముందుగా అనుకుని సభకు రాలేదా?

(ట్రైన్ లేటు అని అధికార పక్ష సభ్యులు అన్నారు)

తెల్లం బాలరాజు గారూ....

శ్రీ తెల్లం బాలరాజు **(SRI TELLAM BALARAJU)**(పోలవరం):అధ్యక్షా, ఈరోజు కార్పోరేట్ కాలేజీలో చాలా మంది పేద విద్యార్థులు చదువుకుంటున్నారు. ఎందుకంటే ఉన్నతమైన చదువులు చదవాలని, మంచి ఉద్యోగం కావాలని, కూలీకి వెళ్లేవాళ్లు కూడా తమ పిల్లల్ని ప్రైవేటు స్కూళ్లల్లో చదివిస్తున్నారు. కానీ పాఠశాలల్లో, కాలేజీల్లో సరైన సదుపాయాలు కూడా ఉండటం లేదు. కనీసం విద్యా ప్రమాణాలు కూడా పాటించడం లేదు. ప్లేగ్రౌండ్ గానీ, సరిపడినన్ని అనుకూలమైన రూములు కూడా మెయింటెయిన్ చేయడం లేదు. ప్రైవేటు విద్య ఒక వ్యాపారం లాగా ఉంది. జలగల్లాగా పేదల రక్తం తాగుతున్నారు. అందుకనే ప్రైవేటు స్కూళ్లు, కాలేజీల్లో ప్రత్యేకమైన నియంత్రణ ఉండాలి. అలాగే ఫీజులు కూడా వాళ్ల ఇష్టానుసారంగా పెంచుకుంటూ వెళుతున్నారు. ఆ రకంగా ఉంది కాబట్టి ప్రైవేటు విద్యాసంస్థల మీద ప్రత్యేకంగా దృష్టి సారించి అక్కడ చదువుకునే పిల్లలకు కూడా విద్యా హక్కు చట్టం ప్రకారం 25 శాతం రిజర్వేషన్ కూడా కల్పించాలని ఉన్నా కూడా ఏ స్కూలు గానీ, ఏ కాలేజీగానీ పాటించడం లేదు కాబట్టి వాటి మీద ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

ఉ 9.40

డా. గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి**(DR. GOPIREDDY SRINIVASA REDDY)**(నరసరావుపేట): అధ్యక్షా ఈరోజు విద్యను మొత్తం వ్యాపారం చేయడాన్ని మనం చూస్తున్నాం. చాలా బాధగా ఉంది. ఎల్‌కేజీకి దాదాపు పాతికవేల నుంచి లక్ష రూపాయల వరకు ఫీజులను వసూలు చేసే విద్యాసంస్థలు చాలా ఉన్నాయి. కాబట్టి దీనిని తప్పకుండా నియంత్రణ చేయాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా ఈరోజు చిన్నచిన్న అపార్ట్‌మెంట్లలో కూడా గాలి, వెలుతురు లేకుండా, ప్లేగ్రౌండ్ లేకుండా ఎన్నో స్కూల్స్ నడుస్తున్నాయి. వీటికి పర్మిషన్స్ ఏ విధంగా లభిస్తున్నాయో ప్రభుత్వం ఆలోచించాలి. తప్పకుండా వీటిమీద చర్యలను తీసుకోవాల్సిన అవసరం ఉంది. చాలా మంది పిల్లలు ఇవాళ ప్లేగ్రౌండ్స్ లేకుండా,

all-round development of the child లేకుండా, కేవలం విద్యను బట్టీపట్టించడం, మార్కులు తీసుకురావడం చేస్తున్నారు తప్ప ప్రైవేటు విద్యాసంస్థల్లో మరొకటి లేదు. ఇవాళ కార్పొరేట్ విద్యా సంస్థలు వచ్చి రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యను ఏ విధంగానైతే పూర్తిగా నాశనం చేశాయో అవే విద్యాసంస్థలు స్కూల్ ఎడ్యుకేషన్‌ను కూడా నాశనం చేసే కార్యక్రమాలు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొన్ని వేల స్కూల్స్‌ను పెట్టి స్టడీ మెటీరియల్‌ను పబ్లిష్ చేసి, అన్ని స్కూల్స్‌కి ఆ స్టడీ మెటీరియల్‌ను ఇచ్చేసి, దానిని బట్టీ పట్టించి పిల్లలకు చదువు చెప్పిస్తున్నారు తప్ప, ఎక్కడా పిల్లల్లో ఉన్న ఆలోచనా శక్తిని పెంపొందించే విధంగా ఎడ్యుకేషన్ లేదనేది వాస్తవమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఇంకొక ముఖ్యమైన విషయమేమంటే రెసిడెన్షియల్ పాఠశాలలు. ప్రభుత్వం తరఫున ఏ ఒక్క ప్రైవేట్ స్కూల్స్‌కు కూడా రెసిడెన్షియల్ విధానానికి పర్మిషన్స్ లేవు. ఈరోజు ఎక్కడికక్కడ వీళ్లు రెసిడెన్షియల్ హాస్టల్స్‌ని ఏర్పాటు చేస్తున్నారు. వాస్తవంగా కేవలం ప్రభుత్వానికి సంబంధించిన స్కూల్స్‌కు మాత్రమే పర్మిషన్ ఉంది. అలా కాకుండా ప్రైవేటు స్కూల్స్ వాళ్లు విపరీతంగా రెసిడెన్షియల్ హాస్టల్స్‌ను ఓపెన్ చేసి విపరీతంగా ఫీజులను కలెక్ట్ చేస్తున్నారు. వీళ్లకు ప్రభుత్వం నుంచి ఎటువంటి పర్మిషన్స్ లేవు. ప్రైవేటు రెసిడెన్షియల్ స్కూల్స్‌కు ప్రభుత్వం నుంచి పర్మిషన్ లేకపోయినా, ఇష్టం వచ్చినట్లు ఆన్‌రోల్ మాత్రం వేరే స్కూల్ పేరు రాసుకుంటున్నారు, వాళ్ల ఇష్టం వచ్చినట్లు విద్యా సంస్థలను రన్ చేస్తున్నారు. తప్పకుండా దీని మీద కఠిన చర్యలను తీసుకోవాలి. ఈ సందర్భంలో ఒక ఇన్సిడెంట్ గురించి సభకు తెలియజేయాల్సిన అవసరం ఉంది. గుంటూరులో చైతన్య కళాశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి తల్లిదండ్రులు ప్రకాశం జిల్లాలో నివసిస్తుంటే, కేవలం ఈ అబ్బాయిని చదివించడం కోసం గుంటూరు వచ్చి, ఈ అబ్బాయిని హాస్టల్లో చేర్చి వాళ్లు బయట చిన్న వ్యాపారం చేసుకుంటూ బడ్డీ కొట్టు పెట్టుకుని జీవనం కొనసాగిస్తున్నారు. ఆ పిల్లవాడికి మూడు రోజులు నుంచి జ్వరం తగులుతుంటే ట్రీట్‌మెంట్ చేయించక ఒక ఆర్ఎంపి డాక్టర్ దగ్గర వైద్యం చేయించారు. మూడు రోజులు తర్వాత ఆ తండ్రి స్కూల్‌కి వెళ్లితే ఆ పిల్లవాడు చనిపోయాడు. ఏ మాత్రం బాధ్యత లేకుండా శవాన్ని తీసుకొచ్చి రోడ్డు మీద పడేసి, కనీసం తల్లిదండ్రులను బంధువులను కూడా స్కూల్‌లోకి రానివ్వకుండా నివారించడం జరిగింది. మేము ప్రజాప్రతినిధులందరం వెళ్లి మాట్లాడితే అర్థరాత్రి 12 గంటల తర్వాత బాడీని హ్యాండోవర్ చేశారు. ఇంకా బాధాకరమైన విషయమేమంటే ఆ పిల్లవాడు చనిపోయిన రెండు నెలల తర్వాత అతని తల్లిదండ్రులు కూడా ఆత్మహత్య చేసుకున్నారు. ఇద్దరు కూడా ఆ పిల్లవాడి స్మృతులను గుర్తు చేసుకుని మాకెందుకు ఈ జీవితం అని తల్లిదండ్రులు ఇద్దరు కూడా ఆత్మహత్య చేసుకున్నారు. ఇది చాలా బాధాకరమైన విషయం. తప్పకుండా ప్రైవేటు స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణ చేసేందుకు, ప్రభుత్వం కఠిన చర్యలను తీసుకోవాలి. ఫీజుల నియంత్రణ, రెసిడెన్షియల్ విధానంలో పద్ధతులను కూడా మార్చాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ కొఠారి అబ్బయ్య చౌదరి (SRI KOTHARI ABBAYYA CHOWDARY) (దెందులూరు): అధ్యక్షా అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలను తెలుపుతున్నాను. ఈరోజు మన రాష్ట్రంలో ప్రైవేటు

స్కూల్స్ రాజ్యమేలుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు రోజురోజుకు దిగజారిపోతున్నాయి. ఇదంతా గత ప్రభుత్వాలు స్కూల్స్ మీద ఫోకస్ చేయకపోవడం వలన ఈ పరిస్థితి వచ్చింది. నేను నా నియోజకవర్గంలో సుమారు 30 స్కూల్స్‌కు పైగా విజిట్ చేశాను. ఆ సందర్భంలో నేను చాలా బాధాకరమైన విషయాలను గుర్తించాను. రెండు రూముల్లో 300 మంది పిల్లలు చదువుకుంటున్న వైనాన్ని గుర్తించాను. అదేవిధంగా బాత్ రూములు లేక టీచర్లు ప్రక్కింటికి వెళ్లి బాత్‌రూమ్స్‌ని వాడుకుంటున్న వైనాన్ని కూడా చూస్తున్నాము. ఇలాగే కాకుండా జగన్ మోహన్‌రెడ్డిగారు పాదయాత్ర సందర్భంలో ఎంతో మంది పిల్లలు మేము చదువుకోలేకపోతున్నామని, తల్లిదండ్రులు కూడా వచ్చి మేము చదివించలేకపోతున్నామని చెప్పిన నేపథ్యంలో జగన్ మోహన్‌రెడ్డిగారు అమ్మఒడి లాంటి అద్భుతమైన పథకాన్ని తీసుకురావడమే కాకుండా ఈ స్కూల్స్‌ని ఇప్పుడు ఫొటో తీసి రెండు సంవత్సరాల తర్వాత ఆ స్కూల్స్ రూపు రేఖలను మారుస్తామని చెప్పడం జరిగింది. నా తరపున గౌరవ మంత్రిగారిని, గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరేది ఒక్కటే. వేరే దేశాలలో అయితే స్కూల్స్‌కు రేటింగ్ విధానం ఉంటుంది. ఈ స్కూల్ ఎక్స్‌లెంట్‌గా ఉందని, ఈ స్కూల్ గుడ్‌గా ఉందని, ఈ స్కూల్ పూర్‌గా ఉందని, ఎడ్యుకేషన్ సిస్టంలోనే కాదు ఫెసిలిటీస్‌తో కలుపుకుని రేటింగ్ విధానం ఉంటుంది. అదే రేటింగ్ విధానాన్ని మన గవర్నమెంట్ స్కూల్స్‌లో, ప్రైవేటు స్కూల్స్‌లో కూడా తీసుకొచ్చినట్లయితే బాగుంటుంది. గవర్నమెంటు స్కూల్స్‌లో ఎక్స్‌లెంట్ అని ఉన్నప్పుడు ఆ స్కూల్స్‌కు పిల్లల్ని ఎక్కువగా చేర్చడానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా చేయాల్సిందిగా గౌరవ మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను.

డా.ఆదిమూలపు సురేశ్ (DR. AADIMULAPU SURESH): అధ్యక్షా రాష్ట్రంలో విద్యా సంస్థలను వ్యాపార దృష్టితో కాకుండా సేవా దృక్పథంతో నిర్వహించేలా సామాన్యుడికి సైతం నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చూడాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇదే ఆలోచన చేసి, చాలా సుదీర్ఘంగా ఆలోచించి మనం ప్రవేశపెట్టిన చట్టాలు, ఇప్పుడు గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానం చెబుతాయి. ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా నియంత్రణ పర్యవేక్షణ కమీషన్‌ని ఏర్పాటు చేసే ఈ చట్టంలో, ఇప్పుడు చెప్పిన అంశాలన్నీ, చౌదరిగారు చెప్పినట్లుగా రేటింగ్ కానివ్వండీ, గ్రేడింగ్ కానివ్వండీ, హాస్టల్స్‌లో ఆత్మహత్యలు చాలా ఎక్కువగా ఉంటున్నాయి, వీటి మీద ఇంతవరకు సరైన నియంత్రణ లేదు. ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో రెసిడెన్షియల్ హాస్టల్స్ సపరేట్‌గా ఉన్నాయి. దాని గైడ్‌లైన్స్ గురించి అధికారులను అడిగితే కనబడలేదు. తప్పకుండా, జూనియర్ కళాశాలల్లో రెసిడెన్షియల్ హాస్టల్స్ ఉన్నాయో వాటిని నియంత్రించే విధంగా ఖచ్చితంగా రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌ని, చట్టంలో పొందుపరిచే అంశాలను పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను. తర్వాత గౌరవ సభ్యులు బాలరాజుగారు చెప్పినట్లు నియంత్రణ పర్యవేక్షణ లోపించింది. చాలా చోట్ల నాణ్యత అనే ముసుగులో ఫీజులను ఇబ్బడిముబ్బడిగా వసూలు చేస్తున్న పరిస్థితిని మనం చూస్తున్నాము. పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఉదాహరణకు విజయవాడలో నలందా స్కూల్ ట్యూషన్ ఫీజు రూ.20 వేలు, అడ్మిషన్ ఫీజు రూ.20 వేలు, యూనిఫామ్ రూ.7 వేలు,

text books Rs.6000/- మొత్తం రూ.63 వేలు for LKG, UKG. When it comes to Primary One lakh. When it comes to High School Rs.1,32,000. ఇట్లా చెప్పుకుంటుపోతే చాలా ఉన్నాయి. గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్న ఏమంటే, కార్పొరేట్ ప్రైవేటు విద్యా సంస్థల్లో ప్రమాణాలను ఏ విధంగా కంట్రోల్ చేస్తారని అడిగారు. ఇక్కడ కార్పొరేట్ ప్రైవేటు విద్యా సంస్థలు అంటే సింగిల్ మేనేజ్‌మెంట్ మల్టిపుల్ స్కూల్స్, సింగిల్ మేనేజ్‌మెంట్ సింగిల్ స్కూల్, లో–బడ్జెట్ స్కూల్. ఈ విధంగా we can grade it. ఉదాహరణకు భాష్యం, శ్రీచైతన్య, నారాయణ, ఆదిత్య, విజయవాడ రవీంద్ర భారతి, నెల్లూరు రవీంద్రభారతి, అక్షర, నలంద ఒక్కొక్కరికి రెండొందల తొంబై, నూట ఇరవై ఆరు, నూట ఎనబై ఎనిమిది, యాభైమూడు, ఇరవై ఆరు, నూట ముప్పై స్కూల్స్ ఉన్నాయి. వీటిలో మౌలికవసతుల కల్పన ఏ విధంగా ఉంది? అడ్మిషన్స్ ప్రొసీజర్ ఏ విధంగా ఉంది? మనకు చట్టాలు చాలా ఉన్నాయి. G.O.No.42, 44, 1 ప్రకారం స్కూల్ ప్రెమిసెస్‌లో text books అమ్మడం నిషిద్ధం, ఫీజుల స్ట్రక్చర్ ఈ విధంగా ఉండాలి, డిస్ట్రిక్ట్ రెగ్యులేటరీ కమీషన్‌ని ఒకటి ఏర్పాటు చేసుకోవాలి, మౌలిక వసతులు ఈ విధంగా ఉండాలి, టీచర్స్ ఈ రేషియోలో ఉండాలి, వారికొచ్చిన మొత్తం ట్యూషన్ ఫీజుల్లో అధిక శాతం టీచర్ల జీతాలకు ఖర్చు పెట్టాలి, కేవలం ఐదు శాతం మాత్రమే మేనేజ్‌మెంటు ఇంప్రూవ్‌మెంటుకు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కి, బిల్డింగ్స్ కొరకు పెట్టుకోవాలని గైడ్‌లైన్స్ ఉన్నాయి. కానీ అవి ఏవీ అమలులో లేవు. వీటి గురించి, విద్యార్థుల భవిష్యత్తు గురించి, ఫీజుల నియంత్రణ గురించి, వారికి జరుగుతున్న అన్యాయాల గురించి పోరాడాలంటే తల్లిదండ్రులు లేక విద్యార్థి సంఘాలు పోరాడాలి. విద్యార్థి సంఘాలకు అలవికావడం లేదు. అధికారుల దృష్టికి తీసుకొస్తే రాతపూర్వకంగా రిప్రజెంటేషన్ ఇవ్వండి లేక మా దృష్టికి తీసుకొస్తే మేము చేస్తాం. ఈ విధంగా there is no proper redressal mechanism available. That is the main flaw in this whole system. దానికి సమాధానమే ఈ రోజు ఈ పాఠశాల విద్యా నియంత్రణ మరియు పర్యవేక్షణ కమీషన్.

ఉ 9.50

ఈరోజు దానికి సమాధానమే ఈ పాఠశాల విద్యా నియంత్రణ, పర్యవేక్షణ కమీషన్. We are bringing everything under one umbrella. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయల కల్పనలో ఏమైనా ఇబ్బందులుంటే వాటిని సత్వరమే పరిష్కరించడానికి అవకాశం ఉంటుంది. కొన్ని స్కూల్స్ పేర్లు పెడతాయి. ఈ.టెక్నో స్కూల్స్, లేకపోతే ఐ.ఐ.టి., కాన్సెప్ట్ స్కూల్స్, ఒలంపియాడ్ స్కూల్స్ ఇలాంటి బోర్డులు గతంలో పెట్టుకున్నారు కానీ, ఇలాంటి బోర్డులు పెట్టడం నిషిద్ధం. ఇలాంటి బోర్డులు పెట్టకూడదు. Under Section 8 (1) of G.O.Ms.No. 1. ప్రకారం నియంత్రణ అనేది లేదు.

MR. SPEAKER: You go for restriction for that..........

డా.ఆదిమూలపు సురేశ్ (DR. AADIMULAPU SURESH): Sir, We will have definitely anxiety and then my attempt here is to tell to the Hon'ble Members that, comprehensive solution for all these problems. గౌరవ సభ్యులు సామాజిక బాధ్యత లేదని

చెబుతున్నారు. There is nothing like Social Responsibility. Social Responsibility క్రింద వారు ఇంత ఖర్చుపెట్టాలనే నిబంధన ఏదీ లేదు. ఆ విధంగా చూస్తే, they have made Private Universities Act. వాళ్లు గత ఐదు సంవత్సరాల కాలంలో చేసింది ప్రైవేట్ యూనివర్సిటీస్ యాక్ట్ మాత్రమే. కానీ, ఆ విధంగా దేశంలో మరెక్కడా లేదు. ఇలాంటివాటికి ఈ సమాధానం వర్తిస్తుంది. అందులో టీచర్ల ఎడ్యుకేషన్ కానివ్వండి, Student assessment, పరీక్షా విధానం, అధ్యాపకుల అర్హతలు, బోధన, బోధనేతర పద్ధతులు సరిగ్గా అమలు కావాలంటే ఈ చట్టం రావాలనే ఉద్దేశంతో తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు, రాష్ట్ర ప్రజలందరూ ఎదురుచూస్తున్నారు. Even before passing this Act, ఈ ఫీజులు కంట్రోల్‌లోకి వస్తున్నాయి. పేపర్లల్లో కూడా కథనాలు ఈ యాక్ట్ అందుబాటులోకి రాకముందే వస్తున్నాయి. ప్రకాశం జిల్లా ఎడిషన్‌లో వచ్చింది. ఏమనంటే, "ఫీజు జులుంకు కళ్లెం", "విద్యా వ్యాపారానికి ముక్కుతాడు" Such is the power of this Act. గత ప్రభుత్వ పాలకులకు అటువంటి ఆలోచన రాలేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా చక్కగా ప్రతి అంశాన్ని ఈ చట్టం ఏదైతే ఉందో, We will go for discussion when this Bill is introduced. మధ్యాహ్నం సభ ముందు పెట్టబోయే బిల్లుపై చర్చ సందర్భంగా పూర్తిస్థాయిలో నేను చెప్పడం జరుగుతుంది. But, as of now, the one point solution for all these problems is this Act.

శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి (SRI KATASANI RAMBHUPAL REDDY)(పాణ్యం): స్పీకర్ సార్, విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి డిపాజిట్స్ వసూలు చేసిన స్కూల్స్ ఉన్నాయి, సార్. వాటి మీద యాక్షన్ తీసుకోమని చెప్పండి.

మిస్టర్ స్పీకర్: చేద్దాం. మధ్యాహ్నం సభ ముందు బిల్లు రాబోతుంది. ఆ బిల్లుకు సంబంధించిన చర్చ సందర్భంగా సభ్యులు, those who are theoretic participate in that Bill, let them come in that form, please........

Yes, LAQ No. 372

రాష్ట్రంలో పాఠశాలల మూత

ప్రశ్న నెం. 372 (125)
శ్రీ చిర్ల జగ్గిరెడ్డి– ఎమ్మెల్యే.
గౌరవనీయులైన విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో 6000 ప్రభుత్వ పాఠశాలలను మూసివేసిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, అందుకు గల కారణాలు ఏమిటి;

ఇ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

గౌరవ విద్యా శాఖ మంత్రి (డా. ఆదిమూలపు సురేశ్) :

అ) లేదండి. **835** పాఠశాలలను మాత్రమే మూసివేయడమైనది మరియు **1436** పాఠశాలలను విలీనం చేయడమయింది.

ఆ) ప్రాథమిక విద్యను పటిష్టపరిచి, వనరులను గరిష్టంగా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ప్రాథమిక పాఠశాలల క్రియాత్మక ఏకీకరణను ప్రభుత్వం చేపట్టింది. దీనిలో భాగంగా గ్రామ పంచాయతీని ఒక యూనిట్‌గా తీసుకుంటూ, ఆదర్శ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటుచేయడమయింది. ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులను మాత్రమే విలీనం చేయడమయింది మరియు బోధన పోస్టులను గానీ లేదా బోధనేతర పోస్టులను గానీ రద్దు చేయలేదు. పాఠశాలల క్రియాత్మక ఏకీకరణ కారణంగా విద్యను అభ్యసించే అవకాశాన్ని ఏ విద్యార్థి కోల్పోలేదు.

ఇ) ప్రభుత్వం చేసిన ప్రత్యేక ప్రయత్నాల వల్ల విద్యార్థులు నమోదైన చోట మూసివేసిన పాఠశాలలను తిరిగి ప్రారంభించడమవుతున్నది.

డా.ఆదిమూలపు సురేశ్ **(DR. AADIMULAPU SURESH)**: మొదటి ప్రశ్నకు సమాధానం ''లేదండి''. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు **835** పాఠశాలలను మూసివేయడమైనది. విలీనం పేరిట కుడా మరో **1436** పాఠశాలలను కూడా గత ప్రభుత్వ హయంలో విలీనం చేయడం జరిగింది.

శ్రీ ఏలూరి సాంబశివరావు: అధ్యక్షా, ఈ ప్రశ్న నెంబర్. **134 (124)** ఉంది.

మిస్టర్ స్పీకర్: యూనియన్ గవర్నమెంట్ నుంచి ఇరిగేషన్ మినిస్టర్ గారు రాష్ట్రానికి వచ్చారు. ఆయనతో **accompany** అయ్యారు. అందుకే ఈ క్వశ్చన్‌తో పాటు మరొక క్వశ్చన్ ఈరోజున ఉన్నాయి. అందుకే రెండు ప్రశ్నలను పోస్ట్‌పోన్ చేయమని ఇరిగేషన్ మినిస్టర్ గారు రిక్వెస్ట్ చేశారు. అందుకే పిలవలేదు. **134(124) is postponed**.

డా.ఆదిమూలపు సురేశ్ **(DR. AADIMULAPU SURESH)**: రెండవ ప్రశ్నకు సమాధానంగా ప్రాథమిక విద్యను పటిష్టపరిచి, వనరులను గరిష్టంగా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ప్రాథమిక పాఠశాలల క్రియాత్మక ఏకీకర ప్రాథమిక విద్యను పటిష్టపరిచి, వనరులను గరిష్టంగా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ప్రాథమిక పాఠశాలల క్రియాత్మక ఏకీకరణను గత ప్రభుత్వం చేపట్టింది. దీనిలో భాగంగానే గ్రామ పంచాయతీని ఒక యూనిట్‌గా తీసుకుని, ఒక మోడల్ పాఠశాలలను ఏర్పాటుచేయాలనే ఉద్దేశంగా గత ప్రభుత్వం ఆ కాన్సెప్ట్‌లో ముందుకుపోయింది. **Merger, closure** అనేటువంటి రకరకాల పేర్లతో గత ప్రభుత్వ హయంలో ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం జరిగింది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన ప్రత్యేక ప్రయత్నాల వలన విద్యార్థుల హాజరు శాతం తగ్గినచోట్ల, మూసివేసిన ఆయా పాఠశాలలను తిరిగి ప్రారంభించడానికి కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందనేది మూడవ ప్రశ్నకు సమాధానం. అందుకు

అనుగుణంగానే చిత్తూరు జిల్లాలో, We have re-opened ten Schools. I will give those details to the Hon'ble Members. Any other supplementary, I will reply for that, Sir.

శ్రీ చిర్ల జగ్గిరెడ్డి (SRI CHIRLA JAGGIREDDY)(కొత్తపేట): నమస్కారం అధ్యక్షా. పూజ్య బాపూజీ చెప్పినట్టుగా ఈ దేశం భవిష్యత్తు, ఈ రాష్ట్రం భవిష్యత్తు ఎక్కడో పార్లమెంట్‌లోనో లేదా ఇలా జరుగుతున్న అసెంబ్లీలోనో లేదు. ఈ దేశం, ఈ రాష్ట్రం భవిష్యత్తు పాఠశాల తరగతి గదుల్లో ఉందనే మాట చెప్పారు. దానికి భిన్నంగా తెలుగుదేశం పార్టీ చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వంలో ఉండింది. గత ఐదు సంవత్సరాల కాలంలో అనేక ప్రభుత్వ పాఠశాలలను, మూసివేసే కార్యక్రమాన్ని చేశారు. ముఖ్యంగా నా నియోజకవర్గంలోనే సుమారు 120 సంవత్సరాల పైబడి చరిత్ర కల్గిన స్కూల్‌ను ఎన్ని లెటర్లు పెట్టినప్పటికి కూడా, మా మాట పట్టించుకోకుండా, వినకుండానే ఆ స్కూల్‌ను గత ప్రభుత్వం మూసివేసింది. ముఖ్యంగా ఈ రాష్ట్రంలో 44 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలున్నాయి, అందులో సుమారు 30 లక్షలకు పైగా విద్యార్థినీవిద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అలాగే, ఒకసారి దేశ వ్యాప్తంగా అక్షరాస్యత 72.98శాతం ఉంటే, మన రాష్ట్రంలో 67.38శాతం మాత్రమే ఉంది. అలాగే డ్రాపౌట్స్ కూడా విపరీతంగా పెరుగుతున్న ఈ తరుణంలో ఈ స్కూల్స్‌ను రక్షించాల్సిన ప్రభుత్వాలే చంద్రబాబునాయుడుగారి టైమ్‌లో కొంత మంది కుమ్మక్కయ్యారు. ముఖ్యంగా అప్పుడు మంత్రివర్యులు, శ్రీ పి. నారాయణ గారు ఉన్నారు. వారికి ఏమైనా నారా చంద్రబాబునాయుడుగారు కమిట్‌మెంటే ఇచ్చారేమో మాకు తెలియదు గానీ ముఖ్యంగా వారి గురించే ప్రభుత్వ పాఠశాలలను ఒక పథకం ప్రకారం నిర్వీర్యం చేశారనే విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ముఖ్యంగా "కంచే చేను మేయడం అంటే ఇదే". ఏదైతే వారు ప్రత్యేక హోదాను పోలవరం కమీషన్ కోసం గత ప్రభుత్వం తాకట్టు పెడితే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న విద్యా వ్యవస్థను, చిన్న, మధ్య తరగతి విద్యార్థుల భవిష్యత్తును నారా చంద్రబాబునాయుడుగారు, నారాయణ విద్యా సంస్థలకు ధారాదత్తం చేశారనే విషయాన్ని ఈ సందర్భంగా నేను మీద్వారా మనవి చేస్తున్నాను. Rationalization పేరుతో మోడల్ స్కూల్స్ ఏర్పాటు జరుగుతుందని గత ప్రభుత్వం చెప్పడం జరిగింది. ఆ విధంగా వారు ఎన్ని మోడల్ స్కూల్స్‌ను ఏర్పాటుచేసి, ఎంత మంది విద్యార్థులను వాటిల్లో చేర్పించే ప్రయత్నం చేశారు, ఏ మేరకు డ్రాపౌట్స్ శాతాన్ని తగ్గించగలిగారో తెలియజేయవల్సిందిగా నేను మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. అదేవిధంగా ఎన్ని ప్రభుత్వ పాఠశాలలను గత ప్రభుత్వ హయాంలో మోడల్ స్కూల్స్‌గా తీర్చిదిద్దగలిగారో కూడా గౌరవ మంత్రి గారు తెలియజేయాలని కోరుతున్నాను. అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ప్రారంభిస్తామని కూడా చెప్పడం జరిగింది. కానీ, ఎక్కడ కూడా ఇంగ్లీషు మీడియం స్కూల్స్‌ను ఏర్పాటుచేసిన దాఖలాలు కనిపించడం లేదు. సరైన faculty ఇచ్చిన దాఖలాలు కూడా గతంలో కనిపించలేదు. డ్రాపౌట్స్ శాతం పెరిగినప్పుడు ప్రభుత్వం తీసుకోవల్సిన చర్యల్లో భాగంగా కూడా గత ప్రభుత్వం చర్యలు ఏమి తీసుకోలేదు. చంద్రబాబునాయుడుగారి హయాంలో వారు చేసిన పని ఏమిటంటే, "మధ్యాహ్న భోజన పథకాన్ని" ఒక

కాంట్రాక్ట్ పద్ధతిలో ఎవరికో ఇస్తామని చెప్పారు. మధ్యాహ్న భోజన పథకంలో మీకు ఇంత శ్రద్ధ ఎందుకు వచ్చిందని మేం భావిస్తే, దానికి కూడా అక్కడ ఉన్నటువంటి ఎవరైతే విద్యార్థులున్నారో, వాళ్ల మీద ఉన్నటువంటి శ్రద్ధ కాదు, కాంట్రాక్టర్ మీద ఉన్న శ్రద్ధ మూలంగానే, కాంట్రాక్టర్లకు ఆ అంశాన్ని అప్పజెప్పిన తరువాత అక్కడ కోడిగుడ్లకు బదులు బల్లి గుడ్లను ఇచ్చే విధంగా గత ప్రభుత్వం నాణ్యత లేని ఫుడ్ విద్యార్థులకు ఇవ్వడం వల్లే, డ్రాపౌట్స్ శాతం కూడా స్కూల్స్‌లో పెరిగిందనే విషయాన్ని ఈ సందర్భంగా సభ దృష్టికి మీద్వారా తీసుకువస్తున్నాను. డా. రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ట్రిపుల్ ఐ.ఐ.టి.వంటి మంచి ప్రతిష్ఠాత్మకమైన విద్యాసంస్థలను పట్టుకొస్తే, వాటిని ఆత్మహత్యలకు నిలయాలుగా గత ప్రభుత్వ హయంలో చేశారు. వీటన్నింటిలో ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. వాస్తవంగా పిల్లలకు వేసవి సెలవులు వచ్చిన తర్వాత విద్యార్థులు మళ్లీ స్కూల్స్‌కు వెళ్లాలంటే, కొంచెం బెంగ ఉంటుంది. కానీ, ఈరోజు ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో పేరెంట్స్‌కు ఫీజు సిక్ పట్టే పరిస్థితి ఉంది. స్కూల్స్‌లో విపరీతంగా ఫీజులు పెరిగిపోవడం వల్ల ఇవాళ వారు తమ పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేని పరిస్థితిలో తల్లిదండ్రులున్నారు. వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత వారు తీసుకున్న మంచి నిర్ణయం ఒకటి ఉంది. మీ పిల్లలను స్కూల్ నందు చేరిస్తే ఫీజు కట్టాల్సి ఉంటుంది, కానీ, మీ పిల్లలను స్కూల్‌కు పంపితే తల్లిదండ్రులకు ఫీజు కట్టేటటువంటి మొట్టమొదటి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం అన్న విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేసుకుంటూ, గతంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని మోడల్ స్కూల్స్‌ను ఏర్పాటుచేశారు, అలాగే డ్రాపౌట్స్ శాతాన్ని అందుకు తగ్గట్టుగా ఎందుకు తగ్గంచలేకపోయారనే విషయాల మీద గౌరవ మంత్రి గారు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. అలాగే, మా నియోజకవర్గ పరిధిలోని ఆలమూరులో సుమారుగా **120** సంవత్సరాలు, **130** సంవత్సరాల చరిత్ర కల్గిన స్కూల్‌ను గత ప్రభుత్వం మూసివేసింది. ఇప్పుడు నాలుగు కిలోమీటర్ల దూరం విద్యార్థులు నడిచి స్కూల్‌కు వెళ్లుతున్నారు. అటువంటి స్కూల్స్‌ను మళ్లీ తెరిచే కార్యక్రమం ఏమైనా ఉందో, లేదో గౌరవ మంత్రి గారు చెప్పాలి. గత ప్రభుత్వం చేసిన తప్పులను మళ్లీ సరిచేస్తున్న విధానంలో జగన్మోహన్‌రెడ్డి గారు పయనిస్తున్నారు కనుక వీటన్నింటినీ మళ్లీ తెరవాలని చెప్పి ఈ సందర్భంగా నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి**(SRI CHINTHALA RAMACHANDRA REDDY)**: అధ్యక్షా, ఇప్పుడు మన గౌరవ ముఖ్యమంత్రి గారు "అమ్మఒడి" అనే కార్యక్రమాన్ని ప్రారంభించిన తర్వాత ఈరోజున స్కూల్స్‌కు వెళ్లే విద్యార్థుల హాజరు శాతం గణనీయంగా పెరగడం గ్రామాల్లో స్పష్టంగా కనబడుతోంది. దానికి అనుగుణంగా గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో మూసివేసిన పాఠశాలలను తిరిగి పున:ప్రారంభించాలని తమ ద్వారా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. గత శాసనసభలో కూడా నేను సభ్యుడిగా ఉన్నాను. పలుమార్లు మా చిత్తూరు జిల్లా జిల్లా విద్యాశాఖాధికారి గారికి, తరువాత ప్రభుత్వానికి కూడా ఆ విషయంలో అనేక లేఖలు వ్రాయడం జరిగింది కానీ

స్పందనలేదు. గత (ప్రభుత్వ హయాంలో స్కూల్స్‌లో విద్యార్థుల సంఖ్య తగ్గిందనే నెపంతో వాటిని మూసివేశారు. ఆ విధంగా మూసివేసిన పాఠశాలలను తిరిగి తెరిపించాలని నేను అనేకమార్లు గత (ప్రభుత్వాన్ని కోరినప్పటికీ కూడా అందుకు అనుగుణంగా స్పందించలేదు. కాబట్టి, తమ ద్వారా ఈ (ప్రభుత్వానికి నేను మనవి చేసేదేమిటంటే, ఎక్కడైతే విద్యార్థుల హాజరు శాతం ఎక్కువగా ఉన్నా, ఏయే స్కూల్స్‌నైతే గతంలో మూసివేసినారో, వాటిని తిరిగి తెరిపించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. ఎందుకంటే, "అమ్మఒడి" కార్య(క్రమాన్ని మన (ప్రభుత్వం (ప్రతిష్టాత్మంగా (పారంభించి అమలుచేస్తుంది. ఆ కార్య(క్రమానికి (గామాల్లో అన్యూహ్యమైన స్పందన వస్తోంది. కచ్చితంగా మా (గామంలో స్కూల్ ఓపెన్ చేయాలి, మూసివేసిన స్కూల్‌ను తిరిగి ఓపెన్ చేయించమని (ప్రజలు మేం (గామాలకు వెళ్లినప్పుడు కోరుతున్నారు. నాకే కాకుండా సంబంధిత శాసనసభ్యులకు కూడా (ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. దాన్ని మం(త్రి గారు పరిశీలించాలని చెప్పి మీ ద్వారా కోరుతున్నాను.

ఉ 10.00

డా.ఆదిమూలపు సురేశ్ **(DR. AADIMULAPU SURESH)**: అధ్యక్షా, గత (ప్రభుత్వ ఉత్తర్వులు, జి.ఓ.ఎం.ఎస్.నం.29 పాఠశాల విద్య శాఖ తేది:22-05-2017 Rationalization of Schools, posts and staff under various managements, Government Zilla Parishads, Mandal Parishads జారీ చేసింది. దాని (ప్రకారం, రేషనలైజేషన్ పేరుతో (ప్రాథమిక, (ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలను క్లోజ్ చేసే (ప్రక్రియను చేపట్టడం జరిగింది. కానీ ఆశించిన ఫలితాలు రాకపోగా, ఆయా పాఠశాలల భవనాలు, స్థలాలను ఏమి చేయాలన్న ఆలోచన కూడా చేయలేదు. అధ్యక్షా ఆ భవనాలను అంగన్‌వాడీ కేం(ద్రాలుగా ఉపయోగించుకోవడం జరుగుతుందని చెప్పారు. వాటిలో ఎన్ని స్కూల్ బిల్డింగ్స్‌ను ఉపయోగిస్తున్నారు, ఎన్నిచోట్ల సంఘ వ్యతిరేక కార్య(క్రమాలు చోటు చేసుకుంటున్నాయి అనేది మేము పరిశీలిస్తున్నాము. సమ(గ నివేదికను తెప్పించడం జరుగుతుంది. ఇప్పటికే ముఖ్యమం(త్రి గారు దానిమీద ఆదేశాలు ఇవ్వడం కూడా జరిగింది. ఎక్కడైతే రేషనలైజేషన్ పేరుతో స్కూల్స్ మూసివేయబడ్డాయో వాటిని పరిశీలించాల్సిందిగా మొదటి రెవ్యూ మీటింగ్ లోనే ముఖ్యమం(త్రి గారు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. చిత్తూరు జిల్లాలో ఇప్పటికే 10 స్కూల్స్‌ను తిరిగి (పారంభించడం కూడా జరిగింది. ఏర్పేడు, పులిచర్ల, రొంపిచర్ల, వాల్మీకిపురం వంటి పది చోట్ల స్కూల్స్‌ను పునః(పారంభించడం జరిగింది. ఎక్కడైతే తల్లిదండ్రులు కానివ్వండి, విద్యార్థి సంఘాలు కానివ్వండి, (గామస్తులు కానివ్వండి ఫలానా చోట స్కూల్ అవసరం అంటూ రెక్వెస్ట్ వచ్చిన వెంటనే (పారంభించాల్సిందిగా ముఖ్యమం(త్రి గారు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కాబట్టి ఒక రె(ప్రజెంటేషన్ ఇస్తే చాలు వెంటనే చర్యలు (పారంభించి సంబంధిత డీఈఓ లకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతోంది. (ప్రస్తుత విద్యా సంవత్సరంలోనే ఆ స్కూల్స్‌ను తిరిగి (పారంభించాల్సిందిగా పాఠశాల విద్య శాఖ కమీషనర్ గారిని కూడా ఆదేశించడం అయినది. ఈ విద్యా సంవత్సరంలోనే ఆ స్కూల్స్‌ను పునః(పారంభించేందుకు (ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః ప్రశ్న నంబరు 158

నరసాపురం, సఖినేటిపల్లిల మధ్య వంతెన నిర్మాణం

ప్రశ్న నం.158 (126)

శ్రీ రాపాక వరప్రసాద రావు, ఎమ్మెల్యే

గౌరవనీయులైన రోడ్లు భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) వశిష్ట (గోదావరి) నది పై నర్సాపురం మరియు సఖినేటిపల్లి మధ్య వంతెనకు చాలా కాలం క్రితం శంకుస్థాపన చేసినప్పటికీ ఇప్పటి వరకు వంతెన నిర్మాణాన్ని ప్రారంభించ లేదన్న విషయం వాస్తవమేనా ?

ఆ) అయితే, అందుకు గల కారణాలు ఏమిటి ?

ఇ) సదరు పనులను ఎప్పటి లోగా ప్రారంభించి, పూర్తి చేయడమవుతుంది ?

గౌరవనీయులైన రోడ్లు భవనాల శాఖ మంత్రి (శ్రీ ధర్మాన కృష్ణదాస్) ః

అ) అవునండి.

ఆ) ఈ పనిని బిఓటి (వార్షిక) ప్రాతిపదికపై చేపట్టాలని మెసర్స్ మేటాస్ వశిష్ట వారధి లిమిటెడ్ కు అప్పగించడమైనది. అయితే, నిర్దిష్ట సమయం లోపల రాయితీ దారు ఆర్థికపరమైన సాధనోపాయాలను సాధించనందున ప్రభుత్వం కాంట్రాక్టును తేది.16-04-2011న రద్దు చేసింది. రాయితీదారు ప్రభుత్వం చర్యను సవాలు చేస్తూ గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ పిటీషన్‌ను నం.10,913 దాఖలు చేసి 24-04-2011 తేదిన స్టే ఉత్తర్వులను పొందారు. పరిష్కారం కోసం ఈ కేసు గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఇంకా పెండింగ్‌లో ఉంది.

ఇ) గౌరవ హైకోర్టులో రిట్ పిటీషన్‌ను పరిష్కరించిన తరువాత తదుపరి చర్య తీసుకోవడమవుతుంది.

శ్రీ రాపాక వరప్రసాద రావు(SRI RAPAKA VARAPRASADA RAO)(రాజోలు): అధ్యక్షా, వశిష్ఠనదిపై వారధి కృష్ణా జిల్లా మచిలీపట్నం నుండి వస్తున్న రహదారికి సంబంధించినది. ఆ బ్రిడ్జ్ నాకు తెలిసి సుమారు 45 సంవత్సరాలు నాటిది. అప్పటి ముఖ్యమంత్రి భవనం వెంకటరామిరెడ్డి గారు అక్కడకు రావడం జరిగింది. ఆ బ్రిడ్జి వద్దకు అప్పటి దేవాదాయ శాఖ మంత్రి వర్యులు స్వర్గీయ రామలింగరాజు గారిని తీసుకు రావడం, నా చిన్ననాటి కాలంలో ఆయన అక్కడ ఒక మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ ఆయన ఒక కొబ్బరి కాయ కొట్టారు. చాలా కాలం తరువాత ఎన్‌టీ.రామారావు గారు వచ్చి నర్సాపురం వైపున శంకు స్థాపన చేయడం జరిగింది. ఆయన కూడా బ్రిడ్జి నిర్మించ లేదు. తరువాత చంద్రబాబునాయుడుగారు వచ్చి వారు కూడా ఒక కొబ్బరి కాయ కొట్టడం

జరిగింది. అధ్యక్షా, కోనసీమలో కొబ్బరి కాయలు విరివిగా దొరుకుతాయి కొనవవసరం లేదు. వచ్చిన వాళ్లు అంతా ఒక కొబ్బరి కాయలు కొట్టి వెళ్లి పోతారు. అలాగే దివంగత నేత రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉండగా ఆయన ఆ బ్రిడ్జ్ శాంక్షన్ చేయడం జరిగింది. బీఓటీ పద్దతిలో నిర్మించాలంటే అక్కడ ఉన్నటువంటి వాహనాల రాకపోకలకు సరిపోదు కాబట్టి బీఓటీ పద్దతిలో టెండర్లు వేసేందుకు ముందుకు రారు కాబట్టి యాన్యుటీలో టెండరు పిలువడం జరిగింది. అది రూ.68.00 కోట్లు అంచనా ఉంది. కానీ రూ.194.00 కోట్లుతో యాన్యుటీ పద్ధతిలో పిలువడం జరిగింది. కన్‌స్ట్రక్షన్ పీరియడ్ దాటిన తరువాత మూడు సంవత్సరాలు అమౌంట్ ఇవ్వాలని దానిలో నిబంధన. మేటాస్ కంపెనీకి ఆ పని వచ్చింది. మేటాస్ కంపెనీ సంక్షోభంలో పడ్డ కారణంగా ఆ పనులు ఆగిపోవడం జరిగింది. తరువాత కోస్టల్ కంపెనీ భాగస్వామ్యంతో నిర్మించాలని అక్కడకు మెటీరియల్ కొంత చేర్చి పనులు ప్రారంభించే లోగా ఈనాడు పత్రికల్లో ఒక కథనం వచ్చింది. రూ.100కోట్లు దుర్వినియోగం అవుతుందని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి తెలుగుదేశం పేపర్ ఈనాడు పేపర్. అందులో రూ.100కోట్లు దుర్వినియోగం అవుతుందని రాయడం జరిగింది. ఆనాటి పార్లమెంట్ సభ్యులు హర్షకుమార్ గారికి నాతో వివాదం ఉండేది. ఆయన కూడా రూ.100కోట్లు దుర్వినియోగం అవుతున్న మాట వాస్తవమే నాకు కూడా తెలుసు అంటూ వారు కూడా ఒక స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. అప్పటి ముఖ్యమంత్రి ఎస్.కిరణ్ కుమార్ రెడ్డి గారు వద్దకు వెళ్లి ఆ పనులు ఆగిపోతున్నాయని చెప్పిన వెంటనే మన పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులే స్టేట్‌మెంట్ ఇచ్చారు కాబట్టి తప్పదు అని చెప్పి మరలా టెండరు పిలుస్తామని టెండరు పిలవడం జరిగింది. ఆరోజు మేటాస్ కంపెనీ కోర్టుకు వెళ్లడం జరిగింది. సుమారు రెండు సంవత్సరాలు నేను కూడా కోర్టుకు తిరగడం జరిగింది. అప్పటి నుండి ఇప్పటి వరకు కూడా స్టే కొనసాగుతోంది. ఆ బ్రిడ్జ్ నిర్మాణం చాలా అవసరం. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి గారు ఆ బ్రిడ్జ్ నిర్మాణం చెయ్యాలని సవాలుగా తీసుకున్నారు. ముందు ఉన్న డిజైన్ వేరుగా ఉండగా తరువాత డిజైన్ ప్రకారం కేబుల్ సపోర్టుతో నిర్మించాల్సిన బ్రిడ్జి నిర్మాణం సంవత్సర కాలం లోగా పూర్తి కాగలదు. అది సింపుల్‌గా ముడు పిల్లర్స్‌తోనే నిర్మాణం అవుతుంది పనులు పూర్తి చేయాలని కృత నిశ్చయంతో ఆ రోజు దివంగత నేత రాజశేఖర రెడ్డి గారు ప్రయత్నం చేయడం జరిగింది. కాని అక్కడే ఆగిపోయింది. సుమారు 45 సంవత్సరాలు నుండి ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల ప్రజల కోరిక అది. ఆ బ్రిడ్జ్ నిర్మాణం చాలా అవసరం కాబట్టి బ్రిడ్జ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాల్సి ఉంది. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి గారు చాలా మంచి కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. మూడు జిల్లాల ప్రజల చిరకాల వాంఛ కాబట్టి ఆ బ్రిడ్జ్ నిర్మాణంపై దృష్టి సారించి వెంటనే నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ముదినూరి నాగరాజ వర ప్రసాదరాజు **(SRI MUDINURI PRASADA RAJU)(నరసాపురం):** అధ్యక్షా, మా మిత్రులు ప్రసాద్‌రావు గారు చెప్పినట్లుగా ఈ బ్రిడ్జ్ తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించినది. సుమారు 65 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉంది. కోన

సీమ, దివిసీమ వరకు నిత్యం రాకపోకలు జరుగుతున్నాయి. ఇప్పటి వరకు పంటుల ద్వారానే ప్రజలు అటూ, ఇటూ తిరుగుతున్న పరిస్థితి రోజు సుమారు 15 వేల నుండి 20వేల మంది ప్రజలు పంటుల ద్వారానే ప్రయాణిస్తూ తీవ్రమైన ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. కోనసీమ నుండి దివి సీమకు ఇరువైపుల తీర ప్రాంత మండలాల వాహనాల రాకపోకలు ఈ తీరం గుండానే జరుగుతున్నాయి. గత అరవై సంవత్సరాల నుంచి సుమారు ఐదుగురు ముఖ్యమంత్రులు దీనికి ఫౌండేషన్ వేయడం చరిత్రలో ఎక్కడా ఉండదు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా పని చేసిన కాలంలో ఫౌండేషన్ వేయడం, నిధులు మంజూరు చేయడం పనులు ప్రారంభించే సమయంలో వారు చనిపోవడం మా దురదృష్టం. మేటాస్ కంపెనీ కూడా అప్పుల ఊబి లోనికి వెళ్లిన కారణంతోనే బ్రిడ్జ్ నిర్మాణం ఆగిపోయింది. దీనిని ముందుకు తీసుకువెళ్లడం కోసం రాజశేఖర రెడ్డి గారి హయాంలోనే మేటాస్ కంపెనీకి సబ్ కాంట్రాకర్ట్‌గా పని చేస్తున్న వారికి పనులు అప్పగించడం కూడా జరిగింది.

ఉ 10.10

ఏదేమైనప్పటికీ వారు కోర్టుకు వెళ్లటంతో, ఆ పనులు ఆగిపోయాయి. సుమారు తొమ్మిది సంవత్సరాల నుంచి కోర్టు స్టే ఉండటం ఆశ్చర్యం. గత ప్రభుత్వంలో మా జిల్లాలో శాసనసభ్యులు తెలుగుదేశం వాళ్లు 15మంది గెలిచినా కూడా ఆ ప్రభుత్వంలో కనీసం తీర ప్రాంత ప్రజల దుస్థితిని పట్టించుకోలేదు. గత ఐదు సంవత్సరాల్లో కోర్టుస్టేను కనీసం వెకేట్ చేయించకుండా గత ప్రభుత్వం ఆ తీర ప్రాంత ప్రజల మీద నిర్లక్ష్యం వహించిన విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను.

(బెల్స్)

ఈరోజు మా శాసనసభ్యులందరం కూడా జగన్మోహన్‌రెడ్డిగారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మీద్వారా ముఖ్యమంత్రిగారికి, అలాగే మంత్రిగారికి కూడా తెలియజేస్తున్నాను. కోర్టుస్టేను వెంటనే వెకేట్ చేయించి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను.

ఇక్కడ రెండు అంశాలు ఉన్నాయి, ఒకటి రాష్ట్రప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి, రెండవది, మాకు 214 జాతీయ రహదారి, కత్తిపూడి నుంచి ఒంగోలు వరకూ కనెక్టివిటీ ఉంది. స్టేట్ హైవే 100 కూడా మా ఏరియా నుంచే వెళ్తుంది. దానికి కూడా గతంలో రిప్రజెంట్ చేయడం జరిగింది. ఆ స్టేట్ హైవేను నేషనల్ హైవేలో చేర్చేందుకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపమని గౌరవ ముఖ్యమంత్రిగారికి కూడా తెలియజేసి ఉన్నాము.

ఈ రెండూ కూడా గౌరవ మంత్రిగారికి మీద్వారా తెలియజేస్తున్నాను. వెంటనే ఈ బ్రిడ్జి నిర్మాణం నిధులు కేటాయించమని, అలాగే ఈ స్టేట్ హైవే-100ను నేషనల్ హైవేకు లింకప్ చేయమని మీద్వారా కోరుతున్నాను. సుమారు 23కిలోమీటర్లు నేషనల్ హైవేలో చేర్చడం వల్ల ఇది

ఉపయోగపడుతుంది. వెంటనే దీనిమీద మంత్రిగారు చర్యలు తీసుకోవాలని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ ధర్మాన కృష్ణదాస్ **(SRI DHARMANA KRISHNADAS)**: గౌరవ సభ్యులు ప్రసాదరాజుగారు, అలాగే వరప్రసాద్‌గారు చెప్పింది వాస్తవమే. ఇది చాలా కాలంగా పెండింగ్ ఉన్న బ్రిడ్జ్. అయితే దీనికి అనేక కారణాల వలన బాగా ఆలస్యమయింది. ఇప్పటికీ ఇది కోర్టు పరిధిలో ఉంది. దీనిని త్వరగా హైకోర్టులో పరిష్కరించమని అడ్వకేట్ జనరల్‌గారిని కోరుతున్నాం. ప్రాధాన్యత సంతరించుకున్న ఈ బ్రిడ్జిని పూర్తి చేయడం జరుగుతుంది. ఇది చాలా పెద్ద మొత్తంతో కూడుకున్నది. అయినా కూడా దీని ప్రాధాన్యతా అవసరాన్ని బట్టి దీనిని పూర్తిచేయడం జరుగుతుంది. ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉన్నందువలన దీనిని చేయలేకపోతున్నాం.

MR.SPEAKER: Question No.371(127) is postponed at the request of the Member. Question No.137.

పశ్చిమ గోదావరి జిల్లాలో తాగునీటి సరఫరా

ప్రశ్న నెం.137(128)

డా. నిమ్మల రామానాయుడు– ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) పశ్చిమ గోదావరి జిల్లాలో రక్షిత త్రాగునీరు కొరతతో ప్రజల ఇబ్బందిపడుతున్న విషయాన్ని ప్రభుత్వం గమనించిందా;

ఆ) త్రాగునీటి సరఫరా కోసం ప్రభుత్వం రూ.880.00 కోట్లను మంజూరు చేసిన విషయం కూడ వాస్తవమేనా;

ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి, దీనిపై తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధ శాఖ మంత్రి (డా. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి)

అ) లేదండీ. 35 బహుగ్రామ పథకాలు (ఎంవిఎస్), 2062 ఏకగ్రామ పథకాల (ఎస్‌విఎస్) మరియు 516 మిని రక్షిత నీటి సరఫరా పథకాలు (ఎంపిడబ్ల్యుఎస్) ద్వారా 40 నుండి 55 ఎల్‌పిసిడి వద్ద రక్షిత త్రాగునీటిని పరఫరా చేయడం జరుగుతున్నది.

ఆ) అవునండీ.

ఇ) 25-09-2018 తేదీగల పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ జీ.ఓ.ఆర్.టి నెం.1101 ద్వారా రూ.880.00 కోట్ల అంచనా వ్యయంతో "పశ్చిమ గోదావరి జిల్లాలో త్రాగు నీటి సరఫరా

ప్రాజెక్టుల నిర్మాణం" పనిని ప్రభుత్వం మంజూరు చేసింది. 25-01-2019 తేదీగల ఒప్పందం నెం. 11/2018-19 ద్వారా హైదరాబాదుకు చెందిన మెసర్స్ మెగా ఇంజనీరింగ్ & ఇండస్ట్రీస్ లిమిటెడ్ కు పనిని అప్పగించడమయింది. అంతేకాక, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విధానంలో మార్పు మరియు పని పరిధిలో పర్యవసాన మార్పు వల్ల " ఒప్పందం రద్దు " ప్రతిపాదించడమయింది. 100 ఎల్‌పిసిడిల వరకు స్థిరమైన ఉపరితల జలవనరులను తగురీతిగా పరిగణలోనికి తీసుకుంటూ సవివర ప్రాజెక్టు నివేదికను రూపొందించడ మవుతున్నది.

మిస్టర్ స్పీకర్ః నిమ్మల రామానాయుడుగారు

(రామానాయుడుగారు సస్పెండ్ అయ్యారని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

మీలో (ప్రతిపక్ష సభ్యుల్లో) ఎవరైనా మాట్లాడతారా?

(ప్రతిపక్ష సభ్యులు ఎవరూ స్పందించలేదు)

QuestionNo.312

ఎస్సీ జాబితా నుండి బుడగ జంగాల కులం తొలగింపు

ప్రశ్న నెం.312(129)

శ్రీ తొగురు ఆర్థర్– ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో బుడగ జంగాలు కులాన్ని షెడ్యూలు కులాల జాబితాలో నుండి తొలగించిన విషయం వాస్తవమేనా;

ఆ) ఆ కులానికి చెందిన ప్రజలు సంబంధిత అధికారుల నుండి కుల ధృవీకరణ పత్రాలను పొందడంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్న విషయం కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకోదలచిన చర్యలేమిటి?

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (పి.విశ్వరూపు)ః

అ) అవునండీ. 2014, ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని 5వ షెడ్యూలులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం షెడ్యూలు కులాలుగా ప్రకటించిన కమ్యూనిటీల జాబితా నుండి కేంద్ర ప్రభుత్వం బేడ (బుడగ) జంగం కమ్యూనిటీని తొలగించింది.

ఆ) అవునండీ.

ఇ) ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతమున్న షెడ్యూలు కులాల జాబితాను ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న బేడ/బుడగ జంగాలకు సంబంధించి అధ్యయనం చేయడానికి 13-11-2017 తేదీగల

సాంఘిక సంక్షేమ (సివి.1) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.96 ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కమీషన్ అధిపతిగా శ్రీ జెసి. శర్మ, ఐ.ఎ.ఎస్ (రిటైర్డు) ను నియమించింది. కమీషన్ 31-12-2018 తేదీన తన నివేదికను (1వ భాగం) ప్రభుత్వానికి సమర్పించింది. 13-02-2019 తేదీగల సాంఘిక సంక్షేమం (సివి.1) శాఖ, ప్రభుత్వ లేఖ నెం.7297/సివి.12008 ద్వారా, 04-02-2019 తేదీగల మండలి తీర్మానం నెం. 153/2019 మరియు ఏక సభ్య సంఘ నివేదిక & కొన్ని ఇతర మద్దతు పత్రాలను సమర్పిస్తున్న సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రకటించిన ఎస్‌సిల జాబితాలో బేడ (బుడగ) జంగం కమ్యూనిటీని తిరిగి చేర్చేందుకు సంబంధించిన కార్యవిధానం ప్రకారం పరిశీలించి, తదుపరి చర్యను చేపట్టవలసిందిగా కొత్త ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వశాఖ కార్యదర్శిని కోరడమయింది. ఈ విషయం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

శ్రీ తోగూరు ఆర్థర్(SRI THOGURU ARTHUR)(నందికొట్కూరు): అధ్యక్షా, మొట్టమొదటిసారిగా ఈ సభలో మాట్లాడే అవకాశం నాకు కల్పించినందుకు మీకు ధన్యవాదాలు. నాకు రాజకీయ ప్రవేశం కల్పించి ఈరోజు ఈ సభలోకి ప్రవేశించే అర్హత కల్పించిన మా నాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. కుమారుడు రాజకీయ భవిష్యత్తుని ఇస్తే 1982వ సంవత్సరంలో నేను ఎస్సై సెలెక్షన్స్‌కు పోతుంటే సిఫార్సు లేఖ ఇచ్చి నన్ను ఎస్పీ స్థాయికి చేర్చిన ఘనత దివంగత నేత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారిది.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

ఈరోజు నేను, నా కుటుంబం ఈ స్థాయిలో ఉన్నామంటే ఆ ఘనత దివంగతనేత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారిది, వారిని స్మరించుకుంటూ, ఈరోజు నన్ను మంచి మెజారిటీతో గెలిపించి ఈ సభకు పంపించిన నందికొట్కూరు నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినా బుడగ జంగాల వారు ఇంకా దయనీయమైన పరిస్థితిల్లో ఉన్నారు. ఈరోజు వరకు కూడా వారు తంబూర చేతపట్టుకుని బుర్రకథలు చెప్పుకుంటూ, చాపలు అల్లుకుంటూ, ఊరూరూ తిరగుతూ వారు జీవనం సాగిస్తున్నారు. వారు తమకు కుల ధృవీకరణ పత్రం గురించి వారు తహశీల్దారు, ఆర్డీఓ ఆఫీసుల చుట్టూ తిరుగుతూ, వారి కులాన్ని వారే ప్రశ్నించుకుంటున్నారు.

అధ్యక్షా, గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 5,000మందితో ఇదే అమరావతిలో చంద్రబాబునాయుడుగారి ఇంటికి సమీపంలో వారు ఒక మీటింగ్ ఏర్పాటుచేసుకున్నారు. ఆ మీటింగ్‌కు అప్పటి ముఖ్యమంత్రి గౌరవ చంద్రబాబునాయుడుగారు, వారి మంత్రివర్గ సహచరులు వెళ్లడం జరిగింది. వెళ్లి ఈ బుడగ జంగాల వారికి మేమే చేసేది, ఒక్క

తెలుగుదేశం ప్రభుత్వం వాళ్లమే చేస్తాం, ఈరోజే మేము మీకు రూ.1,000లు పింఛన్‌ను మంజూరు చేస్తున్నాం, మీకు ఇళ్లు ఇస్తున్నాం, మీ పిల్లలు విదేశాలకు వెళ్లి చదువుకునేందుకు రూ.10 లక్షలు ఇస్తున్నాం అని చెప్పడం జరిగింది. నేను మీ పక్షపాతిని, మీకు ఎలాంటి కష్టాలు లేకుండా నేను ఆదుకుంటానని చెప్పడం జరిగింది. కానీ స్కూళ్లల్లో చేరడానికి వారికి కుల ధృవీకరణ పత్రమే లేకపోతే రూ.10 లక్షలు ఇచ్చి విదేశాలకు పంపడానికి ఎలా సాధ్యమవుతుందో ఒకసారి మీద్వారా వారిని అడుగుతున్నాను. మనకు స్వాతంత్ర్యం వచ్చి ఇంత కాలం అయినా కూడా మనమందరం సంతోషంగా ఉన్నాము, ఆ బుడగ జంగాలు ఏ కులానికి చెందినవారు, వారు ఓసీలా, బీసీలా, ఎస్సీలా, ఎస్టీలా, ఏదో ఒక కులం మనం వారికి ఇవ్వగలిగితే వాళ్ల భవిష్యత్తును వారు తీర్చుదిద్దుకుంటారు. వాళ్ల గురించి వాళ్లు ఆలోచించడం లేదు, వారికి ఇళ్లు కావాలని, వాళ్లకు పింఛను కావాలని ఆలోచించడంలేదు. వారి పిల్లల భవిష్యత్తు గురించి వాళ్లు ఆందోళన చెందుతున్నారు. వారి పిల్లలు చదువుకుంటే వాళ్ల భవిష్యత్తు బాగుంటుంది, వారి కులం బాగుపడుతుంది, బాగుపడతాం అనే దానిలో ఉన్నారు. ఎందుకంటే ఈరోజు మన గౌరవ ముఖ్యమంత్రిగారు "జగనన్న అమ్మఒడి" పథకం పెట్టి దానిద్వారా ఒకటవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకూ ప్రతీ తల్లికి రూ.15,000లు చొప్పున బడ్జెట్లో రూ.6,455 కోట్లు కేటాయించి 43లక్షల మంది తల్లులను ఆయన సంతోషపెడుతున్నారు. ఆ సంతోషాన్ని చూస్తూ మేము కూడా ఆ సంతోషంలో పాల్గొనాలి, మా పిల్లల్ని కూడా చదివించుకోవాలి, మా పిల్లల భవిష్యత్తు కూడా బాగుండాలి, మా పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే వారు స్కూల్లో చేరాలంటే కుల ధృవీకరణ పత్రం ఉండాలి.

ఉ 10.20

ఈరోజు ఇక్కడున్న ప్రతి సభ్యుడు ఒకటి ఆలోచించాలి. కులధృవీకరణ పత్రం ద్వారానే ఈ సభలోకి చాలామంది ప్రవేశించారు. ఇంతవరకు బేడ/బుడగ జంగాలకు కులధృవీకరణ పత్రాలు అధికారులు ఇవ్వడం లేదు, అధికారుల చుట్టూ వాళ్లు తిరుగుతూ ఉన్నారు.మీద్వారా ప్రభుత్వాన్ని, గౌరవ ముఖ్యమంత్రి గారిని, గౌరవ మంత్రిగారిని నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. వారి కులం బీసీ, ఎస్టీ, ఎస్సీ, ఓసీగా గుర్తిస్తే దానిద్వారా వాళ్లు వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకుంటారు. గత ప్రభుత్వం వారికి మోసం చేసింది. మన ప్రభుత్వమైనా బేడ/బుడగ జంగాలను ఆదుకోవాలని నేను కోరుకుంటున్నాను.

శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి (SRI KATASANI RAMBHUPAL REDDY): అధ్యక్షా, మీద్వారా మంత్రి గారిని కోరేది ఒకటే, ఈ బుడగజంగాలకు సంబంధించినంతవరకు కులధృవీకరణ పత్రం లేకపోవడంతో చాలా ఉద్యోగావకాశాలు కోల్పోయే పరిస్థితులున్నాయి. దానికి నేనే ప్రత్యేక్ష సాక్ష్యం. నా ఇంటిపక్కనే బుడగజంగాలకు సంబంధించి కొన్ని కాలనీలు ఉన్నాయి. వారికి ఏదైనా ఉద్యోగం ఇంటర్వ్యూ వచ్చినపుడు తహశీల్దార్ గారికి చెప్పి క్యాస్ట్ సర్టిఫికేట్ ఇప్పించాలని ఎన్నోసార్లు అడిగారు.

మీద్వారా మా నాయకుడు ముఖ్యమంత్రి గారిని కోరేది ఒకటే. బుడగజంగాలకు సంబంధించిన వారికి ఏదో ఒక కులం బీసీ గానీ, ఎస్సీ గానీ, ఎస్టీ గానీ కులధృవీకరణ ఉంటే తప్ప వాళ్లు గానీ, వాళ్ల

పిల్లలు గానీ చదవుకోడానికి గానీ, ఉద్యోగాల్లో ఉండడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి కచ్చితంగా వారికి కులధృవీకరణ ఇవ్వాలని కోరుతున్నాను.

డా.మోపురుగుండు తిప్పేస్వామి (DR. MOPURUGUNDUTHIPPESWAMY) (మడకశిర): ధన్యవాదాలు అధ్యక్షా, బుడగజంగాలను ఎస్సీల నుంచి తీసివేస్తున్నారు. వారి పరిస్థితులు ఎలా ఉన్నాయో కొంతమంది సభ్యులు మాట్లాడారు. ఇది కేంద్ర పరిధిలో ఉందని, చూస్తామని మంత్రి గారు చెప్పారు. ఈ సందర్భంగా కొన్ని ముఖ్యమైన విషయాలు మీద్వారా మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను.

రాజ్యాంగంలో ఎవరు ఎస్సీలు, ఎవరు ఎస్టీలు అని పేర్లతోసహా స్పష్టంగా చెప్పడం జరిగింది. కానీ ఇటీవలి కాలంలో కొన్ని రాజకీయ పార్టీలు ఓట్ల కోసం, వాళ్ల స్వప్రయోజనాల కోసం కొంతమందిని మేము ఎస్సీలుగా చేరుస్తామని, కొంతమందిని ఎస్టీ జాబితాలో చేరుస్తామని వాగ్దానాలు ఇస్తున్నారు. కొన్ని రాష్ట్రాల్లో పార్టీలు చెప్పినట్లుగానే చేశాయి. దానివల్ల ఎస్సీలు, ఎస్టీలు భారీగా నష్టపోయారు. ఎస్సీ జాబితాలో చేర్చాలంటే ఒక సమగ్రమైన విచారణ జరిపిన తరువాత చర్యలు తీసుకోవాలి. రాజ్యాంగం రాసేటప్పుడే వీళ్ల స్థితి బాగాలేదు, ఆర్థికంగా బాగాలేరు, సామాజికంగా బాగా వెనుకబడ్డారు, సమాజంలో వీళ్లపై వివక్షత ఉందని ఎస్సీలుగా చేర్చారు.

ఇటీవల కాలంలో కొన్ని రాజకీయ పార్టీలు ఓట్ల కోసం కొంతమంది సామాజికంగా, ఆర్థికంగా బాగా ఉండేవాళ్లను ఎస్సీ, ఎస్టీలుగా చేర్చుతున్నారు. నిజంగా వెనుకబడిన వాళ్లకు అన్యాయం జరుగుతోంది. ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. మన రాష్ట్రంలో బీసీలుగా ఉన్న వడ్డెరలను కర్ణాటక రాష్ట్రంలో ఎస్సీలుగా, మన రాష్ట్రంలో ఎస్టీలుగా ఉన్న సుగాలీలను ఎస్సీలుగా చేశారు. ఈరోజు కర్ణాటక రాష్ట్రంలో మాల, మాదిగలు ఎస్సీలకు టికెట్లు అడుగుతున్నప్పుడు వారికి సమానంగా సుగాలీలు, వడ్డెరలు టికెట్లు ఇచ్చిన పరిస్థితులున్నాయి. చివరగా ఏమైందంటే కర్ణాటకలో ఎస్సీ నియోజకవర్గంలో సుగాలీలు, వడ్డెర్లు ఎన్నికవుతున్నారు. రియల్ ఎస్సీలు శాసనసభకు రాని పరిస్థితి ఉంది. ఇదే ప్రమాదం మన రాష్ట్రంలో కూడా వచ్చే అవకాశం ఉంది.

ఎస్టీలను ఎస్సీలుగా చేర్చేటప్పుడు దయచేసి సమగ్రంగా విచారణ జరిపి ఆర్థిక, సామాజిక పరిస్థితిని అంచనా వేసి రాజ్యాంగం ప్రకారం ఎస్టీలకు అన్యాయం చేయవద్దని మీద్వారా అన్ని రాజకీయ పార్టీలకు, అన్ని రాజకీయ నాయకులను సవినయంగా వేడుకుంటున్నాను.

శ్రీ పినిపె విశ్వరూపు(SRI PINIPE VISWARUPU)ః అధ్యక్షా, ఇది చాలా సెన్సిటివ్ ఇష్యూ. బేడ/బుడగజంగాలకు సంబంధించిన ఇష్యూ ఏమంటే, వీళ్లు మా ప్రాంతంలో కూడా ఉన్నారు. వీళ్లు ఏ కులంలో కూడా లేరు. మమ్ములను ఎస్సీ, ఎస్టీ, బీసీ ఏదో ఒక వర్గంలో చేర్చండని చెబుతున్నారు.

రాష్ట్ర విభజన జరిగిన తరువాత ఏమైందంటే, తెలంగాణాలో పది జిల్లాల్లో ఉన్నారని భావించి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ జాబితాను కేంద్ర ప్రభుత్వం తీసేసింది, దీనితో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదు. అయితే గౌరవ సభ్యులు తిప్పేస్వామి గారు చెప్పినట్లు గతంలో ఒరవడి ప్రకారం

చంద్రబాబునాయుడుగారు ప్రతి కులాన్ని కూడా ఎస్సీలో, ఎస్టీలో, బీసీలో చేరుస్తానని వాగ్దానం చేసి, దాని ప్రకారం ఎన్నికల ముందు ఎనిమిది, తొమ్మిది నెలల ముందు జేసీ శర్మ కమీషన్‌ను ఏర్పాటుచేశారు. మీరు ఈ విధంగా చేయాలని ఆ కమీషన్ సభ్యులకు వీళ్లే చెప్పేవాళ్లు. కమీషన్ కూడా Interim Report ఇచ్చింది, పూర్తి రిపోర్ట్ కూడా ఇవ్వలేదు. వీళ్లు ఆ రిపోర్ట్‌లో 9.2 పేరాలో ఒక భాగాన్ని తీసుకొని 04-02-2019 అంటే ఎన్నికలకు మూడు నెలల ముందు ఏకంగా మంత్రిమండలిలో పెట్టి ఆమోదించారు, మిమ్ములను ఎస్సీల్లో చేర్చామని చెప్పారు. దీనిని కేంద్రానికి పంపించామన్నారు, మాకు ఏ పత్రం రాలేదని కేంద్రం చెప్పింది. దానిని సమగ్రంగా Ethnographic Reportను పంపమని చెప్పారు. అంటే వారి జీవన పరిణామ క్రమం ఏవిధంగా వచ్చింది. ఎస్సీలల్లో చేర్చాలంటే వారికున్న విధానం కాదు, ఎస్సీలల్లో చేర్చాలన్నా, ఎస్సీ జాబితా నుంచి తొలగించాలన్నా కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుంది తప్ప రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం ఉండదు. కానీ రాష్ట్ర ప్రభుత్వంలోనున్న కొంతమంది నాయకులు రాజకీయ కాంక్షతో కావాలని ఇటువంటివి చేసి అమాయకులైన ప్రజలను ఈవిధంగా ఇబ్బందిపెడుతున్నారు.

ఈ ఏకసభ్య కమీషన్ కూడా పూర్తి రిపోర్ట్ ఇవ్వడానికి 31-03-2020 దాగా ఎక్స్‌టెన్షన్ కోరింది, మేము ఎక్స్‌టెన్షన్ కూడా ఇచ్చాం. అంటే మార్చి 31, 2020 వరకు ఆ కమీషన్ కాలపరిమితి ఉంది.

ఆంధ్రప్రదేశ్ కులాల లిస్ట్‌లో ఇప్పటివరకు ఏ లిస్ట్‌లో కూడా బేడ/బుడగజంగాలు లేరు. ఇది పూర్తిగా కేంద్రప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయం తప్ప రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో లేదు. కమీషన్ రిపోర్ట్ వచ్చిన తరువాత ఆ రిపోర్టును కేంద్ర ప్రభుత్వానికి పంపడం తప్ప రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉండదు. వారి జీవన విధానం అత్యంత దుర్భరంగా ఉంది, వారికి ఎటువంటి సర్టిఫికేట్ ఇవ్వడం లేదు. After receiving the Commission Report, we will take further action.

(అధికారపార్టీ సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి గారు 'అంతవరకు అయితే ఎలా సార్' అని అన్నారు)

MR.SPEAKER: LAQ No: 365

రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులకు జీవనోపాధి

ప్రశ్న నెం. 365(130)

సర్వశ్రీ గద్దె రామమోహన్, వాసుపల్లి గణేష్‌కుమార్, రామకృష్ణబాబు వెలగపూడి, మంతెన రామరాజు, అచ్చెన్నాయుడు కింజరాపు– ఎమ్మెల్యేలు

గౌరవనీయులైన కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో ఇసుక కొరత భవన నిర్మాణ కార్మికుల జీవనోపాధిని దెబ్బ తీసిన విషయాన్ని ప్రభుత్వం గుర్తించిందా;

ఆ) అయితే ఆ వివరాలేమిటి;

ఇ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన కార్మిక మరియు ఉపాధికల్పన శాఖ మంత్రి (శ్రీ గుమ్మనూరు జయరాం)

అ) విజయనగరం, కృష్ణా, కర్నూలు నుండి నిర్మాణ కార్మిక యూనియన్లు ప్రభుత్వానికి అటువంటి విజ్ఞాపనను చేసుకోవడం జరిగింది.

ఆ) ఇసుకను ఉచితంగా సరఫరా చేయడం కోసం ఒక ఆగంతుక ప్రణాళికను రూపొందించాలని 12-06-2019 తేదీ గల పరిశ్రమలు & వాణిజ్య (ఎం. II) శాఖ, మెమో నెం. 3006/ ఎం. II(1)/2016-14 ద్వారా ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసినందున ఈ సమస్య పరిష్కరింపబడినది.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

మిస్టర్ స్పీకర్ ః గద్దె రామ్మోహన్ రావు గారూ.

శ్రీ గద్దె రామ్మోహన్ రావు(SRI GADDE RAMAMOHAN RAO)(విజయవాడ తూర్పు): అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన ఇష్యూ. రాష్ట్రంలో లక్షలాది కార్మికుల ఆవేదన. దీనిపై ప్రత్యేకమైన దృష్టి పెట్టాలి. అధ్యక్షా మీ ప్రాంతం నుంచి అనేక మంది వలసలు వచ్చి భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్నారు. ఏరోజుకారోజు కూలి డబ్బులు తెచ్చుకొని కుటుంబ పోషణ చేసుకొనేవాళ్లు ఎక్కువ మంది ఉన్నారు. ఈరోజు భవన నిర్మాణ రంగంలో ఆధారపడి 32 వృత్తుల వారు జీవిస్తున్నారు. అన్ని వృత్తుల వాళ్లు ఈరోజు ఖాళీగా ఉన్నారు. గత ప్రభుత్వంలో అనేకమైన అన్యాయాలు జరిగాయి, ఇసుక మీద అనేకమంది ప్రజాప్రతినిధులు తప్పుడు విధానాలు అవలంభించారని ఇప్పుడు రూలింగ్‌లోనున్న పార్టీ ఎన్నికల్లో చెప్పి కొంత లబ్ధి పొందిన మాట వాస్తవం.

ఆరోజు అనేకమంది ప్రజాప్రతినిధులు ఇందులో ఇన్వాల్వ్ అయినా, ఎవరు ఏమి చేసినా, ఒక ట్రాక్టర్ ఇసుక విలువ రూ.1,600లకు మించి ఏరోజైనా గతంలో అమ్ముడు కాలేదు. ఈరోజు ఒక ట్రాక్టర్ ఇసుక విలువ రూ.12,000లకు బ్లాక్ మార్కెట్‌లో లభిస్తోంది.

ఉ 10.30

అధ్యక్షా, ఈరోజు మన ఇంట్లో కూర్చుని ఫోన్ చేస్తే బ్లాక్ మార్కెట్‌లో ఒక ట్రాక్టర్ ఇసుక రూ.12,000కు లభిస్తోంది. అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చిన మెమో ప్రకారం కలెక్టర్‌గారిని వారి తరవాత మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్, తహశీల్దారును క్షేత్రంలో పెడితే 4,5రోజులకు ఇసుక వస్తోంది. అయినా కూడా ట్రాక్టర్ ఇసుక ఖరీదు ఈరోజు రూ.4,600లకు కొనుక్కునే పరిస్థితి ఏర్పడింది. అంటే గతంలో

అక్రమాలు జరిగినటువంటి ఇసుక రూ.1600కే వచ్చినా, ఈరోజున ఏ మాత్రం అక్రమాలు జరగడంలేదు, చాలా పారదర్శకంగా ఇస్తున్నామని అంటున్నారు. స్వచ్ఛంగా అయితే రూ.4,600లకు, బ్లాక్ మార్కెట్‌లో కొంటే రూ.12000కు వస్తోంది. ప్రభుత్వ విధానంలో తప్పు ఎక్కడ ఉండడం వలన ఈ విధంగా జరుగుతోందని తమరి ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

అధ్యక్షా, మన ఇసుక ఇతర రాష్ట్రాలకు తరలిపోతుంది. మన కూలీలంతా పని లేక రోడ్ల మీద అనాథలుగా మిగిలిపోతున్నారు. దీని మీద గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ఆలోచించి ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని, ఒక నిర్దిష్టమైన పాలసీ తీసుకువచ్చి, మరలా రూ.1500, రూ.1000 ఇసుక లభించేటట్లు చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, భవన నిర్మాణ కార్మికులు గ్రామాల నుండి పట్టణాలకు ఉపాధికోసం వలసలు వెళ్తున్నారు. పట్టణాలలో భవన నిర్మాణం అంతా ఆగిపోవడం వలన వారికి రోజువారీ భోజనం దొరకక అనేక మంది కూలీలు అడుక్కుతినే పరిస్థితి వస్తుంది. అక్కడ భవన నిర్మాణం ఆగిపోవడం వలన సిమెంటు బస్తా కంటే రూ.100ఎక్కువ పెట్టి ఇసుక బస్తా కొనే పరిస్థితి వచ్చింది. ఇది చాలా దురదృష్టకరం. అందువలన దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు(**SRI VELAGAPUDI RAMAKRISHNA BABU**) (విశాఖపట్నం తూర్పు): అధ్యక్షా, ధన్యవాదాలు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత గవర్నమెంటు పనులన్నీ నిలిపివేయడం జరిగింది. ఐదు యూనిట్ల లారీ ఇసుక రూ.50,000 నుండి రూ.60,000 వరకూ విశాఖ నగరంలో అమ్మడం జరుగుతోంది.

(ఇప్పటివరకూ మీరే అమ్మారు కదా అని అధికారపార్టీ సభ్యులు అన్నారు.)

మీరు విశాఖపట్నం వచ్చి చూడండి అబద్ధం అయితే రాజీనామా చేసి వెళ్తాను. అధ్యక్షా, మాకు ఇసుక వస్తే శ్రీకాకుళం నుండి రావాలి లేదా రాజమహేంద్రవరం నుండి రావాలి. ఐదు యూనిట్ల లారీ ఇసుక రూ.50,000 నుండి రూ.60,000 ఉండడం వలన ప్రైవేటు నిర్మాణాలు కూడా జరగడం లేదు. భవన కార్మికులంతా రోజూ వారీ కార్మికులే. శ్రీకాకుళం కారులో వెళ్లేటప్పుడు గానీ, రైలు దిగి వెళ్లేటప్పుడు గానీ ఇసుకతోట, రామా టాకీస్ జంక్షన్‌లో మనకు వందలమంది కార్మికులు కనపడుతూ ఉంటారు. వారందరికీ రోజూ కూలి చేస్తే గానీ భోజనం లేని పరిస్థితి. ఇసుక విధానంలో త్వరలో సరైన నిర్ణయం తీసుకోకపోతే భవన కార్మికులంతా రోడ్డున పడే పరిస్థితి వస్తుందని తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను.

డా. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి(**SRI PEDDIREDDI RAMACHANDRA REDDY**): అధ్యక్షా, వారి ప్రభుత్వంలోనే నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ కృష్ణానదిలో ఇసుక అక్రమంగా తరలించినందుకు రూ.100కోట్లు ప్రభుత్వానికి జరిమానా విధించిన విషయం తెలుసని అనుకుంటున్నాను. సెప్టెంబర్ 5వ

తారీకు, మొదటి వారంలోగా కొత్త ఇసుక విధానం అమలులోకి వస్తుంది. Andhra Pradesh Mineral Development Corporation ఆధ్వర్యంలో రీచెస్ నుండి stockyards, consumersకు చేర్చడానికి ప్రభుత్వం ఇప్పటికే ఒక ప్రణాళికను రూపొందించింది. జూన్ 17వ తారీఖున జిల్లా కలెక్టర్లకు డైరెక్టుగా ఆదేశాలు ఇవ్వడం కష్టమైతే తహశీల్దార్‌లకు అనుమతి ఇవ్వాలని చెప్పాము. ఇసుకకు ఇబ్బంది లేకుండా వారి powers delegate చేయమని చెప్పాము. తరవాత వీడియో కాన్ఫరెన్సులో కూడా రెండు గంటల నుండి ఐదు గంటల వరకూ నేను మా కార్యదర్శిగారు, మిగతా మా సిబ్బంది అంతా పాల్గొన్నాము. కొత్త ఇసుక విధానం కొరకు టెండర్ నోటిఫికేషన్ కూడా జారీ చేయడమైనది. 28.7.2019 దీనిలో excavation, transportation, stocking and loading of sand last date 09.08.2019. కార్మికులంతా ఇబ్బందిపడుతున్నారు. ప్రస్తుత పరిస్థితి చూస్తే మనకు రాష్ట్రంలో రెండు కోట్ల యూనిట్ల ఇసుక అవసరమైతే కేవలం 94లక్షల యూనిట్ల ఇసుక మాత్రమే అందుబాటులో ఉంది. ఉచిత ఇసుక విధానంతో మొత్తం అడ్డంగా దోచేశారు. రీచెస్‌లో కూడా ఇసుక లభించని పరిస్థితి ఏర్పడిందని మనవిచేస్తున్నాను. లేబర్ కాంట్రాక్టు అగ్రిమెంటుకు మరలా టెండర్లను పిలవడం జరిగింది. ఇది posting of Tender Document on APMDC website and AP e-procurement portal లో జూలై 27 పెట్టాము. Last date of receiving queries from bidders August 2nd, responses to quarries by APMDC August 5th, techno commercial bid due date August 13th, Announcement of the technically qualified bidders August 19th, E-Auction August 20th, Issue of Letter of Intent (LOI) August 21st, Agreement with successful bidder 28th August. సెప్టెంబరు ఐదోతేదీ నుండి ఇది అమలులోకి వస్తుంది. మా ముఖ్యమంత్రిగారు వీడియో కాన్ఫరెన్సు ఏర్పాటు చేసి, దీని మీద రెవ్యూ మీటింగ్ ఏర్పాటు చేస్తున్నారు. దాదాపు 81 ఓపెన్ రీచెస్‌కు 30 desiltations, 83 decasting which means patta lands, మొత్తం 194 రీచెస్‌కు టెండర్లు పిలవడం జరిగింది.

అధ్యక్షా, గత ప్రభుత్వంలో అధికారుల మీద దాడులు జరిగాయి. ఎంతో మంది ప్రజాప్రతినిధులు ఈ అక్రమ ఇసుక రవాణాలో ఇన్‌వాల్వ్ అయ్యారు, నిజంగా ఒక మహిళా తహశీల్దార్ మీద దాడి జరిగితే సాక్షాత్తు ముఖ్యమంత్రిగారు తన చాంబర్‌కు పిలిచి ఆమెకు కౌన్సిలింగ్ ఇచ్చారు గానీ, వాళ్ల శాసనసభ్యుడిని ఏవిధంగానూ దండించలేదు. ఇది సిగ్గుచేటు.

అధ్యక్షా, దోచేసినంత దోచేసి రాష్ట్రంలో ఇసుక రీచెస్‌లోనే ఇసుక లేకుండా చేసి ఇప్పుడు ఇసుక గురించి మాట్లాడుతున్నారు. ఈరోజు రాష్ట్రంలో రెండు కోట్ల యూనిట్ల ఇసుక అవసరమైతే కేవలం 94లక్షల యూనిట్ల ఇసుక మాత్రమే అందుబాటులో ఉంది. ఇదంతా ఎవరి వల్ల జరిగిందో ఒకసారి వారు ఆత్మవిమర్శ చేసుకోవాలి.

శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు(SRI VELAGAPUDI RAMAKRISHNA BABU): అధ్యక్షా, మేము అడిగినదేమిటి? వారు చెప్పింది ఏమిటి?

శ్రీ పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) **(SRI P.G.V.R.NAIDU)(GANA BABU)**(విశాఖపట్నం పశ్చిమం): అధ్యక్షా, మంత్రిగారు ఇసుకపై వేసిన ప్రశ్నలాగా సమాధానం చెప్పారు. సూటిగా అడిగినదేమిటంటే ఇసుక కొరత వలన భవన కార్మికులకు ఈరోజు పనులు లేకుండా పోయాయి. ఆ భవన కార్మికులకు సంబంధించిన పనులు మరలా ప్రారంభమయ్యేటట్లుగా, వారికి ఉపాధి దొరికేటట్లు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏమైనా చేస్తున్నారా అని అడిగాం. రెండు నెలల నుండి అక్కడ పనులు జరగడంలేదు. జిల్లాల్లో ఆ కొరతను నివారించేందుకు, ఏర్పాట్లు ఏమైనా చేస్తున్నారా, రేటు తగ్గిస్తే, వారు చెప్పే విధానాన్ని బట్టి చూస్తే మరలా పాలసీ విధానం వచ్చేసరికి నెల, రెండు నెలల వరకూ సమయం పట్టేటట్లు ఉంది. ఈ ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో ప్రభుత్వం శ్రద్ధ వహిస్తుందా, లేదా? అసలు ఈ విషయం తమరి దృష్టికి వచ్చిందో, లేదో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ జోగి రమేశ్**(SRI JOGI RAMESH)**(పెడన): అధ్యక్షా, ఇసుక లేక భవన కార్మికులంతా ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవం. కానీ, ఇప్పుడు సభ్యులు చెప్పినట్లుగా, మంత్రిగారు చెప్పినట్లుగా ఇసుక అంతా కూడా నదుల్లో లేదు. కాలువలలో లేదు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల పొట్టల్లో ఉంది. కక్కిస్తే ఇసుక మొత్తం బయటకు వస్తుంది.

(అంతరాయం)

అధ్యక్షా, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ రూ.100కోట్లు రాష్ట్ర ప్రభుత్వంపై జరిమానా విధించింది. రూ.100కోట్లు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలి. అంటే కృష్ణా నదిలో ఉన్న ఇసుక మొత్తం కూడా తెలుగుదేశం పార్టీ నాయకులు దోచుకున్నారు. కాబట్టే రూ.100కోట్లు జరిమానా విధించారు. ఈరోజు లక్షలాది మంది భవన కార్మికుల పొట్ట కొట్టినది తెలుగుదేశం ప్రభుత్వమేనని తెలుసుకోవాలి. చంద్రబాబునాయుడుగారి దగ్గర నుండి, వారి అబ్బాయి దగ్గర నుండి అప్పటి మంత్రులంతా, ఎం.ఎల్.ఏలంతా తెలుగుదేశం ప్రభుత్వ నాయకులంతా ఉన్నారు.

ఉ 10.40

(ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి **(SRI PEDDIREDDI RAMACHANDRA REDDY)**: అధ్యక్షా, ఇప్పుడే నేను చాలా క్లియర్‌గా చెప్పాను. లేబర్ గురించి మాకందరికీ కూడా బాధ ఉంది. Devastation శాండ్ మాఫియా దగ్గర నుంచి లాక్కొన్ని తిరిగి ఒక ఆర్డర్‌లో పెట్టాలంటే కొన్ని పద్ధతులు ఉంటాయి. ఈ ప్రభుత్వం ఉన్న పళంగా ఏదంటే అది చెప్పలేదు. మళ్లీ చెప్పిన తరువాత చేయాలి. ప్రభుత్వానికి మంచి పేరు రావాలనే ప్రయత్నం చేస్తున్నాం. శాండ్ మాఫియా నుంచి తీసుకొని ఈరోజు తిరిగి మళ్లీ టెండర్లు పిలవాలంటే కొంచెం సమయం పడుతుంది దాని గురించి కొంచెం ఆలోచన చేయాలి. లేబర్ కోసం కూడా పిలిచాం. లేబర్‌కి సంబంధించిన ఇబ్బందులు మాకు తెలుసు కాబట్టి తొందరగా పరిష్కరించడం

కోసం తేదీతో సహా చెప్పాం. ఆ తేదీలు అన్నీ తెలిపినా, మేము అడిగింది వేరే, చెప్పింది వేరే అంటే మాకేమి అభ్యంతరం లేదు. కావాలంటే మళ్లీ వెళ్లి స్మగ్లింగ్ చేస్తే కేసులు పెట్టేందుకు ఇబ్బంది ఏమీ లేదు. వాళ్లని చేసుకోమని చెప్పండి. ఎంతైనా శాండ్ తోలుకోమనండి. నాకైతే ఎటువంటి ఇబ్బంది లేదు. ప్రభుత్వం ఉంది ఎవరైతే తప్పులు చేస్తారో వాళ్లని శిక్షించడం జరుగుతుంది.

(ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్(**SRI BUGGANA RAJENDRANATH**) : అధ్యక్షా, ఈరోజు శాండ్ కొరత ఉందనేది వాస్తవం. దీనిని ఎవ్వరూ కాదనడం లేదు. అయితే శాండ్ కొరత నుంచి మళ్లీ రొటీనుగా, నార్మల్‌గా అందరికీ అనుకూలమైన పద్ధతిగా చేయడానికి ప్రస్తుతం **transition phase**. ఆ ప్రభుత్వం ఉన్నంతవరకు అందరికీ తెలిసిందే. తెలుగుదేశం పార్టీ నాయకులు అందరు కూడా ఇసుక సంపాదన మీద ఆధారపడి ఉన్నారు.

(ప్రతిపక్ష సభ్యులు అందరూ అనొద్దు, మీ ఎమ్మెల్యేలు ఇన్వాల్వ్ కాలేదా అని అన్నారు)

ఇప్పుడు ఈ **transition period**ను పద్ధతిగా రెగ్యులరైజ్ చేసేందుకు **APMDC** ద్వారా మైనింగ్ చేసేందుకు అన్ని రకాల ప్రతిపాదనలు పెట్టి, ఆక్షన్ డేట్స్ కూడా అనౌన్స్ చేయడం జరిగింది. నెలన్నర రోజులలో రెండు సమస్యలు వచ్చాయి. వర్షాలు పడి రివర్ రీచ్‌లు అన్నింటిలో వరదలు వచ్చాయి. స్మగ్లింగ్, దోపిడీ లేదనుకుంటే వచ్చే సంవత్సరానికి ఇదంతా కూడా నిల్వ చేస్తాం. ఆ నిల్వలు ఆటోమేటిక్‌గా ఈ రెండు, మూడు నెలల వర్షాకాలంలో సరిపోతుంది. ఈసారి మన దురదృష్టానికి ఏమైందంటే నిల్వ చేయాల్సిన టైంలో టిడిపి అధికారంలో ఉన్నది. వాళ్లు అధికారంలో ఉన్నారు కాబట్టి ఆటోమెటిక్‌గా రివర్స్‌లో అంతా ప్రాబ్లం అయింది. ఆక్షన్ సిస్టం రెగ్యులేట్ చేసేందుకు కొంత సమయం పడుతుంది. ఈ బ్యాలెన్స్ టైంలో కూడా ఇబ్బంది లేకుండా ఉండాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఎవరైనా గానీ బోనఫైడ్ బిల్డర్ సొంత ఇల్లు గానీ గవర్నమెంట్ వర్క్స్ తహశీల్దారు గారి దగ్గరకు వెళితే పర్మిట్ ఇస్తారు. ఆ పర్మిట్ ద్వారా తెచ్చుకోవచ్చు. పబ్లిక్‌కి ఇది సింక్ అయ్యేందుకు కొద్దిగా టైం పడుతుంది. ఎందుకంటే పూర్తిగా దానిని సిస్టంలోకి తెచ్చేందుకు ఒక నెల, నెలన్నర పట్టింది. ఈ నెలన్నరలో నదుల్లో వరద రావడం స్టాక్ పైల్ లేకపోవడం, వచ్చే నెల నుంచి రెగ్యులేటెడ్‌గా సిస్టమెటిక్‌గా, పద్ధతిగా అన్ని విధాలా ఇసుక అందుబాటులో ఉంటుంది.

MR.SPEAKER: I have an important announcement to make.

ANNOUNCEMENT

I am to announce to the House that Sri Maddali Giridhara Rao, MLA, Guntur West was arrested by Phirangipuram Police on 27-07-2019 U/s 151 of Cr.P.C. and later released on bail.

MR.SPEAKER: Papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

PAPERS LAID ON THE TABLE

1. "A copy of the 48th Annual Report of the Andhra Pradesh State Agro Industries Development Corporation Limited for the year 2016-2017, as required Under Section 394 of the Companies Act, 2013."

2. "A copy of the 3rd Annual Report of the Andhra Pradesh Greening and Beautification Corporation for the Year 2017-2018, as required Under Section 394 of the Companies Act, 2013."

3. "A copy of the 1st Annual Report of the Andhra Pradesh State Beverages Corporation Limited for the Year 2015-2016, as required Under Section 101(1) of the Companies Act, 2013.

MR.SPEAKER: Now, Zero Hour.

జీరో అవర్

శ్రీ అన్నంరెడ్డి అదీప్‌రాజ్ (SRI ANNAMREDDY ADEEP RAJ)(పెందుర్తి): ధన్యవాదాలు అధ్యక్షా, ముందుగా పంచగ్రామాల భూసమస్య మీద కమిటీ వేసి దానికి ఒక శాశ్వత పరిష్కారం దిశగా ముందడుగు వేసిన ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఒక ముఖ్యమైన అంశం మీద నేను మాట్లాడదలచుకున్నాను. పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలంలో నేషనల్ పవర్ థర్మల్ కార్పొరేషన్ (ఎన్‌టిపిసి) సుమారు 3600 ఎకరాల్లో విస్తరించబడి ఉంది. ఫిబ్రవరి 2002లో దాని మొదటి యూనిట్, ఫిబ్రవరి 2004లో రెండవ యూనిట్ ప్రారంభమైనవి. ఏదైనా కొత్త పరిశ్రమ వచ్చినప్పుడు స్థానికంగా ఉన్న ప్రజలు మా బ్రతుకులు బాగుపడతాయి, మా జీవన శైలి మెరుగుపడుతుంది అని ఆశతో ఎదురుచూస్తూ ఉంటారు. మా ప్రాంతంలో ఉన్న వాళ్లకి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయి అని చెప్పి ఎంతో ఆశగా ఎదురుచూస్తూ ఉంటారు. కానీ ఇక్కడ పరిస్థితి దానికి భిన్నంగా ఉంది. అక్కడ చుట్టుపక్కల ప్రజలందరూ కూడా దయనీయమైన జీవితాన్ని గడుపుతున్న పరిస్థితి. ఎందుకంటే అక్కడ ఎన్టీపీసీ కాలుష్యం వల్ల ఐదు గ్రామాలు పూర్తిగా కాలుష్యం కోర్లలో చిక్కుపడి ఉన్నాయి. అందులో పిట్టవానిపాలెం, దేవాడ, మరడదాసరిపేట, సోమినాయుడు పాలెం, స్వయంబువరం. పిట్టవానిపాలెం, దేవాడ, మరడదాసరిపేట యాష్ పాండ్స్‌కి అతి సమీపంలో ఉన్న గ్రామాలు. సోమినాయుడుపాలెం, మూల స్వయంబువరం చిమ్నీలకు (కూలింగ్ టవర్స్‌కి) దగ్గరలో ఉన్నాయి. గతంలో 600ఎకరాలు ఉన్న యాష్‌పాండ్స్‌ని 1000ఎకరాలకు విస్తరించారు. అప్పటినుంచి ప్రజలు అనేక రకమైన ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఐదు గ్రామాల ప్రజలు అనారోగ్యాలకు గురి అవుతున్నారు. గర్భిణీ మహిళలకు గర్భస్రావం అవుతున్నాయి. Premature బేబీలు పుట్టడం, చర్మ వ్యాధులు, అలాగే లంగ్ క్యాన్సర్‌ల బారిన పడుతున్నారు. భూగర్భ జలాలు పూర్తిగా కలుషితం

అయిపోయాయి. ఎక్కడా తాగునీరు లేని పరిస్థితి ఉంది. పూర్తిగా గాలి కాలుష్యం ఉంది. పంట పొలా లన్నీ కూడా పూర్తిగా నాశనమైపోయి వ్యవసాయం కూడా దెబ్బతినింది. పాడి పశువులు కూడా చని పోయే పరిస్థితి చూశాం. ప్రజలు కేన్సర్ బారినపడి చనిపోయే పరిస్థితులు చూశాం. రీసెంట్‌గానే 45రోజుల క్రితమే కాలుష్యం వల్ల సోమినాయుడు పాలెం గ్రామంలో సిరిపివరపు రామకృష్ణ అనే 27 సంవత్సరాలు ఉన్న యువకుడు మరణించారు. ఎన్టీపీసీ నుంచి వచ్చే కాలుష్యం వల్ల అతను చనిపో యాడు కాబట్టి ఆ కుటుంబ సభ్యులకు ఒక ఉద్యోగమైన ఇప్పిద్దామని చూస్తే అది కూడా ఇప్పటివరకు జరగని పరిస్థితి. ముఖ్యమైన విషయం ఏమంటే ఎంత దారుణంగా ఉందంటే వాళ్ల పరిస్థితి. 2011 సంవత్సరంలో ఎన్టీపీసీ విస్తరించిన తరువాత ఐదు గ్రామాలను తరలించాలని చెప్పి ఎప్పటినుంచో ప్రజ లందరూ డిమాండ్ చేస్తున్నారు.

2014లో హుద్‌హుద్ వచ్చినప్పుడు బూడిద అంతా పూర్తిగా గ్రామాల పైన పడితే కనీసం ఎన్టీపీసీ వాళ్లు సిఎస్ఆర్ నిధులు ఇవ్వడం గానీ ఆ గ్రామాలను అసలు పట్టించుకోలేని పరిస్థితిలో వాటిని వదిలేశారు. ఈ ఐదు గ్రామాలను కూడా త్వరితగతిన తరలించాలి. వారిని అన్ని విధాలా ఆదుకొని ఆ గ్రామాలను తరలించి, అక్కడున్న వారందరికీ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఒకే ఒక్క విషయం. పరవాడ, పెదగంటీడ మండలాలు అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని అన్నట్లుగా ఉంది. ఎందు కంటే అదే ప్రాంతంలో ఎన్టీపీసీ ఉంది. ఫార్మా సిటీలో సుమారుగా 70కంపెనీలు ఉన్నాయి. హిందుజా పవర్ ప్లాంట్ ఉంది. అదేవిధంగా Meditech ఉంది. ఎన్ని ఉన్నా సరే అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని అన్నట్లుగా ఏ ఒక్కరికీ ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేవు. వాళ్లందరికీ కూడా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. తాడి గ్రామం అయితే కంప్లీట్‌గా ఫార్మా సిటీ మధ్యలో ఉంది. ఆ గ్రామంలో ఉన్న ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మేము డిమాండ్ చేసేదేమంటే కాలుష్యం కోరల్లో చిక్కుకొని ఉన్న గ్రామాలను తరలించాలని ప్రజలు ఎప్పటినుంచో పోరాటాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు కూడా దీని మీద మాట ఇవ్వడం జరిగింది. ఈ గ్రామాలను తరలించి అక్కడున్న ప్రజలందరిని ఆదుకోవాలని చెప్పి మీద్వారా కోరుతున్నాను. ధన్యవాదాలు.

శ్రీ చిట్టిబాబు కొండేటి(SRI CHITTIBABU KONDETI)(పి.గన్నవరం): అధ్యక్షా, మొట్ట మొదటిసారిగా 15వ అసెంబ్లీలో రావడానికి నాకు అవకాశమిచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డిగారికి నా హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నాది ఎస్సీ నియోజకవర్గం. నేను అంబేడ్కర్ గారి దయవల్ల అలాగే పి.గన్నవరం నియోజకవర్గం ప్రజల దయవల్ల అసెంబ్లీలోకి వచ్చినందుకు అంద రికీ నా హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మా సొంత గ్రామంలో ONGC, GAIL వల్ల చంద్రబాబునాయుడు గారు అధికారంలోకి వచ్చిన ఒకనెల్లోనే 23మంది చనిపోవడం. 16మంది గాయాలు పాలవ్వడం జరిగింది.

ఉ 10.50

కంటిచూపు సరిగా లేనివారికి ప్రభుత్వం ఏమీచెయ్యలేదు. ఓఎన్‌జీసీ వాళ్ల దగ్గర నుంచి మా జగన్మోహన్‌రెడ్డిగారు చనిపోయిన ప్రతిఒక్కరికి రూ.1కోటి డిమాండ్ చేశారు. కానీ చనిపోయిన ప్రతిఒక్కరికి రూ.25లక్షలు ఇవ్వడం జరిగింది. చనిపోయిన కుటుంబంలో ఒక్కొక్కరికి ఉద్యోగాలు ఇస్తామన్నారు. అది ఈరోజువరకు ఇవ్వలేదు. స్థానికులకు తప్పనిసరిగా ఓఎన్‌జీసీ, గెయిల్‌లో కనీసం 50శాతం ఉద్యోగావకాశాలు కల్పించాలని మీ ద్వారా కోరుతున్నాను. అదేవిధంగా మా కోనసీమలో మూడు ఎస్సీ రిజర్వ్ స్థానాలు ఉన్నాయి. ఒక ఎంపీ రిజర్వ్ స్థానం ఉంది. అక్కడ ఎక్కువ అంబేడ్కరిస్టులు, అంబేడ్కరిజమ్ కూడా ఉంది కొత్తగా ఏర్పాటు చేసే జిల్లాలు వస్తున్నాయి కనుక కొత్త జిల్లాకు బాబాసాహెబ్ అంబేడ్కర్ పేరు పెట్టే విధంగా మీరందరూ సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప(SRI NIMMAKAYALA CHINA RAJAPPA)(పెద్దాపురం): అధ్యక్షా, కాపులను బీసీలలో చేర్చాలనేది మూడు, నాలుగు దశాబ్దాలుగా కాపుల కోరిక. 1962కి ముందు కాపులు బీసీలలో ఉండేవారు. దాని తరువాత ప్రభుత్వం తీసెయ్యడం జరిగింది. కాపులందరూ కూడా ఆర్థికంగా వెనుకబడి ఉన్నారు అనే ఉద్దేశంతో 30 సంవత్సరాలుగా అనేక పోరాటాలు చెయ్యడం జరిగింది. తరువాత 2004, 2009లో రాజశేఖర్‌రెడ్డిగారు కూడా మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. ప్రభుత్వం వచ్చిన తరువాత దాల్వా సుబ్రహ్మణ్యం కమిటీకి రూ.40లక్షలు ఇస్తే, ఈ కమిటీ ఏర్పాటు ద్వారా న్యాయం జరుగుతుందని అని చెబితే ఆ రూ.40లక్షలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఆనాటి ప్రభుత్వంలో జరిగింది. ఆ పరిస్థితిలో 2014లో చంద్రబాబునాయుడుగారి పాదయాత్రలో వారి హామీ ప్రకారం కార్పోరేషన్ ఏర్పాటుచేసి, కమిటీ ఏర్పాటుచేసి కమీషన్ నుంచి రిపోర్టు తెప్పించుకుని అసెంబ్లీలో, కేబినెట్‌లో పెట్టి కేంద్రానికి పంపడం జరిగింది. ఆ పరిస్థితిలో కేంద్రప్రభుత్వం ఈబిసి కింద 10శాతం రిజర్వేషన్ ఇవ్వడం జరిగింది. అందులో ఐదుశాతం కాపులకు ఇవ్వాలని చంద్రబాబునాయుడు గారు అసెంబ్లీలో తీర్మానం చెయ్యడం జరిగింది. అయితే ఈరోజు ఐదుశాతం రిజర్వేషన్ కూడా రద్దు చెయ్యాలని ఈ ప్రభుత్వం నిర్ణయించడం చాలా దారుణమని తెలియజేస్తున్నాను. ఎందుకంటే మన ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత దామోదరం సంజీవయ్యగారు, తరువాత చంద్రబాబునాయుడుగారు న్యాయం చేశారు. ఈరోజు జగన్మోహన్‌రెడ్డిగారిని కోరేది ఏమిటంటే ఎన్నో సంవత్సరాలుగా కాపులందరూ కూడా ఆర్థికంగా, సాంఘికంగా వెనుకబడి ఉన్నారు. మాకు న్యాయం చెయ్యాల్సిన పరిస్థితి ఉంది కనుక దయుంచి ఐదుశాతం రిజర్వేషన్ కూడా కాపులకు ఇవ్వాలని మేం కోరుతున్నాం.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI)ః నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ కారుమూరి వెంకట నాగేశ్వరరావు(SRI KARUMURI VENKATA NAGESWARA RAO)(తణుకు): ః అధ్యక్షా మీ ద్వారా ఇరిగేషన్ మినిస్టర్ గారికి మా నియోజకవర్గంలో మొన్న కురిసిన నాలుగురోజులు వర్షాలకు గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఆకుమళ్ళు, ఊడ్చిన మళ్లు మునిగిపోయాయి. మురుగు కాలవలు అన్నీ కూడా పూడిపోవడం ఆ డ్రైయిన్‌లను కూడా ఆక్రమించుకుని షెడ్డులు కట్టుకోవడం వలన మొత్తానికి మురుగునీరు వెళ్లని పరిస్థితులు ఉన్నాయి. యుద్ధప్రాతిపదిక మీద చేసే విధంగా ఇరిగేషన్ మినిస్టర్‌గారు చర్యలు తీసుకోవాలి. ఎందుచేతంటే ఇవి వేసవికాలంలో చేయవలసినవి. గత పాలకులు పూర్తిగా వ్యవసాయం దండగ అన్న మాటకి నిదర్శనంగా వేసవికాలంలో చేయవలసిన పనిని పూర్తిగా నిర్లక్ష్యం చెయ్యడం వల్ల ఈరోజు వ్యవసాయం అస్తవ్యస్తంగా ఉంది. రైతాంగం కుదేలు అయిపోతున్నారు. బాధపడుతున్నారు. నిన్న నేను నియోజకవర్గంలో తిరిగాను. నా ఒక్క నియోజకవర్గం ఒకటే కాదు. పశ్చిమగోదావరి జిల్లాలో వేరే నియోజకవర్గాలలో కూడా ఇదే పరిస్థితి ఉంది. ముఖ్యంగా వెంటనే ఇరిగేషన్ మినిస్టర్‌గారు దీనిమీద శ్రద్ధ తీసుకుని అధికారులకు వెంటనే సూచనలు ఇచ్చి ఆ మురుగునీరు వెళ్లేట్లుగా చూడాలని మీ ద్వారా ఇరిగేషన్ మినిస్టర్‌గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI) ః నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి (SRI DUDDUKUNTA SRIDHAR REDDY) (పుట్టపర్తి) ః ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు అనంతపురం జిల్లాలో రైతాంగం చాలా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా గత ఐదు సంవత్సరాలుగా కరవుతో రైతులు పూర్తిగా ఇబ్బందులు పడుతున్నారు. దాదాపుగా అనంతపురం జిల్లానుంచి కొన్ని వేల కుటుంబాలు వలసపోయాయి. ఈరోజు మా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు పక్కరాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌తో మాట్లాడి గోదావరి నీళ్లను శ్రీశైలంకు, నాగార్జునసాగర్‌కు యుద్ధప్రాతిపదికన తరలించి రాయలసీమ జిల్లాలకు నీళ్లు ఇవ్వాల్సిందిగా మీ ద్వారా ఇరిగేషన్ మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని కోరుకుంటున్నాను. ముఖ్యంగా ఈరోజు మా అనంతపురం జిల్లాకు పక్కనే ఉన్న బెంగళూరు అంటే మా పుట్టపర్తి నుంచి చిక్‌బళ్లాపూర్‌కు దాదాపుగా 70కి.మీలు దూరం ఉంటుంది. చిక్‌బుళ్లాపూర్‌లో విపరీతంగా వర్షాలు పడుతున్నాయి. అనంతపురంలో పడడం లేదు. కారణం ఏమిటంటే micro climatical conditions లో చిన్న తేడా ఉంది. అక్కడ, ఇక్కడ micro climatical conditions తేడాతో అనంతపురం జిల్లా బోర్డర్‌లో ఉన్న పుట్టపర్తిలో కదిరి, పెనుగొండలో వర్షాలు పడడం లేదు. చిక్‌బళ్లాపూర్‌లో వర్షాలు పడుతున్నాయి. రాయలసీమ జిల్లాలలో కరవుని జయించాలంటే కచ్చితంగా యుద్ధప్రాతిపదికన ప్రతి నియోజకవర్గంలో రాజన్న వనమహోత్సవం అనే ప్రోగ్రామ్‌ను డిజైన్ చేసి సంవత్సరానికి ప్రతీ ఎంఎల్ఏ కోటి మొక్కలు నాటాలని చెప్పి మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని రిక్వెస్ట్ చేసుకుంటున్నాను. అదేవిధంగా ఫారెస్ట్ శాఖామంత్రిగారికి కూడా రిక్వెస్ట్ చేస్తున్నాను. (బెల్)

MR.SPEAKER: Please conclude.

అదేవిధంగా ఈ సందర్భంగా ఒకే ఒక్కమాట. గత ప్రభుత్వం ఏమి చేసిందంటే ఏదైతే హంద్రీ-నీవా, సుజలస్రవంతి పథకాలను రాజశేఖర్‌రెడ్డిగారు అనంతపురం జిల్లాకు తీసుకువచ్చారు. ఆ కార్యక్రమంలో భాగంగా బుక్కపట్నం రిజర్వాయరు దగ్గరకు చంద్రబాబునాయుడుగారు ప్రారంభోత్సవానికి వచ్చినపుడు ముందురోజు అక్కడ తెలుగుదేశం కార్యకర్తలు కొండలెక్కారు. ఎందుకు కొండలెక్కారో మాకు అర్థం కాలేదు. వాళ్లందరూ పెయింట్ డబ్బాలు పట్టుకుని కొండలకి అంతా పసుపురంగు వేశారు. అంటే రకరకాల ఎన్విరాన్‌మెంటల్ ఇష్యూస్ వస్తున్నాయి. వాటిని అర్థం చేసుకోకుండా పెయింట్ వేశారు. భగవాన్ సత్యసాయిబాబా పుట్టిన ఊరిలో అంతా పసుపురంగు కొట్టి ఎన్విరాన్‌మెంటల్ న్యూసెన్స్ చేశారు. ఈ సందర్భంగా మీకొక మాట చెబుతున్నాను. ఈ **micro climatical conditions** గ్రహించుకుని కచ్చితంగా రాబోయే రోజులలో రాజన్న వనమహోత్సవం ప్రోగ్రామ్‌ని యుద్ధ ప్రాతిపదికన చెయ్యవలసిన అవసరం ఉంది.

శ్రీ కోనేటి ఆదిమూలం(**SRI KONETI ADIMULAM**)(సత్యవేడు): అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు మా ముఖ్యమంత్రి ఆశాజ్యోతి. 175నియోజకవర్గాలలో నాలాంటి పేదవాడికి ఎంఎల్‌ఏ టికెట్ ఇచ్చి నన్ను గెలిపించిన వారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఫారెస్ట్ మినిస్టర్‌గారు సభలోనే ఉన్నారు. 20 సంవత్సరాలుగా బోర్లు వేసుకుని చెరకు, శెనగ పంట వేసుకున్న రైతులందరినీ కూడా ఈరోజు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌వాళ్లు ఎన్‌క్రోచ్‌మెంట్ అయ్యి ట్రెంచ్‌లు వేసి ఎక్కడో ఉన్న సర్వే తీసుకువచ్చి చూపించి ఇవి మా భూములు, మీరంతా వెళ్లిపోండి అని చెప్పి అనేక సందర్భాలలో ఇబ్బందులు పెడుతున్నారు. సత్యవేడుకి సంబంధించి ఆరు మండలాల రైతులు ట్రాక్టరు, మోటరుబైకుపై వెళ్లినా, నడిచి వెళ్లినా కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారు. ఈ సందర్భంగా మంత్రిగారిని, రెవిన్యూ మినిష్టర్‌గారిని కోరుకుంటున్నాను. ముఖ్యమంత్రిగారు కూడా సవివరంగా సమగ్రమైన రిపోర్టు తెప్పించుకొని రైతులను కాపాడవలసిన బాధ్యత మనందరిపైన ఉందని సవినయంగా మనవిచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

వాయిదా తీర్మానం

మిస్టర్ స్పీకర్: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులపై దాడులు గురించి శ్రీ గద్దె రామ్మోహన్‌గారు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడమైనది. Now tea-break

(The House then adjourned at 10.59 AM)

మ.12.10

(THE HOUSE RE-ASSEMBLED AT 12.15PM WITH THE HON'BLE SPEAKER IN THE CHAIR)

(వాయిదా తీర్మానం ఇచ్చాం సార్ అని తెలుగుదేశం సభ్యులు అన్నారు)

మిస్టర్ స్పీకర్: వాయిదా తీర్మానాలన్నీ తిరస్కరించాను. I shall now request the Minister for Finance to move the motion for the introduction of the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2019.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2019."

MR.SPEAKER: Motion moved. Now the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2019."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

MR.SPEAKER: I shall now request the Minister for Finance to move the motion for taking into consideration the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2019.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE): Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2019 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now discussion on the Bill.

(INTERRUPTIONS FROM TELEGU DESAM PARTY MEMBERS)

Once I disallowed the Adjournment Motion, there is no question of re-opening of Adjournment Motion. Please sit down. Now Govardhan Reddy garu.

(INTERRUPTIONS)

మీరు కూర్చోవాలి. You know the importance of the Appropriation Bill. ఈరోజు అప్రాప్రియేషన్ బిల్లు మీద చర్చ ఉంది.

శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి(SRI KAKANI GOVARDHAN REDDY)(సర్వేపల్లి):అధ్యక్షా, ఈరోజు అప్రాప్రియేషన్ బిల్లుమీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. ఈసారి బడ్జెట్‌లో కేటాయింపులు చూస్తే ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిగారు ప్రజల గురించి ఆలోచించి, అదే విధంగా

ఆర్థికశాఖ మంత్రి రాజేంద్రనాథ్‌గారు అన్ని వర్గాల ప్రజల గురించి ఆలోచించి బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టారు. సమావేశాలు మొదలైనప్పటి నుంచి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడుగారు నా అనుభవం, నా వయస్సు మీకెవ్వరికీ లేదని ప్రధానంగా ఒక మాట చెబుతున్నారు. ఈ సందర్భంగా నేనొకటి గుర్తు చేస్తున్నాను. ఎన్నికలకు ముందు అనేక రకాల వాగ్దానాలిచ్చి అయిదు సంవత్సరాలలో అయిదు బడ్జెట్‌లలో ఎక్కడా కూడా రాష్ట్ర ప్రజల గురించి, వారి మనోభావాల గురించి, ఇచ్చిన హామీలను గుర్తించకుండా చంద్రబాబునాయుడుగారు మోసం చేయడాన్ని చూసి ఆయన వయసును గుర్తించాలా? లేక చేసిన వాగ్దానాలలో 90శాతం నెరవేర్చాలని కృషిచేస్తున్న జగన్మోహన్‌రెడ్డిగారి మనసా అని ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. వారి వయస్సు, వారి అనుభవం ఈ రాష్ట్ర ప్రజలను మోసం చేయడానికి ఉపయోగపడింది తప్ప ఎక్కడా, ఎపుడూ ఈ రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమం గురించి ఆలోచించిన పరిస్థితి లేదు. ఇపుడు మేం ముఖస్తుతికోసం మాట్లాడడం లేదు. ముఖస్తుతి వెన్నుపోటుకన్నా ప్రమాదమైనది. ముఖస్తుతి ఎంత ప్రమాదకరమైనదంటే చంద్రబాబునాయుడుగారు ఎన్టీ రామారావుకు పొడిచిన వెన్నుపోటు కన్నా ప్రమాదకరమైనదిగా మేం భావిస్తాం కాబట్టి ఎక్కడా కూడా ముఖస్తుతి చేయకుండా యథార్థాలు మాట్లాడుతున్నాం. ఈరోజు ప్రజల సమస్యలు తెలిసిన వ్యక్తిగా, ప్రజల గురించి ఆలోచించే వ్యక్తిగా, మంచి మనసున్న వ్యక్తిగా మనసున్న బడ్జెట్‌ను జగన్మోహన్‌రెడ్డిగారు ప్రవేశపెట్టారు.

మ 12.20

ఈరోజు బడ్జెట్ చూస్తే నవరత్నాలకు సంబంధించి బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం జరిగింది. ఆరోజు జనాలను, జనాల సమస్యలు చూశారు కాబట్టే బడ్జెట్‌లో నిధులు కేటాయించడం జరిగింది తప్ప ఆరోజు ఖాళీ ఖజానా ఉందా, లేకపోతే ఖజానాలో డబ్బులున్నాయా, వనరులు ఏ విధంగా ఉన్నాయనే ఆలోచన చేయకుండా వనరులు లేకపోయినా సరే, రాష్ట్రానికి రూ.3 లక్షల 50 వేల కోట్ల అప్పున్నా సరే ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఈరోజు ఎన్ని కుటుంబాలకు ఎంత మేలు చేయగలము అని ఆలోచించి ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది.

అధ్యక్షా, ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి రెండు మాసాలు కూడా పూర్తి కాలేదు. ఒక బడ్జెట్ ప్రవేశపెడితే రెండు మాసాలు కూడా నిండని పరిపాలన ఈరోజు పరుగెడుతుంటే రాష్ట్ర ప్రజలు ఆశ్చర్యానికి లోనవుతున్నారు. రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డి గారిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేయడమనేది సరైన నిర్ణయమని ఆలోచన చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీని విమర్శించాలనో, చెప్పాలనో కాదు గానీ చంద్రబాబు నాయుడు గారికి ప్రజలు అటువంటి తీర్పు ఇచ్చిన తరవాత అసెంబ్లీలోకి వచ్చినప్పుడు మేము అనుకున్నాము. ప్రజలు ఈ విధంగా తీర్పిచ్చారని చంద్రబాబునాయుడుగారు పశ్చాత్తాప పడతారేమో అనుకుంటే ఏ మాత్రం పశ్చాత్తాపం లేకుండా ఎదురుదాడి చేసి ఏదో ఒక విధంగా తనది పైచేయి అనిపించుకోవాలనే ఆలోచనతో ప్రతీదీ విమర్శిస్తున్నారు. గతంలో ఎవరైతే పాపం చేశారో వాళ్లను రక్షించే పని చేస్తున్నారు. ఈరోజు పీపీఏలను అసెంబ్లీలో చూసి మేము ఖంగుతిన్నాం. దోచుకున్నారని

తెలుసు గానీ ఇన్ని లక్షల కోట్ల రూపాయల ప్రజల సొత్తు దోచుకున్నారా అని ఆశ్చర్యం కలిగించే విధంగా చంద్రబాబు నాయుడుగారు దోపిడీ కార్యక్రమం చేశారు.

అధ్యక్షా, అదే విధంగా పోలవరానికి సంబంధించి, ఇసుక అక్రమ తవ్వకాలకు సంబంధించి, జన్మభూమి కమిటీలకు సంబంధించి ఆరోజు జలయజ్ఞానికి సంబంధించి ఇచ్చిన శ్వేతపత్రాన్ని సమర్పించి ఈరోజు ప్రజల డబ్బు ఖర్చు పెట్టి విదేశీ పర్యటనలు చేశారు. ఐదు లక్షల ఉద్యోగాలిచ్చామని అని ఆ పెద్దమనిషి మాట్లాడుతున్నారు. వారి విదేశీ పర్యటనల వలన జరిగిన ఒప్పైదైనా అంటే నాకు ఒక సామెత గుర్తుకు వస్తోంది. "చెనిటి పెద్దమ్మను చాంతాడు ఎక్కడ అంటే మా ఆయన పుట్టిల్లు బెజవాడ" అన్నట్లుగా వారిని అడిగిన ప్రశ్నలకు వారు సమాధానం చెప్పుకోలేక రకరకాలైన సమాధానాలు చెప్పే పరిస్థితి ఉంది. భూ కుంభకోణాలు, రాజధానికి సంబంధించి రకరకాల ప్రకటనలు, కాల్‌మనీ కేసులు, ప్రజల సంక్షేమ గురించి చూడకుండా అప్పులు చేశారు. వాళ్లకు సంబంధించిన కుటుంబరావు గారే చెబుతున్నారు. ఎఫ్ఆర్‌బిఎం ప్రకారం మేము అప్పు చేశామని చెబుతున్నారు తప్ప అప్పు చేయడం తప్పు అనే మాట ఎక్కడా చెప్పలేకపోతున్నారు. అదేవిధంగా ఈరోజున ఇంత ఖర్చు పెట్టి కేపిటల్ ఇన్వెస్ట్‌మెంటు జరిగిందా అని అంటే కేపిటల్ ఇన్వెస్ట్‌మెంటు శూన్యం. అన్నీ టెంపరరీలే. టెంపరరీ పట్టిసీమ, టెంపరరీ కేపిటల్. కేంద్రం రూ.2000 కోట్లు ఇస్తే దానికి సంబంధించి మాట్లాడే పరిస్థితి లేదు. అయితే పాపం ఒక సందర్భంలో చెప్పారు. రాజశేఖర్‌రెడ్డిగారు కూడా అనుకున్న అన్నీ పనులు చేయలేకపోయారు యాభై శాతం మాత్రమే మేనిఫెస్టోలో పెట్టినవి చేశారని చెప్పారు. చంద్రబాబునాయుడుగారు నేనొక్కడినే చెప్పిన ప్రతీ పనికాకుండా చెప్పనివి కూడా చేశాను అని చెప్పడం జరిగింది.

అధ్యక్షా, మాకు తెలిసి చంద్రబాబునాయుడుగారూ చెప్పినవేవీ చేయలేదు కానీ ఐదు బడ్జెట్‌లలో ఎక్కడా నిధులు కేటాయించలేదు గానీ ఎవరైనా ఒక మంచి పనిచేస్తే చేశాను అని చెప్పుకోవాలి. చంద్రబాబునాయుడుగారు ఒక కార్యక్రమం పెట్టారు. చంద్రన్న సంక్రాంతి కానుక, చంద్రన్న తోఫా, చంద్రన్న క్రిస్మస్ కానుక. చంద్రన్న బెల్లం, శెనగపిండి అవేవీ ప్రజలకు పనికి రాలేదు. గలీజుగా ఉన్నాయని బయట పారేశారు. ఒకటి మాత్రం పనికి వచ్చింది. పాపం రైతులు, పాస్‌బుక్, 1B అడంగల్‌లు పెట్టుకుని బ్యాంకుల చుట్టూ అగ్రికల్చర్ ఆఫీసుల చుట్టూ తిరిగేవారు. పాపం పేదవాడు నాకు పింఛను ఇప్పించమని జన్మభూమి కమిటీల దగ్గరకి రేషన్ కార్డు, ఆధార్ కార్డులు పట్టుకుని తిరగడానికి, దరఖాస్తు ఫారం పట్టుకుని అయ్యా మాకు రేషన్ కార్డులు ఇవ్వమని తిరగడానికి, ఆ కాగితాలు ఏవీ కూడా కిందపడి మాసిపోకుండా, చెమటకు తడిసిపోకుండా, సంవత్సరానికి ఒక కొత్త సంచి ఇచ్చి మీరు ఈ సంచి పట్టుకుని తిరుగుతూ ఉండండి అని వారు ఇచ్చిన సంచి ఉపయోగపడింది. చంద్రన్న సంక్రాంతి కానుక కొరకు ఇచ్చిన సంచీ అర్జీలు మోయడానికి ఉపయోగపడింది తప్ప మరేవిధంగా ఉపయోగపడిన పరిస్థితి లేదు.

అధ్యక్షా, ఈరోజు ఎవరో ఒక పెద్దాయన చెప్పాడు. మేనిఫెస్టోకు సంబంధించి పైన రంగులు చూడండి అని చెప్పారు. అంటే మేనిఫెస్టోకు సంబంధించి మీరు లోపల ఏమీ తప్పుబట్టడానికి వీలులేదు, తప్పుబట్టే పరిస్థితిలో లేరు కాబట్టి మేనిఫెస్టో పైనున్న రంగును గురించి మాట్లాడే పరిస్థితి ఏర్పడింది. అంటే లోపల ఉన్న బడ్జెట్‌కు సంబంధించి, నిధులకు సంబంధించి, కేటాయింపులకు సంబంధించి మాట్లాడే పరిస్థితి లేదు. పాపం ఏది వచ్చినా సరే ఆ ట్విట్టర్‌లో పెట్టుకుని దానికి సంబంధించి ఏదో చేయించడానికి ట్విట్టర్ రాజా ఉన్నారు. ఈరోజు రాష్ట్రానికి సంబంధించి రకరకాలైన పరిస్థితులుంటే వాటి గురించి పట్టించుకునే పరిస్థితి లేదు. పాపం చంద్రబాబునాయుడుగారు మాత్రం అసెంబ్లీకి రాలేదు గానీ, ఎవరన్నా పరామర్శలకు వస్తే వారికి మాత్రం చెబుతున్నారట. మీరు ఒంటరిగా రాకూడదు యాభై మంది మహిళలను తీసుకురావాలని చెబుతున్నారట. ఆ మహిళలు వచ్చి అయ్యా నువ్వు ఎట్లా ఓడిపోయావో మాకు తెలియడం లేదని మాట్లాడితే అది పేపర్‌లో వస్తుంది. అయ్యా నువ్వు ఎట్లా ఓడిపోయావు అని ఇక్కడ కూర్చున్న శాసనసభ్యులకు తెలియడం లేదు. అక్కడ కూర్చున్న ప్రతిపక్ష నాయకుడికి చంద్రబాబునాయుడుగారికి తెలియడం లేదు. పాపం వీళ్లు పిలిపించే వాళ్లకు ఎట్లా ఓడిపోయారో తెలియడం లేదు. ప్రజలు గమనించారు కాబట్టే ఇటువంటి వ్యక్తి మనకు తగడు అని పంపించిన పరిస్థితి.

అధ్యక్షా, ఐదు సంవత్సరాలుగా దగా పడిన వర్గాలకు స్వాంతన చేకూర్చే విధంగా ఈరోజు బడ్జెట్‌లో కేటాయింపులు జరిపారు. అదేవిధంగా ఒక్క మాటలో చెప్పాలంటే బడుగు బలహీన వర్గాలకు సంబంధించి బ్రహ్మోత్సవం లాగా ఈరోజున బడ్జెట్‌లో నిధులు కేటాయించడం జరిగిందని గర్వంగా వై.ఎస్.ఆర్‌కాంగ్రెస్‌పార్టీ శాసనసభ్యుడిగా చెప్పుకునే పరిస్థితి ఉంది. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సంబంధించి కొత్త అధ్యాయం ప్రారంభమైంది. మేనిఫెస్టోలో ఈ బడ్జెట్‌కు సంబంధించిన కేటాయింపులు చూస్తే 80 నుంచి 90 శాతం అమలు చేయడానికి ప్రయత్నం చేయడం జరిగింది. గత బడ్జెట్‌తో పోలిస్తే ఈ బడ్జెట్‌ను చూస్తే ఒక్కసారి compare and contrast చూస్తే ఎంత వ్యత్యాసం ఉందో స్పష్టంగా అర్థమయ్యే పరిస్థితి. గత బడ్జెట్‌లో సంక్షేమ పథకాలు చూస్తే సున్నా. ఏదైనా మాట్లాడదామంటే చంద్రబాబునాయుడుగారు పెట్టిన మొదటి సంతకాలకే దిక్కులేని పరిస్థితి. అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఎవరు గుర్తున్నా, లేకపోయినా సరే అభివృద్ధి, సంక్షేమం అంటే గుర్తుకు వచ్చే వ్యక్తి స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి గారని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. వై.ఎస్. అంటే స్కీములు. ఆరోజు వై.ఎస్. అధికారంలో ఉన్నా ఈరోజు తిరిగి వై.ఎస్. వారసత్వం తిరిగి అధికారంలోకి వచ్చినా వై.ఎస్. ఉంటే స్కీములు, వై.ఎస్.లేకపోతే స్కాములు అన్నట్లుగా ఈ రాష్ట్ర పరిస్థితి తయారైందని ఈ సందర్భంగా చెప్పదలచుకున్నాను.

అధ్యక్షా, ఒక్కసారి గమనించండి. ఇద్దరు వై.ఎస్.ల మధ్య అనగా రాజశేఖర్‌రెడ్డిగారు, జగన్మోహన్‌రెడ్డిగారి మధ్య కాలంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు చేసిన కుంభకోణాలు, స్కాములు తప్ప రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు గురించి ఆలోచించిన పరిస్థితులు లేవు. స్వార్థ ప్రయోజనాల కోసం, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు తాకట్టు పెట్టిన పరిస్థితి. రాష్ట్ర విభజన దగ్గరి నుంచి ప్రతీ విషయంలో కూడా

ఈ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగింది. ఈరోజు ఒక నవ చరిత్రకు శ్రీకారం చుట్టి రాష్ట్ర ప్రజల మనోభావాలను గుర్తించి రాష్ట్రానికి సంబంధించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయాలన్న ఆలోచనతోబాటు అనేకరకాలైన బిల్లులు స్థానికులకు 75 శాతం ఉద్యోగాల్లో రిజర్వేషన్లు తీసుకుని రావడం జరిగింది. ఆరోజు పాపం చంద్రబాబునాయుడుగారు ఇంటికొక ఉద్యోగం అని చెప్పారు. కానీ ఇంటికొక ఉద్యోగం రాలేదు. తన ఇంటికి ఒక ఉద్యోగం వచ్చింది. నిరుద్యోగభృతి అన్నారు. చివరి రోజుల్లో ఎన్నికలకు ముందు ఇచ్చి నిరుద్యోగభృతి గురించి చెప్పండి మేము నిలదీస్తున్నామని మాట్లాడినటువంటి దుస్థితి. కాబట్టి దశల వారీగా మద్య నిషేధం అన్నటువంటిది మహిళల్లో గానీ, వెనుకబడిన ఆర్థికంగా కోలుకోలేని కుటుంబాల్లో వెసులుబాటు కల్పించే పరిస్థితి. ఒకసారి ఈ బడ్జెట్‌ను చూసిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక సోషల్ రిఫార్మర్‌గా, ఒక సంఘ సంస్కర్తగా ఈరోజు సంస్కరణలకు నాంది పలకడం జరిగిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ సభ్యులు మాట్లాడిన విధానం ఏ విధంగా ఉందంటే ఒక వార్తా పేపర్ తీసుకుని వచ్చి దానిని పూర్తిగా ముక్కలు ముక్కలుగా చింపి ఈరోజు అవి ముందు పెట్టి అవి అతికించి ఒక్క అక్షరం పొల్లుబోకుండా మీరు చదవండి అని చెప్పే పరిస్థితి తప్ప వారు చేసిన విధానాల గురించి ప్రజలకు చెప్పగలిగారా అనేది తెలియని పరిస్థితి. అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్లు గురించి చూస్తే వై.ఎస్.ఆర్. పింఛన్లు, రాష్ట్ర ముఖ్యమంత్రిగా గతంలో చంద్రబాబునాయుడుగారు ఐదు సంతకాలు పెట్టారు. ఐదు సంతకాలకు దిక్కులేదు. రాజశేఖర్‌రెడ్డిగారు మొట్టమొదటి సంతకం ఉచిత విద్యుత్ ఫైలు మీద చేసి తన తుది శ్వాస విడిచేంత వరకూ రాష్ట్ర రైతాంగానికి ఉచిత విద్యుత్‌ను అందించిన ఘనత స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డిగారిది అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజున జగన్మోహన్‌రెడ్డిగారు తాను చెప్పిన మాటకు కట్టుబడి, చేసిన వాగ్దానానికి నిలబడి మొట్టమొదటిసారిగా రూ.1000 నుంచి రూ.2250 లకు పింఛను పెంచడం జరిగింది. అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ వాళ్లు చెబుతున్నారు మేము రూ.2000 చేశామని. వారు రూ.2000/- ఎప్పుడు చేశారు? వారు రూ.2000/- ఎన్ని నెలలకు ఇచ్చారు? అంటే దాదాపుగా ఐదు సంవత్సరాల వారి పదవీ కాలంలో రూ.1000/- ఇవ్వడానికి జన్మభూమి కమిటీలను పెట్టి ప్రజలందర్నీ ఇబ్బందులకు గురిచేసి చివర్లో జగన్మోహన్‌రెడ్డిగారు రూ.2000/- ఇస్తానంటే మనకు పుట్టగతులు ఉండే పరిస్థితి లేదు, అసలు శాసనసభ్యులుగా టిక్కెట్లు కూడా అడగటానికి ముందుకు రావడం లేదని చెప్పి ఎన్నికలకు మూడు నెలల ముందు వారు రూ.2000/- చేశారు. ఆరోజు వారు రూ.2000 ఇచ్చిన వ్యక్తులు వారైనా సరే ఆరోజు రూ.2000 ఇప్పించడానికి కారకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

మ 12.30

పింఛన్‌దారుల వయోపరిమితిని 65 నుంచి 60 సంవత్సరాలకు తగ్గిస్తామని చెప్పాం. ఈ రోజు తగ్గించడానికి కార్యాచరణ ప్రారంభించడం జరిగింది. డయాలసిస్ రోగులకు ఇంటికి పంపించి రూ.10 వేలు ఇస్తున్నాం. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎంత దారుణమైన పరిస్థితి అంటే ఆరోజు

దివ్యాంగులకు రూ.2 వేలు పెన్షన్ ఇస్తామన్నారు. వాళ్లకు సంబంధించి కొన్ని ఇళ్లకు నేను పోతే 80 శాతం నుంచి 100 శాతం లోపల ఉంటే రూ.2 వేలు ఇస్తాం, 80 శాతం లోపల ఉంటే వెయ్యి రూపాయలు ఇస్తామంటే, అధికారులకు వీళ్లు చెప్పిన మాట ఏమిటి? వారు 80 శాతం ఇవ్వడానికి వీల్లేదు, 80 శాతం తగ్గించి ఇవ్వమంటే మంచం మీద లేవలేని పరిస్థితుల్లో ఉన్న దివ్యాంగులకు 79 శాతం ఇచ్చి వాళ్ల కడుపులు కొట్టిన ఘనత గతంలో ఉన్న ప్రభుత్వానిది కాదా అని ఈ సందర్భంగా అడుగుతున్నాను. కాబట్టి ఈ రోజు దాదాపుగా రూ.15,746 కోట్లను దీనికి సంబంధించిన పద్దుకు కేటాయించడం జరిగింది. అంటే దాదాపు 65 లక్షల కుటుంబాలు రెండు కోట్ల 50 లక్షల మందికి ఈరోజు లబ్ధి చేకూరే పరిస్థితి. అదేవిధంగా రైతులకు సంబంధించి మరొక ప్రధానమైన అంశం. జూలై 8వ తేదీన రాజశేఖరరెడ్డిగారి పుట్టిన రోజున రైతు దినోత్సవాన్ని జరుపుకున్నాము. అంటే సాధారణంగా ప్రతి ఒక్కరం రైతుల గురించి మాట్లాడుకునేటప్పుడు, రైతులకు సంబంధించి మనం ఒక్కటి ఆలోచన చేయాలి. చిన్నతనంలో అమ్మ గోరు ముద్దలను తినిపిస్తే – తల్లి గోరు ముద్దలు తినిపించిందని చాలా గొప్పగా చెప్పుకుంటాం. కానీ తల్లి ఆ గోరు ముద్దలను తినిపించడానికి కూడా ఈ సమాజంలో కారకుడైన రైతును మర్చిపోయే పరిస్థితుల్లో రైతును రారాజుగా చేసిన ఘనత రాజశేఖరరెడ్డిగారిదైతే, రాజశేఖరరెడ్డిగారి విధానాలను కొనసాగించాలని ఆలోచన చేసిన ఘనత ఈ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిగారిదని తెలియజేస్తున్నాను. ఆ రోజు బంట్రోతుకైనా బిడ్డనిస్తాం తప్ప రైతుకు బిడ్డనివ్వమనే పరిస్థితులను తీసుకొచ్చింది గతంలో 2004కు ముందు పని చేసిన తెలుగుదేశం ప్రభుత్వం. చంద్రబాబు నాయుడు గారి నిర్ణయాలు, ఆయన రాసుకున్న మనస్సులో మాట పుస్తకం కావచ్చు, వ్యవసాయం శుద్ధ దండగ అనే మాట కావచ్చు. కానీ ఈరోజు వ్యవసాయం గురించి ఆలోచించి మొట్టమొదటిసారి చరిత్రలో నిలిచిపోయిన వ్యక్తి కాబట్టి ఆ మహనీయుడు పుట్టిన రోజును రైతు దినోత్సవంగా జరుపుకోవడం జరిగింది. అందుకే జగన్మోహన్‌రెడ్డిగారు వైఎస్ఆర్ రైతు భరోసా క్రింద 2020 నుంచి ఇవ్వాలనుకున్నా సరే, 2019 నుంచే ఇవ్వాలనే ఆలోచన చేసి, అక్టోబర్ 15, 2019 నుంచి రైతులకు రూ.12,500 చొప్పున నాలుగు విడతలుగా రూ.50 వేలను అందిస్తానని వాగ్దానం చేసి, మొట్టమొదటి బడ్జెట్‌లోనే నిధులను కేటాయించిన ఘనత ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిగారిదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. దీనితోబాటు కౌలు రైతులకు కూడా అందించాలని ఎవరూ ఊహించని స్థాయిలో దానికి సంబంధించి రూ.8750 కోట్లను అంటే దాదాపు 64 లక్షల కుటుంబాల్లో రెండు కోట్ల మందికి లబ్ధి చేకూర్చే పరిస్థితి. మేము ఋణమాఫీ చేస్తామని ఆ రోజు తెలుగుదేశం పార్టీ చెప్పి 2014లో అధికారంలోకి వచ్చింది. ఆరోజు మేము శాసనసభ్యులంగా నిలబడటానికి ముందు మేము జగన్మోహన్‌రెడ్డి గారి దగ్గరకు వెళ్లాము. ఆ రోజున కూడా వారు స్పష్టమైన మాటను చెప్పారు. చంద్రబాబునాయుడుగారు ప్రజలను మోసం చేస్తున్నాడు. ఇవ్వలేడు, కష్టసాధ్యం, చేయలేడు, అయినా సరే మోసం చేయాలనే ఆలోచన చేస్తున్నాడు. ఒక వేళ ఋణమాఫీ అనేది ప్రధానమైన పాత్ర పోషించి అది మన ఓటమికి కారణమవుతుందన్నా సరే ఓటమిని ఒప్పుకుందాం తప్ప, చంద్రబాబునాయుడులాగా ఆచరణ సాధ్యం కాని, అమలుకు యోగ్యం కాని

హామీలను ఇచ్చి పార్టీ పేరును, తండ్రి రాజశేఖరరెడ్డిగారి పేరును భ్రష్టుపట్టించడం ఇష్టం లేదని అధికారాన్ని వదిలిపెట్టి ప్రతిపక్షంలో కూర్చోడానికి సిద్ధపడిన వ్యక్తి మా నాయకుడు జగన్‌మోహన్ రెడ్డిగారని ఈ సందర్భంగా సగర్వంగా తెలియజేస్తున్నాను. కాబట్టి కౌలు రైతులకు కూడా దాదాపు పదిహేను లక్షల 36 వేల మందికి దీంట్లో అవకాశం కల్పించాలనే ఆలోచన చేసి భారీగా నిధులను కేటాయించడం జరిగింది. దానితోబాటు వైఎస్‌ఆర్ వడ్డీలేని ఋణాలు దాదాపుగా రూ.84 వేల కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నాము. ఒక మీటింగ్‌లో రోజంతా దానికి సంబంధించి మేము కొనసాగిస్తున్నాం కొనసాగిస్తున్నాం అని చెప్పి, తీరా చూస్తే వారు ఇవ్వాల్సిన డబ్బుల్లో 10 శాతం కూడా ఇవ్వలేని వాళ్లు అన్నింటినీ విడిచిపెట్టి మేమేదో చేశామని చెప్పుకోవడానికి ఇప్పటికీ ప్రయత్నం చేస్తున్నారు తప్ప చేసిన పొరపాట్లను ఒప్పుకునే పరిస్థితుల్లో లేకపోవడం దురదృష్టకరం.

వైఎస్‌ఆర్ పంటల బీమా పథకం క్రింద రూ.1163 కోట్లను కేటాయించడం, వ్యవసాయానికి సంబంధించి వ్యవసాయ మిషన్ ఏర్పాటు, శాసనసభ్యులను అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలకు గౌరవ ఛైర్మన్లుగా నియమించాలనే నిర్ణయం చేయడం, పగటిపూట తొమ్మిది గంటలపాటు విద్యుత్‌ను రైతాంగానికి అందించాలనే ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం, వీటన్నింటితోబాటు ఆక్వా రైతాంగానికి సంబంధించి రూ.1.50 పైసలకే యూనిట్ కరెంటును ఇవ్వాలనే ఆలోచన. జగన్‌మోహన్‌రెడ్డిగారు రూ.1.50 పైసలుకు కరెంటును ఇస్తానని ప్రకటించేంతవరకు తెలుగుదేశం పార్టీ ఆక్వా రైతుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. మా ప్రాంతమంతా ఆక్వా రైతాంగం ఎక్కువగా ఉండే ప్రాంతం. అనేక సందర్భాలలో చెప్పారు ఎప్పుడూ పట్టించుకున్న పరిస్థితి లేదు. ఎప్పుడైతే జగన్మోహన్‌రెడ్డిగారు రూ.1.50 పైసలుకు యూనిట్ కరెంటు ఇస్తానన్నాడో, పాపం నారా చంద్రబాబునాయుడుగారు వాళ్లను పిలిచి రూ.2లకు ఇస్తానన్నాడు. ఆ రెండు రూపాయలకు సంబంధించి ఇస్తాడేమో అనుకుంటే ఆ చెప్పిన తర్వాత నాలుగు నెలలపాటు పట్టించుకున్న దాఖలాలు లేవు. తర్వాత ఒక జీఓను జారీ చేశాడు. మొత్తం నాలుగు రూపాయలను మీరు కడితే మీకు రెండు రూపాయలు మినహాయించి మిగతా డబ్బులను వెనక్కిస్తానని చెప్పాడు. రైతులు ఒకటే మాట చెప్పారు. అయ్యా చంద్రబాబునాయుడుగారిని నమ్మి నాలుగు రూపాయలు కడితే తిరిగి రెండు రూపాయలు వస్తుందనే నమ్మకం లేదు, అది వెంకటేశ్వరస్వామి హుండీలో డబ్బులేసినట్లుగా మర్చిపోవచ్చు తప్ప తిరిగి ఒక్క రూపాయి కూడా చంద్రబాబునాయుడుగారి దగ్గర నుంచి రైతులకు వచ్చే పరిస్థితి ఉండదని ఆ రోజు పోరాటాలు, ధర్నాలు చేస్తే చివరకి రెండు రూపాయలకు తగ్గించడం జరిగింది. జగన్‌మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి కాగానే ఆరోజు చెప్పిన మాటకు కట్టుబడి రూ.1.50 పైసలకు యూనిట్ ధరను తగ్గించడం జరిగింది. ఈ సందర్భంగా ఆక్వా రైతులు ఉండే నా ప్రాంతానికి సంబంధించి రూ.1.50 పైసులకు తగ్గించినందుకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిగారికి హృదయపూర్వకమైన ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ధరల స్థిరీకరణ నిధి. గతంలో అనేక రకాలైన జీవోలను జారీ చేశారు. వ్యవసాయ శాఖామంత్రిగారు నెల్లూరుకు రావడం ఆ జీఓను చదవి వెళ్లిపోవడం. కానీ చివరికి ఎంత దారుణమైన పరిస్థితి అంటే మిల్లర్లతో కుమ్మక్కై మిల్లర్ల దగ్గర డబ్బులు తీసుకుని రైతుల నడ్డి విరిచిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే, గతంలో పనిచేసిన తెలుగుదేశం ప్రభుత్వం. కాబట్టి ఈరోజు ధరల స్థిరీకరణకు సంబంధించి రూ.3 వేల కోట్లను కేటాయించాలని ప్రకృతి వైపరీత్యాల నిధి నుంచి రూ.2 వేల కోట్లను కేటాయించాలనే నిర్ణయాన్ని తీసుకుని, ఈరోజు బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం జరిగింది.

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానాన్ని వహించారు)

బోరు బావులకు సంబంధించి ప్రజాసంకల్పం యాత్ర, నేను ప్రాతినిధ్యం వహిస్తున్న సర్వేపల్లి నియోజకవర్గంలోని పొదలకూరు మండలంలో పర్యటించినప్పుడు ప్రకటించారు. బోరుబావులకు సాధ్యపడుతుందా అని ఆరోజు అనుకున్నాం. ఈరోజు దానికి సంబంధించి, అసాధ్యమైన దానిని సుసాధ్యం చేసే విధంగా మొత్తం 175 నియోజకవర్గాలు ఉంటే చంద్రబాబునాయుడుగారు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంతో సహా 175 నియోజకవర్గాలకు సంబంధించి, 175 బోర్‌వెల్స్ వాహనాలను ఏర్పాటు చేస్తామని ప్రకటించిన ఘనత శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిగారిదని తెలియజేస్తున్నాను.

వారు చేసిన నిర్వాకం ఏదైనా ఉందంటే నీరు-చెట్టు కార్యక్రమం. నీరు లేదు, చెట్టు లేదు దాదాపు దోచుకుతిన్న పరిస్థితి. రూ.14 వేల కోట్ల ప్రజాధనాన్ని నీరు-చెట్టు పేరుతో అప్పనంగా కాజేసిన పరిస్థితి. అదేవిధంగా రైతు రథం. రైతు రథం కార్యక్రమానికి సంబంధించి ఇప్పుడు మా దగ్గర ఉన్న వివరాల ప్రకారం ఒక్కొక్క రైతు రథానికి లక్షా 3 వేల రూపాయల తేడా వస్తోంది. అంటే రూ.4,61,000లకు రైతు రథం వస్తే రూ.5,64,000 లకు అంటగట్టారు. దానికి సంబంధించిన సాక్ష్యాధారాలతో సహా ఈరోజు ఇచ్చాము. లక్షా 3 వేల రూపాయలను రైతు పేరు చెప్పి ఎవరి జేబులోకి వెళ్లాయనేది ఆత్మపరిశీలన చేసుకోవాల్సిందిగా కోరుతున్నాను. కాబట్టి అన్ని విధాలుగా దోపిడీ చేశారు ఇబ్బంది లేదు కానీ రైతుల పేరు చెప్పి రైతుల పేరుతో దోపిడీ చేసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది గతంలో పని చేసిన తెలుగుదేశం ప్రభుత్వమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మాది మత్స్యకార గ్రామాలు ఉండే ప్రాంతం. మత్స్యకారులైతే జగన్మోహన్‌రెడ్డిగారు తీసుకున్న నిర్ణయాలకు పండుగ చేసుకునే పరిస్థితి. వేట నిషేధ సమయంలో రూ.4 వేలు ఇవ్వడం జరుగుతోంది. ఆ రూ.4 వేలను కూడా సరిగ్గా ఇచ్చే పరిస్థితి ఉండేది కాదు. పాపం వాళ్లొచ్చి తమిళనాడు తరహాలో రూ.7 వేలు ఇవ్వండని అభ్యర్థించేవారు. కానీ ఎవ్వరూ ఊహించని విధంగా రూ.4 వేలు ఉన్న దానిని ఒకేసారి రూ.10 వేలకు పెంచి నిధులను కేటాయించిన ఘనత జగన్మోహన్‌రెడ్డిగారిదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా మత్స్యకారులకు సంబంధించిన నష్ట పరిహారం కూడా రూ.10 లక్షలు పెంచడం జరిగింది. అనేక సందర్భాల్లో నేను, కావలి శాసనసభ్యుడు శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి గారు కలిసి గతంలో చెప్పినప్పుడు అధికారంలోకి రాగానే చేద్దామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మేము మర్చిపోయాముగానీ ఆయన గుర్తుంచుకుని ఈరోజు రూ.10 లక్షలు నష్టపరిహారంగా ఇవ్వడానికి నిర్ణయించుకున్నాడు.

మ 12.40

రైతులకు సంబంధించి రూ.7.00 లక్షలు నష్టపరిహారం క్రింద ఈరోజున ఇచ్చే పరిస్థితి. అదే విధంగా "అమ్మ ఒడి" కార్యక్రమం. అమ్మ ఒడి కార్యక్రమం గురించి సీనియర్ శాసనసభ్యులు ధర్మాన ప్రసాదరావుగారు చెప్పిన తరవాత దాని గురించి మాట్లాడే పనిలేదు. అమ్మ ఒడి కార్యక్రమం ఎంత బ్రహ్మాండమైనటువంటి కార్యక్రమమో జగన్మోహన్‌రెడ్డిగారి ఆలోచనా సరళి గురించి ఆరోజున ఆయన ప్రసంగంలో ప్రధానంగా చెప్పడం జరిగింది. అదేవిధంగా జగనన్న అమ్మఒడి కార్యక్రమానికి సంబంధించి దాదాపుగా రూ. 6,455.00 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. అంటే, 43 లక్షల కుటుంబాలు రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధి పొందడానికి అవకాశం ఉంటుంది. తద్వారా 1 కోటి 50 లక్షల మందికి అమ్మ ఒడి కార్యక్రమం ద్వారా లబ్ధిచేకూరే పరిస్థితి కనబడుతోంది. అదేవిధంగా మత్స్యకార కుటుంబాలకైతే ఎంతో చేయూతనివ్వడం జరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపుగా లక్షా 17 వేల కుటుంబాలకు, అంటే దాదాపుగా రాష్ట్రంలో 4 లక్షల మందికి పైగా ప్రభుత్వం తరఫున మత్స్యకారుల కుటుంబాలకు లబ్ధిచేకూరే పరిస్థితి కనబడుతోంది. కాబట్టి, దానితో పాటు మత్స్యకారుల కుటుంబంలో చదివే విద్యార్థికి రూ.20 వేల చొప్పున జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం బడ్జెట్‌లో దాదాపుగా రూ.4,962.00 కోట్లు కేటాయించడం జరిగింది. అదేవిధంగా ఫీజు రీయింబర్స్‌మెంట్. ఈ సమాజంలో మనం కన్నటువంటి మన బిడ్డలకు ప్రభుత్వం ముందుకువచ్చి ఫీజులు పెట్టి చదివిస్తుందనే ఆలోచన చేసిన దాఖలాలు లేవు. మొట్టమొదటిగా మహానీయుడు డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు బిడ్డల చదువుకు సంబంధించి వాళ్ల ఆర్థిక పరిస్థితి వల్ల చదువుకు ఎటువంటి అవరోధం కల్గకూడదనే ఆలోచన చేసి బిడ్డలను చదివించుకోవడానికి గానూ ఫీజు రీయింబర్స్‌మెంట్ కల్పిస్తే, ఆ తరువాత వచ్చిన తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం పాపం ఆ బిడ్డలు చదువుకోలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు తీసుకువస్తే, మరలా పూర్తి స్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ కల్పిస్తానని చెప్పి, అవసరమైన నిధులను బడ్జెట్‌లో కేటాయించిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారిదేనని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఆరోగ్యశ్రీ పథకం. ఇవాళ భారతదేశంలోనే కాదు. ప్రపంచదేశాల్లో ఎవరం కూడా ఊహించనటువంటి విధంగా ధనవంతుడితో సమానంగా పేదవాడు కార్పోరేట్ ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేయించుకునే విధంగా ఆరోగ్యశ్రీ కార్డులను అందించిన మహానీయుడు డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ఆరోగ్యశ్రీ పథకంలో

ప్రజలకు అవసరమైన ఒక్కొక్క వ్యాధిని తొలగిస్తూ, చివరకు ఆ పథకాన్ని నిర్వీర్యం చేసి, ఆరోగ్యశ్రీ కార్డులను తీసుకుని వైద్యం కోసం వెళ్లే వాళ్లు అవమానకరమైన రీతిలో గురిచేసిన పరిస్థితి వస్తే, ఈరోజున ఆరోగ్యశ్రీ పథకం అమలు విషయమై ఆలోచించండి. పూర్తి స్థాయిలో ఆరోగ్యశ్రీ కార్యక్రమంలో వ్యాధులన్నింటినీ చేర్చి, దానితో పాటు రూ.1,000/- లు దాటిన ప్రతి వైద్య ఖర్చును ఆరోగ్యశ్రీ పథకం క్రిందకు చేర్చి, పొరుగు రాష్ట్రంలో వైద్యం చేయించుకున్నా సరే, ఆరోగ్య భద్రత సమాజానికి కల్పిస్తానని చెప్పిన వ్యక్తి, జగన్మోహన్‌రెడ్డిగారు అని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదే విధంగా వై.ఎస్.ఆర్. గృహ నిర్మాణ పథకం అధ్యక్షా, ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ప్రజలకు వాగ్ధానం చేయడం జరిగింది. గతంలో చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వంలో ఇల్లు కావాలంటే జన్మభూమి కమిటీ సభ్యుల సంతకం పెట్టాల్సి వచ్చేది. జన్మభూమి కమిటీ సభ్యులు ఎవరికీ సంతకం పెట్టరు. జన్మభూమి కమిటీ సభ్యులు సంతకం ఎవరికీ పెట్టారంటే ఇంటి మీద మిద్దె కట్టుకున్నవాడికి పెట్టాయి, ఇంటి ముందు ఏదైనా వంటిల్లు కట్టుకోవడానికి జన్మభూమి కమిటీ సంతకం పెట్టింది, ఇంటి ప్రక్కన వడ్లకొట్టు కట్టుకునేవాడికి సంతకం పెట్టింది తప్ప వానకు తడుస్తూ, ఎండకు ఎండే నిరుపేద కుటుంబాల గురించి గత ప్రభుత్వం ఆలోచన చేయకపోతే, ఒక్కొక్క ఇంటిలో నాలుగైదు కుటుంబాలు నివసించే పరిస్థితి ఈరోజున ఉంటే, ముందుగా దాని గురించి అధ్యయనం చేసి తొలి సంవత్సరమే దాదాపుగా అర్హులైనటువంటి ప్రతి ఒక్కరికీ రాబోయే ఉగాది పండుగ నాటికి, ఇంటి నివాశ స్థలాల పట్టా అందిస్తానని ధైర్యంగా ప్రకటించి బడ్జెట్‌లో రూ. 8,615.00 కోట్లు నిధులు కేటాయించారని ఈ సందర్భంగా నేను మీ ద్వారా గౌరవ సభ్యులకు గుర్తుచేస్తున్నాను. రూ.8,615.00 కోట్లు నిధులు ప్రభుత్వంలో బడ్జెట్ కేటాయించడం జరిగింది. రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల కుటుంబాలకు ఇళ్లు నిర్మిస్తే దాదాపుగా ఒక కోటి మందికి లబ్ధి చేకూరే అవకాశం ఉందని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, 108 మరియు 104 వైద్య సేవలు. 108 వైద్య సేవల విషయంలోనైతే పాపం పేదవాడికి సంబంధించి ఎవరికైనా సరే ఆపదలో ఉన్నవాడికి ఉచిత వైద్యాన్ని అందించే పరిస్థితి. 108 సేవలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. 104 సేవల గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. కాబట్టి అటువంటి పరిస్థితుల్లో 108, 104 సేవలకు సంబంధించి ఈ ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించి, దాని ద్వారా ప్రజలకు సంబంధించి మౌలిక వ్యవస్థను సామాజికంగా ఉన్నటువంటి వాళ్లకు ఆరోగ్య భద్రత కల్పించాలనే ఆలోచన చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి గారని నేను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, గ్రామ వాలంటీర్ల వ్యవస్థ. ఈరోజు ఇంటి ముంగిటకే పరిపాలన తీసుకువెళ్లాలని చెప్పి దాదాపు మూడు లక్షల మందికి రేపు రాబోయే ఆగస్టు 15, 2019 నాటి నుంచి గ్రామ వాలంటీర్ల వ్యవస్థను ప్రారంభించాలనే ఆలోచన ప్రభుత్వం చేయడం జరిగింది. ఈరోజు అదేవిధంగా మహిళా సంక్షేమానికి సంబంధించి సున్నా వడ్డీ పథకానికి నాలుగు విడతలుగా 2019, ఏప్రిల్ 14 వరకు

ఉన్నటువంటి రూ.27,168.00 కోట్లను రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరికీ పూర్తి స్థాయిలో వాటిని నాలుగు విడుతలుగా చేతికందిస్తామని మహిళల రుణాలకు సంబంధించి జగన్మోహన్‌రెడ్డిగారు చెప్పడం జరిగింది. కానీ, చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మహిళలకు సంబంధించి పూర్తిస్థాయిలో బేషరతుగా నేను రుణమాఫీ చేస్తానని, తీరా అధికారంలోకి వచ్చిన తరువాత ఎవరు చెప్పారు మీకు, మీరేమన్నా కలగన్నారేమోనని చెబుతూ పసుపు-కుంకుమ క్రింద ఒకసారి రూ.10 వేలు, పసుపు-కుంకుమ క్రింద మరొకసారి మూడు విడుతలుగా రూ.10 వేల చొప్పున ఇచ్చారు. దౌర్భాగ్యమేమిటంటే, ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో వాయిదాల పద్ధతిలో పసుపు- కుంకుమ పంచిన ఘనుడు ఎవరన్నా ఉన్నాడు అంటే, అది గత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారే. చరిత్రలో చంద్రబాబునాయుడుగారు పసుపు-కుంకుమను కూడా విడతల వారీగా ఆడపడచులకు పంచొచ్చు అని రుజువు చేయడానికి ప్రయత్నం చేసిన వ్యక్తి.

అదే విధంగా ఈరోజు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్. ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్ విషయంలో ఎస్సీలు, ఎస్టీల గురించి మాట్లాడుతున్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ విషయంలో ఏరోజైనా గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నిధులు కేటాయించి, పూర్తి స్థాయిలో ఖర్చు పెట్టిన పరిస్థితి ఉందా అని ఒక్కసారి ఆలోచన చేయండి. దాన్ని బట్టే ఆ ప్రభుత్వానికి ఎస్సీ, ఎస్టీల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందని అర్థమైపోతుంది. ఈరోజు ఎస్సీ సబ్ ప్లాన్ అమలు గురించి బడ్జెట్‌లో రూ.15 వేల కోట్లు, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు గురించి బడ్జెట్‌లో ఈ ప్రభుత్వం రూ. 5 వేలు నిధులు కేటాయించడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వం బీసీ సంక్షేమానికి సంబంధించి బడ్జెట్‌లో రూ.15 వేల కోట్లు నిధులు కేటాయించడం జరిగింది. అన్ని బీసీ వర్గాలకు సంబంధించిన ఉప సామాజిక వర్గాలకు 139 ప్రత్యేక కార్పొరేషన్లను తీసుకురావడానికి ప్రయత్నం చేయడం జరిగింది. అయితే, బీసీ, ఎస్సీ, ఎస్టీల సంక్షేమం విషయంలో గత ప్రభుత్వం ఏమి పని చేసిందంటే, వాళ్ల సమస్యలపై పోయి, ఏదైనా అడిగితే, ఆనాటి ప్రభుత్వ పాలకులు*** తీస్తా, *** అని చెప్పడం జరిగింది.

అధ్యక్షా, ఇంకొక చిన్న విషయం చెప్పాలి. ఈరోజున గత ప్రభుత్వం దళితులకు సంబంధించి ఇన్నోవా వాహనాలను ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇవ్వడం జరిగింది. ఎస్సీలకు సంబంధించి ఇన్నోవా వాహనాలను ఇస్తే, నెల్లూరు జిల్లాలో ఒకసారి ఆ ఇన్నోవాలన్నీ తీసుకువెళ్లారండి అని నేను జిల్లా కార్యాలయంలో ఉంటే, నా దగ్గరకు వచ్చి చెప్పారు. ఎందుకు ఇన్నోవా వాహనాలను తీసుకువెళ్లారు అని అడిగితే, అధికారులు ఒక మాట చెప్పారు. మేం లబ్ధిదారులకు వాహనాలను ఇచ్చేటప్పుడు చంద్రబాబునాయుడుగారి స్టిక్కర్ వేసి ఇచ్చామండి, చంద్రబాబునాయుడుగారి స్టిక్కర్ తీసివేశారు కాబట్టి మేం మొత్తం వాహనాలను తీసుకువచ్చి వెనక్కు పెట్టాం అని చెప్పడం జరిగింది. అక్కడకు వచ్చిన వాళ్లను అడిగితే, వాళ్లు ఏమి చెప్పారంటే, అయ్యా, ఆయన ఇచ్చిన దానితో పాటు మేం

*** Expunged as ordered by the Chair

బ్యాంకుల నుంచి రుణం తెచ్చుకున్నాం, అవి బస్టాప్‌ల దగ్గరో, ట్యాక్సీ స్టాండ్ దగ్గరో పెడితే చంద్రబాబునాయుడుగారి స్టిక్కర్ చూసి ఎవరూ వాహనం ఎక్కడం లేదు, ఆ వాహనాలు ఖాళీగా ఉన్నాయి కాబట్టి చంద్రబాబునాయుడుగారి స్టిక్కర్ చూస్తే, అవి కూడా తీసుకువచ్చి మీరు స్టిక్కర్ తీసివేశారు కాబట్టి అక్కడ పెట్టమంటున్నారు, చంద్రబాబునాయుడు గారి స్టిక్కర్ పెడితేనేమో జనాలు వాహనాలు ఎక్కలేదు, మేమేమో నెల తిరిగేటప్పటికి వాయిదా డబ్బులు కట్టాల్సి వచ్చింది. ఆ స్టిక్కర్ తీసివేస్తే, మీరు మా స్టిక్కర్ తీస్తే ఎట్లా అని చెప్పి వాహనాన్ని తీసుకుపోయి సీజ్ చేసి అక్కడ పెడుతున్నారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీల మీద మీకున్నటువంటి ప్రేమ ప్రియార్టీ అది.

(డబ్బు కేంద్ర ప్రభుత్వానిదే కదా అని శ్రీ వి.జోగేశ్వరరావు అన్నారు)

అదే డబ్బు కేంద్రానిది, ఫోటో బాబు గారిది. కేంద్రం డబ్బులు - బాబు ఫోటో. కేంద్రానికి సంబంధించిన దాంట్లో బాబు గారి ఫోటో వేసుకుంటే, అయ్యా, ఆ ఫోటో చూసి ఎవరూ వాహనం ఎక్కడం లేదు, మా వ్యాన్లో మేం ఎక్కడానికి వెనక్కు వెళ్తున్నామంటే, దానికి సంబంధించి మీరు ఎక్కిచ్చుకుంటే, ఎక్కించుకోండి, లేకపోతే లేకపోండి మాత్రం చంద్రబాబు నాయుడు గారి ఫోటో లేకపోతే మేం ఆ ఇన్నోవా వాహనాలను తీసుకుపోయి సీజ్ చేసిన పరిస్థితి అది.

అధ్యక్షా, ఈరోజు అదేవిధంగా మైనారిటీల సంక్షేమానికి సంబంధించి ఇమామ్‌లకు నెలకు గౌరవ వేతనం క్రింద రూ.10 వేలు, మౌజన్లకు నెలకు రూ.5 వేల చొప్పున గౌరవ వేతనం ఇవ్వాలనే ఆలోచన, అదేవిధంగా చర్చిల్లో పనిచేస్తున్న పాస్టర్లకు నెలకు రూ.5 వేల చొప్పున గౌరవ వేతనం ఇవ్వాలనే ఆలోచన, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాలకు సంబంధించి 50 శాతం రిజర్వేషన్లు కల్పించడం, ఈరోజు సాధారణంగా డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు మామూలుగా రిఫార్మ్స్ తీసుకువచ్చి అణగారిన వర్గాలకు సంబంధించిన రిజర్వేషన్లు కల్పించారు. అయితే వాటన్నింటికి భిన్నంగా జగన్మోహన్‌రెడ్డిగారు సోషల్ రిఫార్మర్ అని చెప్పాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 50 శాతం పదవులతో పాటు, కాంట్రాక్ట్ పనుల్లో కూడా రిజర్వేషన్ కల్పించాలనే ఆలోచనతో సభలో బిల్లు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారిదేనని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. కాపులకు సంబంధించిన సంక్షేమం అన్నారు, రకరకాలైన మాటలు చెప్పారు. వాళ్లకు సంబంధించి ఈరోజుకు కూడా ఏదో ఒక విధంగా దాన్ని వక్రీకరించాలనే ఆలోచనతో ఏదో విధంగా లబ్ధి చేకూరాలనే ఆలోచనతో వారి స్వార్థ ప్రయోజనాల కోసం ఏ విధంగా కాపుల్లో చిచ్చుపెట్టి లబ్ధి పొందాలనే ఆలోచన తప్ప ఏరోజైనా కాపు సంక్షేమానికి సంబంధించి వారు చెప్పిన వెయ్యి కోట్ల రూపాయలు మొదటి బడ్జెట్‌లో కేటాయించారా? ఎన్నికల నాటికి గుర్తుకు వచ్చింది కాబట్టి, ఎన్నికలు దగ్గరకు వచ్చేటప్పటికి గుర్తుపట్టారు. అందుకనే ఈరోజు కాపు సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 2 వేల కోట్లు కేటాయించడం జరిగింది.

అధ్యక్షా, మహానేత డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు బ్రాహ్మణులకు సంబంధించి బ్రాహ్మణ సంక్షేమం కోసం దూప, దీప నైవేద్యాలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. పాపం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి సంబంధించిన వ్యక్తులు ఏమన్నారంటే, బ్రాహ్మణుల సంక్షేమం గురించి ఆలోచన

చేయలేదు. దూప, దీప, నైవేద్యం గురించి ఆలోచన చేయలేదు. కానీ, బ్రాహ్మణులు ఏమన్నా మాట్లాడితే మాత్రం ***వేసి నాలుగు తగిలిస్తే వాస్తవాలు తెలుస్తాయని, బ్రాహ్మణుల మనోభావాలను కించపర్చే విధంగా తెలుగుదేశం పార్టీకి సంబంధించిన నాయకులు మాట్లాడిన పరిస్థితి. అగ్రిగోల్డ్‌కు సంబంధించి అనేక సందర్భాల్లో జగన్మోహన్ రెడ్డి గారు ఇక్కడ మాట్లాడారు. ఆరోజు మేం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పాం. అగ్రిగోల్డ్‌కు సంబంధించి వాళ్ల ఆస్తులున్నాయి, మీరు తీసుకుని అగ్రిగోల్డ్ బాధితులకు వెసులుబాటు కల్పించండి, ప్రభుత్వం నుంచి చెల్లించండి అని అంటే, పట్టించుకున్న దాఖలాలు లేవు. ఈరోజు అగ్రిగోల్డ్ ఆస్తులు, హాయ్‌ల్యాండ్ వంటివాటిని ఏ విధంగా కాజేయాలా, కొడుక్కు దోచిపెట్టాలనే ఆలోచన తప్ప, అగ్రిగోల్డ్ బాధితులను గతంలో పాలకులు పట్టించుకున్న దాఖలాలు లేకపోతే, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దాదాపుగా 11 లక్షల 50 వేల మంది అగ్రిగోల్డ్ బాధితులుంటే, వాళ్ల కోసం రూ. 1,150.00 కోట్లు ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించిన ఘనత ప్రభుత్వానిదేనని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు ఉద్యోగులు, ఉపాధ్యాయుల కోసం, ఆగిపోయిన ప్రాజెక్టుల నిర్మాణం గురించి, జలయజ్ఞానికి సంబంధించి మహానేత రాజశేఖరరెడ్డిగారు మొదలుపెడితే గతంలో పాలకులు దాని గురించి పట్టించుకునే పరిస్థితులు ఉండేవి కావు. శ్వేతపత్రాలు విడుదల చేశారు. రూ.17 వేల కోట్లు ఉంటే, మొత్తం ఒక్క పోలవరం తప్ప మిగతావన్నీ పూర్తిచేస్తామని అన్నారు.

మ 12.50

ఉద్యోగులు, ఉపాధ్యాయుల గురించి, జల యజ్ఞంలో ప్రాజెక్టుల నిర్మాణం మహానేత రాజశేఖరరెడ్డిగారు మొదలు పెడితే గత ప్రభుత్వం వాటి గురించి పట్టించుకోలేదు. శ్వేతపత్రాలు విడుదల చేశారు. రూ.17వేల కోట్లు ఉంటే ఒక్క పోలవరం తప్ప మిగిలినవి అన్నీ పూర్తి చేస్తామన్నారు. ఖర్చు చేశారే తప్ప ఒక్క ప్రాజెక్టులో ఒక్క కాలువ కూడా పూర్తి కాలేదు. రాజధాని నిర్మాణం పేరుతో ప్రతి దేశానికి పోయి గ్రాఫిక్ చూపించుకుంటూ అలాంటి రాజధాని కావాలి అన్నారు తప్ప ఎక్కడా దానిని గురించి ఆలోచన చేసిన పరిస్థితి లేదు. ఈ రోజు ఈ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. ఆశా వర్కర్లు, విఆర్ఓ, విఆర్ఎలు, హెల్పర్లు, అంగన్వాడీ టీచర్లు, హోమ్ గార్డులు, మధ్యాహ్న భోజన కార్మికులు అందరకూ వారు ఊహించిన దాని కన్నా ఎక్కువ జీతం ఇచ్చిన పరిస్థితిని గుర్తు చేస్తున్నాను. సెప్టెంబర్ 1వ తేదీ నుండి దాదాపు 1.50 కోట్ల మందికి నాణ్యమైన బియ్యం 5 కేజీలు, 10 కేజీలు, 15 కేజీల బ్యాగ్స్‌లో ఐదారు రకాల నిత్యావసర సరకులు ఇవ్వాలని ఆలోచన చేసి నిధులు కేటాయించడం జరిగింది.

*** Expunged as ordered by the Chair

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ వి.జోగేశ్వర రావుచే అంతరాయం)

అధ్యక్షా అదే చెబుతున్నాను. తెలుగుదేశం సభ్యులకు కూడా చాలా మందికి తెలుసు, బయట పడలేక పోతారు. చంద్రబాబునాయుడుగారి నోటి నుండి వచ్చే మాటలు నీటి మీద రాతలు లాంటివి ఐతే జగన్మోహన్‌రెడ్డిగారు చెప్పే మాటలు శిలల మీద చెక్కినటువంటి శాసనాల లాగా నిలబడిపోయాయని ఈ సందర్భముగా తెలియజేస్తున్నాను. అందుకే వారు జనానికి కోతలు పెట్టారు కాబట్టే జనం ఈ రోజు వారికి వాతలు పెట్టారు, ఆ విషయాన్ని గుర్తుంచుకోండి. ఈనాటి సభలో చంద్రబాబునాయుడుగారు లేరు, ఉండి ఉంటే బాగుండేది. ఎందుకంటే ద్రవ్య వినిమయ బిల్లు మీద వారి సూచనలు, సలహాలు ఇవ్వగలిగిన వారు. అనుభవం ఉన్నవారు. ఎందుకంటే రెండు ఎకరాల భూమి ఉన్న వ్యక్తి రెండు లక్షల కోట్ల రూపాయలు సంపాదించగలరని రుజువు చేసిన వ్యక్తి ఈ రాష్ట్ర చరిత్రలో చంద్రబాబునాయుడుగారు. పాపం ఎందుకో ఆయన దీనిని గురించి పట్టించుకోవడం లేదు. రెండు ఎకరాలను రెండు లక్షల కోట్లు చేసిన వ్యక్తి ఎందుకో పట్టించుకోవడం లేదు. వారి సూచనలు, సలహాలు ఇవ్వడానికి వెనుకాడుతున్నారు. ఈ ప్రభుత్వం అవినీతికి ఫుల్‌స్టాప్ పెట్టాలని ఆలోచన చేసింది. ఎన్నడూ లేని విధంగా దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా టెండర్ల ప్రక్రియకు సంబంధించి అవినీతికి తావు లేకుండా న్యాయపరిశీలన చేసిన తరువాత టెండర్లను ప్రవేశపెట్టి దానిపై బిడ్డింగ్ పెట్టాలని ఆలోచన చేసింది. హైకోర్టు న్యాయమూర్తిచే 15 రోజుల లోపల టెండర్లను పరిశీలించి ఆ తరువాత బిడ్డింగ్ పెట్టాలనే విప్లవాత్మక ఆలోచనకు శ్రీకారం చుట్టిన వ్యక్తి భారతదేశ చరిత్రలోనే మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారని ఈ సందర్భముగా తెలియజేస్తున్నాను. లోకాయుక్త నియామకానికి సంబంధించిన బిల్లులు ఆమోదం పొందాయి. హైకోర్టు న్యాయమూర్తులు, ప్రధాన న్యాయమూర్తుల కొరత దృష్ట్యా మాజీ న్యాయమూర్తులను, న్యాయమూర్తులను ఉపయోగించుకోవడంతోపాటు కేవలం అవినీతి కేసులే కాకుండా ఎక్కడైనా పొరపాటు జరిగినా, నిర్లక్ష్యం జరిగినా వాటిపై ఆలోచన చేయాలనే పరిస్థితి ఉంది.

భూ వివాదాలు ఎక్కడ ఉన్నాయో వాటికి సంబంధించి పూర్తి స్థాయిలో పరిష్కరించడానికి ఈ రోజు బిల్లు ప్రవేశపెట్టే పరిస్థితి ఉంది. చుక్కల భూములకు సంబంధించి రైతాంగం తిరిగి తిరిగి వెళుతుంటే కేబినెట్‌లో మాట్లాడుతారు, జీవోలు ఇస్తారు. కానీ చుక్కల భూముల విషయంలో మాత్రం గడచిన ఐదు సంవత్సరాలుగా పని చేసిన చంద్రబాబునాయుడుగారు 50స్టేట్స్‌మెంట్స్ ఇచ్చినప్పటికీ ఒక్క అంగుళం కూడా ముందుకు జరగలేదు, చుక్కల భూముల సమస్య పరిష్కారం లేదు. కాబట్టి వెంటనే చుక్కల భూములకు సంబంధించి వెంటనే పరిష్కారం చేయాలని ముఖ్యమంత్రి గారిని కోరుకుంటున్నాం. గత ప్రభుత్వం సీజేఎఫ్ఎస్ భూములకు సంబంధించి ఒక నిర్ణయం తీసుకుంది. సీజేఎఫ్ఎస్ సొసైటీస్ రద్దు చేసి వాటన్నింటినీ డీ ఫామ్ పట్టాలు కిందకు తీసుకువచ్చింది. నెల్లూరు జిల్లాకు సంబంధించి జిల్లా కలెక్టరు గారు రాశారు. ఆ కోఆపరేటివ్ జాయింట్ ఫార్మింగ్ సొసైటీని రద్దు చేశారు. కానీ భూములు కొన్ని బదిలీ కాలేకపోయాయి. ఇప్పుడు మనం ఇస్తున్న రూ.12,500/-లు

ఏదైతే ఉందో సీజేఎఫ్ఎస్‌కు అర్హత ఉండేది కానీ అవి రద్దు చేసిన తరువాత వారికి ఆ అవకాశం లేకుండా పోయింది. చంద్రబాబునాయుడుగారికి ప్రజలు గమనిస్తున్నారు, ప్రజలు గమనిస్తున్నారు అనే ఊత పదం ఉండేటిది. ప్రజలు గమనించారు కాబట్టే, ప్రజలు గుర్తించారు కాబట్టే ఇక్కడున్న చంద్రబాబునాయుడు జరిగి అక్కడకు వెళ్లి కూర్చున్నారు. ఐదు సంవత్సరాలుగా చంద్రబాబునాయుడుగారిని ప్రజలు గమనించారు కాబట్టే చంద్రబాబునాయుడుగారి స్థాయిని, స్థానాన్ని ప్రజలు గుర్తించారు. ప్రస్తుతం మూడు వరసల సీట్లకే పరిమితమై ఉన్న వీరు కనుక ఇదే విధమైన పోకడను కొనసాగిస్తే, ఇదేవిధంగా ప్రభుత్వాన్ని విమర్శించడానికే పరిమితం అయితే ఇప్పుడుండే మూడు వరుసలు పోయి మూడు బెంచీలకు సర్దుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఈ సందర్భముగా తెలియజేస్తున్నాను. ఏది ఏమైనప్పటికీ జగన్మోహన్‌రెడ్డిగారు నేను విన్నాను, నేను ఉన్నాను అన్న మాటకు కట్టుబడి బడ్జెట్‌లో పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది. ద్రవ్య వినిమయ బిల్లుకు పూర్తి స్థాయి మద్దతును ఇస్తూ ఈ బిల్లును సభ ఏకగ్రీవంగా ఆమోదించవలసినదిగా కోరుకుంటున్నాను. రాష్ట్ర ప్రజలకు సంబంధించి ప్రజల గుండె చప్పుడులకు అనుగుణంగా ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో వారి ఆలోచనా సరళికి సంబంధించి జగన్మోహన్‌రెడ్డిగారికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక శాఖ మంత్రి గారికి హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వాసుపల్లి గణేశ్ కుమార్(SRI VASUPALLI GANESH KUMAR)(విశాఖపట్నం దక్షిణం): అధ్యక్షా, ఈ నాటి ద్రవ్య వినిమయ బిల్లుపై మాట్లాడేందుకు అవకాశం కల్పించిన తమకు ధన్యవాదములు. మహాత్మాగాంధీ కలలు కన్న భారతదేశం ఆర్థిక, సామాజిక, రాజకీయ అసమానతలు లేకుండా సమాజంలో ప్రతి వ్యక్తి నివసించగలిగేలా ఉండాలని ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మహాత్మాగాంధీ చెప్పిన మాటలు అన్ని సందర్భాలలోనూ పాటించాలని ఈ సందర్భముగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. భారతదేశంలో అందరూ నివసించాలి అని గాంధీ గారు అన్న ఒక మాటను చెబుతాను. In a country like India, population at billion, multi-lingual, multi-racial existence of regional diversities, any number of religious minorities, socially and economically backward classes and communities, if hatred dominates, injury to the nation will be incalculable. అంటే ద్వేషం అనేది ఎక్కడ ఉన్నా సరే, అక్కడ శాంతి ఉండదు. జరగరానిది జరుగుతున్నది భారతదేశమే It will be doomed. ఈరోజు లా ఆండ్ ఆర్డరు విషయంలో ఆంధ్రరాష్ట్రంలో ఏమి జరుగుతున్నది? తెలుగుదేశం నాయకుల మీద సుమారు 288 కేసులు నమోదు కాగా, 68కి పైగా దాడులు, 11 భూ కబ్జాలు, 24 చోట్ల అల్లర్లు జరిగాయి. కేవలం 60రోజుల్లోనే లా అండ్ ఆర్డరు ఈ రకంగా ఉంటే ఈ బడ్జెట్‌లో రూ.5.00 లక్షల కోట్లు కేటాయింపులు పెట్టినా మేలు జరిగేది ఉండదు. ఎందుకంటే ఎప్పుడు కూడా ఎవరైనా సరే శాంతి ఉండాలని కోరుకుంటారు. లక్ష రూపాయలు జీతం వచ్చినా కానీ ఇంటిలో కనుక శాంతి లేకుంటే ఆ ఇల్లు అచ్చి రాదు. లా అండ్ ఆర్డరును కాపాడాల్సిన బాధ్యత ఈ పాలకులకు ఉన్నది. లేకపోతే ఈ రాష్టానికి మరింత నష్టం వస్తుందని తమ ద్వారా వారికి తెలియజేసుకుంటున్నాను. అధ్యక్షా,

గతంలో కూడా నేను చెప్పాను నేను సత్యాన్ని తప్ప దేనికి లొంగి ఉండను అని చెప్పి రైతు భరోసా కింద ప్రతి రైతుకు రూ.12,500/- ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఈ రోజున twist, చేసి కిసాన్ సమాన్ యోజన స్కీమ్ కింద ఏదైతే ఆరువేలు ఇస్తారో ఆ డబ్బు రైతు భరోసాలో లింక్ చేస్తున్నారు. 12,500/-లకు 6,000 కలిపి ఇవ్వమని, బిల్లును అప్రాప్రియేట్ చేయమని కోరుతున్నాను. విశాఖపట్నానికి మెట్రోరైలు అన్నారు ఇప్పుడేమో మోనోరైలు అని చెబుతున్నారు. దానిని కూడా అప్రాప్రియేట్ చేయమని కోరుతున్నాను. ఏ తప్పులు చేయకుండా ప్రజలను నిలువరించాలని మహాత్మా గాంధీ గారు చెప్పారు. నాకు అర్థం కాలేదు గాంధీ గారు చెప్పారో లేదో ఏయే తప్పులు చేయకూడదని చెప్పారో, అప్పుడప్పుడు బాబా సాహెబ్ అంబేడ్కర్ చెప్పిన మాటలు కూడా మనం చదవాలి, ప్రజల్ని నిలువరించమని చెప్పలేదు, పాలకుల్ని నిలువరించమని చెప్పారు.

మ 1.00

బాబా సాహెబ్ అంబేడ్కర్‌గారు భారత రాజ్యాంగం రాసిన ఆఖరి రోజు, ఆఖరి పేజీలో "Indian Constitution is not the instrument for the Government to restrain the people. It is an instrument for the people to restrain the Government" అని ఒక కొటేషన్ వారు రాశారు. వారు చెప్పిన ఈ మాటను సభలో మళ్లీ ఒకసారి గుర్తుచేస్తున్నాను. ఎందుకంటే ఏడు తప్పులు అవసరం లేదు, కనీసం ఒక్క తప్పు అయినా చేయకుండా ఉండమని ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. బాబాసాహెబ్ అంబేడ్కర్‌గారు చెప్పిన మాటను ఒకసారి గుర్తుంచుకోవాలి. ఆ రకంగా చేయలేకపోతే పాలకుల్ని ప్రజలు నిందిస్తారు, నిలదీస్తారని తెలియజేస్తున్నాను.

పోలవరం ఉండగా తెలంగాణ భూభాగంలో మనకు ఎత్తిపోతలు అవసరమా? దానికి అయ్యే ఖర్చు ఎంత? సుమారు లక్షా యాభై వేల కోట్ల రూపాయలు అని అంటున్నారు. అంటే మన రాష్ట్ర వాటా సుమారు రూ.75వేల కోట్లు. కేంద్రం ఈరోజు పోలవరానికి ఆల్‌రెడీ రూ.55,000కోట్లకు ఆమోదం కూడా తెలిపింది.

కేసీఆర్‌గారి గురించి ఇదే చట్ట సభలో చాలా చక్కగా మాట్లాడారు. మేము ఎప్పుడూ కూడా కేసీఆర్ గారికి, తెలంగాణకు వ్యతిరేకం కాదు. చంద్రబాబునాయుడుగారు తెలంగాణ సెపరేట్ అని ఎప్పుడూ ఆలోచించలేదు. అందుకనే ఉమ్మడి ఆంధ్రరాష్ట్రంలో 13 నెలల్లో హైటెక్ సిటీ నిర్మాణం చేసిన ఘనత చంద్రబాబునాయుడుగారిది. అలాగే ఒక సంవత్సరంలోనే కృష్ణా నీటిని హైదారాబాదుకు తరలించిన ఘనత కూడా చంద్రబాబునాయుడుగారిదే. మరి ఈరోజు రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు కోసం వారు ఐదు సంవత్సరాలు శ్రమించారు. ఐదు సంవత్సరాలు శ్రమించి 71శాతం పని పూర్తిచేసిన ఘనత చంద్రబాబునాయుడుగారిది. మరి అటువంటి పోలవరం ప్రాజెక్టు మీద ఇదే కెసిఆర్‌గారు సుప్రీంకోర్టులో కేసు వేసి దానిమీద మాకు వాటా వస్తుందని చెప్పిన వ్యక్తి.

అదేమాదిరిగా ఏదైతే అటు కృష్ణా డెల్టాకు, ఇటు రాయలసీమకు ఆయువుపట్టులా ఉండేలా గోదావరిపై పట్టిసీమను పట్టుబట్టి ఐదున్నర నెలల్లో నిర్మించిన ఘనత చంద్రబాబునాయుడుగారిది.

(అధికార పార్టీ సభ్యులు శ్రీ ఆళ్ల రామకృష్ణారెడ్డి రూ.3,000కోట్లు కాగ్ రిపోర్టు గురించి కూడా చెప్పండి అని అన్నారు)

అటువంటిది ఓర్వలేక కేసీఆర్‌గారు ట్రైబ్యునల్‌కి వెళ్లి రాయలసీమ, కృష్ణా డెల్టాలో లేదు అని చెప్పిన మాట వాస్తవం కాదా? మరి ఇవన్నీ ఉపసంహరించుకుంటారా?

(బెల్)

ఈరోజు కేసీఆర్‌గారు మంచివారే. కానీ మనం ఏవైతే ప్రాజెక్టులు, డ్యామ్స్ కడుతున్నామో, ఈ ఒక్క జనరేషన్ కోసం కాదు, మనం ఉండొచ్చు లేకపోవచ్చు, but dams and projects are eternal. ఈ భూభాగంలో అలా ఉండిపోతాయి. మనం ఇప్పుడు సృష్టించిన సమస్య ఎప్పటికీ సమస్యగానే ఉండిపోతుంది. దయచేసి ఆ రకంగా చేయొద్దని ఒకసారి మీద్వారా కోరుతున్నాను.

తమ పిల్లల విద్యాభ్యాసంపై ప్రతీ కుటుంబం ధైర్యంతో ఉండాలని ఈ ప్రభుత్వం కోరుకుంటుందని అన్నారు. చాలా మంచిది. నేను కూడా ధన్యవాదాలు తెలియజేస్తాను. ఈ అప్రాప్రియేషన్ బిల్లులో "అమ్మఒడి" పథకం ఇద్దరు పిల్లలకు అని పెట్టమని కోరుతున్నాను. మీరు ఆ వాగ్ధానం ఇచ్చారు. కానీ ఇప్పుడు ఒకరే అని అంటున్నారు. దయచేసి ఇద్దరు పిల్లలకు ఇమ్మని కోరుతున్నాను. అలాగే ఏదైతే ఇంటర్మీడియట్ వరకు చేసినందుకు కూడా ధన్యవాదాలను తెలియజేస్తాను. ముందు వారు ఇంటర్మీడియట్ వరకూ అని అనలేదు. ఇప్పుడు వారు చేస్తున్నారు. అది గ్రేట్. కానీ దాని ఈక్విలెంట్ ఏదైతే ఐటిఐ, పాలిటెక్నిక్ ఉన్నాయో వాటికి కూడా ఇమ్మని కోరుతున్నాను. అలాగే ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు "అమ్మఒడి" పథకం వర్తించదు అని ఈమధ్య కొన్ని ట్రోల్ అవుతున్నాయి. దానిమీద కూడా క్లారిటీ కావాలని కోరుతున్నాను.

(అధికార పార్టీ సభ్యులు మాట్లాడుతూ నీవు కల కన్నావా ఏంటి అని అన్నారు)

(ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ క్లారిటీ అడుగుతుంటే కల కన్నారా అని అంటారేంటి అన్నారు)

అధ్యక్షా, ఇంకొక విషయం. బహుశా మన దేశ చరిత్రలోనే ఎప్పుడూ వారసత్వంగా పొందని అత్యంత దయనీయ ఆర్థిక పరిస్థితిని ఈ ప్రభుత్వం వారసత్వంగా పొందిందని మన గౌరవ సభ్యులు మరియు ప్రజలకు తెలియజేస్తున్నాను అని బడ్జెట్‌లో చాలా సందర్భాల్లో గౌరవమంత్రిగారు చెప్పారు. ఇదే ప్రభుత్వం, ఇదే పాలకులు శ్వేతపత్రం విడుదల చేశారు. 2004-2009లో 9.56శాతం, 2009-20014లో 6.25శాతం, 2014-19లో 10.36శాతం జీఎస్‌డీపీ నమోదైనదని వాళ్లే రిలీజ్ చేశారు. మరి ఇటువంటి జీఎస్‌డీపీ ఇచ్చినప్పుడు పరిపాలన చేయడానికి ఏంటి అధ్యక్షా వీళ్లకు కష్టం?

(బెల్)

A bad workman only will quarrel with his tools. చేతగాకపోతేనే ఇలాంటి ప్రసంగాలన్నీ వస్తాయని నేను తెలియజేస్తున్నాను.

ఈరోజు నిర్మలాసీతారామన్‌గారు పార్లమెంట్‌లో ప్రత్యేక కేటగిరీ, ప్రత్యేక హోదా సాధ్యం కాదని చాలా కేటగారికల్‌గా చెప్పారు. Telangana, Andhra Pradesh, Rajasthan, Jharkhand, Uttaranchal are asking us, మేము ఇచ్చేది లేదు అని చెప్పారు.

(అధికార పార్టీ సభ్యులు మీరే కదా "ప్రత్యేక హోదా వద్దు అన్నారు" అని అన్నారు)

అలానే గడ్కరీ గారు ప్రత్యేకంగా పారిశ్రామిక రాయితీ ఇచ్చేది లేదు అని కూడా చాలా క్లియర్‌గా చెప్పారు. దేవుడు మీకు 25మంది ఎంపీలను ఇచ్చారు. What is your stand?

(అధికార పార్టీ సభ్యులు 22మంది ఎంపీలను ఇచ్చారు అని, మీ ఎంపీలను కూడా కలిపి చెబుతున్నారా అని అన్నారు)

22మంది ఎంపీలను ఇచ్చారు, అదృష్టం, కాబట్టి వారి స్టాండ్ ఏమిటో చెప్పాలని నేను మరీ మరీ కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: కంక్లూడ్ చేయండి.

శ్రీ వాసుపల్లి గణేశ్ కుమార్ (SRI VASUPALLI GANESH KUMAR): ఈరోజు మత్స్యకారులకు ఇచ్చే సాయాన్ని రూ.4,000 నుంచి రూ.10,000లు చేసినందుకు నా తరఫు నుంచి ఈ ప్రభుత్వానికి ధన్యవాదాలను తెలుపుతున్నాను. కానీ ఈరోజు రూ.10,000లు కాదు, లక్ష రూపాయలు ఇచ్చినా చాలదు. మా బ్రతుకులు.

(అధికార పార్టీ సభ్యులు మాట్లాడుతూ గత ప్రభుత్వానికి మీరు ఈ మాట ఎందుకు చెప్పలేదు అని, గత ఐదు సంవత్సరాలు గుర్తుకు రాలేదా అని అన్నారు)

ఆగండి.. Let it be very clear. When I come to the community, let it be very clear. మత్స్యకారుల జీవితాలు చాలా దైన్యంగా ఉన్నాయి.

భారత రాజ్యాంగంలో డా.బాబాసాహెబ్ అంబేడ్కర్‌గారు 12 షెడ్యూల్స్‌ను తయారుచేశారు. దాంట్లో ఒక షెడ్యూల్‌ను పొందుపరచారనే విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను. ఏదైనా కమ్యూనిటీ చారిత్రకంగా కష్ట నష్టాలకు గురైతే అలాంటి కమ్యూనిటీని షెడ్యూల్స్‌లో కలపాలని. అలానే ముందు నుంచి అస్పృశ్యతగా ఉంటే వారిని కూడా పరిగణలోకి తీసుకోవాలి. అలాగే ఏదైనా గానీ ఒక కమ్యూనిటీ దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నా, అణిచివేతకు గురయినా, ఎకనామికల్‌గా, టెక్నాలజీ పరంగా, వెనుకబడి ఉన్నా వాళ్లని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. మత్స్యకారులు సోషియో కల్చరల్‌గా హాండీకాప్డ్‌గా ఉన్నారని తెలియజేస్తున్నాను. అలాగే ఏదైనా కమ్యూనిటీ those who can't assimilate in the main stream of this population, అలాంటివాళ్లను కూడా షెడ్యూల్‌లో గుర్తించి ఎస్టీలుగా

లేదా ఎస్సీలుగా పరిగణించాలి భారతదేశంలో ఆల్‌రెడీ 13 రాష్ట్రాల్లో కొన్ని ఎస్సీగా, కొన్ని ఎస్టీగా చేశారు. మత్స్యకారులను షెడ్యూల్డ్ ట్రైబ్స్‌గా గుర్తించమని ప్రభుత్వాన్ని మరీ మరీ కోరుతున్నాను.

అలాగే గృహ నిర్మాణ పథకం ఉగాది నాటికి సుమారు 25 లక్షల ఇళ్ల స్థలాలు, ఐదు లక్షల ఇళ్లు నిర్మాణం చేస్తామని చెప్పారు. బడ్జెట్‌లో చూస్తే దానికి ఎక్కడా correlation లేదు. 25 లక్షల ఇళ్ల స్థలాలు అంటే ఈరోజు ప్రభుత్వం దగ్గర అంత స్థలం లేదు, స్థలాలు కొంటామన్నారు కాబట్టి దయచేసి ఏవైతే స్థలాలు కొనుగోలుకు మేము కాలిక్యులేట్ చేస్తే సుమారు రూ.40,000కోట్లు అదనంగా పడుతుందని చెబుతున్నాము. అలాగే సుమారు ఐదు లక్షల ఇళ్ల నిర్మాణం చేయాలంటే ఇంకొక రూ.15,000కోట్లు, మొత్తం కలిపి రూ.55,000కోట్లు అవుతుంది. మీరు కేటాయించింది కేవలం రూ.8,615కోట్లు. (బెల్)

మ. 1.10

ఏదైనా సరే 300 చ.అ, 345 చ.అ, 430 చ.అలను కొనసాగించాలని ప్రాధేయపడుతున్నాను. ఎందుకంటే విశాఖపట్నంలో సుమారు ఆరు వేల ఇళ్ల నిర్మాణాలను ఆల్‌రెడీ పూర్తి చేశాం. అక్కడకు వెళ్లి ఎంక్వైరీ చేస్తే, అందరూ మాకు డబల్ బెడ్‌రూం ఇళ్లు కావాలని అంటారు. పేదవాడు పేదవాడుగా ఉండడం లేదు. ప్రతి సంవత్సరం కూడా లైఫ్‌స్టైల్‌లో ఎలివేట్ అవుతున్నారు. పిల్లలు బాగా చదువుకుంటారని, ఎవరైన ఫ్రెండ్స్‌ను కాన్ఫిడెన్స్‌గా ఇంటికి తీసుకువెళ్లాలని అనుకుంటున్నారు, ఇరుకైన గదుల్లోకి తీసుకుపోవాలని ఎవరూ అనుకోవడం లేదు. అందుకే Vitrified tiles, wall putty with concealed wiring, toilets with Western Commodes, Granite Stone in Kitchen ఇళ్లను ఇమ్మని మరీ మరీ కోరుతున్నాను.

ఈరోజు యువతకు ఉపాధి ద్వారా ఇంటి వద్దకు పరిపాలన (బడ్జెట్ బుక్‌ను చూస్తూ) అన్నారు, చాలామంచిది. శ్రీశ్రీ గారు అన్న మాటలు ఇక్కడ చెబుతాను. 20 నుండి 35 వయస్సులో కార్చే ప్రతి చెమట చుక్క ఆ తరువాత జీవితాంతం సంతోషంగా, హాపీగా ఉండడానికి ఉపయోగపడుతుంది. అలాంటి వయస్సును ప్రభుత్వం వాడుకుంటుంది. సుమారు 2,81,000 మందికి రూ.5,000 ఇచ్చి సంచులు మోయిస్తున్నారు. మేము 'యువనేస్తం' మాదిరిగా నిరుద్యోగ భృతి కింద ఇమ్మని నేను కోరుతున్నాను. దయచేసి వాళ్లు కష్టపడి, మంచి ఉద్యోగం సంపాదించుకొనేలా చేయండి. రూ.5,000 లకు అలవాటు పడిపోతే వారి జీవితం, ఆత్మాభిమానం కోల్పోతారని నేను తెలియజేస్తున్నాను.

MR. DEPUTY SPEAKER: Please conclude.

శ్రీ వాసుపల్లి గణేశ్ కుమార్ (SRI VASUPALLI GANESH KUMAR): అయిపోయింది అధ్యక్షా, ఉద్యోగుల సంక్షేమం అన్నారు. మన గౌరవ ముఖ్యమంత్రి గారు ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారు అని చెప్పారు. ఉద్యోగుల సంక్షేమమా లేదంటే ఒక కమ్యూనిటీకి ఇచ్చిన సంక్షేమమా

అని నేను అడుగుతున్నాను. ఇంతమంది (వ్యక్తుల పేర్లు రాసిన ఒక పొడుగాటి బ్యానర్‌ను సభకు చూపిస్తూ) ఒకేసారి హైలెవల్ పోస్టుల్లో.. వారి పేర్ల చివర్లో *** వస్తాయి.

(కొంతమంది అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

MR. DEPUTY SPEAKER: Please conclude.

శ్రీ వాసుపల్లి గణేశ్ కుమార్(SRI VASUPALLI GANESH KUMAR) : ఇది ఎవరి సంక్షేమం? ఇది ఉద్యోగుల సంక్షేమమా, ఒక కమ్యూనిటీని బేస్ చేసుకొని చేసిన సంక్షేమమా?

('బ్యానర్ సభలో ప్రదర్శించరాదు, దానిని తీయమనండి, అది రిమూవ్ చేయమనండి అధ్యక్షా' అని అధికారపక్ష సభ్యులు శ్రీ ఆళ్ల రామకృష్ణా రెడ్డి అన్నారు)

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

కోపం వస్తుంది మరి, పనులు అలా చేశారు కదా!

('చంద్రబాబు నాయుడు గారు చేసినవి మేమూ చూపిస్తాం' అని అధికారపక్ష సభ్యులు శ్రీ బియ్యపు మధుసూదన్ రెడ్డి గారు అన్నారు)

ఇది ప్రజల మాట కూడా.. ఇలా సమయం వృథా చేస్తే బాగుండదు.

('అధ్యక్షా, దీనిని రికార్డుల నుంచి తొలగించాలి' అని అధికారపక్ష సభ్యులు శ్రీ ఆళ్ల రామకృష్ణా రెడ్డి అన్నారు)

మద్యపాన నిషేధం గురించి మాట్లాడితే, ఒకసారి 2008లో...

(ఆర్థిక, శాసనసభ వ్యవహారాల శాఖామంత్రి శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ ఉప సభాపతిని కోరారు)

MR. DEPUTY SPEAKER: Yes, Finance Minister garu.

*** Expunged as ordered by the Chair

(అంతరాయం కొనసాగింపు)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్(SRI BUGGANA RAJENDRANATH) : ఎప్పుడైనా గానీ సామాజిక న్యాయం జరుగుతుందా లేదా అనే దానికి visible indicator is the Cabinet Composition Sir. కేబినెట్ కాంపోజిషన్ చూస్తే అర్థమవుతుంది.

(అధికారపార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

వాళ్లని (ప్రతిపక్షం) తవ్వుకుంటూపోతే మాత్రం వాళ్ల దగ్గర సమాధానాలు కూడా ఉండవు. ఇప్పుడు సభలో సబ్జెక్ట్ అప్రాప్రియేషన్ బిల్‌పై జరుగుతోంది. అప్రాప్రియేషన్ బిల్‌పై తప్ప మిగతా అన్నింటిపై మాట్లాడారు.

('మాట్లాడడానికి ఏమీ లేక ఇటువంటివి మాట్లాడుతున్నారు గణేశ్ గారూ' అని ప్రధాన సచేతక్ గడికోట శ్రీకాంత్ రెడ్డి గారు అన్నారు)

అప్రాప్రియేషన్ బిల్‌పై ఒక్కటన్నా ఒక పాయింట్ మాట్లాడారా అధ్యక్షా? మిగతావన్నీ కూడా మాట్లాడుతున్నారు. ఇలాంటివన్నీ మాట్లాడుతారు, సబ్జెక్ట్‌కు రండి, సబ్జెక్ట్ డీవియేట్ కావద్దండి అని అంటే మమ్ములను మాట్లాడనివ్వలేదని అంటారు. దీనివల్ల సమయం వృథా అవుతుంది.

('అతను ఆ మాటలను వెనక్కితీసుకోవాలి, ఇలా మాట్లాడడం పద్ధతి కాదు, సంస్కార కాదు, నీ చరిత్ర, నీ పార్టీ చరిత్ర ఒకసారి చూసుకో గణేశ్ గారూ' అని ప్రధాన సచేతక్ గడికోట శ్రీకాంత్ రెడ్డి గారు అన్నారు)

సభ్యులు గణేశ్ కుమార్ గారు మాట్లాడిన పదాలను వాపసు తీసుకోమని చెప్పండి, ఆ పదాలను రికార్డుల నుంచి తొలగించండి అధ్యక్షా. లేదంటే this will become a debate, చర్చ అయితే మేమూ లెక్కలను తీస్తాం రెడీగా ఉన్నాయి.

(అంతరాయం కొనసాగింపు)

ఆ పదాలను వాపస్ తీసుకోమని చెప్పండి అధ్యక్షా.

('చెప్పిన మాటలను వాపస్ తీసుకోవాలి' అని కొంతమంది అధికారపక్షసభ్యులు అన్నారు)

(అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : అప్రాప్రియేషన్ బిల్లుకు సంబంధం లేకుండా ఒక క్యాస్ట్‌పై మాట్లాడిన ఏవైతే స్టేట్‌మెంట్లు ఉన్నాయో అవి రికార్డుల నుంచి తొలగించాలని ఆదేశిస్తున్నాను.

శ్రీ వాసుపల్లి గణేశ్ కుమార్(SRI VASUPALLI GANESH KUMAR): మద్యపాన నిషేదం గురించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2008 సంవత్సరాన్ని మనం గుర్తుకుతెచ్చుకోవాలి. అప్పుడు 32 డిస్టిలరీలు ఉండేవి, 1,700 కోట్ల లీటర్స్ లిక్కర్ ఉత్పత్తి జరిగేది. అదే సమయంలో నోటిఫికేషన్ ఇచ్చి, అదనంగా 45 డిస్టిలరీస్ తీసుకొచ్చారు. అందులో 2,500 కోట్ల లీటర్స్ మద్యం. పాలు మాత్రం మనకు ఉత్పత్తి అయ్యేది 800 కోట్ల లీటర్స్ మాత్రమే, అంటే సుమారు six times the liquor has been

enhanced in 2008. అదే పంథాలో మద్యపాన నిషేధం అన్నారు. కానీ బడ్జెట్‌లో రూ.8,517 కోట్లు ఆదాయం వస్తుందని అన్నారు, అంటే అదనంగా రూ.2,297 కోట్లు చూపించారు. దఫదఫాలుగా అన్నారు, అంటే ప్రతి సంవత్సరం ఒక బ్రాండ్ తగిలిస్తారా, నాకు అర్థం కాదు.

MR. DEPUTY SPEAKER: Please conclude.

శ్రీ వాసుపల్లి గణేశ్ కుమార్(SRI VASUPALLI GANESH KUMAR)ః బేవరేజెస్‌పై ఏకంగా.. అన్నింటికీ మంచి కలర్స్ (1st Annual Report 2015-16 booklet ను చూపిస్తూ) వేశారు. బేవరేజెస్‌పై ఏకంగా.. వాళ్ల (వైఎస్సార్‌సీపీ) పార్టీ కలర్స్ వేశారు. అంటే బాటిల్స్‌పై కూడా ఆ కలర్ వేస్తారా?

(కొంతమంది అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

I am asking this Government. Advertisement is going on...

(Interruptions from Treasury Benches)

MR.DEPUTY SPEAKER: Please conclude, Minister will answer you...

శ్రీ వాసుపల్లి గణేశ్ కుమార్(SRI VASUPALLI GANESH KUMAR)ః అధ్యక్షా, చివరగా ఒక విషయం చెప్పి ముగిస్తాను.

(అధికారపక్ష సభ్యులచే మరలా అంతరాయం)

ఈ ప్రభుత్వ లక్ష్యం చాణక్యుని 'చతుర్విద వికాసాల' మాదిరిగా ఉంటుంది అంటే చాలా ఊహించాం. ఒకసారి కేసీఆర్ గురించి మాట్లాడుదాం. వాళ్ల రిజిస్ట్రేషన్ శాఖ కార్యదర్శిని పిలిపించి, ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.10,000 కోట్లు ఆదాయం పెరుగుతుందని చెప్పారు.

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

కేసీఆర్ గారికి ఎంత నమ్మకం. అంటే మన ఆంధ్ర డౌన్‌ఫాల్ అవుతుంది, ఆ వ్యాపారమంతా మన దగ్గరకు వచ్చేస్తుంది రూ.10,000కోట్లు రియల్ ఎస్టేట్‌లో పెరిగిపోతుంది, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్‌కు అంత డబ్బు వస్తుందని కేసీఆర్ గారు చెప్పారు.

('ఇది తెలంగాణ అసెంబ్లీనా, ఆంధ్ర అసెంబ్లీనా, ఏం అధ్యక్షా ఇది' అని పర్యాటక, సాంస్కృతిక, యువజన వ్యవహారాల శాఖమంత్రి శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాస రావు గారు, 'కేసీఆర్ మాట కాదు, మీ మాట చెప్పండి' అని అధికారపక్ష సభ్యులు ఆళ్ల రామకృష్ణా రెడ్డి అన్నారు)

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

మన చాతుర్యం ఏమో నాకు అర్థం కావడం లేదు.

(అంతరాయం కొనసాగింపు)

MR.DEPUTY SPEAKER: Please conclude. మీకున్న సమయాన్నంతా మీరే వాడేసుకుంటున్నారు. మీ సభ్యులు కూడా మాట్లాడాలి. తొందరగా ముగించండి.

శ్రీ వాసుపల్లి గణేశ్ కుమార్(SRI VASUPALLI GANESH KUMAR) : అయిపోయింది అధ్యక్షా, this is the last one. కరెంట్ కోతలున్నాయి. పోలవరం, అమరావతి పనులన్నీ కూడా ఆగిపోయాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఉండే తెలంగాణ ఉద్యోగులకు మనం జీతాలు ఇస్తున్నాం. అదే తెలంగాణాలో ఉండే ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న వారికి, ఎంత humiliation జరుగుతోంది. జీతాలు ఇస్తున్నారు, that is the great thing happening but job / postings ఇవ్వడం లేదు. పనిచేయడానికి పని ఇవ్వడం లేదు. This is a humiliation for an employee, దీన్ని కూడా ప్రభుత్వం చూసుకోవాలి.

అలాగే ఐబీయం ఆపేస్తున్నామని నోటిఫికేషన్ ఇచ్చారు. రూ.1,50,000 రుణమాఫీ ఐదు విడతలుగా చేస్తే అది తప్పన్నారు. ఇచ్చే పెన్షన్ రూ.1,000లను మాత్రం నాలుగు దఫాలుగా ఇస్తున్నారు, దానిని గుర్తుంచుకోవాలి. అంటే మొదటి సంవత్సరం రూ.9,000 ఒక అవ్వకు, తాతకు నష్టం వస్తుంది. రెండో సంవత్సరం రూ.6,000 నష్టం వస్తుంది. మూడో సంవత్సరం రూ.3,000 నష్టం వస్తుంది. అంతా కలిపితే రూ.18,000 నష్టం వస్తుందని తెలియజేస్తున్నాను.

MR. DEPUTY SPEAKER: Please conclude.

శ్రీ వాసుపల్లి గణేశ్ కుమార్(SRI VASUPALLI GANESH KUMAR): తెలంగాణ నుంచి విద్యుత్ బకాయిలు సుమారు...

(శ్రీమతి ఆర్.కె.రోజా తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ ఉప సభాపతి గారిని కోరారు)

(మైక్ కట్ చేయబడింది)

మ 1.20

శ్రీమతి ఆర్.కె.రోజా(SMT. R.K.ROJA)(నగరి): అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ప్రతి ఏటా బడ్జెట్ ప్రవేశపెట్టి దానిని ఖర్చు చేసుకోవడం కోసం అప్రాప్రియేషన్ బిల్లు పాస్ చేసుకోవడం సహజమే. కానీ ఈరోజు ప్రతిపక్ష ఎమ్మెల్యేగారికి అప్రాప్రియేషన్ బిల్లును చూసి మైండ్ బ్లాక్ అయ్యిందోమో, ఉత్త కుండకి ఊపెక్కువ అన్నట్లుగా తలా తోకా లేకుండా ఏదేదో మాట్లాడుతున్నారు. కానీ, ఈరోజు దేశం మొత్తం మీద పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన ఇలాంటి బడ్జెట్ ఏ అసెంబ్లీలో లేదని ప్రతి ఒక్కరూ మాట్లాడుకుంటున్నారు.

(అధికార పార్టీ సభ్యుల హర్ష ధ్వానాలు)

అధ్యక్షా, మామూలుగా మేము కూడా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బడ్జెట్ సమావేశాలలో ఇదే విధంగా అప్రాప్రియేషన్ బిల్లు పెట్టడం పాసు చేసుకోవడం ఐదు సంవత్సరాలు చూశాము. కానీ ఈరోజు చర్చిస్తున్న ఈ అప్రాప్రియేషన్ బిల్లు మాత్రం చాలా విభిన్నమైనదని స్పష్టంగా చెప్పగలను. ఎందుకంటే ఈ బిల్లు ద్వారా ప్రభుత్వం ప్రతి రూపాయి ప్రజలకు అందించే విధంగా చర్యలు చేపట్టిందనడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రభుత్వ ప్రాధాన్యాలు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఒక్కటీ చూసిన తరవాత అప్రాప్రియేషన్ బిల్లుకి మనస్సాక్షి ఉన్న ఎవరైనా వ్యతిరేకించరని నేను ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రకటించిన పథకాలు, ప్రజల అవసరాలను గుర్తించిన తీరును చూసినట్లయితే ఒకసారి మనం గతాన్ని గుర్తుచేసుకోవాలి. కరెక్టుగా 10సంవత్సరాల క్రితం 2009 సెప్టెంబరు 2వతేదీ నాడు మహానేత వై.ఎస్.ఆర్ గారు కోట్లాదిమంది ప్రజల కళ్లముందు నుండి అదృశ్యమైపోయారు. దేశం గర్వించదగ్గ పథకాలెన్నో ప్రవేశపెట్టి తెలుగువారి పాలనా దక్షత ఎలా ఉంటుందో చాటి చెప్పిన వై.ఎస్.ఆర్.గారు హెలికాప్టర్ ప్రమాదంలో అకాల మరణం పొందారు. తాను ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఒక్క పేద వానికి అందాయా, లేదా అని తానే స్వయంగా చూడాలనుకుని బయలుదేరిన ఆయన తెలుగు ప్రజలను అనాథలుగా వదిలేసి వెళ్లిపోయారు. ఆరోజు రాష్ట్రమంతా తమ భవిష్యత్తు కూలిపోయిందని కుమిలిపోయారు. అన్నం పెట్టిన రాజన్న, ఆయుష్షు పోసిన రాజన్న, అక్షరాలు దిద్దించిన రాజన్న ఇక లేరంటే తెలుగు ప్రజలు గుండెలు అలిసేలా ఏడ్వడాన్ని మనమంతా చూశాం. ప్రశాంతంగా రాజన్నను స్వర్గానికి తీసుకుని వెళ్లిపోయారు. ఆ క్షణం రాజన్న ఊపిరి పోసిన ప్రాణాలన్నీ బరువెక్కిపోయాయి. కన్నీళ్లు రాని కళ్లు లేవు. అన్నం తిన్న నోళ్లు లేవు. ఇప్పటికీ ఆ విషాదం గుర్తొస్తే గుండె ద్రవించిపోతుంది. కళ్లల్లో నీళ్లు సుడులుగా తిరుగుతాయి. ఈ విషయాన్ని ఎందుకు గుర్తు చేస్తున్నానంటే ఆ రోజు నుండి ఈ రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజలు మళ్లీ రాజన్న రాజ్యం ఎప్పుడు వస్తుందా, మళ్లీ మమ్మల్ని కాపాడేవారు, కష్టాల్ని దూరం చేసేవారు ఎప్పుడు వస్తారా అని కళ్లు కాయలు కాచేలా ఎదురు చూశారు. ఈ బడ్జెట్ చూసిన తరవాత జగన్మోహన్‌రెడ్డిగారి 50రోజుల పరిపాలన చూసిన తరవాత అవును రాజన్న రాజ్యం వచ్చింది, ప్రజల రాజ్యం వచ్చిందని ప్రతిఒక్కరూ గుండె మీద చేయివేసుకుని ధైర్యంగా చెబుతున్నారు.

అధ్యక్షా, సాధారణంగా ప్రతి ఏటా, ప్రతి ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెడుతుంది. కానీ చూసే ప్రజలు మాత్రం ఇదేదో మనకు సంబంధం లేనిది, వాళ్లు ఏదో లెక్కలు చెప్పుకుంటున్నారు అన్నట్లు పట్టించుకోకుండా మామూలుగా వారి వారి పనులలో ఉంటారు. కానీ, మొట్టమొదటిసారిగా వ్యవసాయం చేసే రైతు, కాలేజీకి వెళ్లే విద్యార్థి, అభాగ్యులైన అవ్వ, తాతలు, ఉద్యోగం కోసం ఎదురుచూసే నిరుద్యోగులు, ప్రైవేటు ఉద్యోగి, ప్రభుత్వ ఉద్యోగి, పెట్టుబడి పెట్టే పారిశ్రామికవేత్తలు, ఆటో డ్రైవర్లు, పిల్లలకోసం కష్టపడే తల్లులు, బట్టలు కుట్టే టైలర్లు, చేనేత కార్మికులు, మత్స్యకారులు, అలాగే కటింగ్ చేసే నాయీ బ్రాహ్మణులు ఇలా రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ఇది మా బడ్జెట్ అనే

విధంగా ప్రతిపాదించిన మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారికి, అలాగే ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌గారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసుకుంటున్నారు.

అధ్యక్షా, ఇప్పటివరకూ మనం హైకమాండ్ ఆడించే ముఖ్యమంత్రులను చూశాం. సీల్డ్ కవర్‌లో వచ్చే ముఖ్యమంత్రులను చూశాం. ప్రజల్ని చీటింగ్ చేసే ముఖ్యమంత్రులలను చూశాం గానీ, మాట మీద నిలబడే ముఖ్యమంత్రిని మొట్టమొదటిసారిగా ఇప్పుడే మనం చూస్తున్నాము.

(అధికార పార్టీ సభ్యుల హర్ష ధ్వానాలు)

అధ్యక్షా, ఈరోజు జగన్మోహన్‌రెడ్డిగారు అలా మాట మీద నిలబడి ఆయన పాదయాత్రలో చెప్పిన ప్రతి మాటను నిలబెట్టుకుంటూ బడ్జెట్ ప్రవేశపెట్టిన తీరుకి ఉన్న ప్రతిఒక్కరూ కూడా, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నందుకు చాలా గర్వపడుతున్నామని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాము. 10ఏళ్ల క్రిందట దివంగత నేత డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారు చనిపోయినప్పుడు నల్లకాలువ దగ్గర మా నాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారు వై.ఎస్.ఆర్.గారు లేరన్న బాధతో చనిపోయిన ఎన్నో కుటుంబాలకు అండగా ఉంటానని మాట ఇచ్చారు. ఆరోజు తన తండ్రి ఆత్మసాక్షిగా వై.ఎస్.ఆర్. ఆశయ సాధనకోసం తన తండ్రి తనకు ఇచ్చిన కుటుంబం లాంటి తెలుగు ప్రజల కోసం నిలబడతానని మాట ఇచ్చారు. అలా ప్రజలకిచ్చిన మాట కోసం రాజకీయ రాబందులను, ఢిల్లీ పెద్దలను ఎదిరించారు. ఇక్కడ ఉన్న *** కూడా ఎదిరించారు. అక్రమంగా జైల్లో పెట్టినా, అన్యాయంగా కుట్రలు చేసినా భరించారు. ప్రజా క్షేత్రంలో నిలబడి ప్రజల కోసం పోరాడారు. వేధింపులను, వెక్కిరింపులను, అవమానాలను భరించారు. చివరకు వై.ఎస్.ఆర్ కుటుంబంలోని ఆడవాళ్లను కూడా వదలిపెట్టకుండా కన్నీళ్లు పెట్టించి ఎన్నో కష్టాలు పెట్టి, కుట్రలు చేసినా వై.ఎస్.ఆర్. ఆశయ సాధన కోసం ప్రజలకిచ్చిన మాట కోసం తడబడకుండా పది సంవత్సరాలు ప్రజల పక్షాన నిలబడి పోరాడిన ఏకైక పోరాడ ధీరుడు జగన్మోహన్‌రెడ్డిగారని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

(అధికార పార్టీ సభ్యుల హర్ష ధ్వానాలు)

అధ్యక్షా, ఏ ప్రజలకోసమైతే మా నాయకుడు పోరాడారో ఈరోజు ఆ పోరాట ఫలితాలన్నీ కూడా ఈ బడ్జెట్ ద్వారా, ఈ పథకాల ద్వారా ప్రజలకు అందేలా చేస్తున్నారు. ఇంతలా మాట కోసం నిలబడ్డారు కాబట్టే, ఈరోజు ప్రజలు ఈ రాష్ట్రంలో ఎవరికీ సాధ్యం కాని తీర్పును జగన్మోహన్‌రెడ్డిగారికి ఇచ్చారు. 151ఎమ్మెల్యే సీట్లు , 22ఎంపీ సీట్లు, 50శాతం ఓట్లు, 86శాతం సీట్లు. నిజంగా ఇప్పటికీ నాకు తలచుకుంటే ఒళ్లు జలదరిస్తుంది. ప్రజలు కనుక ఒక నాయకుడ్ని నమ్మితే ఇంతలా నమ్ముతారా అనిపిస్తుంది. తెలుగు ప్రజలు తాము నమ్మిన నాయకత్వానికి ఎంత గొప్ప మద్దతు ఇస్తారో

*** Expunged as ordered by the Chair

జగన్మోహన్‌రెడ్డిగారు సృష్టించిన చరిత్ర చూస్తే అర్థం అవుతుంది. ఈ రాష్ట్రంలో మీరు, మేము, ఇక్కడ ఉన్నవారంతా కూడా ఎంతో మంది ప్రధానమంత్రుల కొడుకుల్ని చూశాం. ముఖ్యమంత్రుల కొడుకుల్ని చూశాం. కానీ వై.ఎస్.గారి కొడుకులాంటి కొడుకును మాత్రం ఇంతవరకూ చూడలేదు, చూడబోమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మొన్న ఎన్నికలలో చూశాం. ఒక దివంగత ప్రధాని కొడుకు పార్టీని గెలిపించలేక, పార్టీని నడపలేక, పార్టీని మోయలేక నాకు ఈ బాధ్యత వద్దు బాబోయ్ అని చేతులెత్తేసి పారిపోయారు. ఆ పార్టీ ఏదో నేను చెప్పవలసిన అవసరం లేదని అనుకుంటున్నాను. అదేవిధంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రిగారు, ఆయన కొడుకు 123 ఎమ్మెల్యేలు ఉన్న పార్టీని 23మందికి తీసుకొచ్చారు. చివరకు తన సొంత కొడుకుని కూడా గెలిపించలేని దౌర్భాగ్య స్థితిలో ఆ ముఖ్యమంత్రి ఉన్నారు. తన సీటును కూడా తాను గెలుచుకోలేని పరిస్థితులలో తన కొడుకు ఉన్నారంటే ఎంత సిగ్గు చేటో ఒకసారి ఆలోచించాలి.

మ 1.30

అడ్డదారిలో వచ్చిన ఎమ్మెల్సీ పదవితో ఈరోజు రాజకీయ పబ్బం గడుపుకుంటూ ట్విటర్‌లో మళ్లీ మాకే ప్రశ్నలు వేస్తూ ఉంటారు. నిజంగా అతని అమాయకత్వానికి నవ్వాలో, ఏడవాలో కూడా అర్థంకాని పరిస్థితి. ఈరోజు ఒక్క వైఎస్సార్ కొడుకు మాత్రమే ప్రజల విశ్వాసాన్ని పొందగలిగారని మీ అందరికి తెలియజేసుకుంటున్నాను.

ఈరోజు భారతదేశ సమకాలీన రాజకీయాల్లో విశ్వసనీయత అన్న గొప్ప లక్షణాన్ని నేర్పిన ఒకే ఒక్క నాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారని నేను గర్వంగా చెప్పగలను. ఎందుకు విశ్వసనీయత నమ్మకం అని పదే పదే నేను చెబుతున్నానంటే, ఈ సభ ద్వారా ఈ రాష్ట్ర ప్రజలందరికీ కూడా ఒక స్పష్టమైన తేడా తెలియాలి. ఎందుకంటే, ప్రజలకు మాట ఇచ్చి తప్పిన నాయకులు, విశ్వసనీయత, విలువలు పాటించని నాయకులు ఇంకా ఇక్కడ ప్రతిపక్షంలో ఉండటం అవసరమా, ఇది భావ్యమా అని చర్చ జరగాలి. 600హామీలు ఇచ్చి అందులో 6 హామీలు కూడా నెరవేర్చకుండా ఐదేళ్ల పాటు ప్రజల్ని మోసం చేసిన వ్యక్తి ఈరోజు ప్రతిపక్ష నేతగా ఉండేందుకు అర్హత ఉందా అని నేను అడుగుతున్నాను. దీని మీద దేశ మంతా కూడా చర్చ జరగాలి. ప్రజలకు ఇచ్చిన మాటనే శాసనంగా హామీల మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారి నాయకత్వంలో నూతన శకం మొదలైంది. ఇలా ప్రజలను వంచించిన చంద్రబాబునాయుడు లాంటి వారికి అసలు రాజకీయాల్లో కొనసాగే అర్హత ఉంటుందా అన్న చర్చ ఈ రాష్ట్రంలోనే కాదు, దేశం మొత్తం కూడా జరగాలని కోరుకుంటున్నాను. ఎందుకంటే నిన్న, మొన్నటివరకు ముఖ్యమంత్రిగా ఉండి ఈరోజు ప్రతిపక్షంగా ఉన్న చంద్రబాబునాయుడు గారు అప్రాప్రియేషన్ బిల్లు మీద ఎక్కడ మాట్లాడవలసి వస్తుందో, దీంట్లో లోటు పాట్లు ఏమీ లేవు, వీళ్లను పొగడాలంటే వాళ్లకు నోరు రాదు కాబట్టి ఈరోజు పారిపోయారనడంలో ఎటు

వంటి సందేహం లేదు. ఆయన పారిపోయిన తీరు చూసుకుంటే ఆడవాళ్లు మాట్లాడే సామెత నాకు గుర్తుకు వస్తోంది. “ఉడకవే ఉడకవే ఓ ఉల్లి గడ్డ నువ్వు ఎంత ఉడికినా నీ కంపు మాత్రం పోదు” అన్నట్టుగా ఈ ప్రతిపక్ష నేత తీరు కనిపిస్తోంది. ఈరోజు అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడవలసి వస్తుందనే చంద్రబాబునాయుడు గారు పారిపోయారు అనడంలో ఎటువంటి సందేహం నాకు లేదు.

ఇక్కడ ఇన్ని పథకాలు ఇన్ని సంచలనమైన చట్టాలు చేస్తుంటే 40ఏళ్ల ఇండస్ట్రీ సిగ్గు పడి పారిపోక ఏమి చేస్తుంది? 40ఏళ్ల చరిత్రలో ఏనాడు చేయని చట్టాలు, ఈరోజు 45ఏళ్ల యువకుడు చేస్తుంటే ఏ మోహం పెట్టుకొని ఈ అసెంబ్లీలో తిరుగుతాడు అందుకే పారిపోయాడు.

బీసీల పార్టీ అని చెప్పి ఆ బీసీల *** చంద్రబాబునాయుడు గారు ఈరోజు బీసీలకు బడ్జెట్‌లో 15వేల కోట్ల రూపాయలు కేటాయించారు. అలాగే శాశ్వత బీసీ కమీషన్ ఏర్పాటు చేస్తే అది చూసి చంద్రబాబునాయుడు గారు పారిపోక ఏమి చేస్తాడు. ఎస్సీలుగా ఎవరన్నా పుట్టాలని అనుకుంటారా అన్న వ్యక్తి ముందే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50శాతం నామినేటెడ్ పదవులు ఇస్తే మరి ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు గారు పారిపోక ఏమి చేస్తాడు. గిరిజన మహిళను డిప్యూటీ సీఎంని చేసి, దళిత మహిళను హోం మంత్రిని చేసి, నామినేటేడ్ పదవుల్లోను, నామినేషన్ పనులలోను, దేవాలయ కమిటీల్లోను మహిళలకు 50శాతం రిజర్వేషన్లు ఇచ్చే చట్టాన్ని జగన్మోహన్ రెడ్డిగారు చేస్తే, మహిళా వ్యతిరేకి చంద్రబాబునాయుడు గారు పారిపోక ఏం చేస్తాడు. అవినీతిని కూకటి వేళ్లతో పెకిలించేలా జుడీషియల్ కమీషన్, లోకాయుక్తను తీసుకువస్తుంటే అవినీతి అనకొండను మించిపోయిన ఆ పెద్ద మనిషి పారిపోక ఇక్కడుండి ఏం చేస్తాడు. ఈ గడ్డ మీద పుట్టిన పిల్లాడికి, ఈ గడ్డ మీదే 75శాతం ఉద్యోగాలు ఇవ్వాలి. మా లోకల్ చంటిగాళ్లకే ఉద్యోగాలు వచ్చేలాగా జగన్మోహన్‌రెడ్డిగారు చట్టం చేస్తే ఇంటికో ఉద్యోగం ఇస్తానని యువతను మోసం చేసిన చంద్ర బాబునాయుడుగారు పారిపోక ఇక్కడుండి ఏం చేస్తాడు. ఆయన పారిపోవడం ఇక్కడితో ఆగదు. జగన్మోహన్‌రెడ్డిగారు ప్రవేశపెట్టిన పథకాలను చూసి శాశ్వతంగా ఈ రాజకీయాల్లో నుంచే పారిపోక తప్పదని మనవి చేసుకుంటున్నాను.

ఈ ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యం రైతు అని బడ్జెట్‌ని చూసినప్పుడు అర్థమవుతుంది. రైతు పది వేళ్లు భూమిలోకి వెళితేనే ఇక్కడున్న మనందరి ఐదు వేళ్లు నోట్లోకి వెళతాయి. ఇన్నాళ్లు మన రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఎలా ఉందంటే అన్నదాతలకే అన్నం దొరకని పరిస్థితి. తాళి, పుస్తెలు కూడా అమ్ముకొని అప్పులు తీర్చే దుస్థితి. లక్షలాది కుటుంబాలు వలవలా ఏడుస్తూ వలసలు వెళ్లే పరిస్థితి. పురుగుల మందునే పెరుగన్నంలా భావించి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి. రైతుల కష్టాలను చూసి, చలించిపోయి కన్నీటితో సాగు చేసే రైతు జీవితాలను బాగుచేయాలనే మా ముఖ్యమంత్రిగారు భావించారు కాబట్టి ఈరోజు ఈ బడ్జెట్‌ని చూశాక అంపశయ్య మీద ఉన్న వ్యవసాయం ఆయుష్షు పోసుకున్నట్టు రైతన్నలందరూ చాలా సంతోషంగా ఉన్నారు.

*** Expunged as ordered by the Chair

కారణం ఏదైనా కూడా కరవు వరుసగా ఐదేళ్లు కరాల నృత్యం చేసింది. ఐదు సంవత్సరాలు తుపానులు వచ్చాయి. కానీ ఆఖరికి రైతుల కరవును కూడా అవినీతిగా మార్చుకున్న ***చంద్రబాబునాయుడు గారు రెయిన్‌గన్ పేరుతో రైతులకు నీళ్లు ఇస్తానని చెప్పి నమ్మబలికి కొట్లాది రూపాయలు ఎలా దోచుకున్నాడో మనందరం కూడా చూశాం. ఎండకాచిన చోటే వెన్నెల కాస్తుందంటారు. రైతు విత్తనం నాటినప్పటి నుంచి పంట గింజలు చేతికి వచ్చేంతవరకు జగన్మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వమే అండగా ఉంటుందన్న నమ్మకం ఈరోజు కల్పించారు. వ్యవసాయం దండగ అని గత పాలకుల ముందే వ్యవసాయం పండగ చేసే విధంగా రైతులకు ఈ బడ్జెట్‌లో అగ్రస్థానం ఇచ్చారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

రాబోయే సంవత్సరంలో పెట్టాల్సిన రైతుల పరిస్థితిని చూసి, మనసు కరిగి, ముఖ్యమంత్రిగారు అక్టోబర్ 15నుంచే రైతు భరోసాను ప్రారంభిస్తున్నారు. ఆరైతు భరోసాకు ఈ బడ్జెట్‌లోనే రూ.8,700కోట్లు కేటాయించడం నిజంగా చాలా సంతోషమైన విషయం. 64.06లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా 12,500రూపాయలు అందించబోతున్నారు. అంతేగాకుండా దేశంలో మొట్టమొదటి సారిగా కౌలు రైతులకు కూడా ఈ పథకాన్ని వర్తించబోతున్నాం. కౌలు రైతులకు సాగు ఒప్పందం చట్టం పథకం కింద అమలుచేసిన జగన్మోహన్‌రెడ్డి గారికే ఈ ఘనత కూడా దక్కింది. 15.36లక్షల మంది కౌలు రైతుల్లో అర్హులైన వారందరికీ అందిస్తామని ఈ బడ్జెట్‌లో చెప్పడం సంచలనాత్మకమైన నిర్ణయంగా ప్రసంశలు పొందింది.

MR.DEPUTY SPEAKER: Please conclude.

శ్రీమతి ఆర్.కె.రోజా(SMT. R.K.ROJA)ః అలాగే సర్ గత ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు గారు 9గంటలు విద్యుత్ హామీ ఇచ్చి మోసం చేశారు. అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లోనే 60శాతం ఫీడర్లకి 9గంటలు ఉచిత విద్యుత్‌ని అందిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. అందుకోసం ఈ బడ్జెట్‌లో 4525కోట్ల రూపాయలు కేటాయించి రైతుల కళ్లల్లో వెలుగులు నింపారు. అలాగే ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తామని గతంలో చంద్రబాబునాయుడు రైతులను మోసం చేసి, తన కంపెనీ హెరిటేజ్‌లో లాభాలు తగ్గిపోతాయన్న దురుద్దేశంతోనే వాళ్ల కష్టానికి ధర లేకుండా చేశారు. కానీ మా మనసున్న నాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారు తొలి బడ్జెట్‌లోనే 3వేల కోట్ల రూపాయలతో ధరల స్థిరీకరణ నిధులను ఏర్పాటు చేశారు. శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్చాపురం నుంచి నెల్లూరు జిల్లా తడ వరకు సముద్రతీర ప్రాంతం ఉన్నందువల్ల మన రాష్ట్రంలో తరచూ విపత్తులు సంభవిస్తున్నాయి. గత ఐదేళ్లలో ఆరు సార్లు తుపానులు వచ్చాయి. మానవత్వం ఉన్న మా ముఖ్యమంత్రిగారు 2వేల కోట్ల రూపాయలను వాళ్లకు సహాయ నిధిగా ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

*** Expunged as ordered by the Chair

అంతేగాక Poverty is the worst form of violence అని చెప్పి మహాత్మగాంధీ గారు చెప్పారు. అంటే పేదరికమే హింసకు అత్యంత భయంకరమైన ప్రతిరూపమని, ఆకలి ఏదైనా చేయిస్తుంది. పేదరికం మనిషిని ఎటువేపైనా పోనిస్తుందని చెప్పారు. అందుకే ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకం వెనుక శాశ్వత పేదరిక నిర్మూలన వ్యూహం ఉందని ఖచ్చితంగా చెప్పగలను. అందులో మొదటి అడుగే వైఎస్సార్ పెన్షన్. వెయ్యి రూపాయలు ఇస్తున్న చంద్రబాబునాయుడు గారు ఎన్నికల ముందు రెండువేల రూపాయలు పెంచాడంటే అది జగన్మోహన్‌రెడ్డిగారి ఘనతే అని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

మ 1.40

పాదయాత్రలో అవ్వ-తాతల కష్టాలను, వికలాంగుల కష్టాలను, వితంతువుల కష్టాలను తెలుసుకుని వారికి రూ.1000 పెన్షన్ సరిపోదని ఆరోజు రూ.2000 ప్రకటించడం జరిగింది. ఆ తరవాత రూ.2000-3000 వరకు ఈ ఐదు సంవత్సరాలలో కూడా ఇస్తానని మొదటగా రూ.2250లు పెన్షన్‌ని ప్రారంభించడం. త్వరలోనే 11లక్షల మంది అర్హులకి పెన్షన్ ఇవ్వాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే వాళ్ల వయసు అర్హత కూడా 65 నుంచి 60 ఏళ్లకు తగ్గించారు. తలసేమియా, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు కూడా పెన్షన్లు మంజూరు చేసి ఈ ప్రభుత్వం మానవతా ప్రభుత్వం అని నిరూపించుకున్నారు. అన్నిరకాల పెన్షన్లకు ఈ ప్రభుత్వ చరిత్రలో ఎవరూ కేటాయించని విధంగా రూ.15,746కోట్లు కేటాయించి చరిత్ర తిరగరాశారని ఈ సందర్భంగా తెలయజేసుకుంటున్నాను.

అమ్మఒడి గురించి చెప్పుకోవాలి. పేదరికాన్ని నిర్మూలించడానికి మా ముఖ్యమంత్రిగారు దీర్ఘకాలిక ఆలోచనలు చాలా గొప్పగా చేస్తున్నారు. “Education is the most powerful weapon which you can use to change the World” అని నెల్సన్ మండేలాగారు చెప్పారు. ప్రపంచాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య ఒకటే అని ఆయన చెప్పారు. మా ముఖ్యమంత్రిగారు కూడా పేదల జీవితాన్ని మార్చాలంటే, విద్య ఒకటే మార్గమని ఈరోజు జగనన్న అమ్మఒడి అనే పథకాన్ని తీసుకువచ్చారు. ఈ దేశంలో చాలా ప్రభుత్వాలను చూశాం. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, బీజేపీ ప్రభుత్వాన్ని, కమ్యూనిస్ట్ ప్రభుత్వాన్ని, మన రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వాన్ని కూడా చూశాం. కానీ ఎవరికి ఇలాంటి గొప్ప ఆలోచన రాలేదు. హక్కుల కోసం పోరాడే హక్కుల సంఘాలు కానీ, ప్రజల తరపున పోరాడే పార్టీలు కానీ, విద్యార్థుల కోసం పోరాడే విద్యార్థి సంఘాలు కానీ, తరతరాలుగా పాఠాలు చెబుతున్న ఉపాధ్యాయులు కానీ శాశ్వతంగా బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రతీ పేదవిద్యార్థి చదువుకునే ఇలాంటి ఆలోచన చెయ్యలేకపోయారు. నిజంగా ఇవన్నీ కూడా మనం సినిమాల్లోనే చూస్తాం.

ఇది నిజమైన విప్లవాత్మకమైన నిర్ణయం అని కూడా మనందరికీ అర్థమైన విషయం. ఎందుకంటే అమ్మ ఒడి పథకానికి కులం లేదు, మతం లేదు, పార్టీ లేదు. ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. వచ్చే జనవరి 26వ తేదీన తమ పిల్లల్ని స్కూల్‌కు, జూనియర్

కాలేజీకు పంపే ప్రతీ పేద విద్యార్థి తల్లికి రూ.15,000 ఆర్థిక సహాయం అందిస్తున్నారు. మాటల్లోనే కాదు, చేతల్లో చూపించే ప్రభుత్వమని ఈ బడ్జెట్లో రూ.6455 కోట్లు కూడా కేటాయించారు. ఈ పథకం ఏదో యాదృచ్ఛికంగా వచ్చింది కాదు. 2009 ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టిన జగన్మోహన్‌రెడ్డిగారు నాటి ఓదార్పు యాత్ర నుంచి నిన్నటి పాదయాత్ర వరకు కొన్ని కోట్లమంది పేదలని ప్రత్యక్షంగా చూసి బిడ్డలను చదివించలేక తమతోపాటే పనులకు తీసుకువెళ్తున్న ఆ పిల్లల ఆక్రందనల్ని, బిడ్డలను చదివించడం కోసం ఆరోగ్యం ఫణంగా పెట్టిన తల్లులను చూసి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

అలాగే ఈరోజు పేదవాళ్లు మహిళలు ముఖ్యంగా 45 సంవత్సరాలు వచ్చిన తరువాత ఆరోగ్య సమస్యల వల్ల ఏపనీ చేసుకోలేక కూలీకి పోకపోతే వాళ్లు పస్తులు ఉండడమే కాకుండా వాళ్ల పిల్లల్ని కూడా పస్తులు ఉంచే పరిస్థితి వస్తుందన్న భయంతో వాళ్లకు కూడా రాబోయే సంవత్సరం నుంచి నాలుగు సంవత్సరాలలో రూ.75,000 ఇవ్వాలని గొప్ప నిర్ణయం తీసుకోవడం జరిగింది. అంతేకాకుండా ఏ ప్రభుత్వం అయినా తన పథకాలు, పాలసీల ద్వారా అత్యధిక జనాభా ఉన్న అట్టడుగు వర్గాల పేదలలో భరోసా నింపగలిగితేనే సార్థకత వస్తుంది. ప్రజలలో నుంచి పుట్టిన నాయకుడి ఆలోచనలు ఎలా ఉంటాయో ఈ బడ్జెట్‌ని చూస్తే స్పష్టంగా అర్థం అవుతుంది. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ, ఎవరూ కేటాయించని విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కేటాయింపులు జరిగాయి. అది కూడా పేదలపైన, ప్రజలపైన ఒక్క రూపాయి కూడా భారం పడకుండా అందరికీ న్యాయం చేసే బడ్జెట్. A leader is one who knows the way, goes the way and shows the way. గొప్ప నాయకత్వ లక్షణాలు వారి కోసం చెప్పుకునే మాటలు. ఇప్పుడు మన కళ్లముందు ఉన్న జగన్మోహన్‌రెడ్డిగారిని చూస్తే, నాకు ఇది నిజమనిపిస్తుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: కంక్లూడ్ చెయ్యండమ్మా.

శ్రీమతి ఆర్.కె.రోజా(SMT. R.K.ROJA): ఈ బడ్జెట్‌లో పథకాలకు కేటాయించిన నిధులు చూసిన తరువాత కచ్చితంగా ఇక్కడ ఉన్న 40 సంవత్సరాల ఇండస్ట్రీ అని డబ్బా కొట్టుకునేవాళ్లు, మూడుసార్లు ముఖ్యమంత్రిని అని చెప్పుకునే వాళ్లు, దేశమంతా చక్రం తిప్పామని డబ్బా కొట్టుకునే వాళ్లు ***పడాలి. పారదర్శక పాలన ఇప్పటివరకూ సినిమాలోనే చూశాం. ఈతరం వాళ్లు భారతీయుడు, ఒకేఒక్కడు సినిమాలు ఈ మధ్య కాలంలో భరత్ అనే నేను సినిమా చూసి ఉంటారు. కానీ ఈ సినిమాలు చూసేటప్పుడు ఇవన్నీ కూడా నిజమైతే ఎంత బాగుంటుందో అని మనకు అనిపిస్తుంది. జగన్ అనే నేను ఈ పాలన రీల్ స్టోరీ కాదు రియల్ స్టోరీ కాబోతుంది అని ఈ బడ్జెట్ చూశాక ప్రతిఒక్కరికి కూడా అనిపిస్తుంది.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

*** Expunged as ordered by the Chair

ఎందుకంటే ఈ బడ్జెట్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను అమలుచేసే ప్రయత్నాన్ని మొదటి బడ్జెట్లోనే మొదలుపెట్టారు. మహిళలకు చేసే విషయంలో, పిల్లల చదువు విషయంలో, ఆడపిల్లల పెళ్లి విషయంలో, రైతుల విషయంలో, ఆశావర్కర్ల విషయంలో, ఆటోడ్రైవర్ల విషయంలో, అంగన్‌వాడీ వర్కర్ల విషయంలో, డ్వాక్రా మహిళల విషయంలో ఏ ఒక్క వర్గానికి, ఏ ఒక్క కులానికి కూడా అన్యాయం జరగకుండా సమానంగా అందరికీ కూడా అన్ని రకాలుగా ఆయన మాట ఇచ్చాడో ఆ ప్రతి ఒక్క మాటకు కట్టుబడి నిలబడిన మా జగన్ అన్నకి పాదాభివందనం చేస్తూ, ఈరోజు ఈ అప్రాప్రియేషన్ బిల్లు నిజంగా అందరూ కూడా గర్వించే బిల్లు. ఈ బిల్లుని మనస్ఫూర్తిగా మద్దతు ఇస్తూ, దీనిని ప్రవేశపెట్టిన మా ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రగారికి మరొకసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: దయచేసి సభ్యులు సమయాన్ని పాటించకపోతే మిగతా సభ్యులు మాట్లడడానికి అవకాశం ఉండదు. వాళ్ల సమయాన్ని కూడా మీరే వాడుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ నుంచి ఇంకొక ఇద్దరు సభ్యులు ఉన్నారు. కానీ వారికి ఉన్న సమయం నాలుగు నిమిషాలు. సాంబశివరావుగారు కానీ, స్వామిగారు కానీ ఎవరైనా మాట్లాడవచ్చు. సాంబశివరావుగారు.

శ్రీ ఏలూరి సాంబశివ రావు(**SRI YELURI SAMBASIVA RAO**) (పర్చూరు): థాంక్యూ సార్. ఈరోజు ఈ అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అయితే నాలుగు నిమిషాలు అంటే కొంచెం ఇబ్బందిగా ఉంది. ఏమైనా అవకాశం ఉంటే సమయం పెంచండి. వాస్తవంగా ఏమిటంటే నూతనంగా ఏర్పడిన ఈ ప్రభుత్వం ప్రజలకు ఎన్నో వాగ్దానాలు ఇవ్వడమే కాకుండా గత ఐదు సంవత్సరాల తెలుగుదేశం ప్రభుత్వం కన్నా కూడా మెరుగైన పరిపాలన అందిస్తామని ఒక నమ్మకాన్ని ప్రజలకు కల్పించి అధికారంలోకి వచ్చింది. అయితే అధికారంలోకి వచ్చిన తరువాత ఈ రెండు నెలలలో జరిగిన పరిస్థితులు, జరుగుతున్న పరిణామాలు, సాగుతున్న పరిపాలన దానికి భిన్నంగా కనిపిస్తోంది. 2014లో కొత్తగా ఏర్పడిన రాష్ట్రం. ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడినపుడు ఉన్న పరిస్థితులను ఒకసారి మనం గుర్తు తెచ్చుకోవలసిన అవసరం ఉంది. కొత్తగా ఏర్పడిన రాష్ట్రం. మనకు ఇష్టం లేకపోయినా రాష్ట్ర విభజన జరిగింది. రూ.16,000కోట్ల లోటుబడ్జెట్. అలాగే రూ.1,30,000కోట్ల అప్పు భారం. అలాగే వీటితోబాటు కరవుకాటకాలు. ఉన్న 13 జిల్లాలలో నాలుగు జిల్లాలోని రాయలసీమతోబాటు మా జిల్లా కలుపుకుంటే మొత్తం 5 జిల్లాలు కరవుతో అల్లాడుతుంటే ఒకవైపు వరదలు–తుపానులతో మిగతా రెండు, మూడు జిల్లాలు కూడా ఇబ్బంది పడే పరిస్థితి. ఇలాంటి ఒక ఇబ్బందికరమైన పరిస్థితుల్లో ఐదు సంవత్సరాలపాటు ఒక దార్శనిక నాయకుడిగా అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారు ఒక మిషన్ మోడ్‌లో 7 మిషన్లు, 5 గ్రిడ్‌లు, 5 campaigning modes తీసుకుని తనకి ఉన్న అపారమైన పరిపాలన అనుభవంతో ఆనాడు ఉన్న పరిస్థితులన్నింటినీ కూడా ఆకళింపు చేసుకుని చేసిన ప్రయత్నం ఐదు సంవత్సరాల తరవాత ఒకసారి మనం కచ్చితంగా గుర్తుపెట్టుకోవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ప్రజలు, ప్రభుత్వం శాశ్వతం. మధ్యలో వచ్చే పార్టీలు లేకపోతే మనం కూడా కచ్చితంగా దానిని కంటిన్యూ

చెయ్యవలసిన బాధ్యత మన మీద ఉంటుంది. ఎందుకంటే మనం టెంపరరీ. మనకి ఐదు సంవత్సరాలు మ్యాన్‌డేటరీ ఉంటుంది.

మ.1.50

నా ఉద్దేశం ఏమంటే జరుగుతున్న వ్యవస్థలో ప్రభుత్వ ప్రాధాన్యతలుంటే వాటిని కొత్తగా పెట్టుకోవడం మంచిదే గానీ చక్కగా జరుగుతున్న ప్రస్తుత కార్యక్రమాల పేర్లు మార్చుకోవచ్చును గానీ వాటిని రద్దుచేయడం చాలా దారుణం. అందుకు కారణం ఆ కార్యక్రమాల పట్ల అవగాహనా లోపం అయినా ఉండాలి లేదా కక్ష సాధింపు అయినా ఉండాలి. లేదంటే వేరే ప్రాధాన్యతలైనా ఉండాలి. కానీ ఈ అరవై రోజుల్లోనే ప్రభుత్వంపట్ల ప్రజలకు చులకనభావం ఏర్పడిందని అర్థమవుతున్నది. అన్నదాతా సుఖీభవ, అన్న క్యాంటీన్లు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నిలిపివేయడం, రాష్ట్రంలోని అయిదు లక్షలమంది నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి, రైతు సోదరులకు నాలుగైదు విడతల రుణమాఫీ చెల్లింపు, ఎన్టీఆర్ హౌసింగ్, రంజాన్ తోఫాలాంటివి చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. వాటినన్నింటినీ నిలిపివేయడం, రద్దుచేయడం, విచారణ పేరుతో కాలయాపన చేయడం జరుగుతున్నది. అరవై రోజుల్లో ప్రభుత్వం అద్భుతాలు చేస్తుందని ఎవరూ ఊహించకపోయినా ప్రస్తుతం అమలవుతున్న పథకాలను, కార్యక్రమాలను తప్పకుండా కొనసాగించాల్సిన అవసరముంది. చెప్పే మాటలకు, చేస్తున్న పనులకు ఉన్న వ్యత్యాసాన్ని ముఖ్యమంత్రిగారు గమనించాలి. రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా పరిపాలన చేసి మంచి పేరు తెచ్చుకుంటామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. కానీ గ్రామాలలో అలా లేదు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, రేషన్ షాపు డీలర్లపై దాడులు చేస్తున్నారు, వేధింపులకు గురిచేస్తున్నారు, దొంగ కేసులు పెడుతున్నారు. మానసికంగా వేధించడంతోబాటు ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః తొందరగా ముగించండి.

శ్రీ ఏలూరి సాంబశివరావు(SRI YELURI SAMBASIVA RAO) ః అధ్యక్షా, విజయవాడలో రాష్ట్రం నలుమూలల నుంచి వేలాది మంది పంచాయతీలలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు, ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న క్షేత్ర సహాయకులు, వ్యవసాయ శాఖ, ఉద్యానశాఖల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ ఎక్స్‌టెన్షన్ అధికారులు, సాక్షర భారతి వాలంటీర్లు, లైసెన్స్‌డ్ సర్వేయర్లు, డ్వాక్రా యానిమేటర్లు, పశుమిత్రలో పనిచేస్తున్నవారు ఆరు వేల నుంచి పదివేల రూపాయలు పొందుతూ వారి కుటుంబాల్ని పోషించుకుంటున్నారు. చిన్న ఉద్యోగులుగా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నవారికి ఉద్యోగభద్రత లేకుండా అభద్రతాభావంలోకి నెట్టివేసి కొత్త వ్యవస్థ అంటూ బ్రహ్మాండమైన వ్యవస్థను పెట్టారు. ఆ వ్యవస్థను వారు చక్కగా నిర్వహిస్తే దాని ధ్యేయం నెరవేరితే వారికి మంచి పేరు వస్తుంది. గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటుకు ఉన్న లక్షలాది మంది ఉద్యోగులను తొలగించడం ఎంతవరకు సమంజసమని మీద్వారా ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః తొందరగా ముగించండి.

శ్రీ ఏలూరి సాంబశివరావు(SRI YELURI SAMBASIVA RAO) ః అధ్యక్షా, చాలా విషయాలు మాట్లాడాల్సినవి ఉన్నాయి. మీరు కొంచెం అదనంగా సమయం ఇస్తే బాగుండేది. నాకు మొన్న కూడా మాట్లాడే అవకాశం రాలేదు. మొన్న సభలో గోదావరి జలాలను శ్రీశైలం, నాగార్జునసాగర్‌లకు తరలిస్తామని ప్రభుత్వం చెప్పింది. నా నియోజకవర్గంలో నాగార్జునసాగర్ కుడికాలువ కింద 85వేల ఎకరాలు, కృష్ణా పశ్చిమ డెల్టా కింద కొమ్మమూరు కాలువ కింద 65వేల ఎకరాలు సాగులో ఉంది. రెండు ప్రాజెక్టుల కింద మా పర్చూరు నియోజకవర్గంలోనే కాలువ చివరి భూములున్నది. అక్కడి రైతుల సమస్యలు తెలుసు కాబట్టి మీద్వారా ఈ సభ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః తెల్లం బాలరాజుగారూ.

శ్రీ తెల్లం బాలరాజు (SRI TELLAM BALARAJU)(పోలవరం):ః అధ్యక్షా, ఈరోజు ఈ సభలో మొట్టమొదటిసారిగా అప్రాప్రియేషన్ బిల్లుపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు, సభానాయకుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు. ఈ సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు మేలు చేస్తున్నది. మా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారి 50రోజుల పాలనకు, చంద్రబాబునాయుడుగారి 14సంవత్సరాల పాలన చూస్తే నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా కనిపిస్తున్నది. ఆయన పద్నాలుగు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పాలించినా ఎపుడు కూడా ఇలాంటి మంచి పథకాలు ఆయన కాలంలో అమలుకాలేదు. వారి పరిపాలనా కాలంలో కేవలం దోచుకోవడం, దాచుకోవడం తప్ప పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదు. ఎందుకంటే ఈ తొలి బడ్జెట్‌లోనే మా నాయకుడు తొలి బంతిలోనే సిక్స్ కొట్టినట్లుగా ఉంది. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలలో 80శాతం నెరవేర్చిన ఘనత జగన్మోహన్‌రెడ్డిగారిది. ఈ బడ్జెట్‌లో గిరిజన సంక్షేమంకోసం ప్రత్యేక శ్రద్ధ కనబరచారు. రాష్ట్రంలోని గిరిజనులు విద్యలో, ఆరోగ్యంలో, ఉపాధిలో బాగా వెనుకబడి ఉన్నారు. సమాజంలోని ఇతర వర్గాల ప్రజలకంటె ఎంతో వెనుకబడి ఉన్నారు. గత ప్రభుత్వం గిరిజనులకు అసలు పట్టించుకోలేదు. వారికి కేటాయించిన సబ్‌ప్లాన్ నిధులను కూడా వారికి ఖర్చు చేయకుండా నిర్వీర్యం చేశారు. సబ్‌ప్లాన్ నిధులను ఇతర పనులకు ఖర్చుపెట్టారు. గిరిజనుల అభివృద్ధికి వారెపుడూ ఆలోచించలేదు. వారి ప్రభుత్వంలో గిరిజన శాఖకు మంత్రిని కూడా నియమించలేదంటే వారికి గిరిజనుల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చు. జగన్మోహన్‌రెడ్డిగారు గిరిజనులకు పెద్దపీట వేయడంతోబాటు గిరిజనులకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చారంటే గిరిజనులపట్ల వారికున్న చిత్తశుద్ధిని అర్థం చేసుకోవచ్చు. గత ప్రభుత్వం కేటాయించిన మొత్తం కంటె 18శాతం ఎక్కువ నిధులను గిరిజనులకు కేటాయించారు. గిరిజనుల అభివృద్ధిని పర్యవేక్షించేందుకు గత ప్రభుత్వం గిరిజన సలహా మండలిని కూడా ఏర్పాటుచేయలేదు. గిరిజనులకు అమలుచేయాల్సిన పనులను సమీక్షించే అధికారం గిరిజన సలహా మండలికి ఉంది. అప్పుడు మా నాయకుడు, గిరిజన శాసనసభ్యులందరం పోరాటం చేసినా కూడా

అప్పటి ప్రభుత్వం గిరిజన సలహా మండలిని ఏర్పాటు చేయలేదు. ఎన్నికలకు ఆరు నెలల ముందు తూతూ మంత్రంగా కమిటీ వేసి చేతులు దులుపుకున్నారు. ఆవిధంగా గత ప్రభుత్వం గిరిజనులను పూర్తిగా విస్మరించింది.

అమ్మ ఒడి పథకంలాంటి పథకాలు లేక గిరిజనుల పిల్లలు పాఠశాలనుంచి డ్రాపవుట్ అయ్యారు. కానీ ప్రస్తుతం అమ్మ ఒడి పథకం రావడంతో గిరిజన ప్రాంతాలలో చదువుల విప్లవం ప్రారంభమైంది. బడి మానివేసిన పిల్లలందరూ ప్రస్తుతం బడికి, హాస్టళ్లకు వస్తున్నారు. దానిద్వారా ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో ఎక్కువగా చేరడం వలన పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని కూడా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారవ్యవహారాలు, వారి సమస్యలు వేరుగా భిన్నంగా ఉంటాయి. గిరిజనులలో 32 తెగలున్నాయి. ఎస్సీ, ఎస్టీ కమీషన్ కాకుండా ఎస్టీ కమీషన్‌ను ప్రత్యేకంగా నియమించాలని మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఇది జనరంజక బడ్జెట్, అన్ని వర్గాలకు మేలుచేసే బడ్జెట్ కావడంతో అన్ని వర్గాల ప్రజలు ప్రస్తుతం సంతోషంగా ఉన్నారు. ఈ బడ్జెట్‌లో ఏ నాయకుడూ, ఏ ముఖ్యమంత్రి తీసుకోని విప్లవాత్మకమైన నిర్ణయాలను ముఖ్యమంత్రిగారు తీసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు నామినేటెడ్ పదవులలో, కాంట్రాక్టు పనుల్లో అందులోనూ మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ విప్లవాత్మకమైన చట్టం తీసుకొచ్చారు.

మ 2.00

అద్భుతమైన కార్యక్రమాలు, పథకాలు ఈ బడ్జెట్‌లో ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌ను సంపూర్ణంగా ఆమోదించాలని, ఈ అప్రాప్రియేషన్ బిల్లుకి నేను సంపూర్ణంగా మద్దతు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సీదిరి అప్పల రాజు(DR. SEEDIRI APPALA RAJU)(పలాస): అధ్యక్షా, ఈ ద్రవ్య వినిమయ బిల్లు మీద మాట్లాడే అవకాశం ఇచ్చిన మీకు, అలాగే ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. అధ్యక్షా, ఈరోజు మనం బడ్జెట్ గురించి మాట్లాడుకోవలసిన అవసరముంది. ఎందుచేతనంటే గత ప్రభుత్వ మోసాల నుంచి బయటపడి రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం నేనున్నాను అంటూ అభయమిచ్చిన రాజన్న తనయుడి దార్శనికతకు అద్దం పట్టే బడ్జెట్ ఇది. అలాగే రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట కోసం ప్రజల పక్షాన నేనున్నాను, అలాగే ప్రజల కష్టాలు నేను విన్నాను అంటూ జగన్ అన్న ఇచ్చిన భరోసాను చూపిస్తున్న బడ్జెట్ ఇది. అధ్యక్షా, కులం లేదు, మతం లేదు, ప్రాంతం లేదు, పార్టీలు అసలే లేవు అంటూ అందరికీ విద్య, అందరికీ ఆరోగ్యం, అందరికీ సంక్షేమం, అందరి అభ్యున్నతి మాత్రమే సర్కార్ లక్ష్యమని ఈ బడ్జెట్ ప్రతిపాదనలు ప్రస్ఫుటిస్తున్నాయి. సంక్షేమ రంగాన్ని ఉరకలెత్తిస్తూ మానవ వనరుల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ రూ.2,27,974 కోట్లతో గౌరవ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ గారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో తొలిపద్దులో 80 శాతం హామీలను నెరవేర్చే అవకాశం ఉన్న బడ్జెట్ ఇది. అధ్యక్షా, ఈ బడ్జెట్ గురించి మాట్లాడటానికి ముందు ఒక విషయం చెబుతాను.

అధ్యక్షా, నేను ఎంబీబిఎస్ చదివేటప్పుడు ఒక సంఘటన నాకు గుర్తు వస్తున్నది. కాకినాడ రంగారాయ మెడికల్ కాలేజీలో నేను ఎంబీబీఎస్ చదివాను. మెడికల్ స్టూడెంట్స్‌గా మాకు చిన్న ఫాల్స్ ప్రెస్టేజీ ఉండేది. మేమందరం అక్కడున్న త్రీ స్టార్ హోటల్‌కు వెళ్లేవాళ్లం. అక్కడ మాకు చక్కగా భోజనం పెట్టేవాళ్లు. రూ.120/- భోజనానికి తీసుకుని ఒంటి గంటకు వెళ్లి భోజనం అయ్యేసరికి సాయంత్రం 4 గం.లు అయ్యేది. కొద్దిరోజులు ఈ విధంగా గడిచిన తరువాత మాకెవరో చెప్పారు. మీరు ఎప్పుడూ ఆ హోటల్‌కు వెళుతున్నారేమిటి, సుబ్బయ్య మెస్ అని ఒక బ్రహ్మాండమైన హోటల్ ఉంది అక్కడకు వెళ్లండని చెప్పారు. మేము తరువాత సుబ్బయ్య మెస్‌కు వెళ్లాము. అక్కడ కూడా రూ.120/-కి భోజనం పెట్టేవాడు. ఆ త్రీస్టార్ హోటల్‌కు, ఈ సుబ్బయ్య మెస్‌కు ఉన్న తేడా ఏమిటంటే ఆ త్రీస్టార్ హోటల్‌లో మంచినీరు కావాలంటే పది నిమిషాలకు తెచ్చిచ్చేవాడు. కూర కావాలంటే పావుగంట తరువాత తెచ్చిచ్చేవాడు. కానీ అక్కడ మనుషులు మాత్రం బ్రహ్మాండంగా ప్యాంటు, షర్ట్ వేసుకుని, టై కట్టుకుని చాలా డిగ్నిఫైడ్‌గా ఉండేవారు. కానీ సుబ్బయ్య మెస్‌లో నీరు కావాలంటే వెంటనే ఇచ్చేవారు. కూర కావాలంటే ముగ్గురు వచ్చి నిలబడి చాలా బ్రహ్మాండంగా ఆతిథ్యమిచ్చి కడుపు నిండా భోజనం చేసే వరకు విడిచి పెట్టేవారు కాదు. ఇదే సుబ్బయ్య మెస్‌లో మాకు సీటు కావాలంటే ఒక అరగంట సేపు మేము వెయిట్ చేసే పరిస్థితి ఉండేది. అంటే ఈ విషయం ఎందుకు చెబుతున్నానంటే ఇదే రూ.120/-లకు స్టార్ హోటల్‌లో భోజనం పెట్టేవాడు. మాకు తినడానికి మూడు గంటలు పట్టేది. అదే రూ.120/-లకు ఈ సుబ్బయ్య మెస్‌లో మాకు సీటు కావాలంటే గంట టైము పట్టేది. పెట్టేవాడు చాలా ప్రేమతో ప్యాషనేట్‌గా పెట్టి కడుపు నిండే వరకు విడిచిపెట్టే వాడు కాదనే విషయాన్ని అర్థం మీరు చేసుకోవాలి. గత ప్రభుత్వ బడ్జెట్‌కి, ఈ ప్రభుత్వ బడ్జెట్‌కి స్టార్ హోటల్‌లో తిన్న భోజనానికి, సుబ్బయ్య మెస్‌లో తిన్న భోజనానికి ఉన్నంత తేడా ఉందని మీకు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, ఈ సందర్భంగా ఈ బడ్జెట్‌లో సామాజిక న్యాయం, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఏ రకంగా ఈ బడ్జెట్ బాగా ఉపకరిస్తుందో నేను ఈరోజు మీదృష్టికి, మీద్వారా ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలని అనుకుంటున్నాను. ఈ సందర్భంగా ముందు మనం రెండు విషయాలు మాట్లాడుకోవాలి. గత ప్రభుత్వంలో ఇందాకే వాసుపల్లి గణేశ్ కుమార్ గారు మాట్లాడుతూ మత్స్యకారుల గురించి మాట్లాడారు. నేను దానికి సంబంధించిన నిజానిజాలను ఈ సభ దృష్టికి తీసుకు వద్దామనుకుంటున్నాను. గత ప్రభుత్వంలో 2014 ఎన్నికలప్పుడు చంద్రబాబు నాయుడు గారు ఒక హామీ మత్స్యకారులకు ఇచ్చారు. సాధ్యమవుతుందా, సాధ్యం కాదా అనే విషయం ఆయనకు తెలుసు. కానీ మత్స్యకారుల ఓట్లు ఆయనకు కావాలి. ఒక హామీ ఇచ్చారు. మత్స్యకారులందరూ 3 సంవత్సరాలు, 4 సంవత్సరాలు వెయిట్ చేశారు. మరి బాబు గారు చెప్పారు కదా, అనుభవజ్ఞుడు. ఆయన ఇస్తాడేమో అని వెయిట్ చేస్తే ఇవ్వకపోయేసరికి మత్స్యకారులందరూ తిరగబడ్డారు. ధర్నాలు చేశారు. ర్యాలీలు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో వాసుపల్లి గణేశ్‌కుమార్ గారు వైజాగ్‌కు ముఖ్యమంత్రి గారు వస్తే ఈ మత్స్యకార ప్రజలందర్నీ ఆయన దగ్గరకు తీసుకు వెళ్లారు. అప్పుడు గత ముఖ్యమంత్రి ఏమి

చెప్పారంటే ఎవరీ మత్స్యకారలంతా, ***అక్కడ టెంట్స్ తీయకపోతే, ***తీస్తాను, నాటకాలేస్తున్నారా అని వాసుపల్లి గణేశ్ కుమార్ గారి ఎదురుగా అప్పటి ముఖ్యమంత్రి గారు అసహనం వ్యక్తం చేసిన పరిస్థితి. ఈరోజు అదే గణేశ్‌కుమార్ గారు చంద్రబాబు నాయుడుగారిని పొగుడుతూ మాట్లాడుతుంటే నాకు చాలా ఆశ్చర్యమేసింది. అధ్యక్షా, ఎప్పుడు వీళ్లు ఎప్పుడు కళ్లు తెరుస్తారు? వీళ్లల్లో మార్పు వస్తుందా అని నేను అడుగుతున్నాను. అధ్యక్షా, గత ప్రభుత్వంలో ఎస్సీలు ఎవరైనా పుట్టాలనుకుంటారా అని చెప్పిన మాట ఇప్పటికీ కూడా ప్రజలందరికీ గుర్తు ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: కంక్లూడ్ చేయండి.

డా.సీదిరి అప్పలరాజు(DR. SEEDIRI APPALA RAJU): అధ్యక్షా, నాకు రెండు నిమిషాలు టైము ఇవ్వాలి. ఒకానొక సందర్భంలో నాయిబ్రాహ్మణులందరూ కూడా అప్పటి ముఖ్యమంత్రి వద్దకు వెళితే మీరు ఇక్కడ నుంచి ఖాళీ చేయకపోతే ఫినిష్ చేసేస్తాను అని చెప్పారు. మైనార్టీలు మాకు మంత్రి పదవి ఇవ్వండని అడిగితే జైలులో పెట్టించిన పరిస్థితుల నుంచి వాళ్లెప్పుడూ చాలా గొప్పగా చెబుతుంటారు. తెలుగుదేశం పార్టీ బీసీల పక్షపాతి అని. సామాజిక న్యాయం బ్రహ్మాండంగా చేస్తున్నామని కేవలం నినాదాలకే పరిమితమైన అలాంటి పరిస్థితుల నుంచి సామాజిక న్యాయం అనేది ఒక నినాదం కాదు. సామాజిక న్యాయం మా విధానం అని గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు చెప్పిన గొప్ప మాటలు ఈ బడ్జెట్‌లో ఉన్నాయి. అధ్యక్షా, మీరు ఒకసారి పరిశీలించండి. బీసీకి, ఎస్సీకి, ఎస్టీకి, మైనారిటీకి, కాపులకు ఉప ముఖ్యమంత్రి పదవులు ఇచ్చారు. కూర్పు ఎంతో చక్కగా ఉంది. అలాగే కేబినెట్ చూడండి. More than 50 percent కేబినెట్‌లో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు ఉన్నారు. ఇది కదా నినాదమంటే, ఇది కదా విధానమంటే. సామాజిక న్యాయాన్ని ఒక విధానంగా ముందుకు తీసుకు వెళుతున్న గొప్ప ప్రభుత్వం. ఈ ప్రభుత్వం ఈ బడ్జెట్ సమావేశాల్లో గొప్ప బిల్లులను చర్చకు తీసుకుని వచ్చింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు 50 శాతం నామినేషన్ పదవులు, అలాగే 50 శాతం నామినేషన్ పనుల్లో గానీ కాంట్రాక్టుల్లో గానీ 50 శాతం కేటాయించే విధంగా ఒక బ్రహ్మాండమైన బిల్లులు తీసుకుని వస్తే ఈ చర్చలో సైతం తెలుగుదేశం పార్టీ వాళ్లెవరూ పార్టిసిపేట్ చేయలేదు.

MR.DEPUTY SPEAKER: Please conclude.

డా.సీదిరి అప్పలరాజు(DR. SEEDIRI APPALA RAJU): అధ్యక్షా, చర్చలో పార్టిసిపేట్ చేయడం వాళ్ల ఉద్దేశం కాదు. ఈ బిల్లులు వాళ్లకు ఇష్టం లేదు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ విధానాల గురించి ఈ మధ్యనే ఒక ఎనలిస్టు రెండు మంచి మాటలు చెప్పారు. అవి మీద్వారా ఈ సభా దృష్టికి తీసుకు వస్తున్నాను. అధ్యక్షా, సూర్యుని తొలికిరణం చీకటి గుండెలను చీల్చే దృశ్యాలను కళ్లుండి సైతం చూడలేని అంధులు వాళ్లు. అలాగే రానున్న వర్షరుతువు ఆరంభాన్ని ఒక వసంత మేఘం పెను

*** Expunged as ordered by the Chair

గర్జనతో ప్రకటిస్తున్నప్పుడు చెవులుండి సైతం వినలేని అనిటివాళ్లు వాళ్లు. ఈ బడ్జెట్‌లో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు చాలా అద్భుతమైన కేటాయింపులు జరిగాయి. అధ్యక్షా, రెండు నిమిషాల్లో ముగిస్తాను. గత ప్రభుత్వం వెనుకబడిన కులాల సంక్షేమం కోసం 2018-19లో ఇంచుమించుగా రూ.12,000 కోట్లు కేటాయించింది. ఈ ప్రభుత్వం మొదటి బడ్జెట్‌లోనే రూ.15,061 కోట్లు కేటాయించింది. అంతేకాదు, ప్రతీ బీసీ కులానికి ఒక కార్పోరేషన్ పెట్టబోతున్నది.

మ 2.10

అంతేకాకుండా బాగా వెనుకబడిన నాయీ బ్రాహ్మణులు, రజకులు, దర్జీలకు సంవత్సరానికి రూ.10 వేలు ఇచ్చే విధంగా ఒక ప్రత్యేకమైన ప్రణాళికను తయారుచేస్తూ నాయీ బ్రాహ్మణులు, రజకులకు రూ.200 కోట్లు, దర్జీలకు రూ.100 కోట్లను కేటాయించడం జరిగింది. అంతేకాకుండా చేనేత కుటుంబాలకు సంవత్సరానికి రూ.24 వేలు లాభాన్ని చేకూర్చే విధంగా ఒక ప్రత్యేకమైన ప్రణాళికను రూపొందించడం జరిగింది. అలాగే గత ప్రభుత్వం ఎస్సీల కోసం 2018-19 బడ్జెట్‌లో రూ.11,228 కోట్లను కేటాయించగా ఈ ప్రభుత్వం రూ.15,086 కోట్లను కేటాయించడం జరిగింది. అంతేకాకుండా ఎస్సీల్లో ఉన్న మాల, మాదిగ, రెల్లి మరియు ఇతర కులాల కోసం ప్రత్యేక కార్పోరేషన్లను ఏర్పాటు చేసి ఆయా కులాలకు పూర్తి స్థాయిలో సంక్షేమం అందించే విధంగా చర్యలను తీసుకుంటోంది. అదేవిధంగా ఎస్టీలకు గత ప్రభుత్వం రూ.4,176 కోట్లను 2018-19 ఎస్టీ ఉప ప్రణాళిక క్రింద నిధులను కేటాయిస్తే, ఈ బడ్జెట్‌లో రూ.4,988 కోట్లను అంటే ఇంచుమించు రూ.5 వేల కోట్లను కేటాయించడం జరిగింది. ఇక్కడ చాలా ముఖ్యమైన అంశం ఉంది. ఇంచుమించు 15 లక్షల పై చిలుకు ఎస్సీ కుటుంబాలకు 200 యూనిట్లు వరకు ఉచితంగా కరెంటును ఇవ్వడం కోసం రూ.348కోట్లను కేటాయించడం జరిగింది. అలాగే ఇంచుమించు 5 లక్షల ఎస్టీ కుటుంబాలకు 200 యూనిట్లు పైగా ఉచితంగా కరెంటును ఇవ్వడం కోసం రూ.81కోట్లను కేటాయించింది. అలాగే గిరిజన యూనివర్సిటీ కోసం రూ.50 కోట్లను సైతం కేటాయించడం జరిగింది. ఈ ప్రభుతం సామాజిక న్యాయానికి పూర్తిగా కట్టుబడి ఉందని, సామాజిక న్యాయం కోసం గతంలో అనేక పార్టీలు పుట్టుకొచ్చాయి. కానీ అవన్నీ కనుమరుగైపోయాయి. మరి అలాంటి ఒక నినాదాన్ని ఈరోజు ఇదే మా విధానమని చెప్పి ప్రస్ఫుటంగా చూపించిన గొప్ప ప్రభుత్వం ఇది. ఈ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఈ ద్రవ్య వినిమయ బిల్లు, ఏదైతే ప్రభుత్వ ఖజానా మీద ప్రభుత్వానికి అధికారాన్ని దాఖలుపరుస్తూ ఖర్చు పెట్టడానికి అధికారాన్నిస్తూ ప్రవేశపెడుతున్న ఈ ద్రవ్య వినిమయ బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తూ నాకు అవకాశం ఇచ్చిన తమరికి ధన్యవాదాలను తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR.DEPUTY SPEAKER: Clarifications by Minister for Finance.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్(SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా చాలా మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. కాకపోతే ప్రధానంగా ప్రతిపక్ష పార్టీ సభ్యులు ఏవైతే క్లారిఫికేషన్స్ అడిగారో వాటికి

ముందుగా సమాధానమిస్తాను. గౌరవ సభ్యులు శ్రీ వాసుపల్లి గణేశ్ కుమార్ మాట్లాడుతూ ఏదో లా అండ్ ఆర్డర్ ఇష్యూ అన్నారు. లా అండ్ ఆర్డర్ ఇష్యూస్ అనేది transition of Government తర్వాత, ఏదో small issues here and there జరిగితే జరిగి ఉండొచ్చు. But number of issues spectacularగా ఎక్కడా కనిపించలేదు. ఎందుకంటే మొట్టమొదటి నుంచి గమనించినట్లయితే, మొట్టమొదటి కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లోనూ, ఐపీఎస్ ఆఫీసర్ల కాన్ఫరెన్స్‌లోనే గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఏదైనా చట్ట పరంగా ఉండాల్సిందే, ఒక వేళ రూలింగ్ పార్టీకి సంబంధించిన వాళ్లు కూడా ఏవైనా ఇల్లీగల్ యాక్టివిటీస్‌లో పార్టిసిపేట్ చేసినట్లు దాఖలాలు ఉంటే వెంటనే దానిని క్లోజ్ చేయండి, బంద్ చేయండి. I will not tolerate. ఎట్టి పరిస్థితుల్లో కూడా ఈ ప్రభుత్వం ఒప్పుకునేది లేదని బహిరంగంగా కలెక్టర్లు, ఎస్పీల కాన్ఫరెన్సులో చెప్పిన తర్వాత కూడా, ఇంకా ప్రతిపక్ష పార్టీ సభ్యులు సందేహాలను వ్యక్తం చేయడం ఆశ్చర్యకరంగా ఉంది. Samething in comparison చూద్దాము. 2014 సెప్టెంబర్‌లో మొట్టమొదటి కలెక్టర్లు, ఎస్పీల కాన్ఫరెన్స్‌ను నిర్వహించినప్పుడు, అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు ఏమన్నారు? నాకు మీరు కాదు ముఖ్యం, నాకు నా పార్టీ ముఖ్యం, మా వాళ్లు ఏది చేసినా మీరు సపోర్ట్ చేయాలి. ఇది క్లియర్‌గా అన్ని న్యూస్ పేపర్లలో వచ్చింది. అంత వ్యత్యాసం పెట్టుకుని మళ్లీ లా అండ్ ఆర్డర్ అంటే ఉండొచ్చు గ్రామస్థాయిలో కొన్ని ఉండొచ్చు. ఎందుకంటే, అది కూడా నేను చెబుతాను. దీనికి రాజకీయ మోటివ్ ఉండదు. ఎందుకంటే గత ప్రభుత్వము సామాన్య మానవుడికి ప్రతి ఒక్కరి జీవితాల్లోకి తెలుగుదేశం పార్టీకి సంబంధించిన కార్యకర్తలు, జన్మభూమి సభ్యులు వారి జీవితాల్లోకి వెళ్లిపోయారు. ఎట్లా అంటే పెన్షన్ తీసుకునే ప్రతి ఒక్కరికీ లోపల బాధ ఉంది. ఎందుకంటే పెన్షన్ శాంక్షన్‌కు ముడుపులు ఇవ్వాల్సి వచ్చిందని, బియ్యం కార్డులను తీసుకునే వాళ్లందరికీ బాధ ఉంది. అలాగే ఏదైనా సబ్సిడీలుగానీ, ఏవైనా లోన్స్‌ని తీసుకోవాలంటే ప్రతి ఒక్కరు జన్మభూమి కమిటి సభ్యులకు ముడుపులు ఇవ్వనిదే జన్మభూమి కమిటీ ఒత్తిళ్లకు లొంగనిదే ఏ ఒక్కరికీ రాలేదు.

దానితోబాటు రైతు రథాలు న్యాయంగా ఎవరికైనా వచ్చాయా? రైతు రథం విషయంలో మామూళ్లు ఇవ్వనిదే, కమీషన్లను ఇవ్వనిదే ఎవ్వరికీ రాలేదు. ఇవి కాకుండా అన్నింటికంటే ఘోరమైన విషయమేమంటే కంప్యూటరైజేషన్ ఆఫ్ రికార్డ్స్ పేరు మీద ఏమి చేశారు? మూడు నాలుగు తరాల నుంచి భూములను ఎవరైతే అనుభవిస్తున్నారో, ఆ భూమి పట్టాల్లోకి వీళ్ల కార్యకర్తల పేర్లను ఎక్కించుకుని, ఆన్‌లైన్ చేయించుకుని, దొంగ పాస్ బుక్కులను తెప్పించుకుని, దొంగ టైటిల్ డీడ్స్ తెప్పించుకుని అమ్ముకున్నారు. అమ్ముకున్న పాపానికి మూడు నాలుగు తరాల నుంచి ఎవరైతే నిజమైన భూయజమానులు ఉన్నారో వాళ్లందరు ఈరోజు కోర్టులకు వెళ్లే పరిస్థితులు ఉన్నాయి. ఇవే కాకుండా పోలీసు స్టేషన్ల బయట, తహశీల్దారు ఆఫీసుల బయట, జన్మభూమి కమిటీ సభ్యులు, ఆల్‌మోస్ట్ కన్సల్టెంట్ల మాదిరిగా ఆఫీసులను పెట్టుకుని నడుపుకున్నారు. ఇవే కాకుండా చివరకు మరుగుదొడ్లకు సంబంధించిన బిల్లులను కూడా తిన్నారు. ఇక వాళ్లకు ఇంతో అంతో కోపం ఉండొచ్చు.

మరుగుదొడ్ల బిల్లులు రాని వాళ్లకు కోపం ఉండొచ్చు. భూమి విషయంలో ఎవరైతే తెచ్చుకున్నారో మరొకరు వచ్చి ఆ భూమిని వారి పేరు మీద మార్చుకుని అన్యాయంగా అక్రమంగా చేస్తే ఆయనకు కోపం ఉండొచ్చు. పెన్షన్ల కోసం పడిపడి తిరిగిన వాళ్లకు కోపం ఉండొచ్చు. ఇటువంటి ఏదైనా, ఇల్లు రావాలన్నా పట్టా రావాలన్నా, లోన్ రావాలన్నా జన్మభూమి కమిటీల చుట్టూ, కార్యకర్తల చుట్టూ, తెలుగుదేశం పార్టీ నాయకుల చుట్టూ తిరిగి తిరిగి కోపం ఉండొచ్చు. ప్రభుత్వం మారినప్పుడు కొద్దోగొప్పో కోపం బయటకు వచ్చి ఉండొచ్చు. కానీ ఇక్కడ సారాంశం ఏమిటి? ఎన్ని రకాల కోపాలు ఉన్నా ప్రజలకు, ఇక్కడ ప్రభుత్వం గానీ గౌరవ ముఖ్యమంత్రిగారు గానీ శాంతిభద్రతల విషయంలో ఫ్రీ హ్యాండ్స్ టు ది పోలీస్ డిపార్ట్‌మెంట్. ఫ్రీహ్యాండ్స్ టు ది కలెక్టర్స్ ఇచ్చారు. అది మేటర్ అవుతుంది గానీ ఎక్కడో **sporadic incidents** చూసుకుని ఇది రాలేదు అనడం కరెక్టు కాదు.

రెండో పాయింట్ గౌరవ సభ్యులు చెప్పింది. వైఎస్ఆర్ రైతు భరోసా పథకం క్రింద రూ.12,500/- గురించి ప్రస్తావించారు. కరెక్టు, వైఎస్ఆర్ రైతు భరోసా పథకాన్ని ఎప్పుడు ప్రకటించాము? రూ.12500 ఇస్తామని రెండు సంవత్సరాల క్రితం ప్రకటించడం జరిగింది. ఆ తర్వాత ఎలక్షన్లకు రెండు నెలల ముందు అంటే మేలో ఎలక్షన్ ఉంటే రెండు నెలల ముందు కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు ఇస్తామన్నది వాస్తవమే. ఈరోజు గౌరవ సభ్యులకు నేను తెలియజేస్తున్నాను సెంట్రల్ సెక్టార్ స్కీమ్స్, సెంట్రల్లీ అసిస్టెట్ స్టేట్ ప్లాన్స్. సిఎస్ఎస్, సిఎఎస్‌పి అనే రెండు రకాల పథకాలు ఉంటాయి. సిఏఎస్‌పి క్రిందకు వచ్చేసరికి ఆటోమేటిక్‌గా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చేది మన వాటా క్రింద తీసుకుంటాము ఎందుకు తీసుకోము? కేంద్ర ప్రభుత్వానికి డబ్బులు ఎక్కడి నుంచి వస్తాయి? రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో కట్టిన డబ్బులే డివిజబుల్ పూల్‌లోకి పోతుంది, ఆ డివిజబుల్ పూల్‌లో నుంచి కొంత మనకు అధికారం ఉంటుంది కాబట్టి కొంత డబ్బు వస్తుంది. కేంద్రం సపరేటుగా వాళ్ల ప్లాన్ల క్రింద కూడా మంజూరు చేస్తుంది. వాళ్ల ప్లాన్ క్రింద వచ్చినప్పుడు మ్యాచింగ్ గ్రాంట్‌ను మనం రిలీజ్ చేస్తాము. అయితే ఇక్కడ మనం గమనించాల్సిందేమంటే రూ.12,500ను రైతులకు ఇస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు ఎప్పుడు చెప్పారు? రెండు సంవత్సరాల క్రితం చెప్పిన మాట. అది గౌరవ ప్రతిపక్ష సభ్యులు మర్చిపోతున్నట్లున్నారు. తర్వాత మరొక సభ్యుడు మాట్లాడుతూ పోలవరం, గోదావరి, కృష్ణా, గోదావరి-పెన్నా వాటర్ ట్రాన్స్‌ఫర్ గురించి మాట్లాడారు. ఇక్కడ పోలవరం ఈజ్ కంప్లీట్లీ సపరేట్ సబ్జెక్ట్. పోలవరం అనేది జరుగుతుంది. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పుణ్యామా అని పోలవరం ప్రాజెక్టు లేటయింది. అంటే 2014లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటే, 2016 సెప్టెంబర్ వరకు అక్కడ స్పెషల్ ప్యాకేజీఅని మిడ్‌నైట్ ప్యాకేజీని మాట్లాడుకునేవరకు రెండున్నర సంవత్సరాలు వాళ్లు ఏమి చేశారు? ఎందుకు పోలవరం గురించి పట్టించుకోలేదు? రెండున్నర సంవత్సరాలు పోలవరం ప్రాజెక్టు ఊసే ఎందుకు లేదు? వాళ్ల వల్లే పోలవరం ప్రాజెక్టు లేటయ్యింది. ఈరోజు సత్వరం పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాము. పోలవరం ప్రాజెక్టు ఇండిపెండెంట్‌గా పూర్తవుతుంది. అది కాకుండా గోదావరి జలాలు మనకు కృష్ణా ఆయకట్టుకు, రాయలసీమ ప్రాంతానికి

వచ్చేదానికి ఎన్నెన్ని మార్గాలున్నాయనేది ముఖ్యమంత్రిగారు విచారిస్తున్నారు. అదొక సపరేట్ ప్రాజెక్టు దాని గురించి గౌరవ సభ్యులు అంత దిగులు పడాల్సిన పని లేదు. ఆయన మాటల్లో చూస్తే అప్రాప్రియేషన్ బిల్లు కంటే కేసీఆర్ గారి గురించి ఎక్కువ మాటలు నాకు వినిపించాయి. కేసీఆర్ గారంటే వాళ్లకు ఎందుకు అంత భయమో మాకైతే అర్థం కావడం లేదు. కేసీఆర్‌గారు మంచోడా కాదా, కేసీఆర్ గారు ఇది చేశారా అంటే ప్రస్తుతం మనం అప్రాప్రియేషన్ బిల్లు గురించి మాట్లాడుకుంటున్నాము. KCR garu happens to be the Chief Minister of neighbouring State. కేసీఆర్ గారైనా, కర్ణాటక ముఖ్యమంత్రి అయినా, నవీన్ పట్నాయక్ గారైనా వాళ్లందరు మన పొరుగు రాష్ట్రల్లో ఉన్న ముఖ్యమంత్రులు. మన పొరుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఆటోమేటిక్‌గా మన ముఖ్యమంత్రిగారు గానీ మన ప్రభుత్వం గానీ సత్సంబంధాలను కొనసాగిస్తారు, మాట్లాడాల్సిందే, దాంట్లో గౌరవ ప్రతిపక్ష సభ్యులు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేస్తున్నాను.

మ.2.20

ఆ తరువాత గౌరవ ప్రతిపక్ష సభ్యులు అమ్మఒడి కార్యక్రమం గురించి మాట్లాడినారు. వాళ్ల కోసం నేను మరొక్కసారి కూడా మా బడ్జెట్ డాక్యుమెంట్‌లో ఉన్న సారాంశాన్ని చదివి వినిపిస్తాను. ఎన్నిసార్లు చెప్పినా మరొకసారి చెబుతాను. కౌన్సిల్‌లో చెప్పాను. ఇక్కడ కూడా ముందే చెప్పాను. అయినప్పటికి కూడా గౌరవ సభ్యులు కూడా వచ్చినారు కాబట్టి మరొక్కసారి చదివి వినిపిస్తాను. (గౌరవ ప్రతిపక్ష సభ్యులు శ్రీ పయ్యావుల కేశవ్ గారు అప్పుడే సభలోకి వచ్చారు).

"మాతేవ రక్షితి
పితవే హితే నియుంక్తే".

మనం ఈ స్కీమ్ ఎవరికి ఇచ్చాం? "ఎన్ని కష్టాలొచ్చినా, వాటిని ఎదుర్కొని తమ బిడ్డలను బాగా చదివించుకోవాలని, వారి జీవితాలను కొత్తగా నిర్మించాలన్న సంకల్పం ఉన్న అమ్మలకు మన రాష్ట్రంలో కొదవ లేదు. ఆ తల్లుల ప్రేరణే ఈ ప్రభుత్వానికి బలం. తమ పిల్లలను చదువుల బాట పట్టించి వారి రాతను తిరిగి రాయాలనుకునే ప్రతి తల్లికీ ఈ ప్రభుత్వం నిండు హృదయంతో నమస్కరిస్తోంది".

గౌరవ సభ్యులు కోసం మరొక్కసారి చెబుతున్నాను. "ఆ తల్లుల ప్రేరణే ఈ ప్రభుత్వానికి బలం. తమ పిల్లలను చదువుల బాట పట్టించి వారి రాతను తిరిగి రాయాలనుకునే ప్రతి తల్లికీ ఈ ప్రభుత్వం నిండు హృదయంతో నమస్కరిస్తోంది. వారి సంకల్ప బలానికి అవసరమైన వనరులు, తోడ్పాటును అందించడం మా బాధ్యత అని చాటుతోంది ". ఇక్కడ స్కీమ్ ఉండేదే తల్లులకు, పిల్లలకు కాదు. కాబట్టి గర్వంగా చెబుతున్నాను. భారతదేశంలో మొట్టమొదటి రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. Insensitising the mother to educate the child. పిల్లలను చదివించుకునేందుకు తల్లికి ప్రోత్సాహం. నాకు తెలిసి ప్రపంచంలో ఎక్కడన్నా ఉందా, లేదా అనేది ఈరోజున మనం చూడాల్సిన స్కీమ్. అది చాలా పట్టుదలతో, చాలా ఆలోచనతో, చాలా ముందు చూపుతో, ఎంతో ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రి గారు అమ్మఒడి

పథకాన్ని ప్రవేశపెట్టారు కాబట్టే, తను వద్దన్నా కూడా మేమందరం ఒత్తిడి చేసి ఆరోజు ఆ స్కీమ్ పేరు ''జగనన్న అమ్మఒడి'' కార్యక్రమం అని పెట్టడం జరిగిందని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా గౌరవ సభ్యులు జి.ఎస్.డి.పి.గురించి కూడా మాట్లాడారు. జి.ఎస్.డి.పి.గురించి మాట్లాడాల్సి వస్తే, మొదటి నుంచి ఇదే కదా! అగ్రికల్చర్ పెరిగింది అని అంటారు. వ్యవసాయం పెరిగిందని అంటారు. ఎట్లా పెరిగింది నాయనా ! మూడు సంవత్సరాల నుంచి కరవు ఉందే, ఎట్లా పెరిగింది అని అంటే, చేపల ఉత్పత్తి పెరిగిందని అంటారు. మేం మొదటి నుంచి ఏమని అంటున్నామంటే, చేపల కథలో మాకు కొంచెం డౌట్ ఉంది. ఒకసారి చెక్ చేద్దాం, ఈ చేపల వలన పెరిగిందని అంత కరెక్టుగా కనబడటం లేదని అనుకున్నాం. అయినా మేం జి.ఎస్.డి.పి. గురించి కాదు, ప్రభుత్వం నుంచి దిగిపోయేటప్పుడు రూ. 2.60 లక్షల కోట్ల అప్పు పెట్టినారు, ఇంకా లక్ష కోట్ల రూపాయలు ఇవ్వవల్సినవి పెట్టిపోయినారే మొత్తం రూ. 3.60 కోట్లు ఇవ్వవల్సినవి ఉన్నాయి కాబట్టి ఈ రాష్ట్రం దీనమైన పరిస్థితిలో ఉంది అని చెప్పినాం. జి.ఎస్.డి.పి. ఏముంది? దాంట్లో హార్టికల్చర్, లైవ్ స్టాక్, ఫిషరీస్ ఈ మూడు సెగ్మెంట్లకు కూడా పండ్లు, చేపలు, ఇవి ఉన్నాయో, దానికి లెక్కలు వేసే కామన్ విధానమనేది లేదు. అది ఏ రాష్ట్రం కావాలంటే, ఆ రాష్ట్రం కొంచెం ఎక్కువనో, తక్కువనో చేసుకుంటుంటారు. అది చేసినట్టుగా ఉన్నారని మేం మొదటి నుంచి కూడా క్వశ్చన్ మార్క్ పెడుతూ ఉన్నాం.

ఆ తరువాత మత్స్యకారులకు రూ.10 వేలు ఇస్తే, లక్ష రూపాయలిస్తే బాగుంటుందని అన్నారు. మంచిదే. వాళ్లను ఎవరన్నా ఆపారా? ఐదు సంవత్సరాల కాలంలో వాళ్లు ఇస్తామంటే ఎవరన్నా ఆపారా? వారిస్తుంటే, ఎవరన్నా ఆపారా? ఎవరూ ఆపలేదు కదా! ధారాళ హృదయం అనేది ఎప్పుడుండాలి? వాళ్లు ప్రభుత్వంలో ఉన్నప్పుడు చాలా బంక పీచుగా ఉంటారు. బయటకు వచ్చాక మాత్రం వేరే వాళ్లకు మీరు ధారాళంగా ఉండాలని ఉచిత సలహాలు ఇస్తారు. సలహాలనేటివి రెండు ఉంటాయి. సలహాలు, ఉచిత సలహా.

శ్రీ వాసుపల్లి గణేశ్ కుమార్ (SRI VASUPALLI GANESH KUMAR): (మైకు లేకుండా) స్పీకర్ సార్, మేం అలా అనలేదు. పాయింట్ ఆఫ్ ఆర్డర్, సార్ .....

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్(SRI BUGGANA RAJENDRANATH): సలహా ఎట్లంటే, మనం కూడా participate చేసేట్టుగా ఉండాలి. ఉచిత సలహా అనేది ఎట్లాంటిదంటే, మన పెట్టుబడి ఉండదు, మన ఇన్‌కం ట్యాక్స్ ఉండదు, మన సేల్స్ ట్యాక్స్ ఉండదు, ఊరికే ఇవ్వడం. అది ఉచిత సలహా.

అదే కాకుండా హౌసింగ్ గురించి కూడా ప్రతిపక్ష సభ్యులు మాట్లాడినారు. హౌసింగ్ విషయమై వాళ్లు మాట్లాడుతూ, ఏమన్నారంటే, మీరు ఇంతేనా బడ్జెట్‌లో కేటాయింపులు చేసేది అని అంటున్నారు. పెట్టింది ఎంత? రూ.8,317.00 కోట్లు. వాళ్లు పెట్టింది ఎంత? రూ.3,189.00 కోట్లు

వాళ్లు బడ్జెట్‌లో కేటాయించారు. రూ.3,189.00కోట్లు వాళ్లు ఖర్చుపెట్టి, మేం రూ.3,617.00 కోట్లు అంటే, వాళ్లకంటే రూ.500.00 కోట్లు ఎక్కువగా హౌసింగ్‌కు బడ్జెట్‌లో కేటాయింపులు చేస్తూ రూ.5,000.00 కోట్లు only పట్టాలిచ్చేందుకు భూసేకరణ కోసం కేటాయింపులు చేస్తే, అది చాలదు అంటారు. ఇప్పుడు పట్టాలివ్వాలంటే, ప్రతి ఒక్క ఎకరా, ప్రతి ఒక్క సెంటు కొనాల్సిన అవసరం ఉండదు కదా! ఎక్కడైనా గవర్నమెంట్ భూమి కూడా ఉంటుంది. రెండు రకాల భూములుంటాయి. మొదట మన దగ్గర ఉన్న వనరుల అన్నీ వాడుకున్న తర్వాత తక్కువ వచ్చిన దగ్గర అవసరం మేరకు ఏమైనా భూసేకరణ చేయాలన్నప్పుడు మాత్రమే భూమి కొనుగోలుకు ప్రభుత్వం ముందుకు పోతుంది గానీ, పట్టాలిచ్చేందుకు గానూ మొత్తం సర్వం కొని చేయాలి కదా! బహుశా వాళ్లకు ఐడియా వచ్చినట్టు లేదు. అయితే, ఇంకో విధంగా మేం హౌసింగ్ కోసం జాగ్రత్తగా బడ్జెట్‌లో కేటాయింపులు చూసి పెట్టాం. ఎందుకంటే, వాళ్లేమి చేశారు? అర్బన్ హౌసింగ్ కోసం టిడ్కోకు (Township Infrastructure Development Corporation) ఇచ్చారు. దాదాపు అన్నీ కలుపుకుంటే, రూ.2,200.00 లు ఒక అడుగు నిర్మాణానికి రేటు పడుతుంది. మేం కూడా రూ.1,100/-లు రూ.1,200/-లు, రూ.1,300/-లు ఒక అడుగు నిర్మాణానికి మేం కూడా ఆ రేంజ్‌లో ఇవ్వాలని ఉన్నాం. అంత కంటే ఎక్కువ రేటుకు ఇవ్వాలని మాకు లేదు. ఎందుకంటే, కట్టడం విషయంలో వాళ్లు రేట్లన్నీ పెంచి, కావల్సిన కాంట్రాక్టర్లకు ఇచ్చి, నచ్చిన కాంట్రాక్టర్లకు పనులను అప్పగించిన కారణంగా దాంట్లో ఎక్కడ చూసినా కిక్‌బ్యాక్స్ కనబడుతున్నాయి. ఎక్కడైనా కిక్ బ్యాక్సే. ఎక్కడన్నా విన్నామా? రూ.2,200/- చదరపు అడుగు నిర్మాణానికి ఆ రేటు ఉంటుందని మనం ఎక్కడన్నా చూశామా? అసెంబ్లీ భవన నిర్మాణానికి చదరపు అడుగుకు రూ.11,000/- ల చొప్పున ఇచ్చారు. రూ.11వేలు అడుగు నిర్మాణానికి గత ప్రభుత్వం ఖర్చు చేసింది. అసలు హైదరాబాద్‌కు పోతే, Financial District of Hyderabad, నాలుగు వందల సంవత్సరాల క్రితం కట్టిన నగరం, ఈరోజున International Companies అన్నీ ఉన్నాయి, అక్కడ నుంచి అర్థ గంట సమయం ప్రయాణిస్తే ఎయిర్‌పోర్ట్ ఉంటుంది. అక్కడ ఇళ్లు మనం కొనడానికి చదరపు అడుగు రూ. 5వేల చొప్పున కట్టిన ఇల్లు దొరుకుతుంది. అంటే, ఆ రేటు భూమి విలువ కలుపుకుని ఉండే రేటు. ఇది ఈ నల్ల రేగడి భూమి, మొన్న, మొన్నటి వరకు ఈ భూమిలో పత్తి లేకపోతే కూరగాయలు పండిస్తుంటారు. కానీ, ఈ భూమిలో కట్టడానికి గానూ చదరపు అడుగు నిర్మాణం ఖర్చు రూ.11 వేలు అని చెబుతున్నారు. అంటే, చూడండి, దీంట్లో ఎంత అవినీతి ఉంటుందో తెలుస్తుంది. కాబట్టే ఇవన్నీ కూడా సమగ్రమైన విచారణ జరుగుతుందని తెలియజేస్తున్నాను.

నిరుద్యోగ భృతి స్కీమ్‌ను కంటిన్యూ చేయడం లేదని చెప్పి, తర్వాత గౌరవ సభ్యులు, ఏలూరి సాంబశివరావు గారు కూడా చెప్పినట్టుగా ఉన్నారు. ఆ స్కీమ్ క్రింద వాళ్లు ఎంత చేశారనేది చెప్పుకుందాం. బాబు వస్తే జాబు వస్తుందని 2014 అన్నారు. ప్రతి యువకుడు, ప్రతి పిల్లవాడు, ప్రతి పాప అందరూ కూడా బాబు వస్తే జాబు వస్తుందని రీతిగా పరిస్థితి ఉండేది. కానీ, వాళ్లు ఈరోజు ఏమని అంటున్నారంటే, మా స్కీమ్‌ను మీరు కంటిన్యూ చేయడం లేదే అని అంటున్నారు. అసలు వాళ్ల స్కీమ్

క్రింద వాళ్లేమి చేసినారనేది ఒకసారి మనం చూద్దాం. 2014-15 వాళ్ల flagship programme నిరుద్యోగభృతి స్కీమ్ ఉంది. చదువుకున్న యువతీ, యువకులందరూ వాళ్లను నమ్ముకుని ఎలక్షన్లలో ఓట్లు వేశారు. కానీ, 2014-15 కేటాయించిన బడ్జెట్ సున్నా, ఖర్చు చేసింది సున్నా. పోనీ ఒక సంవత్సరమంటే సరే, ఇంతకు ముందు గౌరవ సభ్యులు, సాంబశివరావు గారు చెప్పినట్టుగా కొత్తగా రాష్ట్రం ఏర్పడింది, అనుకుందాం. కానీ, రెండవ సంవత్సరం చూద్దాం. 2015-16 కేటాయింపు సున్నా, ఖర్చు చేసింది సున్నా. మూడవ సంవత్సరం, అప్పటికన్నా గుర్తుకన్నా వాళ్లకు రావాలి కదా! మూడు, నాలుగు flagship programmes. ఆ మూడు, నాలుగు flagship programmes లో గుర్తు అయినా రావాలి కదా! 2016-17 లో కేటాయింపు సున్నా, ఖర్చు చేసింది సున్నానే. అంటే, అసలు మూడు సంవత్సరాలపాటు నిరుద్యోగభృతి స్కీమ్ క్రింద బడ్జెట్‌లో కేటాయింపే లేదు. వాళ్ల flagship programmeకు, దానికి మేం ఇప్పుడు బడ్జెట్ కేటాయించలేదని చెప్పి వాళ్ల బాధ. నాల్గవ సంవత్సరమైనా చూద్దాం. రూ.500.00కోట్లు బడ్జెట్‌లో కేటాయించినారు. అప్పటికి కొంచెం అల్లరి స్టార్ట్ అయింది. మీరు చేస్తారా, లేదా అని నిరుద్యోగ యువత ప్రభుత్వాన్ని ప్రశ్నించడం మొదలైంది. రూ.500.00కోట్లు బడ్జెట్‌లో కేటాయించగా, ఖర్చు అయ్యింది మాత్రం సున్నా. వాళ్లు నాలుగు సంవత్సరాల కాలంలో ఖర్చు చేసింది సున్నా. ఆ విషయంలో మేం బడ్జెట్ కేటాయించలేదని వాళ్ల బాధంట. చివరి సంవత్సరం బడ్జెట్‌లో వాళ్లు నిరుద్యోగభృతి కోసం కేటాయించినది వెయ్యి కోట్లు. దాంట్లో రూ.273.00కోట్లు ఖర్చు చేశారు. అంటే, flagship programme ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న మొత్తం యువకులందరికీ ఉద్యోగం వచ్చేస్తుంది లేదా మీకు ఇంటికే డబ్బులు వస్తాయి, మీరేమి దిగులుపడొద్దు. మీరేమి భయపడకండి, బాబు గారు వచ్చేస్తున్నారు, బాబు గారు వచ్చేస్తే జాబు వచ్చేస్తుంది అని చెప్పి చివరకు ఇచ్చినదెంత అంటే, రూ.273.00కోట్లు. దానికి మరలా ఇక్కడ బడ్జెట్ కేటాయింపులు జరగలేదని చెప్పి మా మీద నెపం. నాకు ఒకటి అర్థం కాలేదు. పాపం వాళ్లకు నిజంగా చెప్పాలంటే, వాళ్ల flagship programme గురించి మాట్లాడితే వాళ్ల సభ్యులందరికి కూడా వారి నాయ కుని మీద లోపల ఏమైనా కోపం ఉందా అనిపిస్తోంది. ఎందుకంటే, ప్రతిసారీ వాళ్లు, వాళ్లు చేయలేని పనులన్నీ నా నోటితో చెప్పిస్తారు. మా నోటితో చేయలేని పనులన్నీ చెప్పిస్తే, నష్టం ఎవరికి? వాళ్ల లీడర్‌కే కదా! నాకు లోపల ఎందుకో డౌట్ వస్తోంది. ఎందుకంటే, ఇది ఒకసారి కాదు, ప్రతిరోజు ఒకరైనా ఏ ఒక్కసారైనా సభలో లేస్తారు, లేచి మరలా అడుగుతారన్న మాట. వాళ్లు అడిగితే మేం మళ్లీ నిజాలు చెబుతాం. మేం చెప్పే నిజాలన్నీ మళ్లీ వాళ్లకు పోతాయి. ఇది వాళ్లు నిత్యం చేసే కార్యక్రమం, వాళ్లు చేసే పని.

అధ్యక్షా, మద్యపాన నిషేధం దశలవారీగా తగ్గించాలని ఈరోజు ప్రభుత్వం ప్రైవేట్ దుకాణాలను బంద్ చేసి, ప్రభుత్వ దుకాణాల ద్వారా మద్యం అమ్మకాలు చేయాలనేదే మా ఉద్దేశం. రేటు పెరుగుతుంది, ఆదాయం పెరుగుతుందంటే, రేటు ఎందుకు పెరుగుతుంది? మందు రేటు ఎక్కువ చేస్తే, త్రాగే వాళ్ల సంఖ్య తగ్గిపోవాలని ప్రభుత్వం యొక్క ఉద్దేశం. అక్కడ దుకాణాల్లో ఎక్కువ ధర ఉంటే

కనుక రెగ్యులర్‌గా మద్యం సేవించే వాళ్లు. **Illegal** గా జరగకుండా ఉండేందుకే, గవర్నమెంట్ దుకాణాలు. ఇది లాజిక్. అది చూసుకోవాలి కదా! బెల్ట్ షాపులు **already** తగ్గాయి. బెల్ట్ షాపులన్నీ తీసేస్తాం, మద్యపాన నిషేధం పెడదాం వాళ్లు కూడా గతంలో చెప్పారు. కానీ, ఇంతవరకు ఎప్పుడన్నా వాళ్లు ఆ ప్రయత్నం చేశారా? చెప్పింది ఒక్కటి కూడా వాళ్లు చేయలేదు.

Next point, రంగులంట. గ్రీన్ కలర్, బ్లూ కలర్ రంగులు ఎందుకు పెట్టారని అన్నారు. వాళ్ల హయంలో చూస్తే ఆశ్చర్యం. మైక్‌లు కూడా ఎల్లో కలర్ స్పాంజ్ ఉండేది. వాళ్లు కూర్చునే కుర్చీ వెనుక వేసిన టవల్ కూడా ఎల్లో కలర్‌లో ఉండేది. పసుపు పచ్చ టవల్, మైక్ మీద నల్ల స్పాంజ్‌లు చూశాం గానీ, పసుపు పచ్చ స్పాంజ్‌లు మైక్‌ల మీద ఉండడం ఎక్కడన్నా చూశామా? వాళ్ల మీటింగ్‌లు ఏవైనా చూడండి, పసుపు పచ్చ కలర్‌లో ఉండేది. వాళ్లు ఈరోజు మళ్లీ కలర్స్ గురించి మాట్లాడుతున్నారు.

తరవాత ఎంప్లాయిస్ విషయం ప్రస్తావించారు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల మధ్య సెటిల్ కావల్సిన ఎంప్లాయిస్ ఇష్యూస్ ఉన్నాయి. వాస్తవమే. ఆ ఇష్యూస్ సత్వరమే సెటిల్ కావాలనే కదా, ఇరు రాష్ట్రాల మధ్య చర్చలు జరుగుతుండేది. వాళ్లు ఆ విధంగా చర్చలు జరపకుండా ఐదు సంవత్సరాల పాటు కాలయాపన చేసి, కొట్లాడి, అనవసరంగా పక్క రాష్ట్రం విషయంలో జోక్యం చేసుకుని, అనవసరంగా పరుగెత్తి వచ్చి, పారి పోయి వచ్చి ఇక్కడకు వచ్చి కూర్చోని, ఈరోజు మళ్లీ మేం ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న ఇష్యూస్ పైన చర్చలు జరుపుతుంటే, అది కూడా తప్పు, గిప్పు అంటారు.

పెన్షన్ల గురించి వాళ్లు మాట్లాడినారు. పెన్షన్ల గురించి జాగ్రత్తగా వినాలి. ఎందుకంటే, మాట మాట్లాడితే రూ.**2,250/-** ల చొప్పున ఈరోజున మేం పెన్షన్ ఇస్తున్నాం, అది క్రమ క్రమంగా మూడు వేల రూపాయలకు పెరగబోతుంది అంటే, వాళ్లు బాధ పడతారు. వాస్తవానికి నిజం చెప్పాలంటే, రూ.**2** వేల నుంచి కాదు, రూ.**2,250/-** లకు పెన్షన్ సొమ్ము పెరిగిండేది. రూ. **1,000/-** ల నుంచి రూ.**2,250/-** లకు పెరిగిందని చెప్పి, ఈ సభ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరూ గమనించాలని చెప్పి నేను మనవి చేసుకుంటున్నాను. (హర్షధ్వానాలు) వివరాలు చూద్దాం. **2014-15** వాళ్లు పెన్షన్స్ గురించి వాళ్లు ఖర్చు చేసినది రూ.**3,378.00** కోట్లు. **2015-16** లో వాళ్లు ఖర్చు పెట్టినది రూ.**5,221.00** కోట్లు. **2016-17**లో వాళ్లు ఖర్చు పెట్టిన మొత్తం రూ.**5,270.00**కోట్లు. **2017-18** సంవత్సరంలో పెన్షన్ల క్రింద వాళ్లు ఖర్చు చేసింది రూ.**5,436.00**కోట్లు. **2018-19**లో వాళ్లు ఖర్చు చేసిన మొత్తం రూ.**8,234.00**కోట్లు. ఎందుకంటే, ఆరోజు జగన్మోహన్ రెడ్డి గారు పాదయాత్ర సందర్భంగా ఇచ్ఛాపురంలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ కచ్చితంగా మేం పెన్షన్ మొత్తాన్ని అధికారంలోకి రాగానే పెంచబోతున్నాం, ప్రతి అవ్వకు, ప్రతి తాతకు పెన్షన్ అనే నినాదాన్ని చెప్పిన తరువాత ఎలక్షన్స్ దగ్గరకు వచ్చిన సమయానికి అప్పుడు వాళ్లు కళ్లు అర్జెంట్‌గా అప్పటికప్పుడు మూడు నెలల ముందర రూ. **2** వేల చొప్పున పెన్షన్ మొత్తాన్ని పెంచి, దానికి పెద్దగా పాలాభిషేకమంటా, పసుపు పచ్చపేకమంటా, రకరకాలుగా చెప్పుకొచ్చారు. బయట ఎంత ఘోరాతి ఘోరమంటే, ఏదో వీళ్ల ఇళ్లలో నుంచి సొమ్ము

తెచ్చి పెట్టినట్టుగా ప్రతి చోట, ప్రతి ఊర్లో ప్రతి అవ్వతో, ప్రతి తాతతో వాళ్ల ఆత్మాభిమానం దెబ్బతీసేట్టుగా ప్రమాణం చేయించుకున్నారు. అందరితో ప్రమాణం చేయించారు.

మ 2.30

అంటే వీళ్ల ఇంటి నుండి తెచ్చిన సొమ్మా అధ్యక్షా, వారి ఐదు సంవత్సరాల సగటు తీసుకుంటే రూ.5,507కోట్లు. ఈ రోజు మా ప్రభుత్వం రూ.15,600కోట్లు పైబడి ఖర్చు చేస్తున్నాం. అంటే మూడు రెట్లు ఖర్చు చేస్తున్నాం. చాలా మంది రెండింతలే అనుకుంటున్నారు. వాస్తవంగా మూడు రెట్లు ఖర్చు చేస్తున్నామని గర్వంగా తెలియజేసుకుంటున్నాను. ఇవి కాకుండా పింఛన్ల పంపిణీ విషయంలో వారికి నచ్చిన వాళ్లకే ఇచ్చారు. అందుకు జన్మభూమి కమిటీ అప్రూవ్ చేయాలన్నారు. మన ప్రాణానికి ఇదొక రాజ్యాంగేతర, ఇంటర్నేషనల్ కమిటీ తయారు అయ్యింది. ఈరోజు మన ప్రభుత్వం శాచ్యురేషన్ పద్ధతిలో కులం చూడము, మతం చూడము, పార్టీ చూడము, రాజకీయం చూడం ఎవరైతే అర్హులు ఉన్నారో వారందరకూ పింఛను ఇస్తున్నాం. ఇవి వాళ్లకు మాకు తేడాలు. ఇవి కాకుండా సభ్యులు సాంబశివరావు గారు మాట్లాడుతూ మిషన్ మోడ్ అన్నారు. ఇవి కరక్టే అధ్యక్షా, ఏడు మిషన్లు, ఐదు గ్రిడ్స్ పెట్టారు. వారికి 23 సభ్య స్థానాలు వచ్చాయి. మూడు పువ్వులు, ఆరు కాయలు అంటుంటారు కదా అధ్యక్షా, అట్లా ఏడు మిషన్లు, ఐదు గ్రిడ్లు 23 సీట్లు. మా ఆన్ గోయింగ్ స్కీమ్స్‌కు కేటాయింపులు లేవుఅంటున్నారు ఇంతకు మునుపు నేను చెప్పినట్లుగా ప్రతి రోజూ ఒకరు లేస్తారు ఒకరితో చెప్పిస్తారు ఆ ఎఫెక్ట్ పడేది వాళ్ల నాయకుడిపై. వాళ్ల ఫ్లాగ్ షిప్ ప్రోగ్రామ్‌లో రుణమాఫీ రూ.87వేల కోట్లు ఇవ్వాల్సింది. కుదించి, కుదించి, మోసం చేసి, చేసి మేథమేటిక్స్‌లో ఆర్యభట్టా కంటే కూడ ఎక్కువ చేసి రూ.24వేల కోట్లకు తగ్గించారు. మొత్తం ఐదు సంవత్సరాలకు కలిపి రూ.24వేల కోట్లు, అదే తప్పు, వారు నిజంగా కట్టాల్సింది రూ.87 వేల కోట్లు. దానిని రూ.24 వేల కోట్లకు తగ్గించి కనీసం అవి అన్నా చెల్లించారా అంటే వారు ఐదు సంవత్సరాలో కేవలం రూ.16,500కోట్లు మాత్రమే కేటాయించారు. అందులో కూడా ఆశ్చర్యంగా ఖర్చు పెట్టే దానిలో కూడా మనస్సాక్షి ఉండదా? ఖర్చు చేసింది మాత్రం రూ.15,279కోట్లు. అందులోను ఇంచుమించు రూ.9000కోట్లు తక్కువ చేసి మళ్లా ఓటాన్ అకౌంట్ పెట్టారు. సున్నా వడ్డీని ఎగవేశారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ జీతాలకు ఖర్చు పెడతారు. వారు ఫుల్ బడ్జెట్‌కు పెట్టారు. ఓటాన్ అకౌంట్‌లో సున్నా వడ్డీకి ఎటువంటి కేటాయింపులు లేవు. వారు ఓటాన్ అకౌంట్‌లో కేటాయించకుండా ఈ రోజు మీరెందుకు పెట్టారు అని మమ్మల్ని అంటారు. కన్నతల్లికి అన్నం పెట్టేందుకు లేకపోయినా పిన్న తల్లికి బంగారు గాజులు చేపిస్తామన్నట్లుగా అది కాక అన్నదాతా సుఖీభవ అన్నారు. అది కూడా చూద్దాం. పది రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందనగా హడావిడిగా అప్పులు చేయడం, పౌరసరఫరాల శాఖ నుండి డబ్బులు లాగడం, ఎక్కడెక్కడ నుంచో డబ్బులు లాగిన ఘనత వారిది ఏంటంటే రూ.2వేల కోట్లు ఖర్చు చేశారు, అది మా ప్రభుత్వం కొనసాగించాలంటున్నారు. రూ.1000చొప్పున 20లక్షల మందికి ఇచ్చారు. ఈరోజు వైఎస్ఆర్ రైతు భరోసా కింద మేము కేటాయింపులు చేశాం. గర్వంగా చెబుతున్నాం 64లక్షల మంది రైతులకు గాను కేవలం15లక్షల మంది

కౌలు రైతులకు ఇస్తున్నాం. అదేదో రూ.1000/- భిక్షం వేస్తున్నట్లు అదీ కూడా ఎన్నికలకు ముందు, అందులోనూ ప్రమాణం చేయించడం వంటివి చేపించారు. ప్రతి దానికి ప్రమాణం ఏదో వీళ్ల ఇంట్లో నుండి ఇచ్చినట్లుగా, వీళ్లేదో చాలా కష్టపడి కొర్రలు, జొన్నలు పండించి, ఆ పంటను తీసి అందరికీ దోచి పెట్టినట్లుగా ప్రభుత్వ సొమ్ము ప్రభుత్వం ఇచ్చే విషయంలో కూడా వారిష్టం వచ్చినట్లు చేశారు. అధ్యక్షా, వీళ్లు ఒక్క విషయంలో చాలా ఫర్ఫెక్ట్‌గా చేశారు. మొన్న చెప్పిన కథను మరోసారి చెబుతాను, తెలుగు తమ్ముళ్ల మంత్రి ఒకాయన వేరే దేశం వెళ్లారు. అక్కడ ఉండే ఒక మంత్రి ఆయనను భోజనానికి పిలుస్తారు. ఆ మంత్రి గారి ఇల్లు బ్రహ్మాండంగా కనిపిస్తుందట. ఇంత పెద్ద ఇల్లు ఎలా కట్టావు అని అడిగితే ఆయనను పక్కనే ఉండే వరండాలోకి పిలుచుకుని పోయి నది ఇటు పారుతూ ఉంటుంది, అక్కడ దూరంగా బ్రిడ్జ్ కనపడుతుంది చూశారా అని 15 పర్సెంట్ అన్నారంట. మన మంత్రి 15 పర్సెంట్ ఇట్లా కూడా ఉంటుందా అని అనుకుంటారు, అక్కడ నుండి తిరిగి వస్తారు. మరో మూడు సంవత్సరాల తరువాత ఆ మంత్రి గారు ఇక్కడకు వస్తారంట. అంతకన్నా పది రెట్లుండే బిల్డింగ్ ఇక్కడ ఉంటుందంట. ఆయన ఇక్కడ భోజనం చేసుకున్న తరువాత మీరు ఇంత ఫాస్ట్‌గా ఎలా కట్టగలిగారు అంటే పక్కకు తీసుకెళ్లి నది కనపడుతుంది కదా అక్కడ బ్రిడ్జ్ కూడా కనిపిస్తుందా అన్నారంట. ఆయన చూసి బయట కనిపిస్తున్న బ్రిడ్జి కనపడటం లేదే అని మళ్లీ అన్నారంట. (సభలో నవ్వులు)

నీరు-చెట్టు 2014-15 లో సున్నా. 2015-16 అంటే రైతులకు డబ్బు ఇచ్చేదానికి వారి దగ్గర డబ్బులు లేవు. పొదుపు అక్కా, చెల్లెమ్మలకు ఇచ్చేందుకు వారి దగ్గర డబ్బులు లేవు. నిరుద్యోగ భృతికి డబ్బులు లేవు. ఏ స్కీమ్‌కు డబ్బులు లేకపోయినా కూడా నీరు-చెట్టుకు మాత్రం డబ్బులు ఎంత బాగా ఖర్చు పెట్టారో చూడండి. 2014-15లో కేటాయింపు సున్నా, ఖర్చు సున్నా. 2015-16లో రూ.72కోట్లు కేటాయించగా రూ.496కోట్లు ఖర్చు. 2016-17లో రూ.110కోట్లు కేటాయింపు రూ.1217కోట్లు ఖర్చు. 2017-18లో110కోట్లు కేటాయింపు, రూ.921కోట్లు ఖర్చు. 2018-19లో రూ.500కోట్లు కేటాయింపు రూ.2215కోట్లు ఖర్చు. మొత్తం అధ్యక్షా రూ.793కోట్లు కేటాయిస్తే రూ.4850 కోట్లు. ఇంకా సెంట్రల్ గవర్నమెంట్ నుండి వచ్చేవి కూడా ఉన్నాయి. బిల్లులు చేసుకున్నారు. ఎన్ని గోల్‌మాల్స్ చేశారంటే, వారికి ఆ బ్రిడ్జ్ కథ కరెక్ట్‌గా సూట్ అవుతుంది. అసలు అక్కడ బ్రిడ్జ్ ఉంటేగా. అసలు మట్టి తీయకుండా ఎన్‌ఆర్‌ఈజీఎస్ డబ్బులు నీరు-చెట్టు కింద బిల్లులు చేసుకున్నారు. చేసిన పనికే రెండవ సారి బిల్లులు చేసుకున్నారు. పనిని చెయ్యకుండా బిల్లులు చేసుకున్నారు. మట్టి అమ్ముకున్నారు. ఈ కథ కరెక్టుగా సూట్ అవుతుంది అసలు బ్రిడ్జే లేదు. బ్రిడ్జ్ లేదు కానీ బ్రహ్మాండమైన బంగళా తయారు అయింది. అది అధ్యక్షా వీరి ఘనత. వారికేమన్నా వాళ్ల నాయకుడి మీద కోపం ఉందా అని నాకు అనిపిస్తుంది. ప్రతిసారీ నా నోటితో చెప్పిస్తుంటారు.

గౌరవ సభ్యులు ఉద్యోగాల గురించి అడిగారు, ఎక్కడా ఉద్యోగాలను తీసివేయడం లేదు. గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రజలందరకూ సేవలు కరెక్టుగా అందించాలని గ్రామ, వార్డు స్థాయిలో ఉండాలని కన్‌సాలిడేటెడ్ జరుగుతుంది. ఉన్న ఉద్యోగాలు, కావాల్సిన ఉద్యోగాలు, సహాయకులు,

హార్టీకల్చర్ అసిస్టెంట్స్ అన్ని కలిసి కన్‌సాలిడేషన్ జరుగుతుంది. చరిత్రలో మొదటి సారిగా 1.30 లక్షల ఉద్యోగాలు, వాలంటీర్స్ 3.00 లక్షల ఉద్యోగాలు కాకుండా ఇందులో వారు భయపడాల్సిన పని లేదు. కాకపోతే ఇందులో వారు అనవసరమైన కార్యకర్తలను నియమించుకున్నారు. అంటే వాళ్లను ఊరికే ఇంట్లోనే కూర్చోండపెట్టి జీతాలు ఇచ్చేది కాదు. ప్రజలకు ప్రభుత్వం నుండి ఏవైతే అందాల్సిన పథకాలు ఉన్నాయో అవి బ్లాక్ మెయిల్ చేసి తింటున్న వారి ఉద్యోగాలను తీస్తాము. ప్రభుత్వం ట్యాక్స్ పేయర్స్ మనీకి అత్యంత ప్రాముఖ్యత ఇస్తుంది. మనకు వచ్చేది ప్రజల సొమ్ము. ప్రజల సొమ్ము ఖర్చు చేసేటప్పుడు జాగ్రత్తగా ప్రతి రూపాయి బాధ్యతగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఆ ఆలోచనతో ఈ రోజు గ్రామ సచివాలయాల్లో కన్సాలిడేషన్ చేసి అవసరమైన ఉద్యోగాలను ప్రజలకు, పరిపాలనకు అవసరమైనవి మాత్రమే పెడుతున్నాం. నిజంగా వీటిపై వారిని చాలా మెచ్చుకోవాల్సి ఉంది ఎందుకంటే మా పార్టీ సభ్యులం 67మంది వెళ్లి ఎంఎల్ఏలకు గ్రాంట్ లేదు అంటే అప్పటి ముఖ్యమంత్రి ఇవ్వను అన్నారు. ఇంతమంది వెళ్లితే కూడా ఇవ్వను అన్నారు. ప్రస్తుత గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్.జగన్మోహన్ రెడ్డి గారు ఏమన్నారు అంటే ప్రతిపక్ష సభ్యులు కానీ, స్వపక్ష సభ్యులు కానీ ఏ శాసనసభ్యుడు అయినప్పటికీ గౌరవ ప్రతిపక్ష నాయకులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారితో సహా ముఖ్యమంత్రి అభివృద్ధి నిధి నుండి కోటి రూపాయలు త్రాగునీటి సమస్యకు ఉపయోగించుకోవచ్చు, శాసనసభ్యులు అందరకూ ఆ వెసులుబాటు కల్పించారు. అధ్యక్షా, ఈ ద్రవ్య వినిమయ బిల్లుకు ఆమోదం తెలుపవల్సిందిగా తమ ద్వారా సభను కోరుకుంటున్నాను.

మ 2.40

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2019 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was Considered.

I shall now put the Clauses to vote. There are no amendments to Clause 2 and 3, Schedule Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

Now, the Question is:

“That Clause 2 and 3, Schedule Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill. ”

(PAUSE)

The motion was adopted and Clause 2 and 3, Schedule Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: I shall now request the Minister for Finance to move the motion for passing the Bill.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE): Sir I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2019 Bill be passed."

MR.SPEAKER: Now, the Question is:

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2019 Bill be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

GOVERNMENT BILLS

1. THE ANDHRA PRADESH LAND TITLING BILL, 2019.

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Revenue, Registration & Stamps) to move the motion for leave to introduce the Andhra Pradesh Land Titling Bill, 2019.

SRI PILLI SUBHASH CHANDRA BOSE (DEPUTY CHIEF MINISTER (REVENUE, REGISTRATION & STAMPS): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Land Titling Bill, 2019."

MR.SPEAKER: Now, the Question is.

"That leave be granted to introduce the Andhra Pradesh Land Titling Bill, 2019."

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Revenue, Registration & Stamps) to move the motion for taking into consideration the Andhra Pradesh Land Titling Bill, 2019.

SRI PILLI SUBHASH CHANDRA BOSE (DEPUTY CHIEF MINISTER (REVENUE, REGISTRATION & STAMPS): Sir, I beg to move:

"That the Andhra Pradesh Land Titling Bill, 2019 be taken into consideration".

MR.SPEAKER: Now, Minister shall explain the salient features of the Bill.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్(SRI PILLI SUBHASH CHANDRA BOSE):: స్పీకర్ సర్, ఈ బిల్లు ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల యాజమాన్య చట్టం 2019. ఈ బిల్లు ప్రవేశపెట్టడానికి గల కారణాలు, ఇప్పటివరకూ భూ యాజమాన్య హక్కులు, లేదా భూ యాజమాన్య హక్కుల్ని భద్రపచడం ఏవిధంగా జరుగుతోంది, దానివల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులు తీర్చడానికి, ఈ బిల్లులో కొన్ని

మార్పులు తీసుకురావలసిన అవసరం ఉంది. ప్రస్తుతం జరుగుతున్న విధానాల్లో బూజుపట్టిన పాత ల్యాండ్ రికార్డింగ్ మెయింటెనెన్స్‌లో అనేక అవకతవకలు జరుగుతున్న కారణంగా, ల్యాండ్ మాఫియా, అక్రమ రిజిస్ట్రేషన్లు చాలా దారుణంగా పెరిగిపోయాయి. ముఖ్యంగా పట్టణీకరణ చాలా విస్తృతంగా చెందుతూ ఉంది. ఇటువంటి చోట మరీ ఎక్కువగా అక్రమాలు జరుగుతున్నాయి. కాబట్టి గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక చక్కని ఆలోచన చేసి పటిష్టమైన ల్యాండ్ రికార్డును మెయింటైన్ చేయడానికి ఒక కొత్త పద్ధతిని అనుసరించకపోతే మాఫియా ఆగడాలు మరింతగా పెరిగిపోతాయనే ఉద్దేశంతో ఈ బిల్లును తీసుకురావడం జరిగింది. దానికి భూ యజమానులకు, లేకపోతే ఇక్కడున్న యజమానులకు, వీళ్లందరి ట్రాన్సాక్షన్స్‌లో భద్రత ఉండాలి. మరి ఇప్పటివరకూ ఎటువంటి విధానం మనం అనుసరిస్తున్నామో చెబుతాను.

మన రాష్ట్రంలో దాదాపుగా అటవీ విస్తీర్ణం, నివాస ప్రాంతాలను మినహాయిస్తే, 1,22,000 చదరపు కిలోమీటర్లు, 17,460 రెవెన్యూ గ్రామాలు మన రాష్ట్రంలో ఉన్నాయి. ఇందులో రైతువారీ గ్రామాల సర్వే 1880 నుండి 1920వ సంవత్సరం వరకు ఎస్టేట్ ఇనామ్ గ్రామాలుగా మార్పిడి జరిగిన తర్వాత 1960వ సంవత్సరం నుంచి 1980వరకు ఈ మార్పిడి జరిగింది. దాదాపు అప్పటివరకూ ఉన్న 1,36,000 భూకమతాలు, 49లక్షల భూక్షేత్రాలుగా సర్వే చేసి సెటిల్‌మెంట్ చేసి భూయజమానులుగా పట్టాలు ఇవ్వడం జరిగింది. కానీ తర్వాత మరలా 1989వ సంవత్సరంలో “రికార్డ్ ఆఫ్ రైట్స్” చట్టం కింద అమలులో పెట్టిన తర్వాత టైటిల్ డీడ్, పాసుబుక్స్ కూడా ఇవ్వడం జరిగింది. భూమి రికార్డులన్నీ కూడా రెవెన్యూ డిపార్ట్‌మెంట్ పర్యవేక్షిస్తుంది, రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ అంతా కూడా రిజిస్ట్రేషన్స్‌ను పర్యవేక్షిస్తుంది. ఇదివరకు వారికి వీరికి కొంత సంబంధ బాంధవ్యాలు ఉండేది, అవి పూర్తిగా రానురాను అడుగంటిపోయాయి. భూ రికార్డులు ఎక్కడా కూడా సక్రమంగా రిజిస్టరు అయినవి వారూ పంపించట్లేదు, వీరికి అందినవి వీళ్లూ మెయిన్‌టెయిన్ చేయట్లేదు. ఈవిధంగా చాలా అస్తవ్యస్తంగా జరగడం వల్ల అనేక ఇబ్బందులు ఇటు రైతాంగం, భూ యజమానులు, గృహ యజమానులు అనేక ఇబ్బందులు పడుతున్న విషయం మనందరం చూస్తున్నాం.

అదేవిధంగా, ఇందులో ఉన్న ప్రధానమైన ఇబ్బంది ఏమిటంటే మనం ఏదైనా ఒక ప్రాపర్టీ కొనేటప్పుడు మనం ఏమి చూస్తాం? రెవెన్యూ రికార్డులు, అనుభవ స్థితి, సర్వే నంబరు, ఆ సర్వే నంబరులో ఉన్న లావాదేవీలు, ఇవన్నీ కూడా సక్రమంగా ఉన్నాయా, లేదా అనేది మనం నిర్ధారించుకుని భూములను కొనుగోలు చేస్తాం, లేక స్థిరాస్తులను కొనుగోలు చేస్తాం. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్టర్ అయిన తర్వాత రెవెన్యూ రికార్డుల్లో మళ్లీ మ్యుటేషన్ అవి చేయించుకోవడం, లేకపోతే సర్వే రికార్డుల్లో సరిహద్దులను నమోదు చేయించుకోవడం, ఇవన్నీ ఇదివరకూ సక్రమంగా జరుగుతూ ఉండేవి. కాలక్రమేణ ఆ ముటేషనూ లేదు, సర్వే రికార్డుల్లో దానిని ఎంటర్ చేయడమూ లేదు, వాటికి ఏవిధమైన లావాదేవీలు జరగని కారణంగా భూ యజమాని హక్కులు చాలా దారుణంగా ఎవరికి వాళ్లు మోసాలు

చేయడమే ఎక్కువ అయిపోయింది. మనకి ఇది వరకు ఒక పద్ధతి ఉండేది. అది ఏమంటే, అది ప్రభుత్వ భూమి అని లేదు, ప్రభుత్వ భవనం అని లేదు, మరిఒకరిది అని లేదు, రిజిస్ట్రార్ గారు ఈ భూమి ఎవరిది, ఆ భూమికి యజమాని హక్కులు అతనికి ఉన్నాయా లేదా, ఆ రిజిస్టర్ చేసే వ్యక్తి ఆ భూ యజమానా కాదా అని చూసే పనిలేదు. రిజిస్ట్రేషన్ ఫీజు కట్టేస్తే రిజిస్టర్ చేసేయడం, కాగితంలో ఒకటి ఇచ్చేయడం, అదే జరుగుతోంది. ఇందువల్లే చాలా అక్రమాలు జరిగిపోయాయి. ఇంకా జరుగుతూనే ఉన్నాయి. చాలా అక్రమాలు జరిగిపోయాయి కూడా. ప్రస్తుతం మనం ఏదైనా భూమి కొన్నప్పుడు, లేకపోతే ఒక ప్రాపర్టీ కొన్నప్పుడు మనకొచ్చిన దస్తావేజు అది నామమాత్ర సాక్ష్యమే తప్ప అంతిమ సాక్ష్యం కాదు. దానిమీద ఎవరైనా, ఈ భూమికి నేను నిజమైన అర్హున్ని, నిజమైన హక్కుదారున్ని, నాకూ దీంట్లో పేరు ఉంది, లేకపోతే భూమి నాది, లేకపోతే ఈ భూమి అవతలివాళ్లకు అమ్మే హక్కు లేదు. ఇవన్నీ వారు రుజువు చేసుకున్న తర్వాత మనకు రికార్డుల్లో కనిపించవు. మన పేరు ఇమ్మీడియట్‌గా మారిపోతుంది. అంటే మనం భూమి కొన్నప్పుడు మనకున్న దస్తావేజుకు శాశ్వతమైన హక్కు లేదు. తర్వాత ఎవరో అక్కడ వచ్చి ఆ భూమి నాది అని వాళ్లు ఎక్కడైనా క్లెయిమ్ చేసుకునేందుకు కోర్టు నుంచి తెచ్చుకుంటే వారికి వెళ్లిపోతుంది. అంటే మన దగ్గరున్న భూమి రికార్డ్ అంతా కూడా అంతిమ సాక్ష్యం కాదు. దీనికొక భద్రత చేకూర్చవలసిన అవసరం ఉంది. భయాందోళనల్లో ఉన్నారు. మనం ఒక పట్టణ ప్రాంతానికి వెళ్లి అక్కడ భూమి కొనాలంటే అనేక ఎంక్వైరీలు చేయాల్సి వస్తుంది. ఎంక్వైరీలు చేసినప్పటికీ కూడా మళ్లీ అదే పేరుతో మరొక వ్యక్తి వచ్చి అతను కాదు, ఆ వ్యక్తిని నేను అని నిరూపించుకుని ఎంతోమంది నష్టపోయి, దిక్కుతోచని స్థితిలో ఉంటున్నారు. దీనికొక పరిష్కారం చూపించాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ నిర్ణయం తీసుకుని దీనిని అమలుచేయటమంటే చాలా సాహసోపేతమైనదిగా మనం అభివర్ణించవచ్చు.

అధ్యక్షా, గ్రామ, పట్టణాల్లో నివాసాలకు సంబంధించి స్థిరాస్తి హక్కులను నమోదు చేయటానికి కూడా కేవలం ఇంటి పన్ను రశీదు ఉందా లేదా అనేది మనం చూస్తాము. దానికి ఏమైనా సరైన ఆధారాలు ఉంటాయా అంటే అక్కడ ఆధారం ఉండదు. ఆ సమయానికి వెళ్లి అక్కడున్న పంచాయతీ క్లర్క్‌నో, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌నో మేనేజ్ చేస్తే ఇంటిపన్ను కడుతున్నారని ఒక సర్టిఫికేట్ ఇచ్చేస్తాడు.

మ.2.50

అవి నిజమైన ఆధారాలు కావు. ఈవిధంగా కేవలం గ్రామీణ ప్రాంతాల్లో భూములు కొన్నవారికే సమస్యలు ఎదురవడం లేదు, పట్టణ ప్రాంతాల్లో భూములు కొన్నవారికి కూడా ఈవిధమైన అనేకమైన సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ చట్టం తీసుకొని రావడం వల్ల ఈ సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి గారు ఆలోచన చేశారు.

అదేవిధంగా ప్రస్తుతం భూమి రిజిస్ట్రేషన్‌లో రెండు పార్టీల లావాదేవీలు మాత్రమే రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుంది కానీ యాజమాన్య హక్కు (టైటిల్స్)ను ఎక్కడా కూడా రిజిస్ట్రేషన్ చేసే అవకాశం

ప్రస్తుత విధానంలో లేదు. ఇద్దరు కొన్నా, అమ్మిన లావాదేవీలు వారి ఇద్దరి మధ్యన ఉండాలి తప్ప దానికి గ్యారంటీ లేదు. భగవంతుని దయపై విడిచిపెట్టే కార్యక్రమం ఇన్ని సంవత్సరాల నుంచి జరుగుతున్నాయి ఈ భూ లావాదేవీలు.

రిజిస్ట్రారుకు ప్రశ్నించే అధికారం లేదని ముందే చెప్పాను. నీకు భూమి అమ్మే హక్కు ఉందా లేదా, నీ ఎక్స్‌టెంట్ ఎంత, భూమి రిజిస్ట్రేషన్ చేసే ఎక్స్‌టెంట్‌కు అర్హత ఉందా ! లేదా అని ఏ రిజిస్ట్రారూ అడగడు. జిల్లా కలెక్టర్ గారి ఆఫీస్‌కు తీసుకెళ్ళి ఎవరికైతే రిజిస్ట్రేషన్ చేస్తున్నామో, కర్మ అని రిజిస్ట్రారు అనుకొని రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చేవారు. అయితే ఈమధ్య POB Act వచ్చిన తరువాత కొంతవరకు వెసులుబాటు ఉంది తప్ప ఎవరైనా యథేచ్ఛగా, ఎవరు ఏదిపడితే అది ఎవరి ఇళ్లైనా, ఏ ఆఫీసైనా ఎప్పుడైనా అమ్మవచ్చు. భూదందాలు జరిగి ల్యాండ్ మాఫియా విచ్చలవిడిగా ఆగడాలు ఈనాటికి కూడా జరుగుతున్నాయి. ప్రభుత్వం ఆస్తుల్ని చేయడం లేదు గానీ, ప్రయివేటు ఆస్తుల్ని ఇప్పటికీ చేస్తున్నారు. మా భూమి ఎవరో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని దానిని రద్దు చేసుకోవాలంటే సంవత్సరాల తరబడి కోర్టుల వెంట తిరగవలసివస్తుందని అనేకమంది గౌరవ ముఖ్యమంత్రి పాదయాత్రలో అనేక ఫిర్యాదులు దీనిపై చేశారు. ఆ ఫిర్యాదుల్ని సమూలంగా పూర్తిగా విచారణ చేసిన తరువాత ఈ Land Titling Act తీసుకురావల్సిన అవసరం ఈ రాష్ట్రంలో ఉందని ఈ సందర్భంగా మీద్వారా గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

ఈ బిల్లులో అనుసరించాల్సిన పద్ధతులు ఉన్నాయి. భూమి హక్కులకు సంబంధించిన టైట్లింగ్ అంటే చాలా చిన్న విషయం కాదు. ఈ చట్టాన్ని చాలా పకడ్బందీగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. ఈ చట్టాన్ని తీసుకురావడానికి చాలా రోజుల నుంచి చాలామంది అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీనిలో అనుభవం ఉన్న అధికారులు, పండితులు ఎగ్జామిన్‌చేసి మనం ఏవిధంగా శాశ్వతమైన, ప్రయోజనకరమైన చట్టాన్ని తీసుకురావాలని ఆలోచన చేసి మూల సూత్రాలను ఫ్రేం చేశారు.

మొదటిది, భూస్థితిని ఎప్పటికప్పుడు యథాతథంగా నమోదుచేయడం. ఇవాళ భూస్థితిని మనం యథాతథంగా నమోదుచేయడం లేదు. ఎక్కడో కూర్చుంటారు, ఏదో రాస్తుంటారు, రాసిన వాటిని మనముందు పెడుతుంటారు. అవి వాస్తవమా, కాదా అని విచారణ చేసుకోవడంలో కార్యక్రమం అంతా జరిగిపోతుంది. విచారణ చేసుకొని అది కరెక్ట్ కాకుంటే, అన్యాయానికి గురవుతున్నారు. దానిని నమోదు చేయాలన్న కార్యక్రమాన్ని కచ్చితంగా చేయాలని ఉంటుంది.

రెండోది, 'ఒకసారి భూయజమాని తన భూమి వివరాలను నమోదు చేసిన తరువాత వెనుక చరిత్రలోకి వెళ్లకుండా ఉండడం'. మనం ఒక భూమిని రిజిస్ట్రేషన్ చేసినపుడు ఆ భూమిని వారి తాత గారిచ్చారు, వారి తాత గారికి ఆ భూమి ఏవిధంగా సంక్రమించింది లేదా ఒక తండ్రి గారు ఇచ్చారా, ఆ తండ్రి గారికి ఏవిధంగా సంక్రమించింది. ఇవన్నీ కూడా విచారణ చేసుకుంటే యథాతథంగా రావు. ఎక్కడో ఒకచోట లొసుగు వస్తుంది. ఆ లొసుగును పట్టుకొని సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరగడం, దానిపై కోర్టులకు వెళ్లి అప్పులపాలు కావడం, ఈ ఆస్తిని ఎందుకు కొన్నానా అని, అయినకాడికి

ఎవరైతే లిటిగేషన్ పెట్టారో వాళ్లకే ఆ భూమిని ఇచ్చేయడం, వంద రూపాయలు వచ్చే దగ్గర పది రూపాయలకే ఇచ్చేయడం వంటి అన్యాయాలు జరుగుతున్నాయి. దానికి కొన్ని మార్గదర్శకాలు ఇచ్చారు. పదినిమిషాల తరువాత వాటిని కూడా చెబుతాను.

అదేవిధంగా 'స్థిరాస్తిని, భూయజమానిని సరైన నిర్దిష్ట పద్ధతిలో గుర్తించిన తరువాతనే టైటిల్‌ను నమోదు చేయడం'. మనకు భూమిని అమ్మే వ్యక్తి సరైన వ్యక్తా, కాదా మనకు ఇచ్చే విస్తీర్ణం తన ఆధీనంలో ఉందా, అమ్మే వ్యక్తికి యాజమాన్య హక్కులు ఉన్నాయా లేవా, ఇవన్నీ పూర్తిగా నిర్ధారణ చేసిన తరువాత మాత్రమే రిజిస్టర్ చేస్తారు. ఇదివరకులాగా ఎవరి ఆస్తి పడితే వారిది, ఏ ఆఫీసు పడితే ఆ ఆఫీసు, ఏ భూమి పడితే ఆ భూమి అమ్మే కార్యక్రమాలు ఈ యాక్ట్ అమల్లోకి వస్తే జరగబోవు. భవిష్యత్‌లో ఈ టైటిల్‌కు ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కలుగుచేసే కార్యక్రమం ఈ చట్టంలో పొందుపరుస్తున్నారు.

ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం నేను ముందే చెప్పాను. ఈ చట్టంలోని ముఖ్యాంశాలు ఏమంటే, ఇవి చాలా ప్రధానమైనవి. ఒక ల్యాండ్ అథారిటీ ఏర్పాటు అవుతుంది. ప్రస్తుతం ఉన్న భూ సమస్యల్ని పరిష్కరించడం కొరకు, ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల యాజమాన్యాల చట్టం ఒక బలమైన, పటిష్టమైన యంత్రాంగం అని ఈ బిల్లుతో ఏర్పాటుచేయడమైంది. జిల్లా స్థాయిలో ఒక ట్రైబ్యునల్ ఏర్పాటుచేయడం. దానికి జాయింట్ కలెక్టర్ గారు చైర్మన్‌గా ఉంటారు. రిజిస్ట్రేషన్‌లో వివాదాలు వస్తే, వాటిని పరిష్కరించడానికి, అలాగే రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక కార్యదర్శి ఆధ్వర్యంలో ఒక అప్పిలేట్ ట్రైబ్యునల్ ఉంటుంది. ఈ రెండు తీర్పులు కూడా నచ్చలేదంటే, హైకోర్టులో ప్రత్యేక బెంచ్ ఏర్పాటుచేస్తామన్నారు. హైకోర్టు లేదా సుప్రీం కోర్టుదే అంతిమ తీర్పు. అంతిమ తీర్పు అయిన తరువాత మూడు రిజిస్టర్లు ఓపెన్ చేస్తారు. మొదటిది ఆ భూమిపై, మన ప్రాపర్టీలపై హక్కులను పొందుపరుస్తూ నోటిఫికేషన్ ఇస్తారు, దానికి శాశ్వత రిజిస్టర్ పెడతారు. రెండవది, ఏమైనా వివాదాలు ఉన్నట్లైతే, వాటికి కూడా ఒక రిజిస్టర్ పెడతారు. వివాదాల్ని పరిష్కరించిన తరువాత ఈ హక్కుల చట్టంలోకి తీసుకొస్తారు. మూడవది, భూమిపై ఏమైనా అగ్రిమెంట్లు అయితే వాటికి కూడా ఒక రిజిస్టర్ పెడతారు.

ఒకసారి మన భూ వివరాలు నోటిఫై చేసిన తరువాత ఎవరైనా అప్పీల్ చేసుకోవాలంటే దాదాపు రెండు సంవత్సరాలు సమయం ఇస్తారు. భూమిని ఎవరైనా అన్యాక్రాంతం చేశారా అని అనుకుంటే వెంటనే దానిపై విచారణ చేస్తారు. విచారణలో వాస్తవమా, అవాస్తవమా చూసిన తరువాత, ఆ రిజిస్ట్రేషన్‌లో ఎంటర్ అయిన తరువాత మరలా నోటిఫై చేస్తారు. నోటిఫై చేసిన తరవాత ఆ భూమిపై ఎవరైనా క్రయవిక్రయాలు చేసుకోవాలంటే, ఇక గత చరిత్రలోకి వెళ్లాల్సిన అవసరం లేదు. గత చరిత్ర అంతా పూర్తిగా ప్రభుత్వమే ప్రక్షాళన చేసి, విచారణ చేసి ఒకసారి నిర్దిష్టమైన ఆస్తి ఇది, దీనిపై ఎటువంటి వివాదాలు లేవు అని ప్రకటించిన తరువాత, ఇక ఎవరూ ఏ కోర్టుకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఆ భూమి వారిదే అని చక్కని క్లియర్ టైటిల్‌ను రిజిస్ట్రేషన్ అయిన భూమి యజమానికి ఇస్తారు.

ఇది అద్భుతమైన మంచి అవకాశం. ఈ భూమికి టైటిల్ ఇచ్చేముందు సమగ్ర భూసర్వే చేసి అన్ని భూములకు టైటిల్ ఇవ్వబడుతుంది. మన గౌరవ ముఖ్యమంత్రి గారు సమగ్ర భూసర్వే చేయాలని నిర్ణయం తీసుకున్నారు. టోటల్‌గా రీసర్వే చేస్తే చాలా వరకూ ఉన్న సమస్యలు, కోర్టులో ఉన్న వివాదాలన్నీ సమసిపోతాయి. దానితోపాటు ఈ టైట్లింగ్ చట్టం వచ్చిందంటే భవిష్యత్తులో కూడా కోర్టులకు వెళ్లే పనే ఉండదు. అంత పకడ్బందీగా ఈ చట్టాన్ని రూపొందించి దీనిని అమలుపరచాలని ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకొచ్చిన ఈ చట్టం చాలా అద్భుతమైనది. దీనిని సక్రమంగా వినియోగించుకుంటే భూసమస్యల కొరకు ఏకోర్టుకు వెళ్లే అవసరం లేదు. పెద్ద మనుష్యులు కూడా దీనికి తగవులు చెప్పే పని లేదు. భూకామాంధుడు, ల్యాండ్ మాఫియా వారి ఆటలకు కట్టడి అయినట్లే. భూమాఫియా ఎక్కడా కనిపించదు. వారి ఆగడాలు భరించలేకపోతున్నారు. పెద్దవారు, చిన్నవారు, అందరూ ఎప్పుడు ఏ సమయంలో ఎవరు భూమి ఆక్రమించుకుంటారో ఆక్రమించిన చోట పోలీస్ స్టేషన్‌లో కేసు పెడితే ఒక కాగితం పట్టుకొస్తున్నారు. ఇదిగో నాకు రిజిస్ట్రేషన్ ఉందని చూపిస్తున్నారు. ఆ రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తికి అర్హత ఉందా అంటే అది ఎవరూ చూడరు. తనే తన బంధువులు, స్నేహితులతో రిజిస్ట్రేషన్ చేయించుకోవడం. ఇటువంటివి కాకినాడలో కూడా ఉన్నాయి. ఈ విధంగా జమీందారులు కూడా ఈ లిటిగేషన్‌లో పడి తల్లడిల్లిపోతున్నారు.

మ.3.00

అధ్యక్షా, దీనికి శాశ్వత పరిష్కారం తీసుకురావాలని చేసే ప్రయత్నమే ల్యాండ్ టైట్లింగ్ చట్టం. అంతే కాకుండా దీనికి ప్రత్యేకంగా అన్ని ప్రాంతాలలో కూడా టైట్లింగ్ రిజిస్ట్రేషన్ అధికారి ఉంటారు. వారు ఆ టైటిల్స్ అన్నీ నమోదు చేస్తూ ఉంటారు. స్థిరాస్తిపై కోర్టు లావాదేవీలు, వివాదాలు ప్రత్యేకంగా నమోదు చేస్తారని ఇంతకు ముందే చెప్పాము. వివాదాల రిజిస్ట్రేషన్ మరియు ఒడంబడికల ఆధీనంలో రిజిష్టర్‌లో ఇవన్నీ సక్రమంగా పకడ్బందీగా నిర్వర్తించాలనేదే ఈ చట్టం ఉద్దేశం. ఒకసారి టైటిల్‌లో నమోదుచేసి ప్రకటించిన రెండు సంవత్సరాల తరవాత అవి అంతిమ టైటిల్స్‌గా మారతాయి. రెండు సంవత్సరాల తరవాత అంతిమ ధృవీకరణగా మారుతుంది. ఆ అంతిమ టైటిల్ ఉంటే ఏ రికార్డులూ ఉండవలసిన అవసరంలేదు. సివిల్ కోర్టుకు వెళ్లడానికి ఎవరికీ అర్హత లేదు. అది ఫైనల్. ఎవరైనా వచ్చి ఈ భూమి నాది, దాని మీద నాకు హక్కులు ఉన్నాయి. రెండు సంవత్సరాల ఆ రిజిస్టర్‌లో ఎంటర్ అయిన తరవాత వారికి నోటిఫై చేసిన తరవాత రెండు సంవత్సరాల వరకూ వారికి అవకాశం ఉంటుంది. ఈ భూమి నాది దాని మీద నాకు హక్కులు ఉన్నాయి, ఇది మా పూర్వీకుల నుండి సంక్రమించింది, ఇవన్నీ చెప్పడానికి రెండు సంవత్సరాల వరకూ అవకాశం ఉంటుంది. అప్పుడు ఏదైనా వివాదం వస్తే దానిని కచ్చితంగా పరిష్కారం చేస్తారు. తరవాత ఎవరికీ అటువంటి అవకాశాలు లేవు. అదే లాస్ట్ అండ్ ఫైనల్. అదేవిధంగా టైటిల్ యజమానిని బయోమెట్రిక్ పద్ధతి ద్వారా గుర్తించడం జరుగుతుంది. ఒక భూమి అమ్మినప్పుడు ఆ భూయజమానికి ఎవరు రిజిస్టర్ చేస్తున్నారో తెలియదు. తను ఎప్పుడైనా తన

పొలంగానీ, తన ఇంటిస్థలం గానీ చూడడానికి వెళ్లినప్పటికి ఎవరొ ఒకరు వచ్చి ఈ భూమి నాది, అని తయారవుతారు. ఫలానా వాళ్లు అమ్మారని చెబుతారు. ఆ పేరు చూసినప్పుడు ఆపేరు ఈయనదే ఉంటుంది. మీరే అమ్మారు అన్నట్లుగా ఉంటుంది. ఈవిధంగా అన్యాయాలు జరుగుతున్నాయి కాబట్టి దానిని కచ్చితంగా మన ఆస్తి, పొలం, ఇంటిని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. ఈ చట్టం వలన యజమానికి తెలుస్తుంది. యజమానికి తెలియకుండా అక్రమ రిజిస్ట్రేషన్లు జరగవు. దానికి ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుంది. ఇంతవరకూ ఏ ప్రభుత్వం కూడా గ్యారంటీ ఇవ్వలేదు. భారతదేశంలోనే ఇటువంటి చట్టంలేదు. ఎక్కడైనా అక్రమ రిజిస్ట్రేషన్‌కు మాది బాధ్యత అని చెప్పగలుగుతుందంటే చాలా గుండె ధైర్యం ప్రభుత్వానికి కావాలి. అటువంటి అక్రమాలు జరగవని పూర్తి నిర్ధారణ ప్రభుత్వం చేయగలమని పటిష్టమైన యంత్రాంగం కల్పిస్తామన్న నమ్మకం ప్రభుత్వానికి ఉన్నప్పుడు మాత్రమే అటువంటి గ్యారంటీ ఇవ్వగలదు. అటువంటి గ్యారంటీ ఇస్తున్నాము. ఎక్కడైనా అక్రమ లావాదేవీలు జరిగితే, మన భూమి ఎవరైనా అమ్మేసుకుంటే దానికి నేను గ్యారంటీ, అటువంటివి జరగవని ధైర్యంగా చెప్పగలిగినటువంటి ఏకైక ముఖ్యమంత్రి భారతదేశంలో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు.

అధ్యక్షా, అదే విధంగా ల్యాండ్ రిజిస్ట్రేషన్ అథారిటీ నిర్వహించే రికార్డులన్నీ కూడా పబ్లిక్ డాక్యుమెంట్లు. ఆన్‌లైన్‌లో ఎప్పుడైనా, ఎవరైనా పొందవచ్చు. ఇది ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైట్లింగ్ చట్టం 2019 భారతదేశ భూరికార్డులు స్థిరాస్తి హక్కులకు సంబంధించి ఒక చారిత్రాత్మకమైన, విప్లవాత్మకమైన మార్పులకు ముందడుగు. ప్రపంచంలో ఎక్కడ ఉందో నాకు తెలియదు గానీ, భారతదేశంలో ఎక్కడా లేదు. జగన్మోహన్‌రెడ్డిగారు తీసుకున్న నిర్ణయాలు అన్నీ అటువంటి చట్టాల రూపంలో ఈమధ్యలో వచ్చినవి. భారతదేశంలోనే లేవు. 50శాతం బలహీనవర్గాలకు అన్ని నామినేటెడ్ పోస్టులతో సహా రిజర్వేషన్లు ఇవ్వడం అనేది భారతదేశంలో ఎక్కడా లేదు.

అధ్యక్షా, అదే విధంగా భూహక్కులకు కూడా ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుందంటే ఇది కూడా భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఇస్తున్న మంచి హామీ. ఆనాడు దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారు ఇటువంటి చట్టం తీసుకురావాలని ఆలోచించారు. కానీ దురదుష్టవశాత్తు వారు మన కళ్ల ముందే అకాల మరణం చెందారు. కాబట్టి తీసుకురాలేకపోయారు. ఆయన కొడుకుగా ఆ ధర్మం జగన్మోహన్‌రెడ్డిగారు చేస్తున్నారు. ఈ సాహసోపేతమైన హామీ బిల్లు సామాన్యమైనది కాదు. ఒక భూమి అక్రమ రిజిస్ట్రేషన్ జరిగేటప్పుడు దానికి ప్రభుత్వమే బాధ్యత తీసుకుంటుంది. ఈ రాష్ట్రంలో కోటానుకోట్ల రూపాయల విలువ చేసే భూములున్నాయి. అంతకు ముందే లెక్కలు వివరించాను. మరి దానికి ఎవరైనా అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకుంటే మాది గ్యారంటీ. ఈ రాష్ట్రంలో అక్రమ రిజిస్ట్రేషన్లు జరగవు, నేను నష్టపరిహారం ఇస్తానని చెప్పే ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు. మరి అటువంటి చట్టాన్ని ఒకసారి కూలంకషంగా దయచేసి మీరంతా ఆలోచించాలని, ఇటువంటి అద్భుతమైన అపూర్వమైన చట్టాన్ని, సామాన్యుల హక్కులను పరిరక్షించే చట్టాన్ని, భూయజమానుల హక్కులను పరిరక్షించే చట్టాన్ని, కొనుగోలుదారుల రైట్స్‌ను పరిరక్షించే చట్టాన్ని తీసుకురావడం మంచి

హృదయంతో, మంచి పట్టుదలతో పెట్టిన బిల్లు. ప్రజలకు మంచి అవకాశాలు రావాలని చేస్తున్న చట్టం. ప్రజా ప్రయోజనాలను కాపాడాలని చేస్తున్న బిల్లు. బూజుపట్టిన పాత విధానాలన్నింటినీ కూడా దుమ్ము దులిపే చట్టం. దయచేసి గౌరవ సభ్యులంతా ఆమోదించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కరణం ధర్మశ్రీ(SRI KARANAM DHARMASRI)(చోడవరం): అధ్యక్షా, ధన్యవాదములు. 2019 ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల యాజమాన్య బిల్లును సమర్థిస్తూ Andhra Pradesh Land Titling Act, 2019 గురించి కొన్ని సందేహాలను నివృత్తి చేసుకోవాల్సిన అవసరం ఉంది. అలాగే యావత్తు ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి రెవెన్యూ చట్టంలో ఉన్న లొసుగులు, ముసుగులను తెరదించే కార్యక్రమాన్ని చేపట్టి మంచి చట్టాన్ని తీసుకురావడంలో చాలా పరిపూర్ణంగా సంతోషం వ్యక్తం చేస్తున్నాను.

అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ విస్తరణ స్వతంత్రానికి పూర్వం 1,63,000చ.కి.మీ. దానిలో అటవీ భూములు, ఇంటి స్థలాలు ఇవన్నీ పక్కన పెడితే సుమారు 1,23,000చ.కి.మీ. రెవెన్యూ ల్యాండ్ ఉంటే దానిని మంత్రిగారు ఇప్పుడే చెప్పారు. 17,460 రెవెన్యూ గ్రామాలుగా విభజించారు. అసలు పూర్వకాలంలో భూమి అంతా కూడా ఎస్టేట్స్‌గా రాచరికంలో కొంత మంది రాజుల కాలంలో ఉండేది. కాలక్రమేణ బ్రిటీష్‌వారు వచ్చిన తరవాత ఈ ల్యాండ్ అంతటినీ భూమి లేని నిరుపేదలకు పంపిణీ చేయాలని రకరకాలైన భూసంస్కరణలు తీసుకొచ్చి గత ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేసినప్పుడు అలా చేస్తూ ఎక్కడైతే ల్యాండ్ బ్యాంకు ఉందో అక్కడ ప్రతి పేద వాడికి అందించాలని భూమి లేని నిరుపేదలు ఉండకూడదని ఆరోజుల్లో ఎస్టేట్ అబాలిషన్ చట్టం తీసుకురావడం వలన చాలావరకూ ఈరోజు భూమి ఉన్న వ్యక్తులుగా రైతులు మారారు. అయితే ఎంత మారినా మారుతున్న సమాజానికి అనుగుణంగా మన చట్టాలు కూడా మారాలి. మన రాష్ట్రంలోగానీ, దేశంలోగానీ పంచాయతీరాజ్ చట్టం, రెవెన్యూ చట్టం లాంటి వివిధ రకాల చట్టాలున్నాయి. అన్ని చట్టాలకన్నా రెవెన్యూ చట్టం మాత్రం చాలా లొసుగులతో, ముసుగుతో, విసుగులతో ఉందనడంలో ఎటువంటి సందేహంలేదు. ఒకసారి మనం ఆలోచించుకోవాలి. రెవెన్యూ చట్టం అనగానే ఎందుకో గుబులు. రెవెన్యూ చట్టం అనగానే దాని లోతుకు వెళ్లితే ఎప్పుడో బ్రిటీష్ కాలం నాడు ఫ్రేమ్ చేసిన చట్టాలనే ఫాలో అవుతున్నామే తప్ప ఇంతవరకూ దానిలో మార్పు తీసుకువద్దాం, ప్రతి పేదవాడికి అన్యాయం జరగకుండా ఉండే కార్యక్రమాన్ని చేపడదాం, రైతుకు భరోసా ఇచ్చే విధంగా మనం ఉందామని గడిచిన ప్రభుత్వాలు ఎందుకు ఆలోచించలేదు? గడచిన ప్రభుత్వాలు ఎందుకు ఈ దిశగా ప్రయాణం చేయలేదో అర్థంకాని పరిస్థితి. ఈరోజు మనం చూస్తున్నాం. ఆ పాత చట్టాలను అనుసరించడం వలన ఎన్నో ఇబ్బందులు, కష్టాలు, కోర్టుల చుట్టూ ప్రదక్షిణలు, ప్రతి రైతు ప్రతి భూయజమాని ఇబ్బంది పడడమే కాకుండా కొనుగోలుదారుడు కూడా సరైన నమ్మకం లేక అష్టకష్టాలు పడుతున్న మాట మాత్రం వాస్తవం.

అధ్యక్షా, 1880 నుండి 1980 వరకూ ఎస్టేట్ భూములు, ఇనామ్ భూములన్నింటినీ కూడా తరవాత చట్టాలు తీసుకొచ్చి 1980 వరకూ రైతువారీ గ్రామాలుగా మార్పు చేసినప్పుడు 1970లో ఒక చట్టం, 1989లో రికార్డ్స్ ఆఫ్ రైట్ చట్టం తీసుకురావడం జరిగింది. టైటిల్ డీడ్, 1బి, అడంగల్ కాపీలు ఇవన్నీ ఒక దగ్గర ఉంటాయి. రిజిష్టర్ ఆఫీసుకు వెళ్లి మనం ఏదైనా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే టైటిల్ డీడ్ అవన్నీ చూడరు. ఇప్పటివరకూ చట్టాలు ఏవిధంగా ఉన్నాయంటే వారి ల్యాండ్ అవునా, కాదా, వారు కొంటున్నారు కాబట్టి నేను రిజిస్ట్రేషన్ చేసుకుంటానని ఆ భూమి అతనిది కాదా, అవునా అని వెరిఫై చేసే బాధ్యత రిజిస్ట్రార్‌కు ఉండదు.

మ 3.10

అసెంబ్లీ నాది అని చెప్పి నేను రిజిస్ట్రేషన్ చేసుకోచ్చు, చట్టాలు అలా ఉన్నాయి. తాజ్‌మహల్ మా తాతది అని చెప్పి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. విశాఖపట్నంలో భూకుంభకోణాలు జరగడానికి గల కారణం గత ప్రభుత్వ అలసత్వం, నిర్లక్ష్యం, లేదా స్వార్థపూరితమైన ఆలోచనో తెలియదు గానీ అసైన్ మెంట్ ల్యాండ్స్ కూడా పక్కనున్న సర్వే నెంబర్లు రాసి 170/ఎ లేదా 170/1 పార్ట్ అని ఏదో పదం పెట్టాడు. Geological survey నెంబర్ వేసి రిజిస్ట్రేషన్ చేసుకోవడం. ప్రభుత్వాలు ఎప్పుడూ కూడా పేదవాడి భూమి, ప్రభుత్వ భూములు, ఈనామ్ ల్యాండ్స్, పోరంబోకు ల్యాండ్స్, గయ్యాలి భూములను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంటుంది. కానీ ప్రభుత్వంలో ఉన్న ప్రబుద్ధులే ***గా మారి పోయి వాటికి ఆజ్యం పోస్తే ఎలా ఉంటుంది? ఇక పేదవాడికి, రైతుకి ఎక్కడ న్యాయం జరుగుతుంది? రెవెన్యూ భూమిని ఎట్లా కాపాడుకోగలం? ప్రభుత్వ ప్రాపర్టీని ఎలా కాపాడుకోగలమని ఒకసారి విజ్ఞతతో ఆలోచించుకుంటే బాగుండేది. ఇక్కడ ఎంతోమంది గౌరవ సభ్యులు ఉన్నారు. గ్రామాల్లో కొంచెం టైం కావాలి అధ్యక్షా. దయచేసి మీరు మధ్యలో బెల్ కొట్టొద్దు. ఇప్పుడే మీరు ఇలా చూస్తున్నారు, అందుకని అడుగుతున్నాను.

(సభలో నవ్వులు)

ఇది సాహసోపేతమైన నిర్ణయం. భారతదేశంలో ఏ రాష్ట్రం కూడా తలపెట్టలేనటువంటి చట్టం ఇది.

మిస్టర్ స్పీకర్: మీరు బాగా మాట్లాడుతున్నారని నేను వింటున్నాను. కాకపోతే మీరు అన్న తర్వాత ఎందుకో....

శ్రీ కరణం ధర్మశ్రీ(SRI KARANAM DHARMASRI): చెప్పుకోవాలి కదా అధ్యక్షా. ఇక్కడ ఎంతోమంది గౌరవ సభ్యులు ఉన్నారు. పల్లె గ్రామాల్లో ఏ ఇంటికి అయిన డాక్యుమెంట్స్ ఉండవు. తాత, తండ్రుల నుంచి ఏర్పడినవి గ్రామకంఠం కింద ఉంటాయి. గ్రామ కంఠాల కింద ఉన్నవి అన్నీ కూడా

*** Expunged as ordered by the Chair

పాత చట్టాల వల్ల ఏమంటే, గ్రామ కంఠం, ఎవరైనా పక్కన ఉన్న వాళ్లో, లేకపోతే వేరే సంబంధించిన వాళ్లో వీళ్ల దగ్గరకు రాలేకపోవచ్చు గానీ, ఏదైనా పేదవాడు కొంచెం మంచి భూమి కమర్షియల్‌గా పనిచేస్తుంది అని అనుకుంటే పక్కన వేరే సర్వే నంబర్ వేసి, నీ దగ్గర డాక్యుమెంట్‌లు ఉన్నాయా, ఉంటే రా అని చెప్పి తీసుకెళ్లిపోవడం, డాక్యుమెంట్లు అవి చూడడం, రిజిస్ట్రేషన్ చేసుకుని రకరకాల వివాదాలకు కారణాలు జరుగుతున్నాయి. ఈరోజు విశాఖపట్నంలో భీమిలి, పెందుర్తి నియోజకవర్గాల నుంచి ఎలమంచిలి, పాయకరావు పేట వరకు పట్టణీకరణ జరిగింది. ఎప్పుడైతే అర్బన్ పెరుగుతుందో ఈ రెవెన్యూ చట్టాల్లో ఉన్న లొసుగుల వల్లే ఈరోజు వివాదాలు గానీ, అనకూడదు గానీ మర్డర్లు జరగడానికి రియల్‌ఎస్టేట్ వ్యాపారం పెరిగి రకరకాలుగా చేయడానికి కారణం ఏమంటే చట్టంలో ఉన్న లొసుగులే. అవి మార్పు చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. మరి ఆ దిశగా ఈరోజు ఒక చక్కని కార్యక్రమం తీసుకు వచ్చి ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కింద మార్చి భూయజమానికి భద్రత, రక్షణ కల్పించాల్సిన అవసరం, ఆవశ్యకత ప్రభుత్వానికి ఉందని ఈరోజు ఒక రూపకల్పన చేసి మంత్రిగారు ఇందాక సవివరంగా కొన్ని అంశాలు చెప్పారు. ఆస్తుల కొనుగోలు, అమ్మకాల్లో గానీ, అలాగే వారసత్వంగా వచ్చే ఆస్తులు గానీ రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ రిజిస్ట్రేషన్ చేసుకొని ఆ డాక్యుమెంట్స్ అన్నీ రిజిస్ట్రార్ ఆఫీసులో ఉంటాయి. దానిని తీసుకువెళ్లి రెవిన్యూ డిపార్ట్‌మెంట్ నుంచి లేకపోతే కలెక్టరు ఆఫీసులో ఉన్న ఎఫ్ సెక్షన్‌కో వెళ్లి అక్కడ నమోదు చేసుకోవాలి. కానీ అక్కడ నమోదు కావట్లేదు. ఎందుకు నమోదు కాలేదంటే అక్కడ రెవిన్యూ సిబ్బంది గతంలో అయితే ఒక రకంగా అనుసంధానం ఉండేది. ఎందుకంటే ఇక్కడ సీసీఎల్ఏ కావొచ్చు లేదా కలెక్టర్ ఆఫీసులో ఉన్న రెవిన్యూ సెక్షన్స్ కావొచ్చు. ఎప్పుడైనా ఒకసారి రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ అయితే ఆ మరుసటి 24, 48గంటల్లోనే ఆ సమాచారం అక్కడికి వెళ్లేది. కానీ అలా అను సంధానం చేయవలసిన రెండు డిపార్ట్‌మెంట్‌ల మధ్య కాలక్రమేణా గ్యాప్ రావడం, ఎవరికి వారు చేయడం, రికార్డులన్నీ తుప్పు బట్టడం. తుప్పు పట్టే రికార్డులు ఎక్కడికక్కడ ట్యాంపరింగ్ జరుగుతున్నాయి. రాజశేఖరరెడ్డిగారి హయాంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా అక్షరక్రమంలోనే కాదు అభి వృద్ధిలో కూడా మొదటి స్థానంలో ఆంధ్రప్రదేశ్‌కు ఒక బ్రహ్మాండమైన విలువ, పేరు, ప్రతిష్ట భారతదేశంలో వచ్చిందో 2009 తదనంతరం రికార్డులు అన్నీ మారిపోయాయి. నూటికి నూరు పాళ్లు ఇది వాస్తవం. గత ఐదేళ్లు కాదు. గత పదేళ్లనుంచి ఈ ప్రాక్టీస్ మొదలై రకరకాలైన లొసుగులు పెరిగిపోయి రెవెన్యూలో ఎక్కడికి వెళ్లినా ఒరిజినల్ రికార్డులు చూపించమంటే ఇక్కడ లేవు. అక్కడ కలెక్టర్ ఆఫీసుకి వెళ్లి ఎఫ్ సెక్ష న్‌కి వెళ్లి చూడండి అని అంటారు. అక్కడికి వెళితే అక్కడ రికార్డు ఉండదు. FMB అక్కడ ఉండదు. అక్కడ స్కెచ్‌లు కనిపించవు. అక్కడ నుంచి సీసీఎల్ఏకి వెళ్లాలని అంటారు. సీసీఎల్ఏకి వెళితే ఇక్కడ కూడా లేదని అంటారు. ఇలా రకరకాల మార్పులు జరిగాయి. ఏదన్నా మాట్లాడితే ఇంకా ఏ వంకా లేక చిన్న లింకు దొరికింది అక్కడ హుదుద్ తుపాన్‌లో రికార్డులన్నీ కొట్టుకుపోయాయని చెప్పారు. గతంలో అడిగాం. ఇవన్నీ నిజాలు. అక్కడ హుదుద్ తుపాను. ఇక్కడ ఇంకొక వంక. హైదరాబాదు నుంచి అమరా వతికి వచ్చేశాయి కదా, వచ్చేటప్పుడు బస్సులో రికార్డులన్నీ మారిపోయాయని చెప్పారు. ఇలా జరుగు తున్నాయి. కాబట్టి వీటిని ఎలాగైనా ప్రక్షాళన చేయవలసిన అవసరముంది. సమగ్రంగా ప్రతీ సెంటులో

కూడా సర్వే చేయవలసిన అవసరముందనే ఉద్దేశంతో ఈరోజు ఈ యాక్టుని తీసుకురావడం కోసం శ్రీకారం చుట్టడం జరిగింది. దీనిని ఒక రకంగా చెప్పాలనుకుంటే టైటిల్ డీడ్ పట్టాదారు పాస్‌బుక్ ఇచ్చే టప్పుడు ఇంతవరకు జరుగుతున్న రిజిస్ట్రేషన్స్ గాని, సరిహద్దులు గానీ పట్టా సర్వే చేసి రికార్డులు నమోదు చేసుకునే సంప్రదాయం గానీ, చట్టపరమైన చర్యలు ఇంతవరకు మన వ్యవస్థలో లేదు. జనర ల్‌గా రిజిస్ట్రార్ ఆఫీసుకు వెళతాం. ఒక డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ చేయాలనుకుంటాం. దానికి వెంటనే రిజిస్ట్రార్ ఏమి చేయాలి? రిజిస్ట్రార్ వెంటనే సర్వేయర్‌ని పంపించి సర్వే చేయమని, సర్వే చేసిన సర్టిఫి కేట్‌ను అక్కడ నమోదు చేసి, ఇప్పుడు ఎలాగూ కంప్యూటరీకరణ వచ్చేసింది కాబట్టి అది ఆన్‌లైన్‌లో ఇం క్లూడ్ చేయించాలి. అదేమీ లేకుండా రిజిస్ట్రేషన్ చేసేయడం, రిజిస్ట్రేషన్ ఖర్చు ఎంత ఉందో, దానికి తగ్గ తాంబులాలు ఇచ్చేయడం, తాంబులాలు ఇవ్వగానే వెంటవెంటనే రిజిస్ట్రేషన్ అయిపోవడం, ఇదీ జరుగు తున్న ప్రాక్టీస్.

మిస్టర్ స్పీకర్ : తాంబులాలను చట్టంలో పెట్టామంటారా ఏంటి?

(సభలో నవ్వులు)

శ్రీ కరణం ధర్మశ్రీ(SRI KARANAM DHARMASRI): ఇవన్నీ నిజాలు అధ్యక్షా. భూమి యజ మాని సర్వే చేసుకోవాలనుకుంటే నిజంగా సర్వేకి మళ్లీ కొత్తగా అప్లై చేయాలి. ఇప్పుడు నా భూమి ఉంది. నేను ఎవరికైనా అమ్మాలనుకుంటాను. నేను అమ్మేస్తాను. ఇదిగో నా రికార్డు ఉంది, నువ్వు వెళ్లి చేసుకో అని అంటే వెళ్లి చేసుకోడానికి కుదరదు. మళ్లీ నేను సర్వేకి అప్లై చేయాలి. ఇప్పుడు మీరు చెప్పినట్లు తాంబులాలు ఇవ్వాలి. అక్కడ సర్వే చేసిన తరువాత నేను టైటిల్ డీడ్ కావాలన్నా, పొజెషన్ సర్టిఫికేట్ కావాలన్నా మళ్లీ రెవెన్యూ వాళ్లదగ్గరికి వెళ్లి టైటిల్ డీడ్ తీసుకోవాలి. ఈ రెండు కార్యక్రమాలు చేసిన తరువాత ల్యాండ్ పొజెషన్ సర్టిఫికేట్ మీకు ఉందా లేదా, ఎవరైనా సరే ఇది అతనిది కాదు, నాది అని పక్కవాడు ఏమైనా లిటిగేషన్ పెట్టాడనుకుంటే కొన్నవాడికి రైట్ ఉండదు, అమ్మిన వాడికి రైట్ ఉండదు. కేవలం ఇంతవరకు ఉన్న చట్టం ఏమంటే ఒప్పంద పత్రం మాత్రమే. ఆ ఒప్పందానికి ఒక అథా రిటీ ఇది ఉంది, ఫర్వాలేదులే, నేను ఇంకొకరి నుంచి భూమి కొనేశాను, ఫర్వాలేదు నాకు పూర్తి హక్కు ఉంది అనుకోవడానికి లేదు. వీడికి లెక్క లేకపోతే ఆ హక్కు కూడా ఎందుకూ పనిచేయదు. పక్కనున్నవాడు వచ్చి ఆ సర్వే నెంబర్ మార్చేసి ఇది నాది అన్నాడు అంటే కోర్టుకి వెళ్లవచ్చు.

ఎందుకు చెబుతున్నానంటే, మామూలుగా రైతుకు పాస్‌బుక్‌లు ఉంటాయి. అలాగే టైటిల్ డీడ్ ఉంటుంది. పాస్‌బుక్, టైటిల్ డీడ్ ఉన్నా ఆ భూమి గాని, ఆ ఆస్తి గాని అతగాడిది కాదు. తరువాత అడంగళ్ ఉంటుంది. అయినప్పటికీ కూడా అతనిది కాదు. 1–బి ఉంటుంది. అయినప్పటికీ కూడా అత నిది కాదు. భూమి మీద సర్వే చేసిన తరువాత సర్వే పొజెషన్ సర్టిఫికేట్ ఉండాలి. ఇవన్నీ ఉన్నా సరే మళ్లీ వీఆర్ఓ సర్టిఫై చేయాలని. వీఆర్వో నుంచి వచ్చిన తర్వాత తహశీల్దారు ధృవీకరించాలి. తహశీల్దారు నుంచి వచ్చిన తర్వాత దానిని ఆర్డీఓ ధృవీకరించాలి. ఆర్డీఓ ధృవీకరించిన తర్వాత జాయింట్

కలెక్టరుకి వెళ్లాలి. జాయింట్ కలెక్టరుకి ఇవన్నీ చూపించినా కూడా లేదు లేదు సీసీఎల్ఏ దగ్గరికి వెళ్లి మళ్లీ తీసుకురావాలి. ఇవన్నీ ఉన్నా సరే మళ్లీ కోర్టుకు వెళ్లిపోవచ్చు. కోర్టుకి వెళ్లినా ఈ ఆస్తి నాది అన్న గ్యారంటీ లేదు. కానీ ఇప్పుడు వచ్చిన కొత్త చట్టంలో ఇవన్నీ అవసరం లేదు. ఒక్కసారి ఈ ప్రభుత్వం భద్రత సృష్టిస్తే, ఇది నీదే అని భరోసా ఇస్తే ఏ కోర్టూ అక్కరలేదు.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

ఈ చట్టమే ఆయనకు చుట్టం. ఈ చట్టమే ఆయనకు కోర్టు అన్న మాట ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను. అంటే చట్టంలో ఉన్న లొసుగులు చాలా ఉన్నాయి. అలాగే అడంగళ్ లెక్కలు కావాలన్నా, అలాగే 1-బి రికార్డు చేయాలనుకున్నా రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధం లేకుండా మామూలుగా రెవిన్యూ డిపార్ట్‌మెంట్ వారే సెపరేట్‌గా నమోదు చేసుకోవాల్సిన పరిస్థితి ఇంతవరకు ఉంది. ఇప్పటివరకు ఉన్న పాత చట్టాల లొసుగులు మనం చర్చించుకుంటే గానీ కొత్త చట్టం విధానాలు ఆకళింపు చేసుకోవడానికి కొంచెం ఇబ్బందికరంగా ఉంది కాబట్టి చెబుతున్నాను. ఇది అంతా తెలియనిది కాదు గానీ కంపారిజన్ చెబుతున్నాను. అలాగే పాతచట్టం ప్రకారం దీని పూర్తి బాధ్యత రిజిస్ట్రేషన్ డిపార్ట్ మెంట్‌దే అయినా రిజిస్ట్రార్‌కి సంబంధం ఉండదు. ఈ బాధ్యత ఎవరిది? మనం రిజిస్ట్రేషన్ ఆఫీసుకి వెళ్లి ఒక ప్రాపర్టీని కొనేశాం. ఫర్వాలేదు అని మనం అనుకుంటాం గానీ నిజానికి రిజిస్ట్రార్ బాధ్యత తీసుకోడు. ఇక్కడ ఈ లొసుగులు అన్నింటికీ కారణమేమంటే 1995నుంచి 1999 వరకు, 1999 నుంచి 2004వరకు ఒక ప్రభుత్వం ఉంది. పదేళ్లు ఒక ప్రభుత్వం ఉంది. 1998లో చేపట్టిన ఎప్పుడైతే ఆన్‌లైన్ ప్రకారం కంప్యూటరీకరణ హడావిడిగా చేయడం వల్ల, ప్రైవేటు వ్యక్తులతో వెంటనే ఆన్‌లైన్‌లో ఎంటర్ చేయించడం వల్ల మొత్తం తప్పులతడక అయింది. ప్రైవేటు వ్యక్తులకు రెమ్యునరేషన్ రోజుకు ఇంత అని ఇస్తారు. టకటకమని ఎంటర్ చేసేస్తారు. సర్వే నెంబర్ అతనిది కాదు. ఎలాగోలా పని పూర్తి చేసినట్లు చేయడం వల్ల ఈరోజు ఎంతోమంది భూయజమానులు ఇబ్బంది పడ్డారు.

మ 3.20

అలాగే రిజిస్టరు దస్తావేజులో, భూరికార్డులో ఉన్న సర్వే నంబర్లలో చాలా తేడాలు ఉంటాయి. అలాగే సబ్‌డివిజన్ నెంబర్ల మధ్య వ్యత్యాసం ఉంటుంది. అదేవిధంగా భూయజమానులు ఎన్నో చిక్కుల్లో పడిపోయిన పరిస్థితులు ఉన్నాయి. అంటే ఇది ఏమిటంటే ప్రైవేట్‌గా ఎవరో ఇంటర్మీడియట్ కుర్రాళ్లని, 10వ తరగతి కుర్రాళ్లని తీసుకువచ్చి వాడికి రూ.1000-2000 ఇచ్చేస్తారు. కంప్యూటర్ ఉండడం వల్ల టైపింగ్ చేయడం వస్తే చాలు చేసెయ్యమనడం, కంప్యూటరీకరణ చెయ్యడం వల్ల నానా ఇబ్బందులకు గురై ఈరోజు చాలా తంటాలు, కోర్టులు చుట్టూ తిరగడం కానీ ఆరోజు చేసిన హడావిడే ఈ గడబిడ. ఆరోజు చేశారు కాబట్టే ఈ గడిబిడి వచ్చింది. కాబట్టి దీనివల్ల సర్వే నెంబరుకు, అడంగల్‌కు పొంతన ఉండవు. కాబట్టి వీటన్నింటికీ ఒకటే చెబుతున్నాను. స్థిరాస్తి కొనాలనుకుంటే ఒరిజినల్ డాక్యుమెంట్, లింకు డాక్యుమెంట్, అడంగల్ కాపీ, పొజెషన్ సర్టిఫికెట్, పూర్తి లావాదేవీలు, దాని చరిత్ర అన్నీ కూడా

ఉండాలి. ఇవన్నీ తెలుసుకుని ఒక ప్రాపర్టీ కొనాలి. ఈ క్షణం వరకూ అమలవుతున్న పాత చట్టం ద్వారా ఇవన్నీ ఉంటేనే కానీ మనం వెళ్లలేం. ఇవన్నీ తిరిగేసరికి చెప్పులు అరిగిపోయి నాలుగు జతలు మార్చేసే పరిస్థితి కూడా ఉంటుంది. అందుకే ఎవరో పిక్కలు ఉన్నవాడు భూమి కొనుక్కోగలడు కానీ అనకూడదు కానీ ***లు ఉన్నవాడు భూమి కొనుక్కోలేని పరిస్థితి పాత చట్టం వల్ల ఉన్నది. (బెల్) అధ్యక్షా, 10నిమిషాలు. బెల్ కొడితే జెల్ల కొట్టినట్టు ఉంటుంది అని అందుకే అంటున్నాను.

(సభలో నవ్వులు)

కాబట్టి ఈ పరిస్థితుల్లో స్థిరాస్తిపై భూ యజమానుల హక్కులు బదిలీ జరగాలంటే రిజిస్ట్రార్ ఆఫీసులో మ్యుటేషన్ సర్టిఫికెట్ కోసం నమోదు చేసుకుని ఆఫీసు చుట్టూ తిరగవలసి ఉంది. ఇది మన రాష్ట్రంలోనే కాదు. దేశం మొత్తం మీద ఈ పరిస్థితులు ఉన్నాయి. గతంలో ఎలా ఉండేదంటే చట్టాలలోని ఈ లొసుగులన్నింటిలో అడ్వాంటేజ్ తీసుకోవడం కోసం గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. అందుచేత చట్టాలు చాలా ఉన్నప్పటికీ కూడా చట్టాలను చుట్టాల కింద చేసుకున్నారు. కానీ ఈరోజు చట్టాలు నిజమైన న్యాయ పట్టాల కింద మార్చే బాధ్యత ఈ ప్రభుత్వం చేపడుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇది నిజం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

అలాగే ఇప్పుడు ఒక మంచి చట్టాన్ని తీసుకురావాలని Andhra Pradesh Land Titling Bill ఈ ప్రభుత్వం ఆలోచించింది. ఇది చాలా జటిలం, చాలా కఠినం. ఈ బిల్లు సామాన్యమైనది కాదు. ఇది అమలు కానీ. Appellate Authority కి కలెక్టర్ దీనికి హెడ్‌గా ఉంటారు. ఒక బ్రహ్మాండమైన సిస్టం ఉంటుంది. ప్రిన్సిపల్ సెక్రటరీ లేదా ఒక జడ్జి ఉంటారు, దీనివల్ల బాగా జరిగిపోతుంది అనుకుంటే చాలా కష్టం. ఎందుకంటే ఆచరణలో చాలా క్లిష్టమైన పరిస్థితులు ఉన్నప్పటికీ కూడా ఫర్వాలేదు, ఎకరా భూమి ఉన్న రైతు అయినా సరే లేదా రెవిన్యూకి సంబంధించి భూ యజమానికి కూడా హక్కులకు భంగం రాకూడదు. చిత్తశుద్ధి ఉండాలనే ఉద్దేశంతో మన ప్రభుత్వం ఈ బిల్లు పెట్టింది. కానీ పాత చట్టానికి, ఈ చట్టానికి చిన్న కంపారిజన్ నాలుగే నాలుగు పాయింట్లు చెబుతాను. ఇప్పటివరకూ భూ యజమానిని records of rights ద్వారా కానీ, పట్టాదారు పాస్‌బుక్ చట్టం ద్వారా కానీ నమోదు చేస్తున్నారు. కానీ ఈరోజు నుంచి ఈ చట్టం వల్ల భూమి మీద యజమానికి Andhra Pradesh Land Titling Act ద్వారా నమోదు చేస్తారు. అలాగే పాత చట్టం చూసుకుంటే ఈ చట్టం కింద ఇచ్చే పాస్‌బుక్‌లు, టైటిల్ డీడ్‌లు ఫైనల్‌కావు. ఎప్పుడైనా మనకు పాస్‌బుక్‌లు వచ్చేశాయి, టైటిల్ డీడ్‌లు వచ్చేసాయి. ఇదే ఫైనల్, మనకి పూర్తిగా రైట్ ఉంటుంది అని అనుకోవడానికి వీలు లేదు. ఇవి ఉన్నంత మాత్రాన భూయజమానికి గ్యారెంటీ లేదు.

*** Expunged as ordered by the Chair

అందుకనే భూ యజమాని పాతచట్టం ద్వారా మనకి గ్యారెంటీ ఉందో లేదో కానీ వారంటీ వచ్చేస్తుందని భయం మాత్రం ప్రతి రైతుకు, కొత్తగా భూమి కొనేవారికి ఉంది. అందుకనే ప్రస్తుతం ఈ పాత చట్టం ద్వారా preliminary rights మాత్రం ఉంటాయి కానీ అంటే వీటిని కోర్టులో అనేక ఇతర సాక్ష్యాలతో ఒక సాక్ష్యంగా మాత్రమే పరిగణించడానికి అవకాశం ఉంటుంది. అంతే తప్ప తహశీల్దారు పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇచ్చాక కూడా కోర్టు విచారణలో యజమానిని మార్చేయవచ్చు. ఎందుకంటే కోర్టులో ఎప్పుడైనా తహశీల్దారు ఒక రైతుకు ఒక పట్టా ఇచ్చాడనుకోండి, ఇస్తే, మళ్లీ ఏదైనా ఒక వివాదం వస్తే, ఆ రైతు కాదు, లేదంటే ఆ భూ యజమాని కాదు అని ఇంకొకరి పేరు కూడా మార్చే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుత చట్టం ద్వారా భూమిపై యజమాని హక్కులు బద్ధమైనవి కావు కాబట్టి మనం భూమి ఒకరి దగ్గర కొన్న తరువాత అమ్మిన వ్యక్తికి హక్కులు లేవని కూడా చెప్పవచ్చు. పాతచట్టాలకు గ్యారెంటీ ఉందో, లేదో కానీ వారెంట్ అయితే వచ్చేస్తుందనేది మాత్రం ప్రతీ ఒక్కరికీ ఉంది. అందుకని ఈ కొత్త చట్టం వల్ల పాస్‌బుక్‌లు, టైటిల్ డీడ్‌లు తీసుకోవలసిన అవసరం లేదు. అలాగే అడంగల్, 1B ఉందా? ఉందా? సరిహద్దులు కరెక్టేనా అని చూసుకోవలసిన అవసరం కూడా ఉండదు. 1B, అడంగల్ ఉండాలని అనుకోవలసిన అవసరం లేదు. ఎవరూ అడగరు. అడంగల్ అవసరం లేదు, సరిహద్దులు కరెక్ట్‌గా ఉన్నాయా లేదా కూడా అవసరం లేదు. పైగా ఒక్కసారి హక్కులు నిర్ణయిస్తే, లేదంటే ఈరోజు టైటిల్ డీడ్‌కి సంబంధించి భద్రత కల్పించే అవకాశం ఒకే ఒక్కసారి కల్పించినట్లైతే ఇంకా అదే ఫైనల్. కొత్తగా మళ్లీ నీ పాస్‌బుక్‌లు తీసుకురా అని కూడా అడగక్కర్లేదు. అందుకని అందరికీ పబ్లిక్‌గా ఉండే టైటిల్ రిజిస్టర్‌లో పేరు, సర్వే నెంబరు, SR లో ఉంటే చాలు. టైటిల్ డీడ్‌లో ఎప్పుడైనా సరే మనపేరు ఉంటే చాలు. అలాగే సర్వే నంబరు, ఎకరం ఉందా, రెండెకరాలు, మూడెకరాలు ఉందా ఈ మూడు అంశాలు ఉంటే చాలు. లోన్లు తీసుకోవాలన్నా, అమ్ముకోవాలన్నా వేలిముద్ర సరిపోతుంది. ఇదివరకూ ఎక్కడైనా షోరూమ్‌కి వెళ్లి కారు కొనుక్కోవాలనుకోండి, ఎటువంటి అభ్యంతరాలు లేకుండా లోన్ శాంక్షన్ చేసుకుని డీడీ ఇచ్చేస్తే కారు ఎలా రిలీజ్ చేస్తారో, అలాగే వేలిముద్ర వేస్తే చాలు, ఈ ల్యాండ్ ఇతనిది ఏం ఫర్వాలేదు అనేదానితో ఇచ్చేస్తారు. అంతేతప్ప మళ్లీ టైటిల్ డీడ్‌లు, పాస్‌బుక్‌లు అవి కూడా తీసుకురమ్మనే అవకాశం ఉండదు. ఒక్కసారి ఫైనల్ చేశాక ఇందాక మంత్రిగారు చెప్పారు. ఒక్కసారి ఫైనల్ చేశాక ఏ కార్యాలయాల చుట్టూ మనం తిరగవలసిన అవసరం లేదు. తమ భూమిపై యజమానులపై భద్రమైన హక్కులు, అలాగే హామీలతో రైట్స్ అన్నీ కూడా ఆయా రైతులకు ఉంటుంది. (బెల్) పాతచట్టానికి, ఈ చట్టానికి ఒకే ఒక్కమాట.

మిస్టర్ స్పీకర్: చాలా చట్టాలు చెప్పారు.

శ్రీ కరణం ధర్మశ్రీ(SRI KARANAM DHARMASRI): అధ్యక్షా, రెండే రెండు నిమిషాలు. ప్రస్తుతం చట్టం కేవలం వ్యవసాయ భూముల హక్కులపై లొసుగులు ఉన్నా ఇప్పుడు కొత్తగా మార్చుతున్న Land Titling Act ద్వారా రాష్ట్రంలో ప్రతీ సెంటు భూమిపై యజమానులు ఎవరనేది తేలిపోతుంది. ఎవరూ అప్రూవల్ లేకుండా అక్రమ లేఅవుట్లు వేసే పరిస్థితి ఉండదు. అప్రూవల్

లేఅవుట్లు మాత్రమే రిజిష్టర్ చేయబడతాయి తప్ప అనాథరైజ్డ్‌గా ఎవరైనా మనం సరిహద్దులు చేసి పంచాయతీ అప్రూవల్ తీసుకొచ్చి చేసేద్దాం అనుకున్నా కుదరదు. అప్రూవల్ లేఅవుట్స్ మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉంటుంది. (బెల్) ఈ కొత్త చట్టం రిజిస్ట్రేషన్ ప్రవేశపెడుతుంది. అంటే ఇద్దరి మధ్య జరిగే భూ ఒప్పందాలలో, అంటే ఇది చాలా డీప్ సబ్జెక్ట్.

మిస్టర్ స్పీకర్ః కరణం మీ ఇంటిపేరు సార్థకం చేసుకున్నారు.

శ్రీ కరణం ధర్మశ్రీ(SRI KARANAM DHARMASRI): రెండు నిమిషాల కంటె ఎక్కువ తీసుకోను సార్. ఇద్దరి మధ్య జరిగే భూ ఒప్పందాలలో ఏది రాసిపెట్టి ఉంటే అది వెరిఫై చేయబడుతుంది. సర్వే నంబరు, యజమాని, హద్దులు మొదలగునవన్నీ కూడా గుర్తించబడతాయి. ఇద్దరి మధ్య జరిగిన విషయాలను నమోదు చేయబడతాయి. ఒక ఆస్తిని రెండు సార్లు అమ్మడం కుదరదు. పాతచట్టం ప్రకారం ఒక ఆస్తిని ఇద్దరు, ముగ్గురుకి కూడా అమ్మేయ్యవచ్చు. ఈ బిల్లు ఆమోదం పొందితే అమ్మడానికి ఎట్టి పరిస్థితుల్లో కూడా కుదరదు. అప్రూవల్ లేఅవుట్ కాకుండా సైట్‌ని అమ్మేద్దామంటే కుదరదు. అలాగే దీనిని టైటిల్ రిజిస్ట్రేషన్ అని కూడా అంటారు. దీనిద్వారా ప్రభుత్వానికి చాలా చాలా లాభాలు ఉంటాయి. అభివృద్ధి చెయ్యాలంటే భూసమీకరణ, భూసేకరణ, భూ బదిలీలు చాలా వేగవంతమవుతాయి. (బెల్) ఒకే ఒక్కమాట చెబుతాను. ఆరోగ్యానికి మంచిది జామ. అన్ని పళ్లకన్నా మంచి పళ్లు ఏమిటంటే ఇప్పుడందరికీ భోజనం టైం అయ్యి లేటు అయ్యింది కాబట్టి "ఆరోగ్యానికి మంచిది జామ. భూమిలేని నిరుపేద ఉంటే లేమి. అన్నిటికంటె విలువైనది భూమి. కాబట్టి పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ఈ టైటిల్ గ్యారెంటీ హామీ" అని ఈరోజు ఈ సందర్భంగా మీ అందరికీ కూడా మనవిచేసుకుంటూ ఒక బ్రహ్మాండమైన, బృహత్తరమైన, మహోత్తరమైన ఒక చక్కని కార్యక్రమం మనం రూపకల్పన చేసుకుని ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల యాజమాన్య బిల్లును ప్రవేశపెట్టిన రెవెన్యూ మంత్రిగారికి, ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని దేశంలో ఎక్కడా లేని విధంగా మన ఆంధ్రప్రదేశ్‌లో ఒక పటిష్టమైన చట్టాన్ని తీసుకువచ్చిన మన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, ఇంకా పదినిమిషాలు మాట్లాడాలని ఉన్నా మీరు మైక్ కట్ చేస్తున్నారు కాబట్టి మీకు కూడా నమస్కారం చేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

శ్రీ ఎల్లారెడ్డిగారి వెంకట రామిరెడ్డి **(SRI YELLAREDDIGARI VENKATARAMI REDDY)** (గుంతకల్లు)ః అధ్యక్షా, ముందుగా జన్మనిచ్చిన నా తల్లిదండ్రులకు, అదేవిధంగా మా కుటుంబం రాజకీయంగా ఎదిగేందుకు సహకరించిన దివంగత నేత రాజశేఖర్‌రెడ్డిగారికి, ఒకే కుటుంబంలో ముగ్గురు అన్నదమ్ములకు శాసనసభలో అడుగుపెట్టేందుకు అవకాశం కల్పించిన మన ప్రియతమ నేత

ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డిగారికి, మొట్టమొదటిసారిగా ఈ చట్టసభలో మాట్లాడే అవకాశం కల్పించినందుకు తమరికి కూడా మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాం.

మ.3.30

ఈ చట్టసభలోకి అడుగుపెట్టే ముందు నాలో ఒక భావన ఉండేది. ప్రధానంగా కేవలం శాసనసభ అంటే అధికార పక్షం, ప్రధాన ప్రతిపక్షం వాగ్వివాదాలు, ఎపుడో ఆరు నెలలకో, సంవత్సరానికో ఒకచట్టం చేస్తూ అయిదు సంవత్సరాలు అలాగే నడుస్తుందని నేను భావించాను. కానీ నా ఆలోచన తప్పు. ఒక మంచి నాయకుని నేతృత్వంలో శాసనసభ సమావేశాలు జరిగితే శాసనసభను కూడా ఒక దేవాలయంగా నేను మార్చుకోవాలనే అభిప్రాయం నాకు ఈ శాసనసభ మొదటి సమావేశంలోనే నాకు కలిగింది. బడ్జెట్ సమావేశాలు మొదలైనప్పటినుంచి ఎన్నో బిల్లులు ఆమోదం పొంది చట్టాలు చేయడం, బడుగు బలహీనవర్గాలకు, మహిళలకు పెద్ద పీట వేసే విధంగా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు రిజర్వేషన్లు కల్పించే విషయంలోనూ రకరకాలు చట్టాలు చేయడం, అందులోనూ నేను శాసనసభ్యునిగా ఉన్నప్పుడు ఈ సభలో ఇటువంటి చట్టాలు ఆమోదించబడడం నా అదృష్టంగా నేను భావిస్తున్నాను. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మొదటి సమావేశంలోనే ఇన్ని బిల్లులు ఆమోదం పొంది చట్టాలుగా రావడం గొప్ప చరిత్రగా మనం చెప్పుకోవచ్చు.

ఏది ఏమైనప్పటికీ ఈరోజు చేపట్టిన ల్యాండ్ టైట్లింగ్ బిల్లు చాలా మంచి బిల్లు. ఈ బిల్లుద్వారా భూయజమానికి పూర్తి భద్రత కల్పించడమే కాకుండా పూర్తిస్థాయిలో సామాన్య వ్యక్తికి కూడా ప్రయోజనం కలగాలి. గత ప్రభుత్వాల కాలంలో రైతులు తమ భూములపై హక్కులను కాపాడుకోలేకపోయిన సందర్భాలు మనం ఎన్నో చూశాం. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత భూముల ధరలు పెరగడానికి రకరకాల కారణాలున్నాయి. వ్యవసాయరంగంలో, పారిశ్రామికరంగంలో, విద్యారంగంలో అభివృద్ధి జరగడంవలన రకరాల కారణాల వల్ల ప్రజల ఆదాయం పెరిగి పట్టణాలు, గ్రామాలలో కూడా భూముల ధరలు పెరగడంవల్ల భూకబ్జాదారులు, దళారులు భూముల్ని దోచుకొని దాచుకొన్నారు. ఇంతకు ముందు చట్టాలున్నా కానీ వాటిని దుర్వినియోగం చేయడంతో చాలా మంది రకరకాలుగా నష్టపోయిన సందర్భాలను మనం చూశాం.

గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రిగారు నేరుగా దాదాపు 35వేల ఎకరాల పైచిలుకు భూముల్ని రాజధాని ప్రాంత రైతులనుంచి బలవంతంగా లాక్కున్నారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తే ఈవిధంగా కార్యక్రమాలు చేపడితే అదే బాటలో అప్పటి అధికారపక్ష పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు కూడా విచ్చలవిడిగా భూకబ్జాలకు పాల్పడి ల్యాండ్ మాఫియాకు శ్రీకారం చుట్టడంతో ఆ అయిదు సంవత్సరాలలో ఎన్నడూ లేనివిధంగా కనీవినీ ఎరుగని రీతిలో అక్రమాలు జరగడం మనం చూశాం. అధ్యక్షా, ఇటువంటి వాటికి అడ్డుకట్ట వేయాలంటే తప్పనిసరిగా మంచి బిల్లును తీసుకొచ్చి ఆమోదించి ల్యాండ్ టైటిలింగ్ ద్వారా సామాన్య భూహక్కుదారులకు న్యాయం

చేకూర్చే దిశగా ప్రియతమ నేత ముఖ్యమంత్రిగారు ఆలోచించి కష్టసాధ్యమైన ఈ బిల్లుకు రూపకల్పన చేసి రాబోయే రోజుల్లో భూయజమానులకు భద్రత కల్పించే దిశగా ఆయన తెచ్చిన ఈ ల్యాండ్ టైట్లింగ్ బిల్లును మనం ప్రధానంగా చెప్పుకోవచ్చును. (బెల్) ఈ బిల్లు ఆమోదం పొందితే ప్రతి ఒక్కరికి తమ భూమిపై పూర్తి హక్కు కలిగే అవకాశం వస్తుంది. ఒకసారి భూరికార్డులలో యజమానిగా నమోదైతే దానిని పరిరక్షించే బాధ్యత, హామీ పూర్తిగా ప్రభుత్వమే తీసుకుంటుంది. రికార్డులలో పొరపాటున నష్టం జరిగితే కూడా నష్టపరిహారం కూడా ఈ చట్టం ద్వారా కల్పించే అవకాశం ఇవ్వడం జరుగుతుంది. భూయజమానికి దీనివలన హక్కులు వచ్చి చిక్కులు పూర్తిగా తొలగిపోతాయి. భూసమస్యలు తగ్గుముఖం పడతాయి. దానివలన ఏర్పడే భూవివాదాలు, సంబంధిత నేరాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంది.

భూవివాదాల పరిష్కారానికి ల్యాండ్ ట్రిబ్యునల్ ఏర్పాటుచేయడమనేది మంచి కార్యక్రమం. అదే విధంగా జటిలమైన సమస్యలుంటే అందుకోసం హైకోర్టులో ప్రత్యేకంగా ఒక సెల్ ఏర్పాటుచేసి వాటిని పరిష్కరించే దిశగా ఏర్పాటుచేయడం ఒక మంచి పరిణామం. (బెల్) తద్వారా భూయజమాని టైటిల్ గుర్తించి నిర్ధారణ చేయడం జరుగుతుంది. టైటిల్ రిజిస్ట్రేషన్ అయిన తరవాత ఆఫీసర్లకు రెండు సంవత్సరాల లోపు ఆ భూమిపై అభ్యంతరాలేమీ రానిచో దానిని గ్యారెంటీ టైటిల్‌గా గుర్తించడం కూడా ఒక మంచి పరిణామం. ఈ చట్టంద్వారా ప్రతి ఒక్కరికీ భద్రత ఏర్పడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ బిల్లును ఈ సభలో ప్రవేశపెట్టిన రెవెన్యూ మంత్రిగారికి, ప్రియతమ నేత జగన్మోహన్‌రెడ్డిగారికి ధన్యవాదాలు తెలుపుతూ, ఈ బిల్లుకు నా సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ, ఈ అవకాశం కల్పించిన మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ. 3.40

శ్రీ పయ్యావుల కేశవ్(SRI PAYYAVULA KESHAV)(ఉరవకొండ): అధ్యక్షా, ఈ బిల్లు తప్పకుండా ఒక పాజిటివ్ డైరెక్షన్‌లో వెళ్లే బిల్లు. తప్పకుండా ఈ బిల్లుని మేము ఆమోదిస్తున్నాము. అయితే మంత్రిగారు లక్ష్యాన్ని చాలా స్పష్టంగా చెప్పారు. ఇవాళ భూములు కొనాలంటే భయపడే పరిస్థితులున్నాయి. అది నిజమైన టైటిలా, డిస్ప్యూటెడ్ టైటిలా అనేది తెలియడం లేదు. ఈ పరిస్థితుల్లో ఈ బిల్లు రావలసిన అవసరం ఉందనేది భారతదేశ ప్రభుత్వం కూడా గుర్తించింది. ఇది need of the hour ల్యాండ్ టైటిల్ క్లియర్‌గా పెట్టకపోతే సమస్య అవుతుందనే ఉద్దేశంతో భారత ప్రభుత్వం కూడా National Land Records Modernization అనే స్కీమును ప్రారంభించి రాష్ట్రాలన్నీ కూడా అమలుచేయాలని కోరడం జరిగింది. కర్ణాటకలో భూమి పేరుతో ఈ ప్రాజెక్టు అమలులో ఉన్నది. మంత్రి గారు మాట్లాడుతూ ఇలాంటి ప్రాజెక్టు ఎక్కడైనా ఉందా అని చెప్పారు. మన దేశానికి కొత్త కావచ్చు కానీ ఇది 1858 సంవత్సరంలోనే ఆస్ట్రేలియాలో ఉంది. ఇది Torrens system of Land Titling అనే విధానం ఏదైతే ఉందో అంటే where State guarantees the title. ఇది దాదాపుగా 150 సంవత్సరాల క్రితమే ఆస్ట్రేలియాలో ఉంది. దాని తరువాత చాలా దేశాలు దీనిని అమలుచేశాయి. మన

దేశంలో కూడా రాజస్థాన్‌లో 2016లో దాదాపుగా సిమిలర్‌గా ఉన్న యాక్టుని పాస్ చేసింది. ప్రాక్టికల్‌గా అమలులోకి వాళ్లు కూడా వెళ్లినట్లుగా కనబడలేదు. ఆశయాలు మాత్రం చాలా గొప్పవి. ఆచరణలో ఈ ప్రభుత్వం కాదు, ఎవరు చేపట్టినా కూడా చాలా సమస్యలతో చాలా కాంప్లికేషన్‌తో కూడుకున్నటువంటిది. అనేక చిక్కులను తొలగించేందుకు ఈ ప్రభుత్వానికి చాలా టైము కూడా పడుతుంది. దాంట్లో ఏ మాత్రం అనుమానం లేదు. కానీ ఇదొక పాజిటివ్ హోప్‌గానే చూడవలసిన తరుణం. ఒక పేద రైతు, ఒక సామాన్య రైతు, క్లియర్ టైటిల్ తన దగ్గర డబ్బుంటే నిర్భయంగా ఎన్నుకునే పరిస్థితి కనిపించే దిశగా ఈ బిల్లు భవిష్యత్తులో ఉపయోగపడుతుంది. ఇది రెండు సంవత్సరాల్లో అవుతుందా, నాలుగేళ్లు పడుతుందా, ఐదేళ్లు పడుతుందా అనేది పక్కనబెడితే తప్పకుండా ఇదొక పాజిటివ్ డైరెక్షన్‌లో వెళ్లే బిల్లు అవుతుందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, పత్రికల్లో కూడా చాలా చూశాను. ల్యాండ్ టైటిల్ చేయడానికంటే ముందు సర్వే చేయాలి. సర్వే కూడా పెద్ద యెత్తున ప్రభుత్వం చేసే ఆలోచనలో ఉందనేది కూడా నేను చూశాను. చాలా mammoth exercise. రాష్ట్రాన్ని మొత్తం రీసర్వే చేయడమంటే ఎప్పుడో 1900 సంవత్సరంలో ఈ ల్యాండ్ సర్వే డిపార్ట్‌మెంటు క్రియేట్ చేయబడితే, 1970కి గానీ మనకు అప్‌డేటెడ్ రికార్డులు రాలేదు. అంటే 70 సంవత్సరాలపాటు ఈ భూమిని సర్వే చేయడానికి పట్టిన టైముని మనం రెండు సంవత్సరాలంటున్నాం. బహుశా టెక్నాలజీ మన దగ్గరుంది. మ్యాన్ పవర్ ఉంది. అయినా కూడా ఇదొక సాహసోపేతమైన చర్య. సరిగ్గా చేయకపోతే ఇదొక దుస్సాహసం కూడా అయ్యే పరిస్థితులున్నాయి. ఎందుకంటే టైట్లింగ్‌లో ఏ మాత్రం ఇబ్బందులు వచ్చినా ప్రజలకు భూమి మీద ఉన్న మమకారం చాలా గొప్పది. అది విడదీయరాని బంధం కాబట్టి చాలా జాగ్రత్తగా హ్యాండిల్ చేయవలసిన అంశంగానే ప్రభుత్వం కూడా గుర్తు పెట్టుకోవలసిందిగా కోరుతున్నాను. ఇంత పెద్ద ఎక్సర్‌సైజ్ మీరు చేయాలనుకుంటున్నప్పుడు దానికి తగినట్లుగా పర్‌ఫెక్టు ప్లానింగ్, మ్యాన్‌పవర్‌కి ట్రైనింగ్ కావాలి. రిసోర్సెస్ కూడా నాకు తెలిసీ రూ.1500 కోట్లు అవసరమయ్యే ప్రాజెక్టు ఇది. దీనిలో కేంద్ర ప్రభుత్వం ఎంత భరిస్తున్నది, మీరు ఎంత మేరకు బడ్జెట్‌లో ప్రొవిజన్ పెట్టుకోగలుగుతున్నారనేది ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఒక్కసారి గుర్తు చేస్తున్నాను. ఎందుకంటే సర్వే మ్యాన్యువల్ ప్రకారం చూస్తే ప్రతీ 40 సంవత్సరాలకు మనం రీసర్వే చేయాలి. కానీ ప్రాక్టికల్‌గా అది జరగడం లేదు. ప్రభుత్వంలో ఎవరున్నప్పటికీ కూడా రీసర్వే అనేది 40 సంవత్సరాలకొకసారి చేయాల్సి ఉన్నా చేయని పరిస్థితులను మనం చూశాం. ఇవాళ ఇదొక one time activity చేయడమనేది కచ్చితంగా ప్రభుత్వానికి, ప్రజలకు రాబోయే ఇండస్ట్రియలిస్టులకు ప్రతీ ఒక్కరికీ కూడా ఇది ఉపయోగపడే చర్య అని గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, టైట్లింగ్‌లో కొన్ని అంశాలు మీరు దృష్టిలో పెట్టుకోవాలి. మీరు సర్వే చేసి మనం కేవలం డిజిటల్ రికార్డులు మెయింటైన్ చేస్తాం, హార్డు కాపీ రైతులకు ఇవ్వము అనుకుంటే ఇబ్బందులు వచ్చే పరిస్థితి ఉంది. కచ్చితంగా రైతుకు పాస్‌బుక్ లాంటిదో ఏదో ఒక పేరుతో టైటిల్ ఇవ్వాల్సిందే. ఎందుకంటే వాళ్లకు అది ఒక ఫీలింగ్. ఇది నాది భద్రంగా ఉంది. నేను బ్యాంకులో పెట్టుకుంటాను. ఇది ఉంటే తప్ప

రికార్డు కాదు అన్న భావన రైతులకు ఉంటుంది. కాబట్టి రికార్డు ఉంటేనే తప్ప రైతులకు భరోసా కల్పించదు కాదు కాబట్టి కచ్చితంగా మీరు హార్డ్ కాపీ, పాస్‌బుక్ లాంటిది ఇచ్చే ప్రయత్నం చేయమంటున్నాం. ఎందుకంటే ఆ పత్రికల్లో వచ్చిన వాటిల్లో we are dispensing with the passbook అనేది యాక్టివిటీస్‌లో చదివాము. అది సరైన ఆలోచన కాదు. రెండవది మీరు ల్యాండ్ బౌండరీస్ ఏవైతే సర్వే చేస్తారో డిజిటల్‌గా మెయింటైన్ చేస్తామంటున్నారు. అంటే లాంగిట్యూడ్, లాటిట్యూడ్ ఫిజికల్‌గా రాళ్లు పాతాల్సిన సిద్ధాంతాలతో వెళితేనే పల్లెల్లో ఉన్న రైతాంగానికి ఒక కంఫర్ట్ ఉంటుంది. దయచేసి ట్రెడిషనల్ మెకానిజమ్‌ని ఫాలో అవుతూ మోడర్న్ టెక్నాలజీని మీరు అడాప్ట్ చేసుకుంటూ ల్యాండ్ రికార్డుని అప్‌డేట్ చేసుకుంటే మంచిది అని ఈ సందర్భంగా మీ అందరికీ తెలియచేస్తూ కచ్చితంగా ఇదొక పాజిటివ్ డైరెక్షన్‌లో వెళ్లే బిల్లు. దీనికి మేము మద్దతు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Land Titling Bill, 2019 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 76, Schedule, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

Now, the question is:

"That Clauses 2 to 76, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

"The motion was adopted and Clauses 2 to 76, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill."

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Minister for Revenue, Registration and Stamps) to move the motion for passing the Andhra Pradesh Land Titling Bill, 2019.

SRI PILLI SUBHASH CHANDRABOSE (DEPUTY CHIEF MINISTER) (MINISTER FOR REVENUE, REGISTRATION AND STAMPS) (DEPUTISING THE CHIEF MINISTER): Sir, I beg to move:

"That the Andhra Pradesh Land Titling Bill, 2019 be passed."

MR.SPEAKER: Motion moved.

Now, the question is:

"That the Andhra Pradesh Land Titling Bill, 2019 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

2. THE ANDHRA PRADESH PAYMENT OF SALARIES AND PENSION AND REMOVAL OF DISQUALIFICATIONS (SECOND AMENDMENT) BILL, 2019.

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Minister for Revenue, Registration and Stamps) on behalf of the Chief Minister to move the motion for taking into consideration the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (second Amendment) Bill, 2019.

SRI PILLI SUBHASH CHANDRABOSE (DEPUTY CHIEF MINISTER) (MINISTER FOR REVENUE, REGISTRATION AND STAMPS) (DEPUTISING THE CHIEF MINISTER): Sir, I beg to move:

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Bill, 2019 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, discussion on consideration of the Bill.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్(SRI PILLI SUBHASH CHANDRA BOSE): అధ్యక్షా, ఇది చాలా చిన్న బిల్లు. ఈ బిల్లులో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఏమిటంటే మార్కెట్ కమిటీలకు ప్రజా ప్రతినిధులను ఛైర్మన్లు గానూ కమిటీ మెంబర్లుగానూ వేయడం జరుగుతుంది. వారిని మెంబర్లుగా వేసినప్పటికీ అసెంబ్లీలో గానీ, కౌన్సిల్‌లో గానీ వాళ్ల మెంబర్‌షిప్ డిస్క్వాలిఫై కాకుండా మినహాయింపు ఇవ్వడానికి ఈ బిల్లు ఉద్దేశింపబడింది. ఇది చాలా చిన్న బిల్లు. దయచేసి ప్రజా ప్రతినిధులు కాబట్టి వారి నియోజకవర్గంలో జరిగే ప్రతీ కార్యక్రమం వారికి తెలియాలి కాబట్టి ఈ బిల్లును దయచేసి సహృదయంతో గౌరవ సభ్యులందరూ ఆలోచించాలని కోరుతున్నాను.

మ.3.50

మిస్టర్ స్పీకర్: డెప్యూటీ చీఫ్ మినిస్టర్‌గారూ చెప్పండి.

శ్రీ పిల్ల సుభాష్ చంద్రబోస్(SRI PILLI SUBHASH CHANDRA BOSE): అధ్యక్షా దీంట్లో రెండోది కూడా ఉంది.

ఈ రెండోది ఏమంటే Office of the Special Representative of Andhra Pradesh Government at Andhra Pradesh Bhavan, New Delhi, is not included in the schedule. It has now been decided to include the same in the schedule, so that the holder of the office of the Special Representative of the Andhra Pradesh Government at Andhra Pradesh Bhavan in New Delhi, does not incur disqualification under Article 191 of the Constitution of India to be chosen as or being a Member of the Legislative Assembly or Legislative Council of the State of Andhra Pradesh.

అధ్యక్షా ఇది కేవలం మార్కెటింగ్ కమిటీలలో శాసనసభ్యులుగానీ, శాసనమండలి సభ్యులను గానీ, గౌరవ అధ్యక్షులుగా నిమిమించడానికి ఉద్దేశించిన బిల్లు. వారిని డిస్క్వాలిఫై కాకుండా, Office of Profit కాకుండా చేయడానికి ఉద్దేశించబడిన బిల్లు. ఇది చాలా చిన్న బిల్లు దయచేసి ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

MR.SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (second Amendment) Bill, 2019 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the Clauses to vote. There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

Now, the question is:

"That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

"The motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill."

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Minister for Revenue, Registration and Stamps) to move the motion for passing the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (second Amendment) Bill, 2019.

SRI PILLI SUBHASH CHANDRABOSE (DEPUTY CHIEF MINISTER) (MINISTER FOR REVENUE, REGISTRATION AND STAMPS) (DEPUTISING THE CHIEF MINISTER): Sir, I beg to move:

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (second Amendment) Bill, 2019 be passed."

MR.SPEAKER: Motion moved.

Now, the question is:

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (second Amendment) Bill, 2019 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

3. THE ANDHRA PRADESH SCHOOL EDUCATION REGULATORY AND MONITORING COMMISSION BILL, 2019.

MR.SPEAKER: I shall now request the Minister for Education to move the motion for taking into consideration the Andhra Pradesh School Education Regulatory and Monitoring Commission Bill, 2019.

DR. AUDIMULAPU SURESH (MINISTER FOR EDUCATION): Sir, I beg to move:

"That the Andhra Pradesh School Education Regulatory and Monitoring Commission Bill, 2019 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, discussion on consideration of the Bill.

డా. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి (DR.CHEVIREDDY BHASKAR REDDY): అధ్యక్షా, సుమారు అయిదు సంవత్సరాలుగా శాసనసభ్యుడిగా ఉన్నప్పటికీ గత శాసనసభలో, కారణాలను చెప్పలేను గానీ ఒక బిల్లు పైన గానీ ఒక డిమాండ్ పైన గానీ చివరికి నేను ప్రశ్న వేస్తే నా ప్రశ్న పైన కూడా మాట్లాడే అవకాశం ఇవ్వకుండా అయిదు సంవత్సరాలు ఆ పదవిని పూర్తి చేయించిన ఘనత గత స్పీకర్‌గారికే దక్కింది. నేను వేసిన ప్రశ్నపై కూడా నాకు అవకాశం ఇవ్వకుండా నా తర్వాత సభ్యుడికి అవకాశం ఇచ్చేవారు. మొదటిసారిగా ఒక బిల్లుపైన, అది కూడా ఎడ్యుకేషన్‌కి సంబంధించిన బిల్లు పైన మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మా నాయకుడు జగనన్నకు మనస్ఫూర్తిగా తమరి ద్వారా ధన్యవాదాలను తెలియజేసుకుంటున్నాను. ఈరోజు విద్యావ్యవస్థలో సంస్కరణలను తీసుకురావాలని, సంపూర్ణ అక్షరాస్యతను అందించాలని, విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులను తీసుకురావాలని ఈ మంచి బిల్లును తీసుకురావడం జరిగింది. One child one teacher one book and one pen can change the World అని నోబుల్ అవార్డు గ్రహీత Yousufzai చెప్పారు. ఈ రోజు Einstein చెప్పిన ఒక మాట గుర్తుకొస్తోంది. అందరూ నన్ను చూసినప్పుడు మాస్‌గా కనబడతాను, కానీ నేను కూడా ఎమ్ఏ, బిఈడి, పీహెచ్‌డీ చదువుకుని వచ్చిన వ్యక్తిని. Education is not learning the facts, it is training the mind to think అని Einstein చెప్పినట్లు ఈరోజు మనం దృష్టిలో ఉంచుకున్నప్పుడు, మనిషి పుట్టిన తర్వాత మొట్టమొదట బాహ్య ప్రపంచంలోకి అడుగు పెట్టేది బడిలోకి. భావితరాలు ఎలా ఉండాలి ఎలా మెలగాలని నేర్పే ఆధునిక దేవాలయమే విద్యాలయం. 72 సంవత్సరాల స్వతంత్ర్య భారతదేశంలో విద్యా వ్యవస్థను చూసినప్పుడు, మన రాష్ట్రంలో విద్యావ్యవస్థ పడిలేస్తూనే ఉంది. కొందరు ప్రోత్సహిస్తుంటే కొందరు తూట్లు పొడుస్తున్నారు. సమూలమైన మార్పులను విద్యావ్యవస్థలో తీసుకురావాలని, సంపూర్ణ అక్షరాస్యతను అందించాలన్నప్పుడు, విద్య వినాశనానికి కారకులు ఎవరు? కారణాలేమిటనే అంశం మీద కూడా పోస్ట్‌మర్టం జరగాలి. అలాంటి పోస్ట్‌మార్టం జరిగినప్పుడే విద్యావ్యవస్థ ప్రక్షాళనకు నాంది పలుకుతుంది. ఒక్కసారి గత ప్రభుత్వంలో జరిగిన పరిణామాలను మనం చూసినప్పుడు, నేను వారిని క్రిటిసైజ్ చేయదల్చుకోవడం లేదు గానీ కేవలం వాస్తవాలను మాత్రమే సభ దృష్టికి తీసుకొస్తాను. విద్యావ్యవస్థలో పతనాలకు కారణాలేమిటని గత ప్రభుత్వం

విషయంలో మనం ఆలోచించినప్పుడు, గత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారిని ఈ రోజు మనం గుర్తు చేసుకోవాలి. **One single stroke of signature** తో నాలుగు వేల స్కూళ్లను మూత వేయడం జరిగింది. కానీ ఎప్పుడైతే పల్లెల్లో ప్రాథమిక విద్య అందుబాటులో ఉంటుందో సంపూర్ణ అక్షరాస్యత సాధ్యమవుతుంది. కానీ ఒక్కసారిగా నాలుగు వేల స్కూళ్లు ఎప్పుడైతే మూతపడ్డాయో, చాలా పల్లెల్లో ప్రాథమిక విద్యకు పిల్లలు దూరంగా ఉండిపోయే పరిస్థితి ఏర్పడింది. ప్రక్క పల్లెలకు పోయి చదువుకోవాలని ఆ పిల్లలు ఆలోచన చేసినప్పుడు రవాణా సౌకర్యానికి కూడా రామ్‌రామ్ పలకడం జరిగింది. ఎప్పుడైతే వాటికి కూడా మంగళం పాడారో స్కూళ్లు మూతపడ్డాయి. ట్రాన్స్‌పోర్ట్ ఫెసిలిటీని బ్యాన్ చేయడం కూడా జరిగింది. ఈ పరిస్థితుల్లో పిల్లలు స్కూళ్లకు వెళ్లే పరిస్థితి లేక ఇబ్బందులు పడ్డారు.

సా.4.00

కొద్దో, గొప్పో డబ్బున్న వాళ్లు ప్రైవేట్ స్కూల్స్‌కు వెళ్లారు, డబ్బు లేనటువంటి వాళ్లు ఉపాధి కూలీలుగా మిగిలిపోయారు. పల్లెల్లో ఎప్పుడైతే ఆ పరిస్థితి వచ్చిందో, విపరీతమైన డ్రాపౌట్స్ మిగిలారు. ఈ సందర్భంలో నేను ఒకటి గుర్తుచేస్తున్నాను. ఈ డ్రాపౌట్స్ అన్న పదాన్నే ఈ రాష్ట్రంలో పూర్తిగా లేకుండా చేస్తాను అని మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు కంకణం కట్టుకున్నారు. అయితే, ముఖ్యమంత్రి గారికి కూడా మీ ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్రంలో డ్రాపౌట్ లేకుండా చేస్తానని ఏదైతే మన ముఖ్యమంత్రి గారు కంకణం కట్టుకున్నారో, ముందుగా ఇదే అసెంబ్లీలో డ్రాపౌట్‌గా ఉన్న వ్యక్తిని ముందుగా చదువు పూర్తిచేయించాల్సి ఉంది. చాలా అవసరం. కారణమేమిటంటే, ఇక్కడే ప్రతిపక్షనాయకుడు, చంద్రబాబు నాయుడు గారున్నారు. చంద్రబాబు నాయుడు గారు కూడా డ్రాపౌట్ క్రిందకే వస్తారు. నిండు అసెంబ్లీలో నేను చెబుతున్నాను. కారణమేమిటంటే, చంద్రబాబు నాయుడు గారు, నేను మేమిద్దరం కూడా ఒకే నియోజకవర్గంలో పుట్టాం, ప్రక్క ప్రక్క గ్రామాల్లో పుట్టాం, తను చదివినటువంటి ఒక ఇరవై సంవత్సరాల గ్యాప్‌తో తను చదివిన ఎస్వీ జూనియర్ కాలేజీలోనే నేను జూనియర్ ఇంటర్మీడియట్ చదివాను. అదే ఆర్ట్స్ కాలేజిలో నేను డిగ్రీ చేశాను. అతను చదివిన యూనివర్సిటీలోనే నేనూ ఎం.ఎ. పి.జి. పూర్తిచేశాను. అయితే, అతను పి.హెచ్‌డి.లో జాయిన్ అయినాడు. 40 సంవత్సరాల ముందు పి.హెచ్‌డిలో జాయిన్ అయి, ఇప్పటికీ పి.హెచ్‌డి అతడు చేస్తూనే ఉన్నాడు. ఆర్థిక శాస్త్రంలో పి.హెచ్‌డిలో చేరాడు, నేటికీ చేస్తూనే ఉన్నాడు. 40 సంవత్సరాల నుంచి ఇప్పటికి కూడా పి.హెచ్‌డి డిగ్రీని వారు పూర్తిచేయలేదు. అంటే, అతను కూడా డ్రాపౌట్ క్రిందకే వస్తాడు. ముందు తన కోర్సును పూర్తి చేయాల్సిందిగా కోరుతున్నాను. అదే యూనివర్సిటీలో ఇక్కడున్న పెద్దలు, రామచంద్రారెడ్డి గారు పి.హెచ్‌డిలో చేరారు. తను పూర్తి చేశారు, నేను పి.హెచ్‌డి చేశాను.

శ్రీ గద్దె రామ్మోహన్(**SRI GADDE RAMAMOHAN RAO**)(విజయవాడ తూర్పు): ఏంటి అధ్యక్షా, విద్యకు సంబంధించి మాట్లాడమని చెప్పండి.

డా. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి(DR.CHEVIREDDY BHASKAR REDDY): అధ్యక్షా, ఇది విద్యకు సంబంధించినదే. నేను పి.హెచ్‌డిలో జాయిన్ అయినాను. మూడేళ్లలో పి.హెచ్‌డి చేసి బయటకు వచ్చాను. కానీ, 40 సంవత్సరాల పాటు సుదీర్ఘ అనుభవం ఉన్న వ్యక్తి, నలభై సంవత్సరాలై ఉండి ఇంకా ఆర్థిక శాస్త్రంలో పరిశోధన చేస్తూనే ఉన్నాడు తప్ప ఇప్పటివరకు కనీసం వైవా కాదు కదా, dissertation ఇంకా ఇంత వరకు సమర్పించలేదు. కాబట్టి, ఇట్లాంటి చేతిలో అధికారం ఉండేది కాబట్టే, 2017-18 సంవత్సరంలో తన పరిపాలన కాలంలో ఒకసారి విద్యా వ్యవస్థ ఎలా ఉండేదో, చూసినప్పుడు ఈ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలు కలిపి 47 వేల స్కూల్స్ ఉండేవి. Un-aided School రాష్ట్ర వ్యాప్తంగా 15 వేల వరకు ఉండేవి. ఈ 47 వేల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు 70 లక్షల మంది చదువుకుంటుంటే, 40 వేల స్కూల్స్‌లో 40 లక్షల మంది విద్యార్థులు చదువుతుంటే, కేవలం 15 వేల సంఖ్యలో ఉన్న ప్రైవేట్ స్కూల్స్ నందు 30 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. దీనికి గల కారణాన్ని ఒకసారి ఆలోచించినప్పుడు, మహానేత, రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఎవరైనా ప్రభుత్వ పాఠశాలను అప్‌గ్రేడ్ చేయాలంటే పూర్తిగా అనుమతించారు. అదే చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలకు సవాలక్ష ఆంక్షలు విధించారు.

శ్రీ గద్దె రామ్మోహన్: (మైకు లేకుండా) రికార్డ్ తీయండి.

డా. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి(DR.CHEVIREDDY BHASKAR REDDY): అదే చెబుతున్నాను. వారు ఎలా పరిపాలన చేశారో కూడా తెలియాలి కదా! 30 లక్షల మంది విద్యార్థులు కేవలం 14,200 ప్రైవేట్ పాఠశాలల్లో ఉంటే, 47 వేల గవర్నమెంట్ స్కూల్స్ నందు 40 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్న పరిస్థితిని ఎందుకు వారి ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చారో చెప్పమనండి. ప్రభుత్వ పాఠశాలలను అప్‌గ్రేడ్ చేయాలంటే, వంద ఆంక్షలు విధించి, ప్రైవేట్ స్కూల్‌కు అనుమతి కావాలంటే మాత్రం లక్ష రూపాయలు అదనంగా ఫీజు క్రింద ప్రభుత్వానికి కడితే అనుమతి ఇస్తాననే పరిస్థితికి తీసుకువచ్చి, విచ్చలవిడిగా ప్రైవేట్ స్కూల్స్‌ను ఊరూరున అందజేసినటువంటి మహానుభావుడు, చంద్రబాబునాయుడుగారు.

అధ్యక్షా, వాళ్లను మీ ద్వారా అడుగుతున్నాను. 2017-18 సంవత్సరంలో ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు ఒకే క్లాస్ ఉండేది. ఒకటి నుంచి ఐదవ క్లాస్ తరగతిలో రాష్ట్ర వ్యాప్తంగా 36 లక్షల మంది జాయిన్ అయితే, ఆరు నుంచి ఎనిమిదవ క్లాస్‌కు వచ్చేసరికి ఆ సంఖ్య 23 లక్షలకు దిగజారింది. అదే విధంగా తొమ్మిది, పదవ క్లాస్‌కు వచ్చేసరికి ఆ సంఖ్య మరింతగా క్షీణించి 13 లక్షలకు మిగిలారు. ఒకటి నుంచి పదవ తరగతికి వెళ్లేటప్పటికి 63 శాతం మంది విద్యార్థులు పాఠశాలకు వెళ్లడం మానేసే పరిస్థితికి తీసుకువచ్చిన వ్యక్తులు వాళ్లు కాదా అని అడుగుతున్నాను. ఇది వాళ్లిచ్చిన రికార్డే. అదే విధంగా Socio Economic Survey చూసినప్పుడు భారతదేశం మొత్తం మీద 72 శాతం అక్షరాస్యత ఉంటే, ఆంధ్ర

రాష్ట్రంలో 67 శాతానికి పడిపోయింది. ఏ పరిస్థితుల్లో ఈ బిల్లు సభ ముందుకు ప్రభుత్వం తీసుకురావల్సి వచ్చిందో మా నాయకుడు తెలియజేస్తున్నాడు.

అధ్యక్షా, Right to Education Act ను పెట్టి, మన ఆర్టికల్ 26 నందు కలిపినా కూడా, Fundamental Right గా ఇచ్చినా కూడా అది అమలుకాని పరిస్థితిని మనం చూశాం. ఇలాంటి పరిస్థితుల్లో ఈ విద్యా వ్యవస్థను బాగుచేయాలని, గొప్ప పథకాన్ని ''అమ్మ ఒడి'' పథకాన్ని ప్రభుత్వం తీసుకురావడం జరిగింది. ఈ పథకం ద్వారా మొత్తం విద్యావ్యవస్థ అంతా సమూలంగా మారిపోతుందని, ప్రక్షాళన అయిపోతుందని, సంపూర్ణ అక్షరాస్యత వస్తుందనే ఆలోచన మా నాయకుడికి లేదు. అమ్మ ఒడి కార్యక్రమంతోపాటు అనేక రకాలైన ప్రోత్సాహకాలు కూడా విద్యావ్యవస్థ పరిధిలోకి తీసుకురావడం జరిగింది.

అధ్యక్షా, ఒకటి, రెండు నిమిషాల్లో నా ప్రసంగాన్ని ముగిస్తాను. ఇప్పటికే కాలాతీతమైంది. ఐదు సంవత్సరాల తరువాత అవకాశం ఇచ్చిన మా నాయకుడికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తీరా సాయంత్రం ఐదు కావస్తుంది, ఇప్పుడు అవకాశం ఇచ్చారు, అయినా సంతోషమే. అమ్మ ఒడి పథకం గురించి మనకంతా తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 80 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ప్రోత్సాహమైతే, దానికి అదనంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలోనూ ఇంగ్లీషు మీడియం తప్పనిసరి చేయడం జరుగుతుంది. తెలుగు భాషను మర్చిపోతున్నారన్న పరిస్థితుల్లో మన ప్రాచీన తెలుగు భాషను పునరుద్ధరించడానికి తెలుగు భాషను తప్పనిసరిగా పాఠశాలల్లో చేస్తున్నారు. నాణ్యతమైన భోజనాన్ని మధ్యాహ్న భోజన పథకం క్రింద అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం విద్యార్థులకు అందించడం జరుగుతోంది. గత ఐదేళ్లలో పెంచని రేటును, మెస్ చార్జీలను పెంచి, నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించడానికి అవసరమైన నిధులను బడ్జెట్‌లో ప్రభుత్వం కేటాయించడం జరిగింది. మనందరికీ గుర్తు ఉంది. మీరు కూడా నియోజకవర్గంలో పరిస్థితి చూసి ఉంటారు. పిల్లలు యూనిఫారం వేసుకుని ప్రభుత్వ పాఠశాలకు వెళ్లాలంటే, ప్రభుత్వం ఇచ్చే యూనిఫారం కన్నా, యూనిఫారంకు అయ్యే కుట్టు కూలే అధికంగా ఉండేది. షూ వేసుకుంటే, సాక్స్ వేసుకునే పరిస్థితి ఉండేది కాదు. కానీ, ఈరోజున విద్యార్థులకిచ్చే బట్టతో పాటు కుట్టు కూలీ, చెప్పులు, షూ, సాక్స్‌లకు కూడా డబ్బులు ఇచ్చే పరిస్థితి మా ప్రభుత్వం తీసుకువస్తుందని మా నాయకుడు తీసుకువస్తాడని చెప్పి నేను గర్వంగా చెబుతున్నాను. వంద శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ మా ప్రభుత్వం అమలు చేస్తోందని మేం గర్వంగా చెబుతున్నాం. 20 నుంచి 25 మంది విద్యార్థులు ఒక తరగతిలో ఉంటే, అక్కడ టీచర్‌ను అపాయింట్ చేసే విషయంలో గానీ, గ్రామ వాలంటీర్ల వ్యవస్థ ద్వారా వాళ్లకు Right to bound గా, వాళ్ల డ్యూటీస్‌లో భాగంగా గ్రామాల్లోని పిల్లలను స్కూల్‌కు తీసుకుపోయే విధంగా గ్రామ వాలంటీర్స్‌కు ఆ బాధ్యతను ప్రభుత్వం అప్పగిస్తోందన్న విషయాన్ని నేను మీద్వారా తెలియజేస్తున్నాను. కాలేజీల్లో, యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్ట్‌లను భర్తీ చేసే విషయంలో, విద్యాసంస్థలు తెరిచిన వారం రోజులలోగా పుస్తకాలు విద్యార్థులకు అందించే విషయంలో, ఇంతకు ముందున్న సిలబస్ ఉపాధికి

అవసరం లేకుండా ఉండే పరిస్థితుల్లోనుంచి ఉపాధికి అవసరం పడేలాగా సిలబస్‌లో మార్పులు చేసే విషయంలో గానీ, 75 శాతం స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామో, అందుకు అవసరమైన శిక్షణ ఇవ్వడానికి స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థను ఏర్పాటుచేసే విషయంలో గానీ, గిరిజన ప్రాంతంలో మెడికల్ కాలేజీ, గిరిజన యూనివర్సిటీని ఏర్పాటుచేసే విషయంలో, ప్రైవేట్ స్కూల్స్‌ను ఈరోజున ఏ విధంగా ఏర్పాటుచేస్తున్నారో, ఫీజు నియంత్రణలో గానీ, పాత పాఠశాలలను ఆధునీకరణ చేసి అధునాతనమైన పాఠశాలను ఏర్పాటుచేసి తద్వారా విద్యార్థులకు విద్యా భోదన అందించే విషయంలో, చివరకు ప్రైవేట్ స్కూల్స్‌లో పనిచేస్తోన్న ఉపాధ్యాయులకు మేలు చేసే విషయంలో ఈ ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో ఉందని మీద్వారా తెలియజేసుకుంటున్నాను. మా నాయకుడి ఆలోచన ఒకటే. భవిష్యత్తు తరాలకు ఏమి ఇచ్చినా, ఇవ్వకపోయినా విద్యను అందించాలి. విద్య అనేది భవిష్యత్తు తరాలకు పెద్ద శక్తిగా తయారు అవుతుంది. విద్య ఉంటే ప్రపంచంలో ఎక్కడైనా బతకగలరు, నాణ్యమైన విద్యను అందించాలి, అది అందరికీ అందుబాటులోకి తీసుకురావాలి, విద్య ద్వారా సమూలమైన మార్పులు సమాజంలో జరగాలి, భావి భారత పౌరులుగా ఈ రాష్ట్రం నుంచి దేశానికి, ప్రపంచానికి మంచి విద్యార్థులను అందించాలి, మంచి పౌరులను అందించాలనే ఒక సదుద్దేశంతో, ఒక సంకల్పంతో ముందుకు నడుస్తూ, పాఠశాల విద్యకు సంబంధించిన ఒక మంచి బిల్లును ప్రవేశపెట్టినటువంటి మా నాయకుడు జగనన్నను ఆశీర్వదించవల్సిందిగా ఈ రాష్ట్రంలో ఉన్న మొత్తం విద్యార్థుల తల్లిదండ్రులను మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు, మా నాయకుడికి నేను శిరస్సు వంచి నమస్కరిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కొలుసు పార్థసారథి(SRI KOLUSU PARTHASARATHI)(పెనమలూరు): అధ్యక్షా, 15 వ శాసనసభలో ఈ బడ్జెట్ సమావేశాలకు ఒక ప్రత్యేకత సంతరించుకుంది. చరిత్రలో నాకు తెలిసి ఏ సమావేశాల్లో కూడా పూర్తిగా సంస్కరించే ఇన్ని బిల్లులను ప్రవేశపెట్టిన దాఖలాలైతే లేవు. ఏ విధంగానైతే ఈ సమావేశాలు చిరస్థాయిగా గుర్తు ఉండిపోతాయో, జగన్మోహన్ రెడ్డి గారు కూడా ఒక రిఫార్మర్‌గా, ఊకదంపుడు ఉపన్యాసాలు, ఊకదంపుడు పరిపాలన అనేది కాకుండా రిఫార్మ్స్, వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకురావాలి, వ్యవస్థలో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలి అనే ఒక ఆలోచన కల్గిన నాయకత్వాన్ని చరిత్రలో వారు గుర్తు ఉండిపోతారని నేను మనవి చేస్తున్నాను. ఎందుకంటే, జగన్మోహన్ రెడ్డి గారు ఈ సమావేశాల్లో ప్రతి దాంట్లో బలహీనవర్గాలకు, దళితులకు, మహిళలకు, అదే విధంగా కాంట్రాక్ట్ పనులకు, అన్నీ కూడా పారదర్శకంగా వ్యవస్థ ఉండాలి అనే దానికోసమే ఇటువంటి బిల్లులను సభ ముందు పెట్టారనేది మనమందరం కూడా చూస్తున్నాం. ఈరోజు ఆశ్చర్యంగా ఉంది. ఎందుకంటే, తెలుగుదేశం పార్టీకి సంబంధించిన గౌరవ ప్రతిపక్ష సభ్యుడు పయ్యావుల కేశవ్ గారు ఈ బిల్లును ఆహ్వానిస్తున్నాం, మేం సపోర్ట్ చేస్తాం అని చెప్పారు. సారీ, ఇందాక రెవెన్యూ శాఖకు సంబంధించి గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టినటువంటి బిల్లును ప్రతిపక్ష పార్టీ సభ్యుడు, పయ్యావుల కేశవ్ గారు సపోర్ట్ చేస్తామని అన్నందుకు చాలా ఆశ్చర్యంగా ఉంది. ఇది

బహుశా వాళ్ల నాయకుడు చంద్రబాబు నాయుడు గారు ఈరోజున అసెంబ్లీలో లేకపోవడం మూలంగా వారు మనసు విప్పి మాట్లాడారేమోనని అనిపిస్తోంది. (సభలో నవ్వులు) ఎందుకంటే, ఇంతకు ముందు బిల్లులు కూడా అటువంటివే. ఎందుకంటే, ఇక్కడేమో కరెక్టుగా ప్రభుత్వం బిల్లులు సభ ముందుకు తీసుకువచ్చి, చర్చ జరిగే సమయానికి ప్రతిపక్షం ఏదో ఒక విషయాన్ని తీసుకుని గొడవ పెట్టుకోవడం, బయటకు వెళ్లిపోవడం, తీరా బయటకు వెళ్లిపోయిన తర్వాత సంబంధం లేని సమస్యల మీద, విషయాల మీద, ఈ బిల్లులకు సంబంధించి ఏ విధంగా కూడా మాట్లాడకుండా, వేరే అంశాలైన ఇసుక మీద, ఇంకేదో అంశం పైన సాక్షాత్తు మాజీ ముఖ్యమంత్రి గారు మాట్లాడటం అసలు ఆయన స్థాయి ఏమిటో ఒకసారి ఆలోచిస్తే అర్థమవుతుంది.

సా.4.10

వీరు బయటకు వెళ్లి ఏ విధంగా దుష్ప్రచారం చేస్తున్నారో అర్థం చేసుకోవాల్సి ఉంది. జూపూడి ప్రభాకర్ గారు టీవీ డిబేట్‌ను ఇటీవల చూశాను. మనం ప్రతి విషయాన్ని జుడీషియరీకి అప్పగిస్తున్నాం.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ వి.జోగేశ్వరరావు తమ స్థానంలో కూర్చొని సబ్జెక్టు రండి సార్ అన్నారు)

వస్తున్నాను సార్, ఇది కూడా జుడీషియరీ బిల్లునే..

మిస్టర్ స్పీకర్ : ఆయనను మాట్లాడనివ్వండి..

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ వి.జోగేశ్వరరావు తమ స్థానంలో కూర్చొని సమయం చూడండి సార్ అన్నారు.)

మిస్టర్ స్పీకర్ : తెల్లవారు జామువరకు కండక్ట్ చేసిన రోజులు కూడా ఉన్నాయి.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ వి.జోగేశ్వరరావు తమ స్థానంలో కూర్చొని తెలుగుదేశం హయాంలో తెల్లవారు జాముదాకనే అన్నారు.)

శ్రీ కొలుసు పార్థసారథి(**SRI KOLUSU PARTHASARATHI**): : జూపూడి ప్రభాకర్ గారు జుడీషియరీ గురించి మాట్లాడుతారు. వారు జుడీషియరీకి అప్పగిస్తున్నారు. అసలు ఈ దేశంలో కోర్టులు వెలువరించే జడ్జిమెంట్‌లుపై ఎంత మందికి నమ్మకం ఉంది అని ఒక గొప్ప ప్రశ్నను లేవదీశారు. తెలుగుదేశం పార్టీకి రాజ్యాంగ వ్యవస్థ మీద నమ్మకం లేదని అర్థమైనది. వ్యవస్థల మీద, శాసనసభల మీద నమ్మకం లేదు. ఆఖరుకు నిన్న జుడీషియరీ మీద కూడా మాకు నమ్మకం లేదు జుడీషియరీకి ఈ పనులు అప్పగిస్తే పారదర్శకత వస్తుందా అని ప్రశ్నిస్తున్నారు అంటే తెలుగుదేశం పార్టీ ఎట్లా దిగజారి పోయిందో ఒకసారి మనందరం అర్థం చేసుకోవాలి. అసలు వారికి జుడీషియరీపై నమ్మకం ఉందో లేదో అన్నది వారి పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు గారు స్పష్టం చేయవలసిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను. ఈ రోజు జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో The Andhra Pradesh School

Education Regulatory and Monitoring Commission Bill, 2019 ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బిల్లు చాలా అవసరం. ఎందుకంటే విద్యను ఉచితంగా విద్యార్థులకు అందించాల్సిన ప్రభుత్వాలు తమకున్న ఇబ్బందుల మూలంగా, వనరుల లేమి వలన దీనిని ప్రైవేటు వ్యవస్థకు అనుకూలంగా అప్పగించడం జరిగింది. తరువాత ప్రజల హక్కులు, చట్టాలు అమలుజరిగే విధంగా చూస్తున్నారా అంటే ఎక్కడా అమలు జరగడం లేదు. ఎవరూ పట్టించుకునే పాపాన పోవడం లేదు. ఆఖరుకు ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యం ప్రభుత్వాలనే మేనేజ్ చేసే స్థితికి వచ్చాయి. ఇక పేదవానికి విద్య ఏవిధంగా లభ్యమవుతుందో మనం ఒకసారి అర్థం చేసుకోవాలి. ఇటువంటి పరిస్థితులో విద్యాశాఖ మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు ఈ బిల్లు తీసుకురావడం ఆహ్వానించదగిన, అభినందించదగిన విషయమే. దీనిలో పదవీ విరమణ చేసిన జడ్జ్ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు విద్యాసంస్థల విషయాలపై మానిటరింగ్ చేస్తూ విద్యారంగాన్ని అదుపు చేసేందుకు ప్రయత్నం చేయడం ఆహ్వానించ తగినదే. ఎందుకంటే Shall ensure the standards of Infrastructure, Admission, Teaching, teach education అన్నారు. శ్రీశ్రీ గారు చెప్పిన విషయం, ఎక్కడో చదివినట్లు.. గుర్తుకు వస్తోంది అధ్యక్షా.

" అగ్గిపుల్ల, సబ్బు బిళ్ల, కుక్క పిల్ల కాదేదీ కవిత కనర్హం.. అని చెప్పి
హీనంగా చూడకోయ్ దేన్నీ.. కవితామయమేనోయ్.. "

అలాగే విద్యాసంస్థలను పొగాకు బ్యారన్‌లో పెడతారు, అపార్ట్‌మెంట్స్‌లో పెడతారు, కోళ్ల ఫారమ్స్‌లో పెడతారు, విద్యార్థులకు ఏమన్నా సౌకర్యవంతంగా చేస్తున్నారా, లేదా అన్నది ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. విద్యా హక్కు చట్టంలో తరగతి గది ఎంత ఉండాలి, విద్యార్థులు-ఉపాధ్యాయుల నిష్పత్తి ఎంత ఉండాలో స్పష్టంగా చెప్పినా కూడా కనీసం ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకున్న పాపాన కూడా పోలేదు. ఆఖరుకు చెట్ల కింద, పూరి గుడిసెలలో కూడా తరగతులు నిర్వహించే పరిస్థితికి దిగజారుతున్నా అధికారులు చూస్తూనే ఉన్నారు తప్ప ఎక్కడా కూడా సరిదిద్దే ప్రయత్నం చేయడం లేదు. విద్యా హక్కు చట్టంలో విద్యాసంస్థలకు ఎటువంటి మౌలిక సదుపాయాలు ఉండాలి, లేని యెడల ఈ చట్టం అమలులోకి వచ్చిన తరువాత మూడు సంవత్సరాలులోగా మౌలిక సదుపాయాలు కల్పిస్తూ మార్పు చెందనట్లైతే ఆ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయమని చట్టంలో స్పష్టంగా చెప్పబడింది. కానీ దానిని గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. కానీ ఈ రోజున విద్యాసంస్థల్లోని మౌలిక సదుపాయాలు, విద్యార్థి-ఉపాధ్యాయుల నిష్పత్తిని గురించి మానిటర్ చేసేందుకు కమిటీ ఏర్పాటుతో ఒక చక్కని అవకాశం కల్పించింది ఈ బిల్లు. అధ్యక్షా, చట్టంలో ప్రతి 20మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు, హైస్కూల్స్‌లో ప్రతి 35మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండాలని స్పష్టం చేయబడింది.

అయినప్పటికీ ఎక్కడా దీనిని అనుసరించే పరిస్థితి కనిపించడం లేదు. వీటన్నింటినీ మానిటర్ చేసేందుకు చక్కని అవకాశం ఈ బిల్లు ద్వారా లభిస్తుంది కాబట్టి విద్యార్థులకు మెరుగైన విద్య లభించగలదనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ సమాజాన్ని పట్టి పీడిస్తున్న సమస్య ఏమంటే ప్రైవేట్ విద్యా సంస్థల్లోని ఫీజులు. వీటిపై అనేక ప్రభుత్వ ఉత్తర్వులు, చట్టాలు ఉన్నప్పటికీ అందులోని లొసుగులను ఆసరాగా చేసుకుని ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు కోర్టుల ద్వారా అమలుకాకుండా చూస్తున్నాయి.

విద్యాహక్కు చట్టంలో చాలా స్పష్టంగా చెప్పబడినప్పటికీ ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్నారు. ఒకసారి ఫీజుల గురించి చూసినట్లైతే 2010లోనే రాజశేఖరరెడ్డి గారి డీఎఫ్ఆర్‌సీ అని ఫీజు రెగ్యులేషన్ కమిటీ వేశారు. ఆ కమిటీ సిఫార్సులపై కూడా కోర్టుకు వెళ్లి స్టే తీసుకువచ్చి పాత ఫీజులనే కొనసాగిస్తున్నారు తప్ప ప్రతి సంవత్సరం ఫీజులు పెంచుతూ పోతున్నారు తప్ప ఎక్కడా అదుపు చేయలేదు. గతంలో జీఓ నం.1ను విద్యాశాఖ జారీ చేసింది. అందులో ఏ విధంగా ఫీజు నిర్ణయించాలి, ఎవరు ఫీజు నిర్ణయించే అవకాశం ఉందనేది స్పష్టంగా చెప్పారు. స్కూల్ యాజమాన్యం, కరెస్పాండెంట్, హెడ్‌మాస్టర్, టీచర్, ప్రెసిడెంట్ ఆఫ్ ది పేరెంట్ టీచర్స్ అసోసియేషన్, ఎడ్యుకేటెడ్ మదర్ ఆరుగురి సభ్యులతో కమిటీ ఏర్పాటై గవర్నింగ్ బాడీ ద్వారా ఫీజులను నియంత్రించాల్సి ఉండగా ఎక్కడా అమలు జరగడం లేదు. ప్రతి సంవత్సరం ఫీజులు పెంచుకుంటూ పోతున్నారు. ఫీజు నిర్ణయించడానికి, వసూలు కాబడిన ఫీజును కూడా ఏ విధంగా వెచ్చించాల్సి ఉందో ఈ ప్రభుత్వ ఉత్తర్వుల్లో స్పష్టం చేయబడింది. అందులో 50 శాతం ఉపాధ్యాయుల జీతాలు, 15 శాతం ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యుటీ, 15శాతం స్కూల్ అభివృద్ధి కార్యక్రమాలకు, 15 శాతం స్కూల్ నిర్వహణకు వెచ్చించాలి చివరకు 5శాతం యాజమాన్యానికి మిగలాల్సి ఉంది. ఎటువంటి సందర్భములోనూ దీనిని వైలేట్ కాకుండా చూడాల్సి ఉండగా దానిపై కూడా కోర్టుకు వెళ్లి విద్యా సంస్థలు ఏ విధంగా ఫీజులు వసూలు చేస్తున్నారో మనం అర్థం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాను దీనిపై ఆడిట్ రిపోర్టును కూడా సమర్పించాల్సి ఉండగా ఎవరూ పట్టించుకోవడం లేదు. తుదకు విద్యా శాఖ అధికారులు కూడా పరిశీలనకు వెళ్లి ఎంత ఫీజు వసూలు చేస్తున్నారు ఎంత ఖర్చుపెడుతున్నారు అని పర్యవేక్షణ లేదు. ఎవరూ ఒక ఆడిట్ రిపోర్టును కూడా సబ్మిట్ చేస్తున్న పరిస్థితులు లేవు. అదేవిధంగా ఉపాధ్యాయుల జీతాల చెల్లింపులు బ్యాంకు ఖాతాల ద్వారానే జరగాలని ప్రభుత్వ ఉత్తర్వులు స్పష్టం చేస్తున్నప్పటికీ అది కూడా అమలు చేసే పరిస్థితి లేదు. ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు అధికంగా ఫీజుల వసూలు చేస్తూ జలగల తరహాలో రక్తం లాగేస్తున్నారు. అటువంటి పరిస్థితుల్లో ఈ బిల్లు ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని నేను భావిస్తున్నాను. ఇంతకన్నా ఘోరం ఏమంటే ప్రజలకు నష్టం జరుగుతున్నప్పుడు ఆ నష్టాన్ని భర్తీ చేయడానికి లేదా నష్టం జరగకుండా చూడటానికి ఏ ప్రభుత్వం అయినా ప్రయత్నం చేయాలి. కాని ఎంతటి దౌర్భాగ్యం అంటే గత ప్రభుత్వం నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. ఆ రిపోర్టు రాలేదు, అదృష్టం.

సా.4.20

ప్రైవేటు స్కూల్స్‌కు **self financing schools** అని ఒక హోదా ఇచ్చేసి వాళ్లు ఇష్టమొచ్చినట్లు ఫీజును నిర్ణయించుకోవచ్చు అనే విధంగా నిపుణుల కమిటీతో ఒక నివేదికను తీసుకురావడానికి ప్రయత్నం చేసిన దౌర్భాగ్యం గత ప్రభుత్వంలో ఉండేది.

(అధికార పార్టీ సభ్యులు షేమ్ అని అన్నారు)

ఎంత ఘోరం అంటే, రక్షించాల్సిన ప్రభుత్వమే భక్షిస్తూ ఉంటే ఇక దీనిని ఎవరికి చెప్పుకోవాలి. ఇటువంటి పరిస్థితిలో ఈ బిల్లు చాలా ఉపయోగకరంగా ఉంటుందని మనవి చేస్తున్నాను.

తర్వాత 2013లో "రైట్ టు ఎడ్యుకేషన్" అమలులోకి వచ్చింది. దాంట్లో అన్నిటికంటే కూడా ఒక గొప్ప క్లాజ్ ఏంటంటే కార్పోరేట్ స్కూల్స్ అన్నింటిలో కూడా ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న బలహీనవర్గాల విద్యార్థులకు 25శాతం రిజర్వేషన్ కల్పించాలి. కానీ దౌర్భాగ్యం ఏంటంటే, గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల పరిపాలనలో ప్రైవేటు యాజమాన్యాలను విచ్చలవిడిగా దోచుకోడానికి అనుమతిచ్చింది. పార్లమెంట్‌లో "రైట్ టు ఎడ్యుకేషన్" చట్టం ఆమోదం పొందిన తర్వాత చట్టంలో పొందుపరచబడిన 25శాతం రిజర్వేషన్ గురించి మాత్రం ఎక్కడా కూడా పట్టించుకోకపోవడం ఎంత దౌర్భాగ్యమో ఒకసారి ఆలోచించండి. దీనిమూలంగా ఇన్ని రోజులు దాదాపు 70లక్షల మంది అంటే సంవత్సరానికి నాకు తెలిసి ఐదు లక్షల మంది అయినా ఒకటవ తరగతిలో చేరుతూ ఉంటారు. అంటే 25శాతం. అంటే దాదాపు 1,25,000 మంది బలహీనవర్గాలకు చెందినవాళ్లు ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొన్న వాళ్లకి సీట్లు పోయాయి. అంటే ఐదు సంవత్సరాల్లో దాదాపు 6,25,000మంది దళితులు, బలహీనవర్గాల వర్గాలకు చెందిన విద్యార్థులు కార్పోరేట్ విద్యను కోల్పోయారు, దానికి బాధ్యులు తెలుగుదేశం పార్టీ అని చెప్పి ఈ సందర్భంగా నేను స్పష్టంగా చెప్పగలను.

అదేవిధంగా ఈరోజు ఫీజును రెగ్యులేట్ చేయటమే కాకుండా ఇక్కడ ఒకటి గుర్తు చేసుకోవాలి. ఎంత చేసినా కూడా, మనం ఫ్రీగా ఎడ్యుకేషన్ ఇచ్చినా కూడా పేద కుటుంబాలు చాలా ఆర్థికంగా క్రుంగిపోతున్న పరిస్థితుల్ని మనం చూస్తున్నాము. ఆఖరికి కూలి నాలి చేసుకునే తల్లిదండ్రులు కూడా కొన్ని వేలాది రూపాయలు తమ పిల్లల విద్యకు ఖర్చుపెట్టే పరిస్థితి ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకుని జగన్మోహన్‌రెడ్డిగారు అమ్మ ఒడి పథకాన్ని ప్రవేశపెట్టిన విషయం కూడా మనందరికీ తెలిసిందే. ఈ అమ్మ ఒడి పథకం మూలంగా పేదవర్గాలకు విద్యను అందించడం చాలా సులభం అవుతుందని మీకు మనవి చేస్తున్నాను. అంతేగాకుండా ఇంకో గొప్ప విషయం ఏమంటే, నేను ఇన్ని సంవత్సరాలు రాజకీయాల్లో ఉన్నాను. ఎవరు ఫోన్ చేసినా చైతన్య స్కూల్లో సీటు ఇప్పించండీ, నారాయణ స్కూల్లో సీటు ఇప్పించండీ అని చెప్పి ఫోన్ చేశారు గానీ, మొట్టమొదటసారి నా 15 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఒకతను ఫోన్ చేసి సార్, నాకు మొగల్రాజపురంలో ప్రభుత్వ పాఠశాలలో సీటు ఇప్పించమని అడిగారు.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

కొంచెం సేపు నేను ఏమి వింటున్నానో నాకు అర్థంకాలేదు. వెంటనే ఏ స్కూల్లో కావాలని అడిగితే ఏదో పేరు చెప్పాడు. ఆ స్కూల్ పేరు చాలా పొడుగ్గా ఉంది మెమోరియల్ స్కూల్ అని అంటే ప్రభుత్వ పాఠశాలలకు మళ్లీ పూర్వ వైభవం వచ్చే పరిస్థితి. గద్దె రామ్మోహన్‌రావుగారి నియోజకవర్గంలోనే ఆ పాఠశాల.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ గద్దె రామ్మోహన్ రావు గారు 2014వరకూ 420మంది విద్యార్థులు ఉన్నారని, 2019కు 1200మంది విద్యార్థులు ఉన్నారని చెప్పారు)

(బెల్)

అవును అధ్యక్షా, మేము అధికారంలోకి వచ్చి ఇంకా 60రోజులు కూడా కాలేదు. వారు చేసిన పాపాల మూలంగా, అదంతా కూడా వీరి పాపమే సార్. వీరి పాపం మూలంగానే ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లను నియమించకుండా, మరుగుదొడ్లను కట్టకుండా, వాళ్లకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడం మూలాన వాళ్లు బయటికి వెళ్లిపోయి ఉండొచ్చు. ఇవాళ వీరు కావాలంటే ఇక్కడ వారి ఎదురుగుండానే గౌరవ శాసనసభ్యులు మాట్లాడుతున్నారు కాబట్టి రేపే వెళ్దాం, ఆ స్కూల్లో సీట్లు కూడా లేవు.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ గద్దె రామ్మోహన్ రావు గారు తన స్థానం నుంచి నిలబడి అభ్యంతరం చెప్పబోయారు)

వారి నియోజకవర్గంలో ఉన్న మొగల్రాజపురం గురించే మాట్లాడుతున్నాను. నేను ఛాలెంజ్ చేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు శ్రీ బియ్యపు మధుసూదన్ రెడ్డి గారు తన స్థానం నుంచి నిలబడి శ్రీకాళహస్తిలో 2000 మంది ఉన్న విద్యార్థులు ఇప్పుడు 62కు వచ్చారని అన్నారు)

మిస్టర్ స్పీకర్ః మధుసూదన్‌రెడ్డిగారూ, కూర్చోండి.

శ్రీ కొలుసు పార్థసారథి(**SRI KOLUSU PARTHASARATHI**): అధ్యక్షా, గద్దె రామ్మోహన్‌రావుగారిని తీసుకెళ్తాము, ఈరోజు సీట్లు లేవు. అంటే ప్రభుత్వ పాఠశాలల పట్ల ఈ ప్రభుత్వం తీసుకున్న చర్యల మూలంగా ఆకర్షితులు అవుతున్నారని చెప్పటానికి నేను ప్రయత్నం చేస్తున్నాను. ఆఖరికి ఆ స్కూల్లో సీట్లు లేవు. కాబట్టి ప్రభుత్వ పాఠశాలలకు కూడా మంచి అవకాశం వస్తుందని చెప్పి నేను భావిస్తున్నాను.

అంతేగాకుండా "రైట్ టు ఎడ్యుకేషన్" లో పొందుపరిచిన వాటన్నిటినీ కూడా అబ్జర్వ్ చేసేందుకు, ఆ చట్టాన్ని పూర్తిగా అమలుచేయడానికి కూడా అవకాశం ఉంటుందని చెప్పి నేను భావిస్తున్నాను.

అంతేగాకుండా టీచర్లకు సంబంధించి కూడా ప్రైవేటు పాఠశాలల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో చాలా నిబంధనలు ఉన్నాయి. వాళ్లకు తప్పనిసరిగా హైస్కూల్స్‌లో అయితే డిఎస్సీ ట్రైనింగ్ అయిన టీచర్లను తీసుకోవలసిన అవసరం ఉంది. కానీ ప్రైవేటు పాఠశాలల్లో ఎవరూ కూడా దీనిని అబ్జర్వ్ చేస్తున్న పరిస్థితులు లేవు. ఈ కమిటీ దానిని కూడా చెక్ చేసేందుకు అవకాశం ఉంది. కాబట్టి విద్యాశాఖ

మంత్రిగారికి నేను చెప్పేదేమంటే, ప్రైవేటు పాఠశాలల్లో టీచర్స్‌ను నియమించేటప్పుడు వాళ్లకు క్వాలిఫికేషన్స్ ఉన్నాయో, లేదో చూసే విధంగా చర్యలు తీసుకోవాలని కూడా నేను మనవి చేస్తున్నాను.

అదేవిధంగా ఇష్టారాజ్యంగా, క్యాంపస్ లేకుండా, గ్రౌండ్స్ లేకుండా చిన్న చిన్న అగ్గిపెట్టెలు లాంటి రూమ్స్‌లో ప్రైవేటు పాఠశాలలన్నీ తరగతులను నిర్వహిస్తున్నాయి. మరి ప్రభుత్వాధికారులందరూ కూడా వీటిమీద కఠిన చర్యలు తీసుకోవాలని కూడా నేను మనవి చేస్తున్నాను.

అదేవిధంగా ప్రైవేటు విద్యా వ్యవస్థలో కొన్ని వేల మంది టీచర్స్, నాన్ టీచింగ్ స్టాఫ్ పనిచేస్తున్నారు. వారందరికీ కూడా వాళ్లు వసూలు చేస్తోన్న ఫీజుల్లో వారికి 50శాతం ఖర్చు పెట్టాలని ఉన్నా కూడా ఖర్చుపెట్టకుండా, వాళ్లకు ఎటువంటి వసతులు లేకుండా ఇబ్బంది పెడుతున్న పరిస్థితి ఉంది. దానిమీద కూడా ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. వారికి సరైన రెమ్యునరేషన్, వారికి కావలసిన వసతులు ఉన్నాయా లేదా అన్నది ఒకసారి చూడాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఈ చక్కని బిల్లుని ప్రవేశపెట్టిన మా ప్రియతమ నాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ, మంత్రిగారిని కూడా అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

డా. ఆదిమూలపు సురేశ్ (DR. AADIMULAPU SURESH)ః అధ్యక్షా, ఈరోజు ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక విద్యను క్రమబద్ధం చేయు, పర్యవేక్షించు కమీషన్ బిల్లు 2019 చర్చకు వస్తున్న సందర్భంగా దీనిని ఒక చారిత్రాత్మక ఘట్టంగా నేను భావిస్తున్నాను. ఎందుకంటే గత వారం రోజులుగా ఆమోదం పొందిన బిల్లులన్నీ సామాజిక విప్లవానికి తెరలేపిన పరిస్థితిని మనం చూశాం. ఈరోజు ప్రవేశపెట్టే బిల్లులు రెండు, (1) ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక విద్యను క్రమబద్ధం చేయు, పర్యవేక్షించు కమీషన్ బిల్లు 2019, (2) ఉన్నత విద్యను క్రమబద్ధం చేయు, పర్యవేక్షించు కమీషను బిల్లు 2019.

ఈ రాష్ట్రంలో అస్తవ్యస్తంగా ఉన్న విద్యావ్యవస్థకు ఒక దిక్సూచి అవుతుందని నేను భావిస్తున్నాను. రాష్ట్రంలో విద్యా సంస్థలను వ్యాపార దృష్టితో కాకుండా సేవా దృక్పథంతో నిర్వహించేలా, సామాన్యులకు సైతం నాణ్యమైన విద్య అందుబాటులో ఉండేలా చూడాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. రాష్ట్రంలో ఉన్న విద్యారంగాన్ని సమూలంగా మార్చే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. మా నాయకుడు సుదీర్ఘమైన పాదయాత్రలో అనేక అర్జీలను, సమస్యలను ముఖ్యంగా తల్లిదండ్రుల దగ్గరనుంచి, విద్యార్థి సంఘాల నుంచి స్వీకరించడం జరిగింది. వాటిలో ప్రధానంగా రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకున్నదేమంటే విద్య వ్యాపారం కాకూడదు, విద్య అంగడిలో సరకుగా మారింది, నాణ్యమైన విద్య అనే ముసుగులో కోట్లాది రూపాయలను దండుకుంటున్న పరిస్థితిని మనం చూశాం. ముఖ్యంగా ఈ కార్పోరేట్ విద్యా సంస్థలు ఒక్కొక్క విద్యా సంస్థల మేనేజ్‌మెంట్లు వందల కొలది బ్రాంచ్‌లు తెరిచి వ్యాపారంగా చేస్తూ వాళ్లు ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా విద్యావ్యవస్థ నడుస్తోన్న పరిస్థితి మనందరికీ తెలుసు.

అధ్యక్షా, ఈరోజు ఈ బిల్లు ముఖ్య ఉద్దేశాల గురించి చెప్పే ముందు, ఈ చట్టం గురించి అందరూ మాట్లాడుతున్నారు. ఈ చట్టానికి ఒక రూపకల్పన జరగడానికి ముఖ్య కారణాలను మనం ఒకసారి చూడాల్సిన అవసరం ఉంది.

సమాజంలో మన పిల్లలు కానివ్వండి, మన బంధువుల పిల్లలు, స్నేహితుల పిల్లలు అనేక సమస్యలకు గురవుతున్న పరిస్థితి మనందరికీ తెలుసు. ఇబ్బడిముబ్బడిగా ఫీజులు వసూలు చేస్తున్న పరిస్థితి, ఈ విద్యాసంస్థలు పెద్ద పెద్ద పేర్లు పెట్టుకుని, **Olympiad Schools, e-techno school, IT coaching schools** అని ఒక ఉన్నత విద్య పేర్లు పెట్టుకుని వేల రూపాయల ఫీజులను వసూలు చేసుకుంటున్న పరిస్థితిల్లో గత ఐదు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం మౌనపాత్ర వహించింది.

సా.4.30

కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల గురించి ఈరోజు ఉదయం ప్రశ్నోత్తరాల సమయంలో ఒక ప్రశ్నకు సమాధానం కూడా ఇచ్చాను. భాష్యం, శ్రీచైతన్య, నారాయణ, ఆదిత్య, రవీంద్రభారతి విజయవాడ, రవీంద్ర భారతి నెల్లూరు, అక్షర, నలందా, ఒక్కొక్క కాలేజీకి ఎన్నో బ్రాంచులు ఉన్నాయి. చైతన్యకు 290 బ్రాంచులు, నారాయణకు 180 బ్రాంచులు ఉన్నాయి. ఏ ఉద్దేశంతో ఈ విద్యా సంస్థల్ని ఏర్పాటుచేస్తున్నారు, వీటికి నాణ్యత ఉందా, వీళ్లు వసూలు చేసే ఫీజులు ఎలా ఉన్నాయని ఒకసారి ఆలోచన చేస్తే చాలా ఘోరమైన వాస్తవాలు బయటికి వస్తాయి.

నర్సరీ, ప్రైమరీ, సెకండరీ స్కూల్స్‌ల్లో ఫీజులు ఎలా ఉన్నాయంటే, నలందా స్కూల్‌లో ఎల్‌కేజీకీ, యూకేజీకీ రూ.63,000 ఫీజులు వసూలుచేస్తుంటే (ఫీ స్ట్రక్చర్ పేపర్‌ను చూపిస్తూ) దీనిని నియంత్రించడానికి ప్రభుత్వ వ్యవస్థ అంటూ ఏమీ లేదా? ప్రైమరీ స్కూళ్లల్లో లక్ష రూపాయలు వసూలు చేస్తుంటే చోద్యం చూస్తున్నారు.

గత ప్రభుత్వాలు ఐదు సంవత్సరాల కాలంలో ఈ పరిస్థితిని మనం ఒకసారి గమనించినట్లైతే చైతన్య, ఢిల్లీ పబ్లిక్ స్కూల్, విశ్వశాంతి విజయవాడ ఫీ స్ట్రక్చర్ పేపర్స్ ఫోటోస్టాట్ కాపీలను మీకు పంపిస్తాను.

స్కూల్స్ ఫీజులను నియంత్రించడానికి ఎవరైనా పూనుకోవాలంటే విద్యార్థి సంఘాలు బయటికి రావాలి, రోడ్లపై ధర్నాలు చేయాలి. అధికారులకు చెబితే చర్యలు తీసుకుంటాం, చేస్తాం, చూస్తాం, రాతపూర్వకంగా ఇవ్వండి, మా దృష్టికి వస్తే మేం చేస్తాం అని చెప్పిన పరిస్థితులు ఉండేవి.

హాస్టల్స్‌ను జైళ్లలాగా నడిపిస్తున్న గత ప్రభుత్వం, జూనియర్ కాలేజీ అటాచ్డ్ హాస్టల్స్‌పై నియంత్రణ ఏమైనా ఉందా అని అధికారులను పిలిచి నేను అడిగితే, ఏమీ లేవని చెప్తున్నారు.

నియంత్రణ లేకుండా కాలేజీ అటాచ్డ్ హాస్టల్స్, ముఖ్యంగా జూనియర్ కాలేజీలు ఏవిధంగా నడుస్తున్నాయి? వీళ్లను నియంత్రించే వ్యవస్థ లేదా, జీవోలు, చట్టాలు ఏమీ లేవా?

అదనంగా ఫీజులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని కంటితుడుపు స్టేట్‌మెంట్లు ఇవ్వడం, (కొన్ని న్యూస్‌పేపర్లలో వచ్చిన న్యూస్ హెడ్డింగ్స్ చదువుతూ) 'అక్షరాల దోపిడి, విద్యా సామగ్రి బలవంతపు విక్రయాలు-పట్టించుకోని విద్యాశాఖాధికార్లు' అని గత ప్రభుత్వాలు చేసిన దుర్మార్గాలకు ఇవన్నీ సజీవ సాక్షాలు.

స్కూల్స్, కాలేజీల భవనాల గురించి (న్యూస్‌పేపర్లలో వచ్చిన న్యూస్ హెడ్డింగ్స్ చదువుతూ) 'కార్పోరేట్ కబంధ హస్తాల్లో విద్యావ్యవస్థ' '***ర్యాంకుల్లో వాళ్లే టాప్', ఇది కమర్షియలైజేషన్, టీవీల్లో లక్షల, కోట్ల రూపాయలతో ప్రకటనలు ఇచ్చి, గంటలు గంటలు నంబర్ వన్, నంబర్ టూ, నంబర్ త్రీ, నంబర్ ఫోర్.. అని మనం చూస్తున్నాం. దీనిని నియంత్రించే వ్యవస్థ ఏమిటి? వాళ్ల ఇష్టమా, కార్పోరేట్ స్కూల్స్‌ను నియంత్రించడానికి, ఏ స్కూల్‌లో తమ పిల్లలను చేర్పించాలి, ఏ స్కూల్ కరెక్ట్‌గా ఉంది, ఏ స్కూల్‌లో గ్రేడింగ్ ఉంది అని తల్లిదండ్రులు నిర్ణయించుకునే వ్యవస్థ లేకుండా పోయింది. 'జైళ్లా, అతిథి గృహాలా', 'చైతన్య, నారాయణ అక్రమాలపై కదలిక', 'అనుమతులు లేని చై..నా.. విద్యాసంస్థలు', అంటే చైతన్య, నారాయణ విద్యాసంస్థలు, 'స్కూళ్లు కాదు, జైళ్లు', 'విద్యార్థులను చేర్పిస్తేనే జీతాలు'.

ప్రైవేటు స్కూల్స్‌లో అధ్యాపకుల స్థితిగతులను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. వాళ్ల ఉద్దేశమంతా ఒకటే, ఐదు సంవత్సరాల కాలంలో చేపట్టిన చట్టాలు ఏమైనా ఉన్నాయంటే ఒక ప్రైవేటు యూనివర్సిటీల చట్టం చేశారు. ఐదు సంవత్సరాల కాలంలో ఒక ప్రైవేటు యూనివర్సిటీ చట్టం తయారుచేసి **Vellore Institute of Technology** కి 200 ఎకరాలు, ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి ఇంకో 200 ఎకరాలు, సబిత అమరావతి యూనివర్సిటీ, అది ఎక్కడుందో తెలియదు, వారికి 80 ఎకరాలు, అమృత యూనివర్సిటీకి 200 ఎకరాలు, అమిటీ యూనివర్సిటీకి, ఇది ఇంకా రాలేదు, రాకముందే 99 ఎకరాలు అలా 1000 ఎకరాలు ఇచ్చారు. ఇన్ని వందల ఎకరాల స్థలాలు ఇస్తున్నాం, మా పిల్లలకు ఏం చేస్తారు, కనీసం వాళ్లకు ఒక బాధ్యత ఏమీ లేదు. ఆ పరిస్థితిని ఒకసారి నేను చూసి పదే పదే అడిగాను. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో మన పిల్లలకు సీట్లు ఇచ్చారా అని అడిగితే ఒక ఐదు శాతం సీట్లకు 120 మంది విద్యార్థులు మూడు సంవత్సరాల కాలంలో చేర్పించారని చెబుతున్నారు. వారి దగ్గర ఎంత ఫీజు వసూలు చేశారో ఇంకా తెలియలేదు.

('డొనేషన్స్ వసూలు చేస్తారు' అని అధికారపక్ష సభ్యులు శ్రీ మల్లాది విష్ణు అన్నారు)

వీఐటీ యూనివర్సిటీలో 78 మందికి, అంటే రెండు శాతం మాత్రమే చేర్చుకున్నారని చెబుతున్నారు. **Right to Education Act** ఒకటుంది, ఈ చట్టం ఏంచెబుతుంది **25 per cent of the**

*** Expunged as ordered by the Chair

seats have to be given to the downtrodden and weaker sections. ఎస్సీలకు, ఎస్టీలకు, బీసీలకు 25 శాతం ఇవ్వాలి. దీనిని అమలు చేయాల్సిన బాధ్యత ఎవరు తీసుకోవాలి.

మా ముఖ్యమంత్రి గారు తన సుదీర్ఘ పాదయాత్రలో ఈ అంశాల్ని గుర్తించారు. వీటికి ఒక పరిష్కారం కనుగొనాలి, కనుగొంటారని రాష్ట్ర ప్రజలందరూ ఎదురుచూస్తున్నారు. నేనొక పేపర్ కటింగ్‌ను చూపిస్తాను. బిల్లు ప్రవేశ పెట్టిన వెంటనే చాలాచోట్ల మేనేజ్‌మెంట్లు స్వచ్ఛందంగా ఫీజులు డిక్లేర్ చేస్తాం, ఈ ఫీజుల వరకు వసూలు చేస్తామని ఒక స్టేజీకి వచ్చారంటే, ఈరోజు ఒక చట్టం చేస్తున్నారు, ఈ చట్టం ద్వారా జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో కచ్చితంగా దానిని అమలు చేస్తారనే భయంతో ఈరోజు విద్యా వ్యాపారానికి ఈ ప్రభుత్వం ముక్కుతాడు వేసిందని ఒక సందేశాన్ని ఈ రాష్ట్ర ప్రజలకు ఈ బిల్లు ద్వారా పంపిస్తున్నట్లు జరిగిందని ఈ సందర్భంగా అందరికీ తెలియజేస్తున్నాను.

ఈ బిల్లులో చాలా స్పష్టంగా అన్ని అంశాలనూ పొందుపరిచి ఈ చట్టాన్ని ఏర్పాటుచేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ చట్టంలోనున్న ప్రతి అంశాన్ని ఏవిధంగా పొందుపరచాలి, ఏవిధంగా తీసుకోవాలి ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ఈ బిల్లు రూపుదిద్దుకోవడం జరిగిందని మీద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

విద్యావ్యవస్థను పూర్తిగా ప్రక్షాళనం చేయాలని, ఈ రంగం కార్పోరేట్‌కు పూర్తిగా దాసోహం అయిన పరిస్థితి గత ప్రభుత్వాలు చేసిన వాటి సంకెళ్ల నుంచి విద్యా వ్యవస్థను విముక్తి చేయాలని ఈరోజు మా నాయకుడు చట్టాన్ని తీసుకురావడం జరిగింది.

గత పాలకులు ఈ విద్యావ్యవస్థపై ఎందుకు శీతకన్ను వేశారంటే, ఈ విద్యా సంస్థల యాజమాన్యాలే పాలకులు అయ్యారు. కాబట్టి పూర్తిగా ప్రభుత్వ కళాశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు కానివ్వండి. అన్నింటినీ నిర్వీర్యం చేసిన పరిస్థితులను మనం చూస్తున్నామని సవినయంగా మనవిచేసుకుంటున్నాను. గత ప్రభుత్వం దృష్టి అంతా ప్రైవేటు యూనివర్సిటీల నుంచి, ప్రాజెక్టుల గురించి, వారి కార్యకర్తలకు డబ్బు దోచిపెట్టే కార్యక్రమాలు ఏవైతే ఉన్నాయో నీరు-చెట్టు వాటికి బడ్జెట్‌లో నిధులు లేకపోయినా, బడ్జెట్‌లోకన్నా ఎక్కువ ఖర్చు పెట్టే ఆలోచన చేశారు.

మా నాయకుడు దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా బడ్జెట్‌లో 15.7 శాతం అంటే 15 శాతం కంటే పైచిలుకు అంటే సుమారు రూ.33,000 కోట్లు విద్యా శాఖకు బడ్జెట్ కేటాయించడం గొప్ప ఆలోచన. మా నాయకుడికి ఒక విజన్ ఉంది. ఒక ఔన్నత్యంతో, ఒక విలువతో ఈరోజు విద్యాశాఖను ముందుకు నడిపించే ఒక ఆలోచనలో ఉన్నారని సగర్వంగా ఈ సభకు తెలియజేస్తున్నాను.

రూ.33,000 కోట్లు విద్యా శాఖకు బడ్జెట్ కేటాయింపులు చేయడమే కాకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏవైతే ఉన్నాయో, ఆ హామీల్లో అమ్మ ఒడి ద్వారా మొదటి అడుగు వేస్తే మలి అడుగు ఈ చట్టం ద్వారా మేము వేశామని సభలోని సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

సా.4.40

చట్ట సభలు గత ప్రభుత్వంలో మలినమైపోయాయి. పార్టీ ఫిరాయింపుల ద్వారా ఫిరాయించిన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇవ్వడం వలన ఈ చట్ట సభల ఔన్నత్యాన్ని తగ్గించారు. గత వారంలో జరిగిన సామాజిక విప్లవం ద్వారా రిజర్వేషన్ బిల్లులు, ఈవారంలో విద్యా విప్లవం ద్వారా ఈ బిల్లులు ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బిల్లు గురించి కచ్చితంగా 175మంది శాసనసభ్యులు తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఈ చట్టాన్ని చాలా పకడ్బందీగా చేశాం. హైకోర్టు చీఫ్ జస్టిస్ సూచించిన రిటైర్డు హైకోర్టు జడ్జి చైర్మన్‌గా 11 మంది సభ్యులతో ఈ కమీషన్‌ను ఏర్పాటుచేయడం జరిగింది. ఈ కమీషన్‌లో సభ్యులుగా చార్టెర్డ్ అకౌంటెంటును, ఐదుగురు academicians from reputed institutes నుండి తీసుకుని ఇందులో పొందుపరచడమైనది. అదేవిధంగా అడ్మినిస్ట్రేటర్స్‌కు కూడా అవకాశం కల్పించడం జరిగింది. ప్రైవేటు సంస్థల నుండి కూడా ఒక రెప్రజంటేటివ్‌ను పెట్టడం జరిగింది. చాలా పకడ్బందీగా వారికి ఐదు సంవత్సరాల కాలపరిమితి ఇస్తూ కమిటీ ఏర్పాటుచేయడం జరుగుతుంది. వీరికి ఇండిపెండెన్స్ ఇస్తూ at the same time, we try to control even any sort of irregularities in this Commission. ఏదైనా ఫిర్యాదు వస్తే వారిని తీసివేయడానికి వెసులుబాటుగా ఈ చట్టంలో మరొక అంశాన్ని కూడా పొందుపరచమైనది.

అధ్యక్షా, ఈ చట్టం వచ్చిన తరవాత రాబోయే రోజుల్లో నిజంగా విద్యాసంస్థల్లో చేర్పించాలంటే, ముఖ్యంగా ప్రైవేటు విద్యాసంస్థల్లో ఏదైనా అవకతవకలు జరిగితే, నాణ్యత లోపిస్తే ఫీజులు ఇబ్బడి ముబ్బడిగా బాదుతూ ఉంటే రోడ్లపైకి, విద్యాసంఘాల దగ్గరకు వేరే ఇతర సంఘాల వద్దకు వెళ్లవలసిన అవసరం లేదు. ఈ కమీషన్ దగ్గరకు వెళ్లితే సమస్య పరిష్కారం అయ్యేలా దీనిని రూపకల్పన చేయడం జరుగుతోంది. ప్రతి అంశాన్ని ఈ కమీషన్ పరిధిలో independent Accreditation Agency ని కూడా ఏర్పాటుచేయడం జరుగుతుంది. Independent Accreditation Agency ద్వారా స్కూల్స్‌లో గ్రేడింగ్ ఇవ్వడం జరుగుతుంది. 70లక్షల మంది విద్యార్థులు, అలాగే ఏడెనిమిది లక్షల మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు, 2,80,000మంది టీచర్లు, 40,000మంది ఇంటర్మీడియట్ అధ్యాపకులు అందరూ ఈ బిల్లు కోసం, ఈ చట్టం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ చట్టం ద్వారా గ్రేడింగ్ ఇవ్వడమే కాదు స్కూల్స్‌లో టీచర్-స్టూడెంట్ రేషియో, మౌలిక వసతులు, బోధనా పద్ధతులు, అడ్మిషన్లు అన్నింటినీ పర్యవేక్షించి నియంత్రించే అధికారాల్ని ఈ కమీషన్‌కు ఇవ్వడం జరిగిందని తమరి ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, ఏదైనా తప్పు జరిగితే జాయింట్ కలెక్టర్, డీఈవో, ఎంఈవోలను అడిగి ఒక కమీషన్‌ను ఏర్పాటుచేస్తే ఇంతవరకూ అది తూతూ మంత్రంగా ఇచ్చిన రిపోర్టును నీరు కార్చి ప్రైవేటు విద్యాసంస్థల్లో అక్రమాల్ని కప్పిపుచ్చే ప్రయత్నాలు జరిగాయి. ఈ చట్టం ద్వారా ఆవిధంగా జరగడానికి అవకాశం లేదు. ఈ చట్టం ద్వారా ఏ ఫిర్యాదు అయినా వ్రాతపూర్వకంగా గానీ, పర్సనల్‌గా గానీ వెళ్లి చెప్పినా దానిని స్వీకరించి, విచారణ జరిపించే అధికారాన్ని కూడా ఈ కమీషన్‌కు ఇవ్వడం జరిగిందని మీకు తెలియజేస్తున్నాను. మొదటిగా తప్పు జరిగితే కచ్చితంగా వారికి అవకాశం ఇవ్వడం జరుగుతుంది. తెలిసీ తెలియక విద్యాసంస్థలలో ఏదైనా పొరపాటు చేస్తే ఒక అవకాశం ఇచ్చే విధంగా, రెండవ తప్పుకు కచ్చితంగా పెనాల్టీ విధించేటట్లు ఈ కమీషన్‌కు అధికారాలు ఇవ్వడం జరిగింది.

అధ్యక్షా, నారాయణ కాలేజీలో విద్యార్థినీ, విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటే అధికారులు వెళ్లి తనిఖీ చేశారు. గత పాలకులు వేసే పెనాల్టీలు కాదు. కొన్ని సంస్థల నుండి రావాల్సిన బకాయిలు ఇంకా చాలా ఉన్నాయి. లక్ష , రెండు లక్షల రూపాయలు పెనాల్టీ వేశాం. ఆ కేసు ముగిసింది. ఎవరు రియలైజ్ చేశారు? ఈరోజు ఈ చట్టం ద్వారా పెనాల్టీలు వేసినా, ఏదైనా అక్రమాలు చేసినా, ఆర్థికంగా జరిమానా విధించినా సంస్థకు సంబంధించిన కార్పస్ ఫండ్, వారి భూములను సీజ్ చేసే అధికారాన్ని ఈ చట్టం ద్వారా కమీషన్‌కు ఇవ్వడం జరిగిందని కూడా తెలియజేసుకుంటున్నాను. వారు హద్దుమీరితే, వారు లొంగకపోతే, విచ్చలవిడిగా విద్యా వ్యాపారాన్ని ముందుకు తీసుకుపోతుంటే అలాంటి స్కూల్స్‌ను, అలాంటి విద్యాసంస్థలను మూసివేసే అధికారాన్ని కూడా ఈ కమీషన్‌కు ఇవ్వడం జరిగిందని తమరి ద్వారా ఈ సభకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే విద్యాశాఖలో ఇంతవరకూ ఇలాంటి చట్టాలు లేవు. అన్నీ జీ.ఓల మీదనే నడిపించారు. జీ.ఓ.నెం.1, It's like mother of all G.Os. అంటే ప్రైవేట్ కాలేజీలకు, ప్రైవేట్ స్కూల్స్‌కు పర్మిషన్లు ఇవ్వాలంటే ఆ జీ.ఓను రిఫర్ చేస్తారు. జీ.ఓ.నెం. 42 మౌలికసదుపాయాల కల్పనకు, జీ.ఓ.నెం.44 ఫీజు నియంత్రణకు అమలుచేస్తారు. కానీ ఆ జీ.ఓలు ఎందుకు అమలుకావడంలేదు. అంటే వాటి మీద స్టే ఉంది. 10సంవత్సరాల క్రితం నుండి అంటే 2010 నుండి స్టే ఉంటే దానిని ఇంకా వెకేట్ చేయలేదు. ఎందుకంటే వారికి for their convenience.

అధ్యక్షా, ఈరోజు ఈ చట్టం ద్వారా రాష్ట్రంలో నడిపించే స్కూల్స్ అన్నీ except Central Government Schools, సైనిక్ స్కూల్స్, నవోదయ విద్యాలయాలు, కేంద్రీయ విద్యాలయాలు ఇవి మినహాయించి ఏ స్కూల్ అయినా కూడా ఈ కమీషన్ పరిధిలోకి రావాలని గౌరవ ముఖ్యమంత్రిగారు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని కూడా ఈ సందర్భంగా మీకు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఎవరినీ వదిలేది లేదు. తల్లిదండ్రుల కన్నీళ్లు తుడిచే ఒక కార్యక్రమాన్ని మన గౌరవ ముఖ్యమంత్రిగారు చేస్తున్నారు. ఇన్ని సంవత్సరాలు వారి బాధలు ఎవరికి చెప్పుకున్నారు? వారి కష్టాలు ఎవరికి చెప్పుకున్నారు? పిల్లల్ని కోల్పోయారు. ఒత్తిళ్లకు లోనై ఆత్మహత్యలకు పాల్పడ్డారు. చాలా

స్పష్టమైన రూల్స్ ఉన్నాయి. రైట్ టు ఎడ్యుకేషన్ యాక్టు ఉంది. ఆ చట్టం ప్రకారం 25శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి. అదేవిధంగా బోధన పద్ధతులను కూడా ఉల్లంఘించారు. Education Institution Campus లో పుస్తకాలు అమ్మడం నిషిద్ధం. అయినా కూడా వాటిని విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తూ building fund, infrastructure fund ఏదోఒక పేరు మీద ఫీజులను ఇబ్బడిముబ్బడిగా బాదుతుంటే తల్లిదండ్రులు ఆ పిల్లలకు నాణ్యమైన, విలువలతో కూడిన విద్యను నేర్పించాలనే ఆశతో వారి బలహీనతను ఆసరాగా తీసుకుని వ్యాపారం చేసిన పరిస్థితులు మనం చూశాం. ఈరోజు ఆపరిస్థితి ఉంది.

అధ్యక్షా, ఈ కమీషన్ ఎప్పుడైతే పని ప్రారంభిస్తుందో ఆ రోజు నుండి కచ్చితంగా విద్యా వ్యవస్థలో పెనుమార్పులకు తెరలేపడం జరుగుతుంది. రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా మిగిలిపోయే ఒక చట్టాన్ని మనం రూపొందిస్తున్నాం. దీనికి కారణం ముఖ్యమంత్రిగారి ఆలోచనా విధానం. వారు ఒక్కటే నమ్మారు. సమాజాభివృద్ధి విద్యాభివృద్ధితోనే జరుగుతుందని బాబాసాహెబ్ అంబేడ్కర్ భావజాలాన్ని పుణికిపుచ్చుకుని ఈ సమాజాభివృద్ధి జరగాలంటే విద్యాభివృద్ధి జరగాల్సిందే, దీనికి మనం పెద్ద పీట వేయాల్సిందేనని విద్యకు రూ. 33,000కోట్లు బడ్జెట్ కేటాయించారు.

(అధికార పార్టీ సభ్యుల హర్షధ్వానాలు)

అధ్యక్షా, మొత్తం నిధులలో16శాతం విద్యకు కేటాయించారు. రెగ్యులేటరీ కమీషన్ చట్టం ఎన్నికల మేనిఫెస్టోలో ఒక భాగం. వారు ఐదు సంవత్సరాల కాలంలో చేయని కార్యక్రమాన్ని మేము ఐదు వారాలలోనే రెగ్యులేటరీ కమిషన్‌ను డ్రాఫ్ట్ చేసుకుని చట్టసభల్లో ప్రవేశపెట్టి దీనిని ఆమోదించడానికి సభను కోరుతున్నాము. కాబట్టి దయచేసి సభ్యులంతా దీనిని నిండు మనస్సుతో ఆమోదించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ముఖ్యంగా దీని ద్వారా రాబోయే రోజుల్లో విద్యావ్యవస్థలో ముఖ్యంగా ఫీజు నియంత్రణ, పాఠ్యాంశాలు, పరీక్షలు, అడ్మిషన్ మెథడాలజీ, మౌలికసదుపాయాలు వీటన్నింటినీ రెగ్యులేట్ చేయడానికి, మోనిటర్ చేయడానికి ఒక వ్యవస్థ మన దగ్గరకు వచ్చిందని వారు భావిస్తారు. టీచర్ల స్థితిగతులు వారికి కావాల్సిన క్వాలిఫికేషన్లు ప్రతి టీచర్ ప్రైవేటు స్కూల్‌లో గానీ, ఎయిడెడ్ స్కూల్స్ గానీ, ప్రభుత్వ పాఠశాలలో గానీ, బీఈడీ పాస్ కావాలి.

సా.4.50

టెట్ క్వాలిఫికేషన్ ఉండాలని రూల్స్ చెబుతూ ఉంటే ఇంటర్ పాస్ అయినవారో, డిగ్రీ ఫెయిల్ అయిన వాళ్లనో తీసుకువచ్చి టీచర్లుగా చూపిస్తూ వాళ్ల జీతాలు మిగుల్చుకుంటూ లాభాపేక్షతో ముందుకు పోతున్న పరిస్థితుల్ని కూడా మనం గమనించాలి. ఈ కమీషన్ పరిధిలో ఖచ్చితంగా ఈ అంశాలన్నింటిని పరిగణలోకి తీసుకుంటాం. ఏ విద్యాసంస్థలు అయినా వాళ్లకి వచ్చిన ఫీజుల్లో అధికశాతం టీచర్ల

జీతభత్యాల కోసం ఖర్చు చేయవలసిన అవసరముంది. అధిక శాతం కాలేజీ డెవలప్‌మెంట్‌కి తీసుకోవలసిన అవసరముంది. మిగిలిన ఐదు శాతం ఫ్యూచర్ డెవలప్‌మెంట్ కోసం చూడాలి. వీటన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించడానికి ఒక చార్టెర్డ్ అకౌంటెంట్‌ను తీసుకువచ్చి మెంబర్‌గా ఇందులో పొందుపరచడం జరిగిందని కూడా మీ అందరికి తెలియజేసుకుంటూ, ఏపి స్కూల్ ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమీషన్ బిల్లును ఆమోదించాల్సిందిగా మీ అందరినీ కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY): అధ్యక్షా, ఈరోజు తీసుకు వచ్చే ఈ చట్టం ఏపి స్కూల్ ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమీషన్ బిల్లు. నిజంగా ఒక చారిత్రాత్మకమైన ఘట్టం. కారణమేమంటే, గత ఐదు సంవత్సరాలుగా మనం చూస్తునే ఉన్నాం. మన కళ్ల ఎదుటనే ప్రైవేటు స్కూళ్లు ఏ రకంగా ఫీజులు బాదుతూ ఉన్నా కూడా ఎవ్వరూ అడగలేని పరిస్థితి, పట్టించుకోని పరిస్థితి. సాక్షాత్తు ఆ స్కూల్స్‌కి సంబంధించిన యాజమాన్యాల్లో పెద్దపెద్ద స్కూళ్లు, కాలేజీలు నడిపేవాళ్లే ఇక్కడ మంత్రులుగా ఉన్నారు. మంత్రులుగా కాలేజీ, స్కూళ్ల యాజమాన్యాలు వాళ్లవే ఉంటే ఇక వాళ్లు స్కూల్స్‌ను నియంత్రించే పరిస్థితి, ఫీజులు నియంత్రించే పరిస్థితి ఎక్కడా కనిపించని స్థితి. దేశంలో మామూలుగానే ఒక చట్టం ఉంది. భారతదేశంలో లాభాపేక్ష లేకుండా స్కూళ్లు, కాలేజీలు నడిపే వ్యాపారం కాదు. దేశంలో చట్టాల ప్రకారం స్కూళ్లు గానీ కాలేజీలు గానీ నడిపే కార్యక్రమం ఏదైనా చేస్తే అది ప్రజాసేవ కోసం చేసే కార్యక్రమాలు అని ఆ యాక్టులో చెప్పారు. కానీ ఇక్కడ ఇంతకుముందు మంత్రిగారు చెప్పినట్లుగా LKG, UKG, 1st class fees కూడా దాదాపుగా 63వేలు, లక్ష రూపాయలు ఉంటే, నిజంగా మన పిల్లలు చదివే పరిస్థితి ఉందా అని అడుగుతున్నాను. ఇంకా గమనించినట్లయితే ఆంధ్ర రాష్ట్రంలో పరిస్థితి ఏమిటి అని అంటే Right to Education, ప్రతీ ప్రైవేటు స్కూలులోను 25శాతం సీట్లు ఫస్ట్ క్లాస్ నుంచి జాయిన్ అయితే ఫ్రీగా ఇవ్వాలి. వీకర్ సెక్షన్స్‌కు సంబంధించి చాలా తక్కువ చార్జ్ చేయాలి. అది చార్జీ చేసి ప్రభుత్వానికి కట్టాలి. నేను అడుగుతున్నాను. ఐదు సంవత్సరాల నుంచి ఒక్క ప్రైవేటు స్కూల్‌లో అయిన కూడా 25శాతం Right to Education quota ను ఏదైనా అమలుచేసిన పరిస్థితి ఎక్కడైనా జరిగిందా అని ఒకసారి గుండెలమీద చేతులు వేసుకొని గత పాలకులు ఆలోచన చేయాలి. కారణమేమంటే ఒక్కచోటంటే ఒక్కచోట కూడా దాని ని అమలుచేయకపోగా ఇష్టాను సారంగా ఫీజులు పెంచిన పరిస్థితుల్లో ఇవాళ వ్యవస్థ అంతా నాశనమైపోయిన పరిస్థితి కనిపిస్తోంది. ఒక పద్ధతి ప్రకారం ప్రభుత్వ స్కూల్స్‌ని నీరుకారుస్తూ వచ్చారు. చివరికి ప్రభుత్వ స్కూల్‌లో మధ్యాహ్న భోజనానికి సంబంధించిన బకాయిలు కనీసం ఆరు నెలల నుంచి ఎనిమిది నెలల వరకు సరకుల బిల్లులు ఇవ్వని పరిస్థితుల్లో మన స్కూళ్లను నీరు కారుస్తున్న పరిస్థితి.

(అధికార పక్ష సభ్యులు షేం, షేం అని అన్నారు)

ప్రభుత్వ స్కూళ్లలో పాఠ్యపుస్తకాలు సరిగ్గా టైంకి ఇవ్వరు. జూన్‌లో ఇవ్వలసిన క్లాస్ పుస్తకాలు సెప్టెంబర్, అక్టోబర్‌లో కూడా ఇవ్వని పరిస్థితి నా పాదయాత్రలో నా కళ్లారా చూశాను. ఒక పద్ధతి ప్రకారం ప్రభుత్వ స్కూళ్లను నిర్వీర్యం చేస్తూ వచ్చారు. రేషనలైజేషన్ పేరుతో స్కూళ్లను పట్టించుకోకుండా వదిలివేయడం, మూసివేస్తూ ఒక పద్ధతి ప్రకారం ప్రభుత్వ స్కూళ్లను నిర్వీర్యం చేశారు. మరోవైపున ప్రైవేటు స్కూళ్లలో ఫీజులు ఇష్టానుసారంగా పెంచుకుంటూ కార్యక్రమాలు చేస్తూ ఉన్నా కూడా ఎవ్వరూ పట్టించుకోని పరిస్థితుల్లో దోచేస్తున్న పరిస్థితి ఈ ఆంధ్ర రాష్ట్రంలో చూశాం. దీనిని సమూలంగా మార్పులు తీసుకువచ్చే దిశగా పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు చదువు ఒక హక్కు. ఎవరైనా తల్లి దండ్రులు, ప్రభుత్వం పిల్లలకు ఏదైనా భావితరాలకు ఆస్తిగా ఇచ్చేది అంటే అది చదువు. మన పిల్లలను మనం చదివించుకోగలిగితే వాళ్లను రేపొద్దున పేదరికం నుంచి బయటకు వేయగలిగిన ఒక ఆయుధం మన పిల్లలకు ఇచ్చే ఒక ఆస్తి మాత్రమే ఈ చదువు. ఆంధ్ర రాష్ట్రంలో అతి దారుణమైన పరిస్థితుల్లో ఉన్న చదువుల్ని మేలుకొలిపేందుకే ఈ బిల్లును తీసుకువచ్చాం. ఆంధ్రరాష్ట్రంలో 2011 జనాభా లెక్కల ప్రకారం చదువు రాని వారు అక్షరాలా 33శాతం ఉన్నారు. 33శాతం పిల్లలు చదవని పరిస్థితి. ఎంత దారుణంగా ఉందో గమనించమని అడుగుతున్నాను. తమ పిల్లలను చదివించాలన్న కోరిక, తపన ఉన్నా ఆర్థిక పరిస్థితి లేక చదివించుకోలేని పరిస్థితి ఉంది. మన ఆంధ్ర రాష్ట్రంలో చదువుకోని వారి సంఖ్య అక్షరాల 33శాతం ఉందంటే ఎంత దారుణమో ఒకసారి గమనించాలని అడుగుతున్నాను. దేశంలో చదువురాని వారి సంఖ్య ఎంతంటే 26శాతం. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో చదువుకోని వారి సంఖ్య 33శాతం. ఇటువంటి నేపథ్యంలో ఈ బిల్లును తీసుకువస్తున్నాం. చదువు ప్రతీ ఒక్కరికి అందుబా టులోకి తేవాలనే ఉద్దేశంతో Regulatory and Monitoring Commission తీసుకువస్తున్నాం. కమీషన్ ఛైర్మన్‌గా రిటైర్డ్ హైకోర్టు జడ్జిని చీఫ్ జస్టిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నిర్ణయిస్తారు. ఈ కమీషన్‌లో 11మంది సభ్యులు ఉంటారు. 11మంది కమిటీ సభ్యులు కూడా national repute ఉన్నవారు ఉంటారు. National repute eminent academician Vice Chairman గా ఉంటారు. They can monitor the schools, స్కూల్స్‌లో అడ్మిషన్ ప్రక్రియను, టీచింగ్ ప్రక్రియను అక్కడున్న స్టాఫ్‌ను అంద ర్నీ కూడా అసెస్ చేయగలుగుతారు, మానిటర్ చేయగలుగుతారు. స్కూల్స్ గ్రేడింగ్ కూడా వాళ్ల పరిధి లోకి తీసుకువస్తున్నాం. విద్యాహక్కు అమలు, Accreditation కూడా కూడా కమీషన్ పరిధిలోకి తీసుకువస్తున్నాం. మొత్తానికి ఈ స్కూల్స్ అన్నీ కూడా కమీషన్ చెప్పిన మాట వినకపోతే వార్నింగ్ ఇస్తారు, పెనాల్టీ వేస్తారు, చివరకు స్కూళ్లను క్లోజ్ చేసే అధికారాలు కూడా కమీషన్‌కు ఇస్తున్నాం. (అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు) ఈ స్కూళ్లలో ఫీజులు రియాల్టీలోకి రావాలి. ఏ ఫీజులు ఉంటే మన పిల్లలు చదువుకోగలుగుతారో అటువంటి పరిస్థితుల్లోకి తీసుకువచ్చి పూర్తిగా మానిటర్ చేసేందుకు స్కూల్స్‌లో ఫీజు లేకుండా ఎడ్యుకేషన్ క్వాలిటీ, టీచర్స్ క్వాలిటీని కూడా మానిటర్ చేసే ప్రక్రి యలో భాగంగా మొత్తానికి స్కూళ్ల వ్యవస్థను బాగుపరిచే కార్యక్రమంలో ప్రతీ మధ్యతరగతి కుటుంబం, ప్రతీ పేదవాడికి కూడా చదువును దగ్గరకు తీసుకొని పోయేందుకు తగు విప్లవాత్మకమైన మార్పులు తెస్తూ ఈ చట్టాన్ని తీసుకువస్తున్నాం. థ్యాంక్యూ.

(సభలో అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

సా.5.00

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh School Education Regulatory and Monitoring Commission Bill, 2019 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 22, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 to 22, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 22, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: I shall now request the Minister for Education to move the motion for passing the Andhra Pradesh School Education Regulatory and Monitoring Commission Bill, 2019.

DR.AUDIMULAPU SURESH (MINISTER FOR EDUCATION): Sir, I beg to move:

"That the Andhra Pradesh School Education Regulatory and Monitoring Commission Bill, 2019 be passed."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh School Education Regulatory and Monitoring Commission Bill, 2019 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was Passed.

MR.SPEAKER: I have an announcement to make.

ANNOUNCEMENT

I am to announce to the House that I have received the following Message from the Legislative Council:

"In accordance with the Rule 147 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I return herewith a copy of the following Bills as passed in the Andhra Pradesh Legislative Assembly at its sittings

held on 23rd, 24th and 26th July, 2019 and transmitted to the Andhra Pradesh Legislative Council for its consideration and state that the Andhra Pradesh Legislative Council has passed the Bills on 29.07.2019 without any amendments:

1) The Andhra Pradesh State Commission for Backward Classes other than Scheduled Castes and Scheduled Tribes in the State of Andhra Pradesh Bill, 2019. (L.A.Bill No. 27 of 2019)
2) The Andhra Pradesh (50 Percent Reservation to Women in Works Contracts and Service Contracts given on nomination) Bill, 2019. (L.A.Bill No. 24 of 2019)
3) The Andhra Pradesh (50 Percent Reservation to BCs, SCs, STs and Minorities in Works Contracts and Service Contracts given on nomination) Bill, 2019. (L.A. Bill No. 25 of 2019)
4) The Andhra Pradesh (50 Percent Reservation to Women in all the Nominated Posts) Bill, 2019. (L.A. Bill No. 23 of 2019)
5) The Andhra Pradesh (50 Percent Reservation to BCs, SCs, STs and Minorities in all Nominated Posts) Bill, 2019. (L.A. Bill No. 26 of 2019)
6) The Andhra Pradesh Employment of Local Candidates in the Industries/Factories Bill, 2019. (L.A. Bill No. 22 of 2019)
7) The Andhra Pradesh (Regulation of Trade in Indian made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Bill, 2019. (L.A. Bill No. 28 of 2019)
8) The Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2019. (L.A. Bill No. 34 of 2019)"

These Bills are accepted in Council also without any amendments.

4. THE ANDHRA PRADESH HIGHER EDUCATION REGULATORY AND MONITORING COMMISSION BILL, 2019. (L.A. BILL NO.37 OF 2019)

MR.SPEAKER: I shall now request the Minister for Education to move the motion for taking into consideration the Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission Bill, 2019.

DR.AUDIMULAPU SURESH (MINISTER FOR EDUCATION): Sir, I beg to move:

"That the Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission Bill, 2019 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now the Minister will explain the salient features of the Bill.

DR.AUDIMULAPU SURESH: Sir, Regulatory Commission for Higher Education కూడా స్కూల్ ఎడ్యుకేషన్ లాగా దీనికి కూడా ఒక జుడీషియల్ బాడీ ఏర్పాటు చెయ్యడానికి ప్రతిపాదనలు తయారుచేశాం. ఇందులో కూడా ఒక ఛైర్‌పర్సన్ ఉంటారు. Chairperson is a Retired Judge of the High Court and will be appointed by the Chief Justice of High Court. ఒక వైస్‌ఛైర్‌పర్సన్ కూడా ఉంటారు. He is an academician. వారితోపాటు ఒక Chartered Accountant కూడా ఉంటారు. Academicians with not less than the rank of a Professor with 25years of experience ముగ్గురిని మెంబర్స్‌గా పెట్టుకుంటాం. Different works of their

fields like Social Science, General Science, Medical & Dental Science ఎందుకంటే ఇది హయ్యర్ ఎడ్యుకేషన్. They will be totally regulating and monitoring standards, infrastructure, admissions, examinations and the most important is fees. అవన్నీ వారి పరిధిలోకి వస్తాయి. Three Members are experts and then one Member with administrative experience and one representative from Higher Education Institutions. మొత్తం ఎనిమిది మంది సభ్యులు. కోర్టుకు ఉండే అధికారాలన్నీ ఈ కమీషన్‌కి ఇవ్వడం జరిగింది. AFRC లో ఉన్న ప్రధానమైన ప్రాబ్లెమ్ ఏమిటంటే ఇంతకుముందు గౌరవముఖ్యమంత్రివర్యులు చెప్పినట్టు there should be a fare free. అడ్మిషన్, ట్యూషన్ ఫీజు ఎంత ఉండాలి? మనకు ఈ AICTE, యూనివర్సిటీలు, డెంటల్ కోర్సెస్ ఉన్న డెంటల్ కౌన్సిల్, మెడికల్ కౌన్సిల్ కానివ్వండి లేకపోతే అపెక్స్ బోర్డు ఏవైతే ఉన్నాయో they give permission and then the fee regulations are left to the institutions. వచ్చిన చిక్కంతా అక్కడే. ట్యూషన్ ఫీజు రూ.40,000, రూ.60,000, రూ.70,000, రూ.1లక్ష, రూ.1,10,000 ఉంది. Which is the fare fee? When they are imparting same course, same medium of instruction and same course content, ఇంతమంది అసిస్టెంట్ ప్రొఫెసర్స్, ఇంతమంది అసోసియేట్ ప్రొఫెసర్స్, ఇంతమంది ప్రొఫెసర్స్, ఇంత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉండాలని AICTE నిర్ధారించిన తరువాత యూనివర్సిటీ Fact Finding Committee ద్వారా చెప్పిన తరువాత how can there be a difference? ఇది ఒక ప్రధానమైన అంశం. ఈరోజు కోర్టులు జోక్యం చేసుకోవడాన్ని మనం చూస్తున్నాం. విద్యాసంస్థలను మనం నియంత్రించాలని ప్రయత్నం చేసినా, ఏదైనా రెగ్యులేటరీ కమీషన్ ద్వారా వాళ్ల అడ్మిషన్ ప్రాసెస్, వాళ్ల స్టాండర్డ్స్, మనం intervene అయితే immediately they resort to legal remedy. కోర్టు పరిధిలోకి వెళ్లడంతో తరువాత ప్రభుత్వాలు పట్టించుకోకుండా ఉండడం మనం చూస్తున్నాం. గత ఐదు సంవత్సరాలలో ఇదే జరుగుతోంది. అది ఒక Ad hoc body. సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం ఏర్పాటు చేయాలి. But ultimately we should go for one Commission. ఒక చట్టం ఏర్పాటుచేసుకోవాలని కోర్టు చెప్పింది. వాళ్లకి ఆలోచన రాలేదు. ఈరోజు మా నాయకుడు గౌరవ ముఖ్యమంత్రివర్యులు హయ్యర్ ఎడ్యుకేషన్‌కి ఒక కమీషన్ వెయ్యాలి. స్కూల్ ఎడ్యుకేషన్ ఏవిధంగా ఉందో, హయ్యర్ ఎడ్యుకేషన్ కూడా ఆ విధంగా ఉండాలి. యూనివర్సిటీలను బలోపేతం చెయ్యాలని పదేపదే సమీక్షలు నిర్వహించి యూనివర్సిటీలను కూడా ప్రక్షాళన చేసే దిశలో అడుగులు వెయ్యడం కూడా జరుగుతుంది. అన్ని చోట్ల అవినీతి ఉంది. I am not blaming anybody. I am not blaming any University. యూనివర్శిటీలలో పోస్టులకు కూడా ఒక రేటు తయారు అయ్యిందంటే ఏవిధంగా యూనివర్సిటీలు నడుపుతున్నారో సభ్యులందరూ ఒకసారి ఆలోచన చెయ్యవలసి ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఎక్కడో ప్రైవేట్ యూనివర్సిటీల చట్టం చేసుకుని బయట ప్రైవేట్ యూనివర్సిటీలకు వందల ఎకరాలు ఇవ్వడం, వాళ్లు ఏదో చేశారని చెప్పి వాళ్ల గురించి గొప్పలు చెప్పుకోవడం కాదు. What about our Universities? What about 17 Universities?

సా.5.10

వాటికి ఏ రేటింగ్ ఉందంటే చాలా తక్కువ యూనివర్సిటీలకే కేవలం ఒకట్రెండు విశ్వవిద్యాలయలకే ఎ, ఎ+ రేటింగ్ ఉంది. కచ్చితంగా ఈ పద్ధతి మారాలి, ఈ వ్యవస్థ మారాలి. వృత్తివిద్యా కోర్సులను పెట్టాలని గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు చాలా స్పష్టంగా చెప్పారు. ఆ దిశలోనే ఇక్కడ కూడా ఫీ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమీషన్ ను మేమిచ్చిన హామీలలో భాగంగా ఏర్పాటుచేస్తున్నామని సభ దృష్టికి తీసుకొస్తున్నాను. వారికి అయిదు సంవత్సరాల కాలపరిమితి విధించి విస్తృతమైన అధికారాలు ఇస్తున్నాం. We are giving total freedom for inspecting, monitoring, grading and accrediting all the Higher Educational Institutions. All institutions will be brought under this purview. ఈ సభ్యుల ఎంపిక కూడా సెర్చ్-కం-సెలక్షన్ విధానంలో నియమించడం జరుగుతుంది. ఇందులో ఎలాంటి అవకతవకలకు వీలు లేకుండా వారి పదవీ కాలపరిమితిని నియంత్రించడానికి కూడా చట్టంలో వెసులుబాటు కల్పించడం జరిగింది. ముఖ్యమంత్రిగారి సూచనలమేరకు ఆ నిబంధనను కూడా పొందుపరచడం జరిగింది. ముఖ్యమంత్రిగారు ఈ చట్టాలలోని ప్రతి చిన్న విషయాన్ని కూడా పరిశీలించడం జరిగింది.

ఉన్నతవిద్య మీద గత పాలకులు, ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడుగారు కేవలం మాటలకే పరిమితం చేశారు. అపుడు జ్ఞానభేరీలు నిర్వహించారు. అందుకోసం రూ.5కోట్లు ఖర్చుచేస్తే అందులో 30శాతం కేవలం ప్రకటనలకే ఖర్చు చేశారు. ప్రతి విశ్వవిద్యాలయం పరిధిలో ఒక జ్ఞానభేరి నిర్వహించడం ఎందుకో తెలియలేదు. గ్లోబల్ కాంపిటీషన్ల మీద అప్పటి ముఖ్యమంత్రిగారు ఉపన్యాసాలు ఇస్తారట. ఆ ఉపన్యాసం కోసం విద్యార్థులు స్వచ్ఛందంగా వచ్చారా అంటే లేదు. అయిదువేల మంది విద్యార్థులను జ్ఞానభేరికి తరలించాలంటే ఎంత ఖర్చు అవుతుంది ? ఏ విశ్వవిద్యాలయంలో జ్ఞానభేరి జరిగితే 50:50 నిష్పత్తిలో విశ్వవిద్యాలయం, ఆఫీస్ ఖర్చుపెట్టాలి. గ్లోబల్ కాంపిటీషన్ మీద, గ్లోబల్ ఆపర్చ్యునిటీస్ మీద ఆయన జ్ఞానభేరిలో ఉపన్యాసాలు ఇస్తానంటే విద్యార్థులు స్వచ్ఛందంగా రావాలి కదా! అయిదు వేల మంది, పదివేల మందిని విద్యార్థులను పోగుచేయాలంటే ఎంత ఖర్చు అవుతుందో చూడకుండా విశ్వవిద్యాలయ నిధులను కూడా ఖర్చుచేశారు.

ఓట్లకోసం పాట్లు పడి ఎన్నికలకు రెండు నెలల ముందు పసుపు-కుంకుమ కార్యక్రమానికి విశ్వవిద్యాలయాల నిధులు కూడా తరలించారంటే విద్యపై వారికి ఎంత మక్కువ ఉందో ఒకసారి ఆలోచన చేయాలి. రూ.185కోట్లు ఆర్‌జీకేటీ నుంచి మళ్లించడం నిజం కాదా అని ప్రశ్నిస్తున్నాను. మా ఆలోచన అలా కాదు. మా ఆలోచన అంత విద్యపై ఖర్చు చేసే మొత్తం మానవ సమాజంమీద పెట్టే పెట్టుబడిగా మేం భావిస్తున్నాం. మానవవనరుల మీద ఖర్చుచేసే కేపిటల్ పెట్టుబడిగా మేం భావిస్తున్నాం. విద్యకోసం రూ.33వేల కోట్ల రూపాయలు కేటాయించి ప్రతి పాఠశాలను బలోపేతం చేయాలనే కాన్సెప్ట్‌తో వెళ్తున్నాం. ప్రస్తుతమున్న 44వేల పాఠశాలల ఫోటోలు తీసుకొని రెండు సంవత్సరాల తరవాత జీపీఎస్‌తో

సమన్వయం చేసుకుని వాటి రూపురేఖలెలా మారాయో అందరికీ తెలియజేస్తాం. ముఖ్యమంత్రిగారికి విద్యావ్యవస్థలో సంస్కరణలు తేవాలని, వ్యవస్థలను బాగుచేయాలని, శ్రీకారం చుట్టాలని ఒక ఆలోచన, దూరదృష్టి ఉంది.

విదేశీ విశ్వవిద్యాలయాలకు సమానంగా మన విద్యావ్యవస్థ గ్లోబల్ లెవల్‌కు వెళ్లిందని చెబితే సరిపోదు. అప్పటి పాలకులు మన విశ్వవిద్యాలయాలను విదేశీ విద్యాలయాలతో టైఅప్ చేయాలని లక్షల రూపాయలు ఖర్చు పెట్టి విదేశాలకు పర్యటనలకు వెళ్లారు. వారు అమెరికా, బ్రిటన్ వెళ్లి ఏమి చేశారు? ఇంటిని చక్కబెట్టుకోలేకపోయారు. మేం ఇక్కడనుంచి మొదలుపెడుతున్నాం. అన్ని విశ్వవిద్యాలయాలను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కింద తయారుచేయాలని విశ్వవిద్యాలయాలను ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా ఆదేశించడం జరిగింది. విశ్వవిద్యాలయాలన్నింటినీ A, A+ కింద తీసుకొచ్చేందుకు అవసరమైన బడ్జెట్ వివరాలను తెలియజేస్తే కేటాయిస్తామని చాలా స్పష్టంగా ఆదేశించారు. గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేసినది ఎవరు? విశ్వవిద్యాలయాలలో ఆర్ అండ్ డి వ్యవస్థ లేదు. వృత్తివిద్యా కళాశాలల్లో కొత్త కోర్సులను ప్రవేశపెట్టడానికి, కరికులం డిజైన్ చేయడానికి అపెక్స్ బాడీ లేదు. ఆ అపెక్స్ బాడీయే ఈరోజు తీసుకొస్తున్న రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమీషన్ అని తెలియజేస్తూ ఈ బిల్లును అందరూ మనస్ఫూర్తిగా ఆమోదించాలని తెలియజేస్తూ, ఈ కమీషన్‌లో సభ్యులను కూడా సెర్చ్-కం-సెలక్షన్ విధానంలో నియమించే విధంగా ఏర్పాటుచేస్తామని తెలియజేసుకుంటూ ఈ బిల్లును ఆమోదించవలసిందిగా మీద్వారా గౌరవసభ్యులను కోరుతున్నాను.

శ్రీ మేరుగు నాగార్జున(DR.MERUGU NAGARJUNA)(వేమూరు): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమీషన్ బిల్లును ఈరోజు శాసనసభలో ప్రవేశపెట్టడం చాలా అభినందనీయం. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నతవిద్యా ప్రమాణాలు డోల్‌డ్రమ్స్ అయ్యాయి. గత అయిదు సంవత్సరాలలో చూస్తే డిగ్రీ కాలేజీలు, విశ్వవిద్యాలయాలలో విద్యావ్యవస్థ పూర్తిగా వెనక్కి వెళ్లిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలోని 1447 డిగ్రీ కళాశాలల్లో మౌలికసదుపాయాలు లేకపోవడంతోబాటు చాలా కళాశాలలల్లో లెక్చరర్లు లేరు. పనిచేస్తున్న లెక్చరర్లకు కూడా వేతనాలు అందని పరిస్థితి. చాలా కళాశాలలకు ఆటస్థలాలు కూడా లేవు. కొన్ని ప్రైవేట్ కళాశాలలకు ప్రైవేట్ బిల్డింగులలో చిన్న చిన్న రూములలో క్లాసులు నిర్వహిస్తున్నారు. ఆ కళాశాలల మీద కనీస పర్యవేక్షణ లేకుండా పోయింది. ఎఫ్ఆర్‌సి ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఫీజులు నిర్ణయించాలి. ఫీజుల పరిస్థితి తప్ప కళాశాలలు ఎలా ఉన్నాయి, ఆ కళాశాలలో ప్రవేశాలు ఎలా చేస్తున్నారు, విద్యార్థుల పనితీరు ఎలా ఉంది, ఫలితాలు ఎలా వస్తున్నాయనే ఆలోచన ఆ కమీషన్‌కు లేదు. ఒక్కోసారి విశ్వవిద్యాలయాలనుంచి నిజనిర్ధారణ కమిటీలు ఎపుడు వస్తాయనేది ఆ కళాశాలలకు ముందుగానే తెలుస్తుంది. దానితో వారు అన్నీ సక్రమంగా ఉన్నాయని ఆ కమిటీ నిర్ధారిస్తుంది. నేను కూడా విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్నప్పుడు పశ్చిమ గోదావరి జిల్లాలోని ఒక కళాశాలకు వెళ్లాను. ఒక కళాశాల యాజమాన్యం ఇచ్చిన రికార్డులను వెరిఫై చేశాం. తరువాత రెండో కళాశాలకు వెళ్లగా మొదటి కళాశాల

చూపించిన స్థలాన్నే వారు కూడా చూపించారు. కళాశాలల యాజమాన్యాల మీద పూర్తిగా ఎవరికీ అధికారాలు లేకపోతే విశ్వవిద్యాలయాలకు, కళాశాలల మానిటరింగ్ అథారిటీలకు ఆ కళాశాలల మీద గట్టిగా మాట్లాడే పరిస్థితి ఉండదు. ఇలాంటి పరిస్థితుల్లో విద్యావ్యవస్థ పూర్తిగా వెనక్కి వెళ్తున్నది. యూనిఫాం ఫీ పాలసీ ఎక్కడా లేదు. ఒక ఇంజనీరింగ్ కళాశాలలో రూ.30వేలు, మరో కళాశాలలో లక్ష రూపాయలు ఫీజు వసూలు చేస్తున్నా అడిగితే పరిస్థితి ఉండదు. రూ.30వేలు ఫీజు వసూలు చేస్తున్న ఇంజనీరింగ్ కళాశాలలో నిండుగా విద్యార్థులుంటారు.

సా. 5.20

అధ్యక్షా, ఇంజనీరింగ్ కాలేజీలను చూస్తే రూ.30,000 తీసుకునే కాలేజీలో బిటెక్‌లో ఫుల్‌గానే విద్యార్థులుంటారు. ఎంటెక్‌లో విద్యార్థులుండరు. లేకపోతే కొన్ని లక్షలాది రూపాయలు తీసుకునే కాలేజీల్లో ఎంటెక్‌లో విద్యార్థులుంటారు. బీటెక్‌లో ఉండరు. ఎందుకంటే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకపోవడం వలన బీటెక్‌లో స్టూడెంట్స్ తగ్గుతారు. కానీ School of Distance Education లేకపోతే కోర్సు అయిపోయిన వాళ్లు ఎంటెక్‌లో చేరడం వలన ఫుల్‌గా విద్యార్థులుంటారు. అంటే కనీసం ఆలోచించే పరిస్థితి, కమాండ్ చేసే పరిస్థితి లేని పరిస్థితుల్లో ఈరోజు ఉన్నత విద్యావ్యవస్థ నడుస్తున్నది. దీనితోబాటుగా పర్టిక్యులర్‌గా యూనివర్సిటీల్లో హైలీ క్వాలిఫైడ్ స్కాలర్స్ ఉంటారు. ఎంఫిల్, పీహెచ్‌డి చేసి ఉంటే వాళ్లకు ఉద్యోగాలు లేవు. ఈరోజున ఆంధ్రప్రదేశ్‌లో ఆనాడు డా.రాజశేఖర్ రెడ్డి గారి టైములో జిల్లాకు ఒక యూనివర్సిటీ పెట్టాలి. జిల్లాలో విద్యా వ్యవస్థను ఉధృతంగా పైకి తీసుకు రావాలని ఆయన ఆలోచన. కానీ ఈరోజు ప్రైవేటు యూనివర్సిటీలు వచ్చాయి. ఏ యూనివర్సిటీలో కూడా స్కెలిటిన్ స్టాఫ్ మాత్రమే ఉన్నారు. హైలీ క్వాలిఫైడ్ రీసెర్చ్ స్కాలర్స్, పీహెచ్‌డీ పోస్ట్ డాక్టరేట్ చేసిన వాళ్లు కూడా రోడ్ల మీద తిరుగుతున్నారు. ఎక్కడా రిక్రూట్‌మెంటు చేయలేదు. గత ఐదు సంవత్సరాల్లో ఏ యూనివర్సిటీలోనూ రిక్రూట్‌మెంటు జరగలేదు. యూనివర్సిటీలో రిక్రూట్‌మెంటుకు కూడా ఒక త్రీమేన్ కమిటీ, యుజిసి నుంచి లేదా మరో యూనివర్సిటీ నుంచి, ఇక్కడ యూనివర్సిటీ వాళ్లు ఎక్స్‌పర్ట్ కమిటీలో కూర్చుని సెలక్ట్ చేస్తారు. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో దానిని రాటిఫై చేస్తారు. ఇందాక మంత్రి గారు చెప్పారు. వాళ్లు వ్యాపారం చేయాలనే ఒక ఆలోచనతో సొంత వాళ్లకు ఉద్యోగాలు ఇచ్చుకోవాలనే ఒక ఆలోచనతో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు యూనివర్సిటీలో జరిగే ఉద్యోగాలకు అటాచ్ చేశారు. ఎంత దారుణమంటే విద్యా వ్యవస్థను పూర్తిగా స్కూల్ ఎడ్యుకేషన్‌ను కార్పొరేట్ విద్యకు అప్పజెప్పేశారు. ఉన్నత విద్యను కూడా మార్కెట్‌లో పెట్టేసిన పరిస్థితి. అందుకనే ఈ పరిస్థితుల్లో కచ్చితంగా యూనివర్సిటీల మీద, కాలేజీల మీద ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన పరిస్థితి, అవసరం ఉంది. ఎవరూ ఆలోచించడం లేదు. మనసున్న వాడు, మంచి ఆలోచనాపరుడు ఈ రాష్ట్రానికి సామాజికంగా, విద్యాపరంగా విప్లవాత్మకమైన మార్పులు తీసుకుని రావాలనే ఆలోచనతో వచ్చిన ముఖ్యమంత్రి గారు కాబట్టే ఈ బిల్లు తీసుకురావడం నిజంగా హర్షణీయం. ఈ రాష్ట్రంలో చదువుకోవాలి, చదువుకుని పైకి రావాలి అనుకున్న ప్రతీ ఒక వ్యక్తి, ప్రతీ కుటుంబం జగన్మోహన్ రెడ్డి గారి ఆశయాలకు, ఆలోచనలకు

దాసోహమవ్వాల్సిన పరిస్థితి ఆసన్నమైంది. ఈరోజు ఈ రెగ్యులేటరీ కమిటీ చాలా అంశాల్లో ఇన్వాల్వ్ కావడానికి ఆస్కారం ఉంది.

పర్టిక్యులర్‌గా స్టేట్ కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ గురించి చెప్పాలంటే, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న హయ్యర్ ఎడ్యుకేషన్‌లో గత ఐదు సంవత్సరాల్లో ఛైర్మన్ గారు ఉన్నారు. ఆయనకేమీ తెలియదు. వైస్ ఛైర్మన్ గారున్నారు. ఆయనే సిద్ధాంతకర్త. ఆయనే తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో చూస్తాడు. ఆయనే హయ్యర్ ఎడ్యుకేషన్ సిస్టమ్ మొత్తం ఎవరెవరికి ఎక్కడ ఏ కాలేజీలో కావాలో ఏ యూనివర్సిటీలో ఎవర్ని వైస్ ఛాన్సలర్‌గా వేయాలో, రిజిస్ట్రార్‌గా ఎవరిని అపాయింట్ చేసుకోవాలో, ఏ కౌన్సిల్‌లో ఎవర్ని నియమించాలో ప్రతీదీ ఆయనే చూస్తారు. వాళ్లకు ఎడ్యుకేషన్ మీద ఆలోచన లేదు. ఉన్నత విద్యను ఉన్నత శిఖరాలకు తీసుకు వెళ్లాలన్న ఆలోచన వారికి లేదు. వాళ్ల కుటుంబాలో, వాళ్ల కులం వాళ్లో, వాళ్ల పార్టీ వాళ్లనో తీసుకుని వచ్చి యూనివర్సిటీల్లో డంప్ చేసే పరిస్థితిని హయ్యర్ ఎడ్యుకేషన్‌లో తీసుకుని వచ్చారు. కచ్చితంగా అటానమీ ఉన్న యూనివర్సిటీ సిస్టమ్‌ని పూర్తిగా రోడ్డు మీదకు తీసుకు వచ్చారు. అట్లాగే యూనివర్సిటీలకు సంబంధించి చాలా చోట్ల అనేకమైన అంశాలలో ఎక్కడా ఒక సిస్టమ్ ప్రకారం ఎగ్జామినర్ సిస్టమ్‌ని కూడా రోడ్డు మీదకు తీసుకువెళ్లిపోయిన పరిస్థితి ఉంది. రిజల్ట్స్ సరిగా ఉండవు. ఇదివరకైతే ఎక్కడన్నా రిజల్ట్స్‌లో ఏవైనా చిన్న చిన్న తప్పులు జరిగితే రీవాల్యుయేషన్స్ ఉండేవి. ఈరోజు ఎంత దారుణమంటే యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లను వాళ్ల వాళ్లను నియమించుకుని, యూనివర్సిటీ రిజిస్ట్రార్లను వాళ్లు వేసుకుని వాళ్లకు సంబంధించిన వాళ్లు ఫెయిల్ అయితే వాళ్లకు సంబంధించిన ప్రొఫెసర్లను తీసుకుని వెళ్లి దిద్దిస్తున్నారు. వాళ్లను పాస్ చేస్తున్నారు. అంటే ఎక్కడా ఒక పద్ధతి ప్రకారం ఎడ్యుకేషన్ సిస్టమ్ నడవడం లేదు.

అందుకనే ఈరోజు జగన్మోహన్ రెడ్డి గారు ఒక మంచి ఆలోచనతో ఈ బిల్లుని తీసుకుని వచ్చారు. ఈ బిల్లు రాబోయే రోజుల్లో ఉన్నత విద్యా ప్రమాణాలతో ఉన్నత శిఖరాలకు వెళ్లడానికి ఆస్కారం ఉండేలా ఉన్నత విద్య అంటే సొంత ఆస్తి కాదు, విశ్వ విద్యాలయాలంటే స్వయంప్రతిపత్తితో ఉండాలి. విశ్వ విద్యాలయాలు అంటే ఒక మంచి ఆలోచనతో ఉన్నత శిఖరాలకు వెళ్లి అనేక మంది ఇతర దేశాలకు వెళ్లి పీహెచ్‌డీలు చేసి ఉన్నత శిఖరాలకు వెళ్లిన పరిస్థితులున్నాయి. కాబట్టి కచ్చితమైన మానిటరింగ్ చేసే ఈ బిల్లు అనేది రాబోయే రోజుల్లో విద్యా వ్యవస్థను సమూలంగా ఒక ప్రక్కకు తీసుకుని వెళ్లి ఆంధ్రప్రదేశ్ మిగిలిన రాష్ట్రాలతోబాటు అన్నింటి కన్నా మిన్నగా విద్యావ్యవస్థను తీసుకువెళ్లడానికి ఆస్కారమయ్యే బిల్లుగా అభివర్ణిస్తూ, ఈ బిల్లును పూర్తిగా సపోర్ట్ చేస్తూ రాబోయే రోజుల్లో ఇంకా విద్యావ్యవస్థ సమూలంగా, రాజశేఖర్ రెడ్డి గారి ఆలోచనల కంటే మిన్నగా జగన్మోహన్‌రెడ్డిగారి తీసుకువెళతారనే ప్రగాఢమైన విశ్వాసంతో ఈ బిల్లును సపోర్ట్ చేస్తున్నాను. ధన్యవాదాలు.

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission Bill, 2019 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 23, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

“That Clauses 2 to 23, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.”

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 23, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: I shall now request the Minister for Education to move the motion for passing the Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission Bill, 2019.

DR.AUDIMULAPU SURESH (MINISTER FOR EDUCATION): Sir, I beg to move:

“That the Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission Bill, 2019 be passed.”

MR.SPEAKER: Motion moved. Now, the question is:

“That the Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission Bill, 2019 be passed.”

(PAUSE)

The Motion was adopted and the Bill was Passed.

MR.SPEAKER: The House is adjourned to meet again at 9.00 a.m. on Tuesday, 30th July 2019.

(The House then adjourned at 5.27 p.m. to meet again at 9.00 a.m. on Tuesday, the 30th July 2019.)

“Published under Rule 347 of the Rules Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”